


'జాతికి జల సౌభాగ్యం కల్పించిన రోజే నాకు అసలైన పండగ రోజు'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14 వెల: ₹ 8.00 సంపుటి: 15 సంచిక: 183

SUNDAY Special ఆదివారం 19-3-2023

SIMULTANEOUSLY PRINTED AT BANGALORE | CHENNAI | DELHI | VIJAYAWADA | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



వైజాగ్‌లో సిరీస్ సాధిస్తారా!

నేడు ఆస్ట్రేలియాతో భారత్ రెండో వన్డే.. మ్యాచ్‌కు భారీ వర్ష సూచన.. మధ్యాహ్నం 1.30 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో ప్రసారం.

- వివరాలు 12లో



ప్రొస్టేట్ పెరిగితే?

పురుషుల్లో 50ఏళ్ల వయసు తర్వాత ప్రొస్టేట్ గ్రంథి అమాంతం పెరిగిపోయి అనర్థాలకు దారి తీస్తుంది. వాటిని అధిగమించాల్సిన మార్గాలపై ప్రత్యేక కథనం.


- వివరాలు 11లో



అమృత్‌పాల్ అరెస్ట్

నాటకీయ పరిస్థితుల నడుమ పంజాబ్ పోలీసులు వివాదాస్పద ఖలిస్తాన్ వేర్పాటు వాద నేత అమృత్‌పాల్‌ను అరెస్ట్ చేశారు.

వివరాలు 6లో ►



ఉద్రిక్తంగానే తూర్పు లద్దాఖ్

తూర్పు లద్దాఖ్‌లో చైనాతో సరిహద్దుల వెంట ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయని విదేశాంగ మంత్రి జైశంకర్ చెప్పారు.

వివరాలు 6లో ►



చిరుధాన్యాలే పరిష్కారం

ప్రపంచ ఆహార సంక్షోభానికి చిరు ధాన్యాలు పరిష్కారం కాగలవని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభిప్రాయపడ్డారు.

వివరాలు 6లో ►



ఇమ్రాన్‌పై అరెస్ట్ వారెంట్ రద్దు

తోషఖానా కేసులో పాకిస్తాన్ మాజీ ప్రధాన మంత్రి ఇమ్రాన్ ఖాన్ నాన్‌బెయిలబుల్ వారెంట్‌ను కోర్టు రద్దు చేసింది.

వివరాలు 6లో ►

గేమ్ ఛేంజర్



పారిశ్రామికాభివృద్ధిలో జీఐఎస్ కీలక మలుపు

శాసనసభ చర్చలో మంత్రులు, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు

- రూ.13.11 లక్షల కోట్ల పెట్టుబడులతో 6.07 లక్షల మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి
- రేపటి తరాల కోసం శ్రమిస్తున్న నేత సీఎం జగన్
- వనరుల సద్వినియోగంతో పారిశ్రామిక ప్రగతి దిశగా అడుగులు
- గత టీడీపీ ప్రభుత్వంలో పెట్టుబడులు హాస్యాస్పదం.. ప్రచార ఆర్భాటాలు తప్ప చిత్తశుద్ధి శూన్యం



సాక్షి, అమరావతి: రేపటి తరాల భవిష్యత్, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం పరితపిస్తున్న, శ్రమిస్తున్న నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. రాష్ట్రంలో ఉన్న అపార వనరులను సరైన రీతిలో వినియోగించుకోవడం ద్వారా పారిశ్రామిక ప్రగతికి బాటలు వేస్తున్నారని పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు అన్నారు. ఇటీవల విశాఖపట్నంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'ఏపీ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్' (ఏపీ జీఐఎస్)పై శాసనసభలో శనివారం స్వల్పకాలిక చర్చ నిర్వహించారు. ఈ చర్చలో పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా, పలువురు ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ఆ సదస్సులో రూ.13,11,468 కోట్ల పెట్టుబడులతో 386 ఒప్పందాలు కుదిరాయన్నారు. ఈ క్రమంలో 6,07,383 మందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని చెప్పారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధిలో జీఐఎస్ గేమ్ చేంజర్ అని కొనియాడారు.

- వివరాలు 2లో

తొమ్మిది పద్దులకు శాసనసభ ఆమోదం

- 2023–24 బడ్జెట్ పద్దులపై చర్చ
- రూ.89,232.55 కోట్ల విలువైన పద్దులను ఆమోదించిన సభ

- వివరాలు 2లో

గొడవ చేయడం.. ఆపై సస్పెండవడం

- అసెంబ్లీ కార్యక్రమాలకు టీడీపీ నిత్యం ఆటంకం
- ఆ పార్టీ ప్రధాన అజెండా ఇదే..
- స్పీకర్ పోడియం ఎక్కి నినాదాలు
- చివరకు సస్పెండ్ అయి బయటకు వెళ్లిన వైనం
- శాసనసభ ప్రారంభం నుంచి టీడీపీ సభ్యుల తీరు ఇదే..

3లో

సీఎంను కలిసిన నూతన ఎమ్మెల్సీలు

ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరఫున పోటీ చేసి విజయం సాధించిన నూతన ఎమ్మెల్సీలు సీఎం వైఎస్ జగన్‌ని శనివారం అసెంబ్లీలో కలిశారు. - 2లో



సీఎం జగన్‌తో ఎమ్మెల్సీలు కవురు శ్రీనివాస్, వంకా రవీంద్రనాథ్

రెండో ప్రాధాన్యత ఓటుతో గట్టెక్కిన టీడీపీ

- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఫలితాల వెల్లడి
- పశ్చిమ రాయలసీమలో భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి
- తూర్పు రాయలసీమలో కంచర్ల
- ఉత్తరాంధ్రలో చిరంజీవి రావు

14లో

అది అన్ని వర్గాల ప్రజల అభిప్రాయం కాదు

- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి
- నాలుగు కోట్ల ఓటర్లలో.. ఇప్పుడు ఓటు వేసింది ఎనిమిది లక్షలే

- వివరాలు 3లో

రాములోరి కల్యాణానికి చీరాల గోటి తలంబ్రాలు



భద్రాద్రి సీతారాముల కల్యాణ క్రతువులో వినియోగించే తలంబ్రాలకు ఎంతో ప్రత్యేకత ఉంది. తలంబ్రాలలో వినియోగించే బియ్యాన్ని గోటితో ఒలిచి స్వామి వారికి సమర్పించే అవకాశం క్షీరపురిగా పిలిచే చీరాల వాసులకు వరుసగా తొమ్మిదోసారి దక్కింది. - వివరాలు 13లో

భారీ వర్షాలు.. పిడుగులు

- తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం కలవచర్లలో అత్యధికంగా 8 సెం.మీ. వర్షపాతం
- ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావమే కారణం
- వచ్చే రెండ్రోజులు రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం.. ఉరుములు, పిడుగులు పడే ఛాన్స్

10లో



NECC Vencobb

సూచించిన నేటి గుడ్డు & చికెన్ అనంతపురం జోన్ ధరలు

గుడ్డు రిటైల్ ధర ₹ 66 డజన్	ఫారం దగ్గర లైవ్ బర్డ్	102 కిలో	డ్రస్డ్ స్కిన్‌తో	180 కిలో
	రిటైల్ లైవ్ బర్డ్	124 కిలో	స్కిన్‌లెస్	205 కిలో

నేడు జగనన్న విద్యా దీవెన నిధుల విడుదల



- 2022 అక్టోబర్–డిసెంబర్ త్రైమాసికానికి 9.86 లక్షల విద్యార్థులకు రూ.698.68 కోట్లు
- తిరువూరులో బటన్ నొక్కి డబ్బు జమ చేయనున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్
- టీడీపీ హయాంలోని బకాయిలతో కలిపి ఇప్పటి వరకు రూ.13,311 కోట్లు సాయం

2లో

వేరుశనగలో 'విశిష్ట'మైనది

- వేరుశనగ సాగులో బెట్ట, ఆకుమచ్చ తెగులును తట్టుకునే కొత్త రకం
- ఖరీఫ్ నుంచి అందుబాటులోకి రానున్న వంగడం.. 25 రోజుల వరకు బెట్టను తట్టుకునే రకం
- ప్రయోగాత్మక సాగు సూపర్ సక్సెస్

- వివరాలు 10లో



భారత్‌లో కరోనా కొత్త వేరియంట్

- దేశంలో కోవిడ్‌-19 కొత్త వేరియంట్ ఎక్స్‌బీబీ.1.16 వైరస్‌ను 76 నమూనాల్లో గుర్తించినట్లు ఇండియన్ సార్స్–కోవ్–2 జెనోమిక్స్ కన్సార్టియం(ఇన్సాకాగ్) తెలిపింది. ఇటీవల దేశంలో కరోనా కేసుల్లో పెరుగుదలకు ఈ వేరియంటే కారణం కావచ్చని పేర్కొంది. మొత్తం 76 కేసుల్లో కర్ణాటకలో 30, మహారాష్ట్రలో 29, పాండిచ్చేరిలో 7, ఢిల్లీలో 5, తెలంగాణలో 2, గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, ఒడిశాల్లో ఒక్కోటి చొప్పున ఉన్నాయి. కాగా, దేశంలో ఒక్క రోజు వ్యవధిలో 800 పైగా కేసులు నమోదయ్యాయి.

6లో



సామాజిక రంగంపై వ్యయం..

అభివృద్ధికి సంకేతం

విద్య, వైద్యం, పౌష్టికాహారం తదితర రంగాలపై భారీ వ్యయం

- దక్షిణాది రాష్ట్రాల్లో ఏపీకి అగ్రస్థానం
- జనవరి వరకు అత్యధికంగా రూ.82,229.70 కోట్లు
- అభివృద్ధికి తార్కాణంగా నిలుస్తున్న గణాంకాలు
- రాష్ట్రాల వారీగా వ్యయంపై కాగ్ నివేదిక



సాక్షి, అమరావతి: సామాజిక రంగంపై వెచ్చించే వ్యయం అభివృద్ధికి తార్కాణంగా నిలుస్తుంది. సామాజిక బాధ్యతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధిగా నిర్వహించాలి. మొక్కుబడిగా కాకుండా ఎంత బాగా నెరవేరుస్తున్నారో చెప్పేందుకు సామాజిక రంగంపై వెచ్చించే వ్యయమే కొలమానం. సామాజిక రంగంపై వ్యయంలో దక్షిణాదిలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలవడం ప్రభుత్వ దృక్పథానికి నిదర్శనంగా నిలుస్తోంది. 2022–23 ఆర్థిక ఏడాదికి సంబంధించి జనవరి వరకు రాష్ట్రాల వారీగా సామాజిక రంగంలో వ్యయాలపై కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) గణాంకాలను రూపొందించింది. వాస్తవ వ్యయాలను కాగ్ ప్రతి నెలా గణాంకాల రూపంలో పొందుపరుస్తుంది. విద్య, వైద్యం, పట్టణ, గ్రామీణాభివృద్ధి, పౌష్టికాహారం, నీటి సరఫరా, పారిశుద్ధ్యం నిర్వహణకు చేసే ఖర్చును సామాజిక రంగాలపై వ్యయంగా పరిగణిస్తారు. ఆ మేరకు - మిగతా 14వ పేజీలో ▶

లిఫ్ట్ వైరు తెగి ఇద్దరు కార్మికుల మృతి



లిఫ్ట్ వైరు తెగిపడటంతో ఇద్దరు కార్మికులు మృతి చెందిన ఘటన ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలోని ఎన్టీటీపీఎస్‌లో జరిగింది. కుమార్‌సింగ్ (23), జితేంద్రసింగ్ (24)లు లిఫ్ట్ నుంచి బయటకు వస్తుండగా ప్రమాదం జరిగింది. తీవ్రంగా గాయపడ్డ వీరిని వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందారు.

14లో

గుడ్ మార్నింగ్..

ఇదొక్క అందమైన మార్నింగ్!

ఈ శుభోదయపు పలకరింపుతోనే సరిగ్గా పదిహేనేళ్ల క్రితం.. రంగుల హరివిల్లులా.. 'సాక్షి' దిన పత్రిక ఆవిర్భవించింది. 'సత్యమేవ జయతే..' అంటూ నిఖార్సైన జర్నలిజానికి శంఖం పూరించింది. నాటి నుంచీ అంచెలంచెలుగా ఎదుగుతూ విలువలకు కట్టుబడిన పాత్రికేయ ధర్మాన్ని నిబద్ధతతో కొనసాగిస్తూ వస్తోంది. ఈ మహాయజ్ఞం ఇప్పుడు పదహారవ యేటలోకి ప్రవేశిస్తున్న సందర్భంలో 'సాక్షి' తన పాఠకులకు చిన్న క్విజ్ పెట్టి, కానుకలను ఇవ్వదలచింది. వివరాల కోసం ఇప్పుడే sakshi.com ఓపెన్ చేయండి, జవాబు చెప్పండి.. బహుమతి గెలుచుకోండి అన్న లింకును క్లిక్ చేయండి.

ఎన్ని ఎడిషన్లు, ఎన్ని లక్షల చందాదారులతో సాక్షి ఆవిర్భవించింది?

ఈరోజు ప్రశ్న
ఎ) 25 ఎడిషన్లు-11 లక్షలు బి) 32 ఎడిషన్లు-10 లక్షలు
సి) 23 ఎడిషన్లు-12 లక్షలు డి) 31 ఎడిషన్లు-14 లక్షలు

నేడు జగనన్న విద్యా దీవెన నిధులు విడుదల

- 2022 అక్టోబర్–డిసెంబర్ త్రైమాసికానికి 9.86 లక్షల విద్యార్థులకు రూ.698.68 కోట్లు
- నేడు తిరువూరులో బటన్ నొక్కి డబ్బు జమ చేయనున్న సీఎం జగన్
- గత సర్కారు బకాయిలతో కలిపి ఇప్పటి వరకు రూ.13,311 కోట్లు సాయం
- పేద విద్యార్థుల ఉన్నత చదువు కోసం విప్లవాత్మక కార్యక్రమాలు


జగనన్న విద్యా దీవెన నిధులు పొందిన విద్యార్థులు(ఫైల్)

సాక్షి, అమరావతి : జగనన్న విద్యా దీవెన కింద గత ఏడాది (2022) అక్టోబర్–డిసెంబర్ త్రైమాసికానికి సంబంధించి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదివారం ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో కంప్యూటర్‌లో బటన్ నొక్కి నేరుగా 9.86 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.698.68 కోట్లు జమ చేయనున్నారు. విద్యార్థులకు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను క్రమం తప్పకుండా ఏ త్రైమాసికం ఫీజు ఆ త్రైమాసికం అయిన వెంటనే ప్రభుత్వం చెల్లిస్తున్న విషయం తెలిసిందే. గత ప్రభుత్వం అరకొరగా ఇచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు 2017 నుండి పెట్టిన బకాయిలు రూ.1,778 కోట్లతో కలిపి ఇప్పటి వరకు జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన క్రింద ప్రభుత్వం రూ.13,311 కోట్లు సాయం అందించింది. కుటుంబంలో ఎంత మంది చదువుతుంటే అంత మందికీ ఈ పథకాలను వర్తింప చేస్తూ పేద విద్యార్థుల ఉన్నత విద్యకు అండగా నిలుస్తోంది. ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు చదివే పేద విద్యార్థులు కాలేజీలకు చెల్లించాల్సిన పూర్తి ఫీజుల మొత్తాన్ని క్రమం తప్పకుండా చెల్లిస్తోంది. జగనన్న వసతి దీవెన కింద ఉన్నత చదువులు చదివే పేద విద్యార్థులు భోజన, వసతి ఖర్చుల కోసం ఇబ్బంది పడకుండా ఏటా రెండు వాయిదాలలో ఐటీఐ విద్యార్థులకు రూ.10 వేలు, పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ.15 వేలు, డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు అభ్యసించే వారికి రూ.20 వేల చొప్పున ఆర్థిక సాయం చేస్తోంది. తల్లుల ఖాతాల్లో వేయడం ద్వారా వారికి ప్రశ్నించే హక్కును, తమ పిల్లల చదువులు ఎలా సాగుతున్నాయో తెలుసుకునే అవకాశాన్ని కల్పించింది.

ఉన్నత విద్యకు ప్రోత్సాహం

- జాబ్ ఓరియెంటెడ్ కరిక్యులమ్‌తో ప్రస్తుత అవసరాలకు తగ్గట్లు పాఠ్యాంశాల్లో మార్పులు చేసి నాలుగేళ్ళ ఆనర్స్ డిగ్రీ కోర్సులు, విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించేలా కోర్సులు అందుబాటులోకి తెచ్చింది.
- కరిక్యులమ్‌లో 10 నెలల కంపల్సరీ ఇంటర్న్‌షిప్ పెట్టడం ద్వారా విద్యార్థులను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతోంది. 40 అంశాలలో నైపుణ్యం పెంపొందించేలా 1.62 లక్షల మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు మైక్రోసాఫ్ట్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ఇప్పటికే 1.07 లక్షల మందికి మైక్రోసాఫ్ట్ టెక్నాలజీలో, 73 వేల మందికి ఇతర అత్యాధునిక సాంకేతిక అంశాల్లో శిక్షణ పూర్తి చేసి, సర్టిఫికెట్స్ పంపిణీ చేసింది. దేశంలో ఒకే క్యాలెండర్ ఇయర్‌లో 1.75 లక్షల కంటే ఎక్కువ సర్టిఫికేషన్స్ సాధించిన ఏకైక రాష్ట్రంగా ఏపీ నిలిచింది.
- ఇంటర్ పాసై పై చదువులకు వెళ్లని విద్యార్థుల సంఖ్య 2018–19 లో 81,813 కాగా, వైఎస్ జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలు, సంస్కరణల వల్ల ఈ సంఖ్య గణనీయంగా తగ్గి 2022–23 నాటికి 22,387కు చేరింది.
- 2018–19లో 32.4 గా ఉన్న స్థూల నమోదు నిష్పత్తి (జీఈఆర్) 2020–21 సంవత్సరానికి 37.2కు పెరిగింది. రాబోయే రోజుల్లో జీఈఆర్ శాతం 70కి తీసుకువెళ్లేలా చర్యలు తీసుకుంది. 2018–19లో సగటున ప్రతి 100 మంది బాలురకు 81 మంది బాలికలు కళాశాలల్లో చేరితే 2020–21 నాటికి ఈ సగటు 94కు పెరిగింది.
- 2018–19 లో 37,000 గా ఉన్న క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ గణనీయంగా పెరిగి 2021–22కి 85,000 కు చేరడం విశేషం. విద్యా రంగంపై జగన్ ప్రభుత్వం గత 45 నెలల్లో మొత్తం రూ.57,642.36 కోట్లు వెచ్చించింది.
- 8వ తరగతి విద్యార్థులకు ఉచిత ట్యాబ్‌లు, నాడు –నేడు ద్వారా ఇప్పటికే అభివృద్ధి చేసిన పాఠశాలల్లో 6 వ తరగతి పైన ప్రతి క్లాస్ రూమ్‌లో ఉండేలా 30,213 ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్, 10,038 ఫౌండేషన్, ఫౌండేషన్ ప్లస్ స్కూళ్లలో స్మార్ట్ టీవీలు ఏర్పాటు చేస్తోంది.

నేడు సీఎం వైఎస్ జగన్ తిరువూరు పర్యటన

తిరువూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 19న (ఆదివారం) ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో పర్యటించనున్నారు. ఉదయం తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి 10.35 గంటలకు తిరువూరులోని వాహిని ఇంజనీరింగ్ కళాశాలకు చేరుకుంటారు. 11 గంటల నుంచి 12.30 గంటల వరకు మార్కెట్ యార్డ్ సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని, జగనన్న విద్యా దీవెన పథకం నిధులు విడుదల చేస్తారు. అనంతరం విద్యార్థులు, ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఆ తర్వాత తిరిగి తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు.

ఓట్ల లెక్కింపులో అక్రమాలపై సీఈసీకి వైఎస్సార్‌సీపీ ఫిర్యాదు

- పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఓట్ల రీకౌంటింగ్‌కు వినతి
- కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్‌కు, రాష్ట్ర సీఈవోకు లేఖలు

సాక్షి, అమరావతి: పశ్చిమ రాయలసీమ (వైఎస్సార్ – అనంతపురం –కర్నూలుజిల్లాల) పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపులో అక్రమాలు జరిగాయని వైఎస్సార్‌సీపీ కేంద్ర ఎన్నికల సంఘానికి (సీఈసీకి) ఫిర్యాదు చేసింది. అక్రమాలు సరిదిద్ది న్యాయం చేయడానికి రీకౌంటింగ్ నిర్వహించాలని విజ్ఞప్తి చేసింది. ఈమేరకు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్‌కు, రాష్ట్రంలోని కేంద్ర ఎన్నికల ముఖ్య అధికారికి (సీఈవోకు) శనివారం వేర్వేరుగా లేఖలు రాశారు. ఓట్ల లెక్కింపులో అక్రమాలపై రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశామని, రీకౌంటింగ్ జరపాలని కోరామని తెలిపారు. లెక్కింపులో అవకతవకలను గుర్తించి రిటర్నింగ్ అధికారులు ఒక కౌంటింగ్ సూపర్‌వైజర్‌ను మార్చడాన్ని లేఖలో ప్రస్తావించారు. 9వ రౌండ్‌లో 19వ టేబుల్ మీద ఆరు వైఎస్సార్‌సీపీ ఓట్లను టీడీపీ ఓట్లలో కలపడాన్ని గుర్తించి సంబంధిత అధికారికి ఫిర్యాదు చేయగా, పొరపాటును సరిదిద్దారని తెలిపారు. ఈ పొరపాటును సరిదిద్దుతూ జారీ చేసిన ప్రొసీడింగ్స్ కాపీని కూడా లేఖతో జత చేశారు. ఈ అవకతవకలతో పాటు మొత్తం లెక్కింపులో అక్రమాలు జరిగాయని వివరించారు. న్యాయాన్ని రక్షించడానికి మొత్తం అన్ని రౌండ్లు రీ కౌంటింగ్ జరిపేలా రిటర్నింగ్ అధికారికి ఉత్తర్వులు జారీ చేయాలని ఆ లేఖల్లో కోరారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ మాజీ ఎమ్మెల్యే కనక సుందరరావు

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సీఎం వైఎస్ జగన్



సాక్షి, అమరావతి: టీడీపీ సీనియర్ నేత, తాడేపల్లిగూడెం మాజీ ఎమ్మెల్యే పసల కనక సుందరరావు శనివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆయనతో పాటు పలువురు టీడీపీ నేతలు కూడా అధికార పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పార్టీ కండువాలు కప్పి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. శాసనసభలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ, పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌ను కలిసిన నూతన ఎమ్మెల్సీలు




సీఎం వైఎస్ జగన్‌ను కలిసి నూతన ఎమ్మెల్సీలు నర్తు రామారావు, సిపాయి సుబ్రహ్మణ్యం, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

సాక్షి, అమరావతి: ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరపున పోటీ చేసి విజయం సాధించిన నూతన ఎమ్మెల్సీలు మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు. అసెంబ్లీలోని సీఎం కార్యాలయంలో శనివారం నూతన ఎమ్మెల్సీలుగా ఎన్నికైన నర్తు రామారావు, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కవురు శ్రీనివాస్, వంకా రవీంద్రనాథ్, సిపాయి సుబ్రహ్మణ్యం ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారిని సీఎం జగన్ అభినందించారు. శాసనమండలి సభ్యులుగా తమకు అవకాశం కల్పించిన సీఎంకు నూతన ఎమ్మెల్సీలు కృతజ్ఞతలు తెలిపారు. పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూడా సీఎంను కలిసినవారిలో ఉన్నారు.

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలపై మాక్ పోలింగ్

ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు

సాక్షిఅమరావతి: ఎమ్మెల్యే కోటాలోని ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికకు సంబంధించి మాక్ పోలింగ్ నిర్వహించామని అసెంబ్లీ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాద్ రాజు తెలిపారు. ఈ నెల 23న ఎన్నిక ప్రక్రియ జరగనున్నదని పేర్కొన్నారు. మొత్తం ఏడు స్థానాలకు సంబంధించి వైఎస్సార్‌సీపీ తరపున ఏడుగురు అభ్యర్థులు పోటీ చేస్తున్నారని తెలిపారు. అందుకు సంబంధించి శనివారం అసెంబ్లీలోని వైఎస్సార్‌సీపీ శాసన సభాపక్ష కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలకు మాక్ పోలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. ఓటు ఎలా వేయాలనే అంశంపై అవగాహన కల్పించామని చెప్పారు.

ఓట్ల లెక్కింపులో అక్రమాలు జరిగాయి

- మా ఓట్లను టీడీపీ అభ్యర్థి ఖాతాలో వేశారు
- మూడో రౌండు నుంచే అనుమానాలు
- నైతిక విజయం మాదే
- పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల వైఎస్సార్‌సీపీ అభ్యర్థి రవీంద్రారెడ్డి


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి

సాక్షి ప్రతినిధి, అనంతపురం: పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపులో అక్రమాలు జరిగాయని వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి చెప్పారు. తనకు వచ్చిన ఓట్లను చాలావరకు టీడీపీ అభ్యర్థి ఖాతాలో కలిపారని, ఇందుకు కొందరు అధికారులు సహకరించారని తెలిపారు. శనివారం రాత్రి ఫలితాలు వెలువడిన అనంతరం మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్యతో కలిసి ఆయన జేఎన్‌టీయూ కళాశాలలో మీడియాతో మాట్లాడారు. మూడో రౌండు నుంచే తమకు కౌంటింగ్ ప్రక్రియపై అనుమానాలు వచ్చాయని చెప్పారు. ఈ అనుమానాలు 8వ రౌండులో ధృవపడ్డాయన్నారు. మొదటి రెండు రౌండ్లలో వెయ్యి వరకు మెజారిటీ వచ్చిందని, ఆ తర్వాత 20, 30కి పడిపోయిందని, ఎందుకిలా జరుగుతోందని అనుమానం వచ్చిందన్నారు. 8వ రౌండులో తనకు వచ్చిన ఓట్లలో అరిటింటిని టీడీపీ అభ్యర్థి బండిల్‌లో కట్టారని, ఇదే వ్యవహారం ముందు రౌండ్లలో కూడా జరిగి ఉంటుందని అన్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని, న్యాయం చేయాలని రిటర్నింగ్ ఆఫీసర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశామన్నారు. టీడీపీకి చెందిన జిల్లా నాయకులంతా స్వతంత్ర అభ్యర్థులకు ఏజెంట్లుగా కౌంటింగ్ కేంద్రంలోనే తిష్ట వేసి, దౌర్జన్యం చేశారన్నారు. తమ ఏజెంట్లను కొట్టి, ఐడీ కార్డులు చించేశారని, అలజడి సృష్టించారని చెప్పారు. ఇతర పార్టీలు బలపర్చిన అభ్యర్థుల ఓట్లతో టీడీపీ అభ్యర్థి గెలిచారని అన్నారు. సింగిల్‌గా తనకే ఎక్కువ ఓట్లు వచ్చాయని, ఎక్కువ మంది పట్టభద్రులు తనకే ఓటు వేశారని తెలిపారు. నైతిక విజయం తమదేనన్నారు.

కౌంటింగ్ కేంద్రం వద్ద నిరసన

ఓట్ల లెక్కింపులో అక్రమాలపై వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి కౌంటింగ్ కేంద్రం వద్ద కొద్దిసేపు నిరసన తెలిపారు. రీకౌంటింగ్ చేపట్టాలని డిమాండ్ చేశారు. కౌంటింగ్ కేంద్రంలో టీడీపీ నాయకుల వ్యవహారశైలి ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని మండిపడ్డారు. అధికారులు వారికి సర్దిచెప్పి నిరసన విరమింపజేశారు.

గేమ్ ఛేంజర్

వ్యూహాత్మక విధానాలతో విజయం



రాష్ట్ర ప్రభుత్వం సమ్మిట్ నిర్వహించడానికి ముందు రోడ్‌షోలు, వివిధ దేశాల దౌత్యవేత్తలతో సమావేశాలు, కర్టెన్‌రైజర్ కార్యక్రమాలు నిర్వహించాం. తద్వారా తీసుకున్న చర్యలు, వ్యూహాత్మక విధానాల ద్వారా విజయం సాధించాం. కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరి, ప్రపంచంలోనే దిగ్గజ పారిశ్రామికవేత్తలు అయిన రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ, కరణ్ అదానీ, నవీన్ జిందాల్, భారత్ బయోటెక్ కృష్ణా ఎల్ల, జీఎంఆర్ గ్రూప్స్, జీఎం రావు, ఇతరులు సమ్మిట్‌కు హాజరయ్యారు. ఇంధన శాఖలో రూ.9.05 లక్షల కోట్లు, పరిశ్రమలు, వాణిజ్యంలో రూ.3.38 లక్షల కోట్లు, పర్యాటక శాఖలో రూ.22,096 కోట్లు, ఐటీ, ఐటీ అనుబంధ రంగాల్లో రూ.41 వేల కోట్లు, వ్యవసాయ శాఖలో రూ.3,435 కోట్లు, పశు సంవర్థక శాఖలో రూ.1,020 కోట్లు చొప్పున రూ.13.11 లక్షల కోట్ల పెట్టుబడులతో 386 ఒప్పందాలు కుదుర్చుకున్నాం. పెట్టుబడులకు వాస్తవ రూపం తీసుకు రావడం కోసం సీఎస్ అధ్యక్షతన ఒక ప్రత్యేక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో వరుసగా మూడేళ్లలో రాష్ట్రం దేశంలోనే నంబర్ వన్‌గా నిలిచింది. కొత్తగా పరిశ్రమలు నెలకొల్పే వారి కోసం వైఎస్సార్ వన్ కింద 23 శాఖలకు సంబంధించి 96 క్లియరెన్స్‌లు 21 రోజుల్లో ఇస్తున్న ప్రభుత్వం ఏదైనా ఉందా అంటే అది ఏపీ ప్రభుత్వమే. గత టీడీపీ ప్రభుత్వ హయాంతో పోలిస్తే రాష్ట్రం నుంచి ఎగుమతులు బాగా పెరిగాయి. అప్పట్లో ఏటా సగటున రూ.90 వేల కోట్ల లోపు మాత్రమే ఎగుమతులు ఉండేవి. మా ప్రభుత్వం వచ్చాక రాష్ట్రం నుంచి 2019–20లో రూ.1.04 కోట్లు, 2020–21లో రూ.1.24 లక్షల కోట్లు, 2021–22లో రూ.1.43 లక్షల కోట్లు, 2022–23లో డిసెంబర్ వరకు రూ.1.18 లక్షల కోట్ల చొప్పున ఎగుమతులు నమోదయ్యాయి. రాష్ట్రంలో మూడు పారిశ్రామిక కారిడార్‌లు ఉన్నాయి. వీటి పరిధిలో 48 వేల ఎకరాల భూమి పరిశ్రమలు నెలకొల్పడానికి సిద్ధంగా ఉంది. మరోవైపు పరిశ్రమల్లో స్థానికులకు 75 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని చట్టం చేసిన ఏకైక ప్రభుత్వం కూడా మాదే. ఇదివరకెన్నడూ లేని విధంగా సీఎం జగన్ ఎంఎస్ఎంఈలకు రీస్టార్ట్, ఇతరత్రా చర్యలతో ప్రాధాన్యం ఇచ్చారు. తద్వారా 13 లక్షల మందికిపైగా ఉపాధి లభించింది. బకాయిలతో కలిపి రూ.2800 కోట్ల మేర ప్రోత్సాహకాలు అందించాం. మూడేళ్లలో రూ.56 వేల కోట్లకు పైగా పెట్టుబడులతో 111 భారీ పరిశ్రమలు తీసుకొచ్చాం. వీటిలో 73 వేల మందికిపైగా ఉపాధి పొందుతున్నారు. మరో 88 పరిశ్రమలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. రూ.16 వేల కోట్లతో మరో మూడు పోర్టులు, తొమ్మిది ఫిషింగ్ హార్బర్‌లను నిర్మిస్తున్నాం. రాష్ట్రానికి మంచి చేయాలని ఆలోచించిన నాయకులు నాడు వైఎస్సార్, నేడు సీఎం జగన్ మాత్రమే. టీడీపీ ప్రచారం అంతా అవాస్తవం. చంద్రబాబుకు చెందిన హెరిటేజ్ సంస్థను మేం ఇబ్బంది పెట్టామా? అనకాపల్లి జిల్లాలో ఉన్న హెరిటేజ్ ప్లాంట్ నాలుగేళ్లుగా పన్ను చెల్లించలేదు.

– గుడివాడ అమర్‌నాథ్, పరిశ్రమల శాఖ మంత్రి

విప్లవాత్మక మార్పులతో పెట్టుబడులు



సీఎం జగన్ అనేక విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నారు కాబట్టే రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయి. పరిశ్రమలకు విద్యుత్ శాఖ వెన్నెముక లాంటిది. ఇటీవల విశాఖలో మొత్తం రూ.13 లక్షల కోట్ల ఎంవోయూల్లో ఇంధన శాఖకు సంబంధించే రూ.8,85,515 కోట్ల పెట్టుబడులు ఉన్నాయి. 2017లో చంద్రబాబు రూ.85,571 కోట్ల ఎంవోయూలు చేసుకుని 45,895 మందికి ఉపాధి కల్పిస్తామని చెప్పినప్పటికీ ఎవరికీ ఉద్యోగాలు రాలేదు. 2018లో రూ.67,115 కోట్లతో ఎంవోయూలు చేసుకుంటే ఇందులో కూడా ఉద్యోగాలు జీరోనే. మేం చేసుకున్న ఒప్పందాలన్నీ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నాం. భూమి, నీళ్లు, ఇతర వనరులను సమర్థవంతంగా వాడుకునేలా కొత్త పాలసీలు తెచ్చాం. ఏ రాష్ట్రానికైనా పవర్ ఇచ్చేలా 2020లో రెన్యూవబుల్ ఎనర్జీ ఎక్స్‌పోర్ట్ పాలసీని తీసుకువచ్చాం. దీంతో సోలార్, ఎనర్జీ సంస్థలు వచ్చాయి. 29 పంప్డ్ స్టోరేజీ హైడ్రో పవర్ ప్రాజెక్టుల టెక్నికల్ కమర్షియల్ ఫీజబుల్ రిపోర్ట్ సిద్ధం చేశాం. మరికొన్ని చిన్న ప్రాజెక్టులకు నివేదికలు తయారు చేస్తున్నాం. మన దేశంలో 2030 నాటికి ఏడాదికి 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయాలనే భారత ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా చర్యలు చేపడుతున్నాం. పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి ప్రాజెక్టుల స్థాపనలో ఎకరాకు రూ.31 వేలు చొప్పున రైతులకు లీజు లభిస్తుంది.

– మంత్రి పెద్దిరెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి

ఆయనకు లోకజ్ఞానం ఉందా?



దేశంలోనే అతిపెద్ద పారిశ్రామికవేత్తలు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సమ్మిట్‌కు మాత్రమే వచ్చారంటే సీఎం జగన్ పట్ల వారు ఎంత నమ్మకంగా, సానుకూలంగా ఉన్నారో అర్థం చేసుకోవాలి. ఓ నాయకుడు తన పార్టీ పెట్టి పదేళ్లు అయ్యిందని సభ నిర్వహించి.. దారిన పోయే వారితో ఎంవోయూలు చేయించారని మాట్లాడారు. ఆ మనిషికి నిజంగా లోకజ్ఞానం ఉందా? పారిశ్రామిక వేత్తల గురించి కనీస అవగాహన ఉందా? పరిశ్రమలు తరలిపోతున్నాయి.. పారిశ్రామిక వేత్తలు రావడం లేదని టీడీపీ చేసిన గోబెల్స్ ప్రచారాన్ని గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌తో తిప్పికొట్టాం. 40 ఇయర్స్ ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్రబాబు నిర్వహించిన సదస్సులకు ఎప్పుడూ ఇలాంటి దిగ్గజ పారిశ్రామిక వేత్తలు రాలేదు. దేశంలోనే అత్యధిక వృద్ధి రేటుతో సీఎం అద్భుతంగా పరిపాలన చేస్తున్నారని స్వయంగా ముఖేష్ అంబానీ సమ్మిట్‌లో అన్నారు. జే అంటే జగన్.. జే అంటే జోష్.. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జగన్‌తోనే సాధ్యమని పునీత్ దాల్మియా ప్రశంసించారంటే ఇంతకంటే సర్టిఫికెట్ ఏం కావాలి? సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ అద్భుతమైన రీతిలో ముందుకు తీసుకెళ్తున్నారు. పర్యాటక రంగంలో రూ.21,941 కోట్ల పెట్టుబడులతో 129 ఎంవోయూలు చేసుకున్నాం.

– ఆర్కే రోజా, పర్యాటక శాఖ మంత్రి

టార్చ్ బేరర్ సీఎం జగన్



5 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలు, ఆశలను తన భుజస్కందాలపై వేసుకుని వాటిని నెరవేర్చడానికి ప్రయాణం చేస్తున్న టార్చ్ బేరర్ సీఎం జగన్. ఈ ప్రయాణంలో భాగంగా రాష్ట్ర యువత భవిష్యత్‌కు భరోసానిచ్చేలా గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ కార్యక్రమానికి రూపకల్పన చేశారు. తద్వారా దేశంతో పాటు, ప్రపంచాన్నే రాష్ట్రం వైపు చూసేలా చేశారు. ఈ సమ్మిట్ విజయవంతం అవ్వడంతో టీడీపీ నాయకులకు మైండ్ బ్లాంక్ అయింది. దీంతో వాళ్లు ఏం మాట్లాడుతున్నారో వాళ్లకే అర్థం కావడం లేదు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పెట్టుబడులు తెచ్చి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం కన్నా దోపిడీ చేయడంపైనే ఎక్కువ దృష్టి పెట్టారు. ఫైబర్ నెట్ లిమిటెడ్‌లో రూ.రెండు వేల కోట్లు దోపిడీ చేసిన చరిత్ర లోకేశ్ ది. సీమెన్స్ కుంభకోణం రూపంలో రూ.371 కోట్లు దోపిడీ చేశారు. ఈ కుంభకోణంపై ప్రస్తుతం దర్యాప్తు నడుస్తోంది. – అబ్బయ్య చౌదరి, ఎమ్మెల్యే

తొమ్మిది పద్దులకు శాసనసభ ఆమోదం

- 2023–24 బడ్జెట్ పద్దులపై చర్చ
- రూ.89,232.55 కోట్ల విలువైన పద్దులను ఆమోదించిన సభ



సాక్షి, అమరావతి: శాసనసభ సమావేశాల్లో భాగంగా శనివారం బడ్జెట్ పద్దులకు ఆమోదం లభించింది. ఇందులో భాగంగా రూ.89,232.55 కోట్ల విలువైన తొమ్మిది పద్దులను సభ ఆమోదించింది. అనంతరం వీటిపై సభ్యులు చర్చించారు. తర్వాత వారు అడిగిన పలు ప్రశ్నలకు మంత్రులు సమాధానం ఇచ్చారు. 2023–24 వార్షిక బడ్జెట్‌లో భాగంగా రోడ్లు–భవనాలు, జలవనరులు, ఇంధన, అటవీ, పర్యావరణ, శాస్త్ర– సాంకేతిక, గృహనిర్మాణం, బీసీ, సాంఘిక, గిరిజన, మైనార్టీ సంక్షేమం, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల నిర్వహణ పద్దులు ఏకగ్రీవంగా ఆమోదం పొందాయి.

రూ.21,756.69 కోట్లు వెచ్చించాం

మైనార్టీల సంక్షేమం అంటే నాడు వైఎస్సార్ గుర్తొస్తే.. నేడు వైఎస్ జగన్ గుర్తొస్తారు. మైనార్టీల సంక్షేమానికి చంద్రబాబు గత ఐదేళ్లలో రూ.2,665 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తే.. మా ప్రభుత్వం 45 నెలల కాలంలోనే రూ.21,756.69 కోట్లు వెచ్చించింది. దేశంలోనే తొలిసారిగా మైనార్టీలకు సబ్‌ప్లాన్ తీసుకొచ్చిన ప్రభుత్వం మాది. – అంజాద్‌బాషా, ఉప ముఖ్యమంత్రి

బీసీల కోసం ఆలోచించే ప్రభుత్వం

సీఎం జగన్ బీసీల జీవితాల్లో మార్పు కోసం అనేక నిర్ణయాలు తీసుకున్నారు. 56 బీసీ కార్పొరేషన్ల ఏర్పాటుతో పాటు నవరత్నాలతో ఆర్థిక భరోసా కల్పిస్తున్నారు. బీసీల సంక్షేమం కోసం నిరంతరం ఆలోచించే ప్రభుత్వం ఇది.

– చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి

17 వేల జగనన్న కాలనీలు

ఏపీలో 13 వేల గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఇప్పుడు రాష్ట్రంలో 17 వేల జగనన్న కాలనీలు రూపుదిద్దుకుంటున్నాయి. ప్రతి మహిళకు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల ఆస్తిని సీఎం జగన్ ఇంటి స్థలం రూపంలో అందించారు. ఇంకా ఎక్కడైనా అర్హులు ఉంటే వారికి కూడా ఇళ్ల స్థలాలు అందిస్తాం.

– జోగి రమేష్, గృహ నిర్మాణ శాఖ మంత్రి

ప్రాజెక్టులపై దృష్టి పెట్టాలి



రాష్ట్రంలో ఇరిగేషన్‌పై పేటెంట్ రైట్ వైఎస్సార్‌కే ఉంది. పోలవరం నిర్మాణంతోపాటు సర్ ఆర్థర్ కాటన్ కట్టడాల ఆధునికీకరణ పనులు ఆయన హయాంలోనే జరిగాయి. ఇప్పుడు వాటిపై దృష్టి సారించాల్సిన సమయం వచ్చింది. దెబ్బతిన్న కాటన్ ప్రాజెక్టుకు మరమ్మతులు చేయాలి. కోనసీమ ప్రాంతంలో నీరందని పరిస్థితి ఉంటే రైతుల ఆయిల్ ఇంజన్లకు నగదు ఇవ్వాలి. ముంపు చర్యలను కూడా శాశ్వతంగా పరిష్కరించాలి. – చిర్ల జగ్గిరెడ్డి, ప్రభుత్వ విప్

గతం కంటే అధికంగా కేటాయింపులు



గతేడాదితో పోలిస్తే గిరిజన సంక్షేమానికి 18 శాతం అదనంగా ఈసారి బడ్జెట్‌లో ప్రభుత్వం కేటాయించింది. సబ్‌ప్లాన్ కింద 13 శాతం ఎక్కువగా కేటాయింపులు చేసింది. గత టీడీపీ ప్రభుత్వం ఐదేళ్లలో గిరిజనుల సంక్షేమానికి రూ.12,600 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. జగన్ ప్రభుత్వం 45 నెలల్లోనే రూ.16,975 కోట్లు ఖర్చు చేసింది. ఐదేళ్లు పూర్తయ్యే సరికి రూ.22 వేల కోట్లు ఖర్చు చేయనున్నాం.

– పీడిక రాజన్నదొర, ఉప ముఖ్యమంత్రి

మైనార్టీల అభ్యున్నతికి అండగా..



రాష్ట్ర ప్రభుత్వం పేదలకు విద్య, వైద్యం, ఇళ్లు, సంక్షేమ పథకాలతో భరోసా ఇస్తోంది. విద్య దగ్గర నుంచి పెళ్లి వరకు అన్ని రకాల సాయం అందిస్తూ మైనార్టీల అభ్యున్నతికి అండగా నిలుస్తోంది. వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణకు మరింత పటిష్ట చర్యలు చేపట్టాలి.

– హఫీజ్‌ఖాన్, ఎమ్మెల్యే

వైఎస్సార్ తర్వాత జగన్ ఒక్కరే..



పేదలకు ఇళ్లే స్వర్గసీమ. మహానేత వైఎస్సార్ తర్వాత పేదలకు ఇళ్ల గురించి ఆలోచించిన వ్యక్తి.. సీఎం జగన్. రాష్ట్రంలో 30 లక్షలకు పైగా ఇళ్ల స్థలాలు ఇస్తే.. మా రాయదుర్గం నియోజకవర్గంలోనే 13 వేల మందికి పట్టాలు ఇచ్చారు.

– కాపు రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే

రోడ్ల పనులను వేగంగా పూర్తి చేయాలి



గత ప్రభుత్వం చేసిన పాపాలకు రోడ్లపై తిరగలేని పరిస్థితి ఉంది. పైగా ఇప్పుడే రోడ్లు దెబ్బతిన్నట్టు టీడీపీ దుష్ప్రచారం చేస్తోంది. ఈ బడ్జెట్‌లో రూ.9 వేల కోట్లకుపైగా రోడ్లకు కేటాయించడం హర్షణీయం. ఆయా రోడ్ల పనులను వేగంగా పూర్తి చేయాలి. – కరణం ధర్మశ్రీ, ప్రభుత్వ విప్

ఎస్సీలకు ఇంటింటికీ సంక్షేమం..



రాష్ట్రంలో ఎస్సీలకు ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయి. ఎస్సీల సంక్షేమానికి గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.33 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. మా ప్రభుత్వం నాలుగేళ్లలోనే రూ.52 వేల కోట్లు ఖర్చు చేసింది.

– కొరముట్ల శ్రీనివాసులు, ప్రభుత్వ విప్

విద్యుత్ ఉత్పత్తి పెరిగింది



ఇప్పటి వరకు మా ప్రభుత్వం ఉచిత విద్యుత్‌కు రూ.27,800 కోట్లు ఖర్చు చేసింది. ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ నష్టాలను తగ్గించాలని కేంద్రం చెప్పినట్టు స్మార్ట్ మీటర్లు పెడుతుంటే టీడీపీ దుష్ప్రచారం చేస్తోంది. సమృద్ధిగా వర్షాలు పడటంతో డ్యాములు నిండాయి. ఫలితంగా విద్యుత్ ఉత్పత్తి పెరిగింది. – కిలారి రోశయ్య, ఎమ్మెల్యే

బీసీలకు ఉన్నత పదవులు..



దేశ చరిత్రలోనే ఎక్కడా లేనివిధంగా 139 బీసీ కులాలకు 56 కార్పొరేషన్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. బీసీలను సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి పథంలో నడిపిస్తోంది. చంద్రబాబు బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటే.. నేడు జగన్ ప్రభుత్వంలో బీసీలకు ఉన్నత పదవులు దక్కుతున్నాయి.

– ఉమాశంకర్ గణేష్, ఎమ్మెల్యే

అన్ని రంగాల్లో గిరిజనులు ముందుకు



సామాజికంగా, రాజకీయంగా గిరిజనులను పైకి తీసుకొస్తున్న ఏకైక ప్రభుత్వం మాది. గతంలో ఎన్నడూ లేని విధంగా గిరిజనులు ప్రస్తుతం అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్నారు. ఇప్పుడు ఆంగ్లంలోనూ విద్యనభ్యసిస్తున్నారు. గురుకులాల్లో ఆరోగ్య, భద్రత చర్యలను మరింత మెరుగుపర్చాలి. ప్రస్తుత హైస్కూళ్లను ఇంగ్లిష్ మీడియం కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేయాలి. అటవీ ఉత్పత్తుల సంతల ఆధునికీకరణ, ప్రాసెసింగ్ యూనిట్ల అభివృద్ధి చేపట్టాలి.

– విశ్వాసరాయ కళావతి, ఎమ్మెల్యే

రాష్ట్ర మహిళలకు ఆర్థికంగా అగ్రస్థానం



ఓఈసీడీలోని అభివృద్ధి చెందిన 38 దేశాల్లో అవలంబిస్తున్న యాక్షన్ ప్లాన్ మన రాష్ట్రంలో అమలవుతోంది. దేశంలోనే మన రాష్ట్ర మహిళలు ఆర్థికంగా అగ్రస్థానంలో నిలుస్తున్నారు. మహిళా భద్రత, శిశు సంరక్షణకు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యం ఇస్తోంది. అర్హులైన దివ్యాంగులకు అవసరమైన సాయాన్ని సత్వరం అందించేలా మరింత కృషి చేయాలి.

– కంగాటి శ్రీదేవి, ఎమ్మెల్యే

మీడియా పాయింట్

పేదలకు ఉచితంగా విద్య అందిస్తున్న సీఎం జగన్



సాక్షి, అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతోపాటు అగ్రవర్ణాల్లోని పేదలకు విద్యను ఉచితంగా అందిస్తున్నారు. 2023–24 బడ్జెట్‌లో జగనన్న విద్యాదీవెన కోసం రూ.2008 కోట్లు కేటాయించారు. చంద్రబాబు పాలనలో ఫీజు రీయింబర్స్‌మెంట్ 40 శాతం దాటలేదు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక 100 శాతం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చేస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో ఆదివారం ఉదయం సీఎం వైఎస్ జగన్ 'జగనన్న వసతి దీవెన' నాలుగో విడత ప్రారంభిస్తారు. జిల్లా విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.

– ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్

విద్య, వైద్యానికే అధిక ప్రాధాన్యం



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. పేద విద్యార్థులు సైతం కార్పొరేట్ స్థాయి విద్యను ఇంగ్లిష్ మీడియంలో అభ్యసించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పించారు. పేదలు ఇంగ్లిష్ మీడియం చదవకూడదని చంద్రబాబు కోర్టుల్లో కేసు వేసి అడ్డుకునే ప్రయత్నం చేసినా తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా వచ్చి పేదలకు మేలు జరిగింది. మన రాష్ట్రంలో విద్యా రంగంలో ప్రవేశపెట్టిన సంస్కరణలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఏ ఇంటికి వెళ్లినా విద్యా దీవెన ద్వారా ఉన్నత చదువులకు లక్షల రూపాయలు ప్రభుత్వం అందిస్తోందని చెబుతున్నారు. మెడిసిన్ చదువుతున్న ఓ విద్యార్థికి రూ.22 లక్షలు ప్రభుత్వం అందించినట్టు గుర్తించాము.

– ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను

ప్రతి విద్యార్థీ ఉన్నత చదువులు చదవాలని సీఎం ఆకాంక్ష



రాష్ట్రంలోని ప్రతి విద్యార్థీ ఉన్నత చదువులు చదవాలనే ఆకాంక్షతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యా రంగంలో అనేక సంస్కరణలు తెచ్చారు. ఆర్థిక ఇబ్బందులతో ఏ పేద విద్యార్థీ చదువుకు దూరం కాకూడదని ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు. గత మూడున్నరేళ్లలో విద్యా రంగానికి వివిధ పథకాల కింద దాదాపు రూ.53 వేల కోట్లు ఖర్చు చేశారు.

– ఎమ్మెల్యే మల్లాది విష్ణు

ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలి



విద్యా సంస్కరణలో భాగంగా కిలోమీటరు దూరంలోని ప్రాథమిక పాఠశాలల్లోని 3, 4, 5 తరగతుల విద్యార్థులను సమీపంలోని ఉన్నత పాఠశాలల్లో విలీనం చేస్తున్నారు. తరువాతి సంవత్సరం నుంచి 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలను ఉన్నత పాఠశాలల్లో విలీనం చేయనున్నారు. 3, 4, 5 తరగతి విద్యార్థులకు క్లాస్ టీచర్లతో కాకుండా సబ్జెక్టు టీచర్లను ఏర్పాటు చేస్తున్నారు. దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలి. రాష్ట్రంలో అన్యాక్రాంతమైన వక్ఫ్ భూములను స్వాధీనం చేసుకొని మైనార్టీల సంక్షేమానికి వినియోగించాలి.

– పీడీఎఫ్ ఎమ్మెల్సీ షేక్ షాబ్జీ

గొడవ చేయడం.. ఆపై సస్పెండ్ అవడం..

అసెంబ్లీ కార్యక్రమాలకు టీడీపీ నిత్యం ఆటంకం.. ఆ పార్టీ ప్రధాన అజెండా ఇదే..

- స్పీకర్ పోడియం ఎక్కి మరీ నినాదాలు
- స్పీకర్ ముఖంపైకి కాగితాలు విసురుతూ అరుపులు
- చివరకు సస్పెండ్ అయి బయటకు వెళ్లిన వైనం
- శాసనసభ ప్రారంభం నుంచి టీడీపీ సభ్యుల తీరు ఇదే..



స్పీకర్‌పై కాగితాలు విసురుతున్న టీడీపీ సభ్యులు

సాక్షి, అమరావతి: శాసనసభా కార్యక్రమాలకు ఆటంకం కల్పిస్తూ గొడవ చేయడం.. తద్వారా సస్పెండ్ అయి బయటకు వెళ్లిపోవడమే ప్రధాన అజెండాగా టీడీపీ సభ్యులు శనివారం కూడా రచ్చకు దిగారు. పార్టీ శాసనసభ ఉపనాయకుడిగా ఉన్న అచ్చెన్నాయుడు సహా టీడీపీ సభ్యులందరూ స్పీకర్ పోడియంపైకెక్కి పెద్దపెట్టున నినాదాలు చేయడమే కాకుండా పదేపదే కాగితాలు చింపి స్పీకర్‌పై విసరడం ప్రారంభించారు. స్పీకర్‌కు అడ్డంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఆయన కుర్చీచుట్టూ మూగి దాదాపు దాడిచేసేలా వ్యవహరించి సభ సాగకుండా అడ్డుకునే ప్రయత్నం చేశారు. స్పీకర్ ఎంతో ఓపిగ్గా వారికి నచ్చచెప్పే ప్రయత్నం చేసినా వినిపించుకోకుండా పోడియంపైనే నిలబడి నినాదాలు కొనసాగించారు. చివరకు తమను సస్పెండ్ చేసిన తరువాత టీడీపీ సభ్యులు శాంతించి బయటకు వెళ్లిపోయారు.

సభ ప్రారంభం నుంచే..

అసెంబ్లీ శనివారం ప్రారంభం నుంచే టీడీపీ సభ్యులు ప్లకార్డులతో నినాదాలు చేస్తూ అల్లరి మొదలుపెట్టారు. నిబంధనల ప్రకారం ఏదైనా ప్రజాసమస్యపై అసెంబ్లీలో అత్యవసరంగా చర్చించాల్సిన అంశంపై మాత్రమే సభలో వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించాల్సి ఉంది. అందుకు భిన్నంగా సీఎం వైఎస్ జగన్ ఢిల్లీ పర్యటనపై చర్చ చేపట్టాలంటూ టీడీపీ తీర్మానాన్ని ప్రతిపాదించింది. ప్రశ్నోత్తరాల కార్యక్రమం చేపట్టడానికి స్పీకర్ తమ్మినేని ఉపక్రమించక ముందునుంచే వారు నినాదాలు మొదలుపెట్టారు. అచ్చెన్నాయుడు సహా టీడీపీ సభ్యులంతా స్పీకర్ పోడియం వద్దకు చేరుకుని నినాదాలిచ్చారు. ఈ సమయంలో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ కలుగజేసుకుని టీడీపీ సభ్యులకు రోజూ ఇదో అలవాటుగా మారిందని, ఎప్పుడు సస్పెండ్ అయి బయటకు వెళ్లిపోదామా.. అని గొడవ సృష్టిస్తున్నారన్నారు. సీఎం పర్యటనపై వాయిదా తీర్మానం ఇవ్వడమన్నది దేశ చరిత్రలో ఎక్కడా జరిగి ఉండదన్నారు. అసలు వారికి వాయిదా తీర్మానం అర్థం తెలుసా.. అని నిలదీశారు. చంద్రబాబు సీఎంగా ఉన్నకాలంలో 30 సార్లు ఢిల్లీ వెళ్లివచ్చారని దానిపై చర్చిద్దామా? అని ప్రశ్నించారు. సీఎం జగన్ రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ అంశాలను పరిష్కరింపచేయడానికి ఢిల్లీ వెళ్లారని, చంద్రబాబు ఢిల్లీ వెళ్లి ఏంచేసేవారో అందరికీ తెలుసునన్నారు. ఆదివారం కూడా అసెంబ్లీ పెడుతున్నారని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించగా.. మంత్రి బుగ్గన స్పందిస్తూ, ఆదివారం సభ పెట్టాలని ప్రతిపాదించింది అచ్చెన్నాయుడేనని, ఆయన్ని గౌరవిస్తూ సీఎం అందుకు అంగీకరిస్తే దానిపై ఇప్పుడు విమర్శించడం సిగ్గుచేటన్నారు.

మంత్రి బుగ్గన, దాడిశెట్టి ఆక్షేపణ

టీడీపీ సభ్యులు స్పీకర్ ముఖంపైకి పేపర్లు విసిరేయడం పట్ల మంత్రి బుగ్గన సహా అధికార పార్టీ సభ్యులు తీవ్రంగా ఆక్షేపించారు. టీడీపీ తీరు మారడంలేదని, రోజూ గొడవచేసి బయటకు వెళ్లిపోవడమే వారి అజెండాగా ఉందని మంత్రి బుగ్గన మండిపడ్డారు. సభను ఆర్డర్‌లో ఉంచడమో, వాయిదా వేయడమో, లేదంటే వారిని సస్పెండ్ చేయడమో ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌ను ఆయన కోరారు. ఓ జాతీయ పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండి కూడా అచ్చెన్నాయుడు పోడియంపైకి ఎక్కడం సిగ్గుచేటని మంత్రి దాడిశెట్టి రాజా విమర్శించారు. ఎంత చెప్పినా టీడీపీ సభ్యుల తీరు మారకపోవడంతో వారిని సస్పెండ్ చేసేలా మంత్రి బుగ్గన తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఇందుకు స్పీకర్, సభ ఆమోదంతో టీడీపీ సభ్యులు సస్పెండ్ అయ్యారు. అనంతరం బయటకు వెళ్లిపోయారు.

ఐదు ప్రశ్నలు టీడీపీవే.. అయినా..

శాసనసభలో శనివారం చేపట్టిన ప్రశ్నోత్తరాలలో మొదటి ప్రశ్న టీడీపీ సభ్యులదే. మాండమస్ తుపానులో పంట నష్టపోయిన రైతులకు పరిహారం గురించి ప్రశ్న ఉన్నా ఆ పార్టీ నేతలు పట్టించుకోలేదు. అంతేకాక.. మొత్తం 10 ప్రశ్నల్లో ఐదు టీడీపీ సభ్యులిచ్చిన ప్రశ్నలే. అయినా వాటి పరిష్కారానికి ప్రభుత్వం ఏమి చెబుతుందో వినకుండా వాయిదా తీర్మానం పేరిట నినాదాలతో సభలో గందరగోళం సృష్టించారు.

'మండలి'లోనూ అదే తంతు!

- టీడీపీ ఎమ్మెల్సీల వాయిదా తీర్మానం
- చైర్మన్ తిరస్కరణ, అయినా పోడియంలోకి వెళ్లి నినాదాలు
- మంత్రులు సమాధానం చెబుతామన్నా, ముఖ్యమంత్రే మాట్లాడాలని డిమాండ్
- చివరకు సభను బాయ్‌కాట్ చేసి వెళ్లిపోయిన టీడీపీ ఎమ్మెల్సీలు

సాక్షి, అమరావతి: రాష్ట్ర విభజన జరిగిన వెంటనే అమలుకావాల్సిన హామీలలో అప్పటి సీఎం చంద్రబాబు తన ఐదేళ్ల కాలంలో ఒక్కటీ సాధించకపోగా.. తన స్వార్థం కోసం, స్వలాభం కోసం ప్రత్యేక హోదాను తాకట్టు పెట్టారని శాసన మండలిలో మంత్రులు ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనలపై సభలో చర్చించాలంటూ టీడీపీ ఎమ్మెల్సీలు 'మండలి'లోనూ వాయిదా తీర్మానం ఇవ్వడంతో పాటు, దానిని చైర్మన్ తిరస్కరించిన తర్వాత కూడా చర్చకు పట్టుబట్టడాన్ని మంత్రులు బొత్స సత్యనారాయణ, అంబటి రాంబాబు, కాకాణి గోవర్ధన్‌రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. 2014–19 మధ్య విభజన హామీల సాధనలో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని.. పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా కేంద్ర ప్రభుత్వమే నిర్మించాల్సి ఉన్నప్పటికీ, చంద్రబాబు తన స్వలాభం కోసం ప్రత్యేక హోదాను తాకట్టు పెట్టారని విమర్శించారు.

చర్చకు కాదు... రచ్చకే..

శనివారం ఉదయం 'మండలి' ప్రారంభం కాగానే, 2019 నుంచి సీఎం ఢిల్లీ పర్యటనలపై చర్చ జరపాలంటూ టీడీపీ ఎమ్మెల్సీలు వాయిదా తీర్మానం ఇవ్వగా, చైర్మన్ మోషేన్‌రాజు దానిని తిరస్కరించారు. దీంతో టీడీపీ ఎమ్మెల్సీలు పోడియంలోకి వెళ్లి ఆందోళనకు దిగారు. మంత్రి అంబటి జోక్యం చేసుకుని, సీఎం ఢిల్లీ పర్యటన అధికారిక పర్యటన అని, దానిపై ప్రభుత్వం తరఫున మంత్రులుగా తాము చెబుతామని బదులిచ్చారు. కానీ, ముఖ్యమంత్రే దీనిపై ప్రకటన చేయాలని మండలిలో ప్రతిపక్ష నేత యనమల, ఇతర టీడీపీ ఎమ్మెల్సీలు డిమాండ్ చేశారు. దీంతో ఈ సమావేశాలు మరికొన్ని రోజులపాటు కొనసాగుతాయి కాబట్టి ఏదో ఒక రోజు, సీఎం మాట్లాడే అవకాశం ఉందని మంత్రి అంబటి చెప్పారు. అయినా, ఇప్పుడే సీఎం ఆ ప్రకటన చేయాలని టీడీపీ నేతలు పట్టుబట్టారు. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి జోక్యం చేసుకుని చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు 34 సార్లు ఢిల్లీ వెళ్లారని, ఎప్పుడన్నా ఆ పర్యటనలపై అసెంబ్లీలో, మండలిలో చర్చ జరిపిన ఉదంతాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో.. టీడీపీ సభ్యులు తమ సీట్లలోకి వెళ్లాలని మండలి చైర్మన్ పదేపదే సూచన చేసినా వారి తీరు మారలేదు. చివరకు టీడీపీ సభ్యులే తాము సభ నుంచి ఈ ఒక్క రోజుకి బాయ్‌కాట్ చేసి వెళ్తున్నామని ప్రకటించి బయటకు వెళ్లిపోయారు.

ఉద్యోగులకు బకాయిలు లేవు

పీఎఫ్, డీఏ బకాయిలు మాత్రమే కొంతమేర పెండింగ్‌లో ఉన్నాయి

శాసనమండలిలో ఆర్థిక మంత్రి బుగ్గన ప్రకటన

సభ్యుల ప్రశ్నలకు పలువురు మంత్రుల సమాధానాలు



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ఉద్యోగుల రెగ్యులర్ జీతభత్యాలు, బకాయిలు, ఉద్యోగుల మెడికల్ రీయింబర్స్‌మెంట్, ఆరోగ్య బీమా, ఏపీజీఎల్ఐ రుణాలు, కంప్యూటర్, హౌస్ బిల్డింగ్, కారు, బైక్, విద్య, పండుగ అడ్వాన్సులు, ప్రయాణ భత్యం, తదితరాలకు సంబంధించి ఎలాంటి బకాయిలు లేవని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ శనివారం శాసనమండలి ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో ప్రకటించారు. తాను ఈ ప్రకటన చేస్తున్న సమయానికి పింఛనుదారులకు సైతం పెన్షన్ బకాయిలు, ఏపీజీఎల్ఐ తుది చెల్లింపులు, జీఐఎస్, వైద్య ఖర్చుల చెల్లింపులు, ఆర్జిత సెలవులు నగదుగా మార్చుకోవడం, పారితోషికాలు, పింఛన్ల మార్పిడికి సంబంధించి ఎలాంటి బకాయిలు పెండింగ్‌లో లేవని వెల్లడించారు. అయితే ఉద్యోగులకు సాధారణ భవిష్య నిధి, డీఏ, సరెండర్ లీవు బకాయిలు కొంత మేర మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అలాగే పింఛనుదారుల కరువు భత్యం బకాయిలు కొంత మేర చెల్లించాల్సి ఉందని చెప్పారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక అనేక ఉద్యోగ సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సవరించిన అంచనాల ప్రకారం.. రాష్ట్ర ప్రభుత్వ మొత్తం సొంత ఆదాయం రూ.98,900 కోట్లు ఉందన్నారు. ఇందులో ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, పింఛనుదారుల చెల్లింపులకే దాదాపు రూ.80 వేల కోట్లు ఖర్చవుతోందని వివరించారు. రాష్ట్ర ప్రజలందరి సంక్షేమం ప్రభుత్వ ప్రాధాన్యత అని.. ఇందులోనే ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కూడా కలిసి ఉందన్నారు.

33.68 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ



మార్చి 15 నాటికి రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ద్వారా 33,68,398.72 లక్షల మెట్రిక్ టన్నుల మేర ధాన్యాన్ని సేకరించామని వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. ఇందుకు గాను 6,03,490 మంది రైతులకు రూ.6,834.87 కోట్లు చెల్లించామని చెప్పారు.

అంబేడ్కర్ విగ్రహ నిర్మాణ పనులు వేగవంతం



గుంటూరు జిల్లా అమరావతిలో గత ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం, స్మృతివనం పనులు నిధులు లేక జరగలేదని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు. ఈ నేపథ్యంలో సీఎం వైఎస్ జగన్ నేతృత్వంలోని ప్రస్తుత ప్రభుత్వం విజయవాడ స్వరాజ్ మైదానంలో రూ.268.46 కోట్లతో 125 అడుగుల డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తోందన్నారు. దీనికి సంబంధించి కొన్ని పనులు పూర్తికాగా మరికొన్ని పురోగతిలో ఉన్నాయని చెప్పారు. కాగా, ఎస్సీ సబ్ ప్లాన్ కింద 2022–23లో రూ.18,518.29 కేటాయించగా, ఫిబ్రవరి నాటికి రూ.13,112.36 కోట్లు ఖర్చు చేశామన్నారు.

గత ప్రభుత్వంలో యాడ్స్ ఖర్చు రూ.449 కోట్లు



గత ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో పత్రికల్లో ప్రకటనల కోసం రూ.449 కోట్లు ఖర్చు పెట్టిందని సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ చెప్పారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఇప్పటివరకు రూ.128.38 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. టీడీపీ ప్రభుత్వంలో కొన్ని ఏజెన్సీల ద్వారా ప్రకటనలు ఇచ్చేవారని.. 15 శాతం కమీషన్లు ఇస్తేనే ఏజెన్సీలు పత్రికలకు ప్రకటనలు ఇచ్చేవన్నారు. తమ ప్రభుత్వం ఆ వృథాను అరికట్టి నేరుగా మంత్రిత్వ శాఖ ద్వారానే ప్రకటనలు ఇస్తోందని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాడు–నేడును స్వాగతించిన మండలి



రాష్ట్ర ప్రభుత్వం నాడు–నేడు కింద ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడాన్ని శాసనమండలి స్వాగతించింది. ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో జరిగిన చర్చ సందర్భంగా పీడీఎఫ్ సభ్యులతో పాటు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు ప్రభుత్వ విధానాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ 2023–24లో విద్యకు రూ.30 వేల కోట్లు కేటాయించామన్నారు. రాష్ట్రంలో 60.6శాతం మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుతున్నారన్నారు. నాడు–నేడు కింద 56,572 పాఠశాలలను సుమారు రూ.16వేల కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా 25,552 అదనపు గదులను నిర్మిస్తున్నామన్నారు. రాష్ట్రంలో సగటున ఏటా 72 లక్షల మంది విద్యార్థులు పాఠశాలల్లో చదువుతున్నారన్నారు. 2018–19లో ప్రభుత్వ పాఠశాలల్లో 36 లక్షల మంది విద్యార్థులు ఉంటే.. అది నాడు–నేడు తర్వాత 43 లక్షలు దాటిందని గుర్తు చేశారు.

31,594 ఎకరాల వక్ఫ్ భూముల ఆక్రమణ



రాష్ట్రంలో 65,783.83 ఎకరాల మేర వక్ఫ్ భూములు ఉన్నాయని డిప్యూటీ సీఎం అంజాద్ బాషా తెలిపారు. అందులో 31,594.20 ఎకరాలు గతంలో వివిధ ప్రభుత్వాల సమయంలో ఆక్రమణల పాలయ్యాయనని చెప్పారు. ఇలా కబ్జాలో ఉన్న వక్ఫ్ భూముల స్వాధీనానికి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందన్నారు. 580.32 ఎకరాలను ఇప్పటివరకు స్వాధీనం చేసుకున్నామని వివరించారు.

రహదారుల నిర్మాణం, మరమ్మతులకు రూ.3,824.75 కోట్లు



రాష్ట్రంలో రహదారుల నిర్మాణం, మరమ్మతులకు రూ.3,824.75 కోట్లు వ్యయం చేశామని రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా తెలిపారు. రెండో దశ కింద రూ.1,816.50 కోట్లు కేటాయించామన్నారు. కాగా, ఏపీ ఫైబర్‌నెట్ లిమిటెడ్‌లో జరిగిన కుంభకోణంపై 2021లో సీఐడీ కేసు నమోదు చేసిందని పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చెప్పారు. ఇప్పటికే నలుగురిని అరెస్ట్ కూడా చేసిందని సభ్యుల అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు.

అవినాష్ కోసమే సీఎం ఢిల్లీ పర్యటన: టీడీపీ

సాక్షి, అమరావతి: ఎంపీ అవినాష్‌రెడ్డిని కాపాడడానికే సీఎం జగన్ ఢిల్లీ పర్యటనకు వెళ్లారని టీడీపీ నేతలు ఆరోపించారు. అసెంబ్లీ వెలుపల శనివారం టీడీపీ ఎమ్మెల్యేలు అచ్చెన్నాయుడు, రామానాయుడు, డీబీవీ స్వామి, ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. విభజన చట్టంలోని హామీల సాధన కోసమే సీఎం జగన్ ఢిల్లీ వెళ్లారని ఆర్థిక మంత్రి ఆవు కథ చెప్పారని విమర్శించారు. బడ్జెట్ సమావేశాలు జరుగుతుండగా ఢిల్లీ వెళ్లారు కాబట్టే ఏమి సాధించడానికి వెళ్లారో చెప్పాలని వాయిదా తీర్మానం ఇచ్చినట్లు తెలిపారు. మరోవైపు పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ఒంటరిగా అసెంబ్లీ వెలుపల టిడ్కో ఇళ్ల కోసమంటూ ప్లకార్డు పట్టుకుని నిరసన తెలపడం చర్చనీయాంశమైంది.

ఇది సంక్షేమాభివృద్ధి బడ్జెట్

- శాసన మండలిలో బడ్జెట్‌పై చర్చలో సభ్యులు
- సంక్షోభంలోనూ రాష్ట్రం 11.42 శాతం వృద్ధి సాధించింది
- రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించింది : పండుల రవీంద్ర
- పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన అద్భుతం : విఠపు



పండుల రవీంద్ర



వి.బాలసుబ్రహ్మణ్యం

సాక్షి, అమరావతి: సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం 2023–24 బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందని శాసన మండలిలో పలువురు సభ్యులు కొనియాడారు. ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రవేశపెట్టిన 2023–24 బడ్జెట్‌పై మండలిలో చర్చను శనివారం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ పండుల రవీంద్ర ప్రారంభించారు. కోవిడ్ వంటి సంక్షోభాలను ఎదుర్కొంటూ రాష్ట్రం 11.42 శాతం వృద్ధి రేటును సాధించిందని రవీంద్ర చెప్పారు. పెట్టుబడుల సదస్సులో దిగ్గజ కార్పొరేట్ సంస్థల నుంచి రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించిందన్నారు. మానవవనరుల అభివృద్ధికి పెద్ద పీట వేసిందన్నారు. మరో ఎమ్మెల్సీ రఘు రాజు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యం ఇవ్వడాన్ని స్వాగతించారు. మొత్తం బడ్జెట్‌లో 19.8 శాతం ఈ వర్గాలకు కేటాయించారని, కానీ ఇతర రాష్ట్రాల్లో 3 శాతం మించి కేటాయించడంలేదని వివరించారు. పీడీఎఫ్ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించడాన్ని కొనియాడారు. రాష్ట్రవ్యాప్తంగా 90,000కు పైగా తరగతి గదులు ఉంటే అదనంగా మరో 25,000 తరగతి గదులు నిర్మించడం అద్భుతమైన విషయమని అన్నారు. ఇల్లా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇది నగదు బదిలీ బడ్జెట్‌గా వ్యాఖ్యానించారు. వాకాటి నారాయణ రెడ్డి మాట్లాడుతూ పెన్నా వరదల్లో కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్టు, సోమేశ్వర ఆలయాన్ని తక్షణం పునరుద్ధరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మతపరమైన వ్యాఖ్యలు చేయడంతో సభలో కొద్దిసేపు గందరగోళం నెలకొంది. డొక్కా మాణిక్యవరప్రసాద్ కలుగుజేసుకొని సభలో మతపరమైన వ్యాఖ్యలు చేయడం సరికాదని అనడంతో గొడవ సద్దుమణిగింది. మండలి చైర్మన్ మోషేన్ రాజు బడ్జెట్‌పై చర్చను, సభను ఆదివారానికి వాయిదా వేశారు.

మహిళా శిశు సంక్షేమ శాఖలో 12,128 పోస్టుల భర్తీ

మహిళల ఆరోగ్యం, సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ.. మంత్రి ఉషా శ్రీచరణ్



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో మహిళా శిశు సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషా శ్రీచరణ్ చెప్పారు. మహిళలు, శిశువుల ఆరోగ్యాన్ని మెరుగుపర్చడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడమే సీఎం జగన్ ధ్యేయమని తెలిపారు. శనివారం అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి స్పందిస్తూ.. టీడీపీ హయాంలో మహిళా శిశు సంక్షేమాన్ని విస్మరించారని అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక మహిళా శిశు సంక్షేమ శాఖలోని వివిధ విభాగాల్లో 12,128 పోస్టులను భర్తీ చేసినట్లు వివరించారు. టీడీపీ ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం 4,018 పోస్టులనే భర్తీ చేసిందన్నారు. ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని మహిళలు, పిల్లలకు పూర్తిస్థాయిలో పౌష్టికాహారం లభించేలా వైఎస్సార్ సంపూర్ణ పోషణ్ ప్లస్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అమలు చేస్తున్నారని చెప్పారు.

జూన్ నాటికి ఉద్దానం ప్రాజెక్టు పూర్తి: మంత్రి రజిని



ఉద్దానం ప్రాంతంలోని దాదాపు 8 లక్షల మందికి ప్రాణాధారమైన ఉద్దానం మంచి నీటి ప్రాజెక్టు జూన్ నాటికి ప్రజలకు అందుబాటులోకి రానుందని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని చెప్పారు. అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు సమయంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి తదితరులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ.. టీడీపీ హయాంలో ఉద్దానం ప్రజలు కిడ్నీ సమస్యలతో బాధలు పడినా పట్టించుకోలేదని విమర్శించారు. ఆ ప్రాంత ప్రజల కష్టాలను కళ్లారా చూసిన సీఎం జగన్ దానిపై బాగా ఆలోచించి మూల కారణమైన మంచి నీటి సమస్యను పరిష్కరిస్తున్నారని చెప్పారు. 100 కి.మీ.దూరం నుంచి మంచి నీటిని తరలించేందుకు రూ.750కోట్లతో ప్రాజెక్టు నిర్మిస్తున్నారని తెలిపారు. అక్కడ కిడ్నీ రోగుల వైద్యం కోసం 200 పడకల ఆసుపత్రి, కిడ్నీ వ్యాధులపై పరిశోధనకు రీసెర్చి సెంటర్‌ను నిర్మిస్తున్నారని చెప్పారు.

జగనన్న కాలనీల్లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు: మంత్రి జోగి రమేష్



నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకం కింద ఏర్పాటు చేస్తున్న జగనన్న కాలనీల్లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలను సమకూరుస్తున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ తెలిపారు. అసెంబ్లీలో పలువురు సభ్యుల ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే 21,25,778 ఇళ్లలో 4,40,756 ఇళ్లు పూర్తయి లబ్ధిదారులు ఆనందంగా గృహప్రవేశాలు కూడా చేశారన్నారు. ఈ పథకం కింద ఇప్పటికే రూ.42,973 కోట్లు ఖర్చు చేశామన్నారు. సీఎం వైఎస్ జగన్ నియోజకవర్గ స్థాయిలో సమీక్షిస్తూ పూర్తిస్థాయిలో ఇళ్ల నిర్మాణం జరిగేలా మార్గదర్శనం చేస్తున్నారన్నారు. ఓటీఎస్ కింద డబ్బులు కట్టిన వారికి వెంటనే ఇళ్ల పత్రాలు అందిస్తామని చెప్పారు. ఇళ్ల స్థలాల పంపిణీకి ఆటంకంగా ఉన్న కోర్టు కేసులు త్వరగా పరిష్కారమయ్యేలా చూస్తామన్నారు. పెందుర్తి నియోజకవర్గంలో మిగిలి ఉన్న పేదలకు ఇళ్ల కోసం త్వరితంగా భూసేకరణ చేస్తామన్నారు.

అది అన్ని వర్గాల ప్రజల అభిప్రాయం కాదు

- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి
- నాలుగు కోట్ల ఓటర్లలో.. ఇప్పుడు ఓటు వేసింది ఎనిమిది లక్షలే
- గతంలో ఈ ఎన్నికల్లో వామపక్షాలు, పీడీఎఫ్, యూనియన్‌లే పోటీ
- ఈసారి ప్రయోగాత్మకంగా బరిలో నిలిచిన వైఎస్సార్‌సీపీ
- ఉపాధ్యాయులు ఆదరించి రెండు స్థానాల్లో గెలిపించారు
- 2007లో రెండు పట్టభద్ర ఎమ్మెల్సీ స్థానాల్లో టీడీపీ విజయం
- ఆ తర్వాత 2009 సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయం



సాక్షి, అమరావతి: పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాన్ని ఏమాత్రం ప్రతిబింబించవంటూ వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి కొట్టిపారేశారు. రాష్ట్రంలోని నాలుగు కోట్ల మంది ఓటర్లలో మూడు పట్టభద్ర ఎమ్మెల్సీ నియోజకవర్గాల పరిధిలోని ఎనిమిది లక్షల మంది ఓటర్లు ఒక భాగం మాత్రమేనని స్పష్టం చేశారు. పట్టభద్ర ఎమ్మెల్సీ ఫలితాలతోనే తాము బలం పుంజుకున్నామని.. ఏదో జరిగిపోతుందని టీడీపీ నేతలు సంబరాలు చేసుకోవడం హాస్యాస్పదమన్నారు. శనివారం ఆయన వెలగపూడిలోని తాత్కాలిక సచివాలయంలో మీడియా పాయింట్ వద్ద మీడియాతో మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..

పీడీఎఫ్, వామపక్షాల ఓట్లతోనే..

- గతంలో పట్టభద్ర, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వామపక్షాలు, పీడీఎఫ్, ఉపాధ్యాయ సంఘాల యూనియన్‌లు, ఇతర యూనియన్‌లు పోటీ చేస్తే.. వాటికి రాజకీయ పార్టీలు మద్దతు ఇచ్చేవి. ఈసారి మూడు పట్టభద్ర, రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాల్లో ప్రయోగాత్మకంగా వైఎస్సార్‌సీపీ తరఫున అభ్యర్థులను బరిలోకి దింపాం.
- ఉపాధ్యాయులు వైఎస్సార్‌సీపీని ఆదరించి, రెండు స్థానాల్లోనూ గెలిపించారు. అధికారంలో ఉన్న పార్టీ అభ్యర్థులు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించడం ఇదే ప్రథమం. ఇది వైఎస్సార్‌సీపీకి గొప్ప విజయం. పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థికి పీడీఎఫ్, వామపక్షాలు ఓట్లేయించడం వల్లే ఆ పార్టీ గెలిచింది. ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి గణనీయమైన ఓట్లు దక్కాయి.
- సంక్షేమాభివృద్ధి ఫలాలు దక్కిన ఓటర్లలో పట్టభద్రులు తక్కువగా ఉన్నారు. వారికి మా సందేశాన్ని పంపడంలో కొంత ఇబ్బంది ఏర్పడింది. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల ఓట్ల లెక్కింపులో అక్రమాలు జరిగాయి. వైఎస్సార్‌సీపీ ఓట్లు టీడీపీ అభ్యర్థి ఓట్లలో కలిపారు. దీనిపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాం.

2024లో వైఎస్సార్‌సీపీ విజయం తథ్యం

- ఉమ్మడి రాష్ట్రంలో 2007లో పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాల్లో విజయం సాధించిన టీడీపీ.. 2009 లో సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైంది. అప్పుడు వైఎస్ రాజశేఖరరెడ్డి మళ్లీ గెలిచి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.
- సీఎం జగన్ అమలుచేస్తున్న సంక్షేమాభివృద్ధి పథకాలు, అందిస్తున్న సుపరిపాలనకు ప్రజలు జేజేలు పలుకుతున్నారు. 2024లో వైఎస్సార్‌సీపీ విజయం తథ్యం. 2019 ఎన్నికల తర్వాత స్థానిక సంస్థలు, తిరుపతి లోక్‌సభ, బద్వేలు, ఆత్మకూరు ఉప ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ రికార్డు విజయాలు సాధించడం ఇందుకు నిదర్శనం.

ఓటుకు కోట్లు తరహాలో కుట్ర

- శాసనసభలో టీడీపీకి సాంకేతికంగా 23 మంది సభ్యులు ఉన్నప్పటికీ.. అందులో నలుగురు ఆ పార్టీకి దూరంగా ఉన్నారు. సంఖ్యా బలం లేకపోయినా ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక స్థానానికి టీడీపీ అభ్యర్థిని బరిలోకి దించారు.
- గతంలో తెలంగాణలో సంఖ్యా బలం లేకపోయినా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి.. నోట్ల కట్టలతో సంతలో పశువుల్లా ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తూ ఆడియో వీడియో టేపులతో చంద్రబాబు పట్టుబడ్డ విషయం అందరికీ తెలిసిందే. ఇప్పుడు రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ అదే రీతిలో ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడానికి చంద్రబాబు కుట్రలు చేయొచ్చు.

కోనసీమ తిరుపతి.. భక్తజన గోదారి

- వాడపల్లిలో ప్రతిధ్వనించిన గోవింద నామస్మరణ



భక్తులతో పోటెత్తిన వెంకన్న ఆలయం

ఆత్రేయపురం: కోనసీమ తిరుపతిగా ఖ్యాతికెక్కిన వాడపల్లి శనివారం భక్తజన గోదారే అయ్యింది. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రీతికరమైన శనివారం, ఏకాదశి పర్వదినం, స్వామి వారి నక్షత్రం శ్రవణం కలిసి రావడంతో వేలాదిగా భక్తులు ఆలయానికి తరలివచ్చారు. గోవింద నామస్మరణతో వాడపల్లి పరిసరాలు ప్రతిధ్వనించాయి. బస్సులు, సొంత వాహనాలపై దాదాపు 40 వేల మంది భక్తులు ఆలయానికి చేరుకున్నారు. గౌతమీ గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి, స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. వేకువజాము నుంచే వాడపల్లి చేరే రహదారి భక్తులు, వారి వాహనాలతో కిక్కిరిసిపోయింది. స్వామి వారిని బుల్లితెర నటుడు తోట జానకి రామ్ (జాకీ) దర్శించుకున్నారు. ప్రత్యేక దర్శనం, అన్నప్రసాద విరాళాలు, వివిధ సేవలు, లడ్డూ ప్రసాద విక్రయాలు, ఇతర విరాళాల రూపంలో స్వామి వారికి రూ.16,96,093 ఆదాయం సమకూరిందని ఆలయ కమిటీ చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, ఈఓ ముదునూరి సత్యనారాయణరాజు తెలిపారు.



“ సంతోషముగా నుండుటకంటెను, తమ బ్రదుకును సుఖముగా వెళ్లబుచ్చుట కంటెను, శ్రేష్ఠమైనదేదియు నరులకు లేదని నేను తెలిసి కొంటిని. (ప్రసంగి ఉవాచ)

– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు, ఫాల్గుణ మాసం, **తిథి:** బ. ద్వాదశి ఉ.6.09 వరకు, తదుపరి త్రయోదశి రా.3.52 వరకు, **నక్షత్రం:** ధనిష్ఠ రా.8.54 వరకు తదుపరి శతభిషం, **వర్జ్యం:** రా.3.41 నుండి 5.11 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.31 నుండి 5.19 వరకు, **అమృతఘడియలు:** ప.11.13 నుండి 12.42 వరకు.

సూర్యోదయం : 6.10
సూర్యాస్తమయం : 6.06
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

వరుణ్ గాంధీ (బీజేపీ ఎంపీ)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

ఇంటి విషయాలు ఎవరైనా బయట ఎందుకు మాట్లాడతారు? ఇంటికి మానసికంగా దూరం అవడం వల్లా? లేక, బయట ఉన్నది కూడా తన ఇల్లే అని అనుకోవడం వల్లా? రాహుల్ విషయమైతే నేను స్పష్టంగా చెప్పగలను. ఆయనకు ఇరుగిల్లన్నది, పొరుగిల్లన్నది లేదు. అలాగే తన ఇల్లన్నది కూడా!

రాహుల్ కంటే నేను పదేళ్లు మాత్రమే చిన్నవాడిని అయినప్పటికీ ఆయనలోని విశ్వమానవ భావన ఎంచేతనో నాలో ఏర్పడి లేదు. ఇంటి విషయాలను నేను బయట మాట్లాడలేను. అందుకే.. ఆక్స్‌ఫర్డ్ నుంచి మ్యాథ్యూ డిక్ ఫోన్ చేసి, “మిస్టర్ గాంధీ.. ‘మోదీ పాలనలో భారత ప్రజాస్వామ్యం..’ అనే అంశంపై మీరొక అతిథి ప్రసంగం ఇవ్వాలని మేము కోరుకుంటున్నాం..” అని అన్నప్పుడు ఆ మాట నాకు.. “మీ ఇంటి విషయాలను తెలుసుకోగోరుతున్నాం..” అన్నట్లే ఉంది!

ఉదయం లేస్తే మనింట్లో ఎవరు ఎవరితో కొట్లాడుకుంటూ ఉంటారు, మన తగాదాల్లో ఎవరు ఎవరి జట్టులో చేరిపోతుంటారు అన్నవి చెప్పడానికి ఇంకొకరి ఇంటికి ప్రత్యేక ఆహ్వానంపై అతిథిగా వెళ్లడం ఏమిటి?!



“దిస్ ఈజ్ అన్‌ఫెయిర్.. డిక్..” అన్నాను నవ్వుతూ.

“కానీ మిస్టర్ గాంధీ.. మోదీ గురించి మాట్లాడ్డం మీకు అన్‌ఫెయిర్‌గా అనిపిస్తోం దంటే, మోదీలో ఫెయిర్ కానిదేదో ఉన్నట్లే కదా..” అన్నాడు డిక్ వినయంగా నవ్వుతూ.

డిక్ ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్. ఇటీవలే ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యాడు. ఆ ఉత్సాహపు వేడిలో కావచ్చు మోదీజీపై వ్యతిరేక ప్రసంగానికి నన్ను ఒప్పిం చేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నాడు.

“మిస్టర్ గాంధీ.. భారత రాజకీయాల్లో నిర్మోహమాటస్థులైన అన్నదమ్ములుగా ప్రపంచ విశ్వవిద్యాలయాలు మిమ్మల్ని, మీ సోదరుడు రాహుల్‌ను పరిగణిస్తుంటాయి. రాహుల్ ఈమధ్యే కేంబ్రిడ్జ్ యూనివర్సిటీలో మాట్లాడారు కనుక మీరు మా ఆక్స్‌ఫర్డ్‌కు వచ్చి మాట్లాడితే కేంబ్రిడ్జికి, ఆక్స్‌ఫర్డ్‌కి పోటాపోటీ అన్నట్లు ఉంటుంది..” అన్నాడు! నవ్వొచ్చింది నాకు. పోటాపోటీ రెండు లండన్ యూనివర్సిటీలకా, ఇద్దరు ఇండియన్ బ్రదర్స్‌కా?!

“నేను మాట్లాడలేను మిస్టర్ డిక్. ఇంటి విషయాలు బయట మాట్లాడ్డం డిజానరబుల్ యాక్ట్ అవుతుంది” అన్నాను.

“బట్ మిస్టర్ గాంధీ.. అధికార పార్టీ ఎంపీ అయ్యుండీ మీరు మీ మోదీని ఎన్నిసార్లు బహిరంగంగా డిజానర్ చేయలేదు?! దేశంలో హిందువులు ముస్లింలు కుక్కలు–పిల్లుల్లా కొట్లాడుకుంటున్నారని అన్నారు. పార్ట్‌టర్మ్ అగ్నిపథ్ స్కీము యువతలో అసంతృప్తి జ్వాలల్ని రాజేస్తుందని అన్నారు. ఇందిరా గాంధీ విల్‌పవర్ ప్రపంచ పటాన్నే మార్చే సిందని అన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయిని ‘ఎ వైజ్ మ్యాన్’, ‘ఎ బిగ్ హార్టెడ్ లీడర్’ అన్నారు. ఇవన్నీ కూడా మీరు మోదీకి వ్యతిరేకంగా అన్నవే కదా..” అన్నాడు డిక్!

“అవన్నీ నేను మీ ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీకి అతిథిగా వచ్చి ఏమీ అనలేదు కదా డిక్..” అని నవ్వాను. “పైగా అవేమీ మోదీజీకి వ్యతిరేకంగా అన్నవి కావు..” అని చెప్పాను.

“పోనీ, రాహుల్‌పై భారత పార్లమెంటులో ప్రస్తుతం జరుగుతున్న..” అంటూ ఇంకా ఏదో డిస్కస్ చేయబోయాడు డిక్!

“దయచేసి వినండి డిక్.. నేను ఆక్స్‌ఫర్డ్‌కి రాలేనని చెప్పాను కదా..” అన్నాను. డిక్ నుంచి మళ్లీ ఫోన్ రాలేదు.

భారత ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోం దని రాహుల్ లండన్‌లో వ్యాఖ్యలు చేయడం తప్పయితే.. ఆ వ్యాఖ్యలకు రాహుల్ క్షమాపణ చెప్పాలని పార్లమెంటులో గత ఐదు రోజులుగా రాజ్‌నాథ్‌సింగ్, రవిశంకర్ ప్రసాద్, ప్రహ్లాద్ జోషి, కిరణ్ రిజిజు రచ్చ చేస్తూ సభల్ని నడవనివ్వకపోవడం కూడా తప్పే అవుతుంది.

పార్లమెంటు భవనంపై దాడి చేసిన వాళ్లను ఉగ్రవాదులు అంటున్నాం. మరి పార్లమెంటు లోపల చర్చా సమయంపై దాడి చేస్తున్నవాళ్లను ఏమనాలి?!

పబ్లిక్ పాలసీ – ‘పట్టభద్ర’త

జనతంత్రం



వర్ధెల్లి మురళి

చేరవలసిన గమ్యం ఎంత దూరమున్నా, దారంతా గతుకులున్నా, చీకటి ముసురుకొస్తున్నా, చేతిలో చిన్న దీపం లేకున్నా గుండెలో ధైర్యం ఉంటే చాలంటాడు కవి తిలక్. లోకరీతి పలుకు బడి గలవారి పక్షం వహిస్తున్నప్పుడు, సాంఘిక న్యాయం శాప గ్రస్తమైనప్పుడు న్యాయం పక్షాన నిలబడటానికి కూడా ధైర్యం కావాలి. అటువంటి ధైర్యం దారి చూపినప్పుడే చరిత్ర కూడా కొత్త మార్గాలను అనుసరిస్తుంది. లోకరీతిని సవరిస్తుంది. ‘నేను యుద్ధం చేస్తున్నది పెత్తందార్లతో. నా ఎకనామిక్స్, నా పాలి టిక్స్ పేదవర్గాల ప్రజలకోసమ’ని ఏపీ అసెంబ్లీలో ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి విస్పష్టంగా ప్రకటించారు. సామాజిక న్యాయం కోసం చేసిన యుద్ధ ప్రకటన ఇది.

సరకులు, ఉత్పత్తి, మార్కెట్లు, లాభాలు, డిమాండ్, సప్లై వగైరాలు ముమ్మరించిన తర్వాత భూమి తన చుట్టూ తాను తిరుగుతూ డబ్బు చుట్టూ తిరగడం ప్రారంభించింది. తన చుట్టూ పరిభ్రమించే భూమ్మీద ఆట నియమావళిని అప్పటినుంచే డబ్బు రూపొందిస్తున్నది. ఎకనామిక్స్ పితామహుడుగా భావిస్తున్న ఆడమ్ స్మిత్ జన్మించి ఈ సంవత్సరానికి సరిగ్గా మూడొందల యేళ్లయింది. ఎకనామిక్స్ వయసు కూడా ఇంచు మించు అంతే! ఆయన రాసిన ‘జాతుల సంపద’ అనే ఉద్గ్రంథం లేజేఫెయిర్ (స్వేచ్ఛా వాణిజ్యం) ఎకనామిక్స్ పాలిటి పవిత్ర గ్రంథం. ఈ పవిత్ర గ్రంథం వెలుగులోనే మన పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ ఈనాటికీ కొన్ని మార్పు చేర్పులతో వెలుగు లీనుతున్నది.

పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ నిబంధనావళిని గతంలో చాలామంది సవాల్ చేశారు. కారల్ మార్క్స్ గురించి అందరికీ తెలిసిన విషయమే. ఎకనామిక్స్‌ను పేద ప్రజల పక్షాన పునర్నిర్మించడానికి ఆయన చేసిన ప్రయత్నాలు పెను సంచ లనాలకు కారణమయ్యాయి. అయినప్పటికీ ఆడమ్ స్మిత్‌ను మార్క్స్ పూర్తిగా ఓడించలేకపోయారు. కాలాను గుణమైన మార్పులతో ఆడమ్ స్మిత్ కొనసాగుతూనే ఉన్నాడు. అయినా వ్యవస్థలో సమానత్వం కోసం సాగుతున్న పోరాటాలు ఆగలేదు. ‘మానవ చరిత్రంతా వర్గ పోరాటాల చరిత్రే’ అని మార్క్స్ ప్రకటించినట్లుగానే, సమానత్వం కోసం జరిగే పోరాటాల చరిత్రగా థామస్ పికెటీ అభివర్ణిస్తున్నారు. ఈయన ఫ్రెంచి ఆర్థికవేత్త.

చరిత్రలో జరిగిన యుద్ధాలు, విప్లవాలు, విధ్వంసం, వ్యవస్థల మార్పు వగైరా పరిణామాల్లోంచి కూడా క్రమంగా మానవ సమాజం సమానత్వం వైపు కొద్దికొద్దిగా పురోగమించిందని పికెటీ సూత్రీకరించారు. గతంతో పోలిస్తే లింగ, జాతి వివక్షలు కొంచెం తగ్గాయి. ఆర్థిక వనరుల పంపిణీ మెరుగైంది. మెజారిటీ ప్రజలకు విద్య, వైద్యం అందుబాటులోకి వస్తున్నది. పౌరులకు హక్కులు సంక్రమిస్తున్నాయి. ఈ మార్పులకు కారణమైన విద్య, వైద్య, సాంఘిక, ఆర్థిక, న్యాయ వగైరా వ్యవస్థలను ప్రజలకు మరింత చేరువ చేయడం ద్వారాసంపూర్ణ సమానత్వం వైపు పయనించవచ్చని ఈ తరహా ఆర్థికవేత్తలు భావిస్తున్నారు. అంటే పేద, ధనిక, కుల, మత, లింగ ప్రాంత భేదాలు లేకుండా ప్రజలందరికీ సమానావ కాశాలు కల్పించడం, సమాన స్థాయిలో పోటీ పడగలిగేలా ప్రభుత్వ వ్యవస్థలు అండగా నిలవడం ద్వారా సమానత్వ సాధన సులభ సాధ్యమవుతుందని వారి అభిప్రాయం.

ఆర్థికవేత్తలే కాదు, ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో కొందరు రాజకీయ ప్రముఖులు కూడా ఇందుకోసం ప్రయత్నించిన ఉదాహరణలు లేకపోలేదు. భారతదేశంలో పరిమితమైన వనరులతో కూడిన ఒక రాష్ట్ర ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తూ ప్రభుత్వ వ్యవస్థల దన్నుతో సమానత్వ సాధనకు కృషి చేస్తున్న వారిలో అతి ముఖ్యమైన నాయకుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి. గతంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇంత విస్తృత స్థాయిలో సమానత్వ సాధనకు కృషి చేసి ఉండలేదు. నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం ఉచితంగా ప్రజలందరికీ అందుబాటులోకి తేవడానికి జగన్ ప్రభుత్వం చేపట్టిన బృహత్తర కార్యక్రమం ఏ రాష్ట్రంలో ఇంత వరకు జరగలేదు. విత్తు నుంచి విపణి వరకు రైతును చేయి పట్టుకొని నడిపించే విస్తృతమైన రైతు భరోసా కార్యక్రమం చరిత్రలో ఇదే మొదటిసారి. వెనుకబడిన కులాలన్నింటికీ కార్పొరేషన్‌ల ఏర్పాట్ల ద్వారా ఆత్మగౌరవ ప్రకటన చేయించారు. దేవాలయ కమిటీలతోపాటు, అన్ని నామినేటెడ్ పదవుల్లో బలహీన వర్గాలకు, మహిళలకు సింహభాగం వాటా కల్పించారు. రాష్ట్ర మంత్రిమండలి నుంచి పెద్దల సభల వరకు అత్యధిక పదవులు బలహీనవర్గాలకు కేటాయించారు.

ఆర్థిక రంగంలో పేదల అనుకూల విప్లవాన్ని స్వయంగా ప్రభుత్వమే ప్రారంభించింది. బటన్ నొక్కడం ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా రెండు లక్షలకోట్ల రూపాయలను బదిలీ చేసింది. ప్రభుత్వ ఆసరాతో బలం పుంజుకున్న డ్వాక్రా సంఘాలు సకాలంలో అప్పులు చెల్లిస్తున్నందు వలన లక్ష కోట్ల రూపాయలకు పైగా వాటికి బ్యాంకుల రుణాలు లభించాయి. ఈ మొత్తం ఇంకా పెరుగుతూ వస్తున్నది. ఇక్కడే మూడు లక్షల కోట్ల రూపాయలు పేద వాడలను చుట్టేస్తూ ప్రవహిస్తున్న వైనం మన కళ్లకు కనబడుతున్నది.



గతంలో సంక్షేమం పేరుతో కేటా యించిన పద్దుల్లోంచి అవినీతి కమీషన్లు పోనూ మిగిలిన సొమ్ము మాత్రమే ఈ వాడల్లోకి బట్వాడా అయ్యేది. పేద మహి ళల పేర్ల మీద ఇంటి స్థలాలను కేటాయించి ఇళ్ల నిర్మాణం మరో హెర్క్యులస్ టాస్క్! ప్రభుత్వం తలపెట్టిన 30 లక్షల ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయి. వీటి నిర్మాణం పూర్తయితే కనీస పక్షం ఒక్కో ఇంటికి పది లక్షల చొప్పున మరో మూడు లక్షల కోట్ల ఆస్తి పేద మహిళల చేతిలో ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన మరో ప్రత్యేక శ్రద్ధ వలన దాదాపు లక్షకు పైగా చిన్న, మధ్యతరహా పరిశ్రమలు కొత్తగా వచ్చి చేరాయి. పది లక్షలమందికి పైగా అదనంగా ఉపాధి దొరికింది. ఇందులో అత్యధికులు దిగువ మధ్యతరగతి వర్గ ప్రజలేనని ప్రత్యేకంగా చెప్పవలసిన అవ సరం లేదు. ‘నాడు–నేడు’ కింద చేపట్టిన విద్య–వైద్య సంస్థల పునరుజ్జీవనం గురించి, ఆస్పత్రులు, మెడికల్ కాలేజీల నిర్మాణం గురించి వేలాది గ్రామీణ సెక్రటేరియట్‌లు, ఆర్‌బీకే కేంద్రాలు, డిజిటల్ లైబ్రరీల నిర్మాణం గురించి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. డీబీటీ కాకుండా పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన లక్షల కోట్ల కిమ్మతు చేసే కార్యక్రమాల గురించి కూడా చర్వితచర్వణం అవసరం లేదు.

ప్రపంచంలోని తత్వవేత్తలెందరో స్వప్నించిన విధంగా, మన దేశ రాజ్యాంగ నిర్మాతలు అభిలషించిన విధంగా సంపూర్ణ సమానత్వానికి వేగంగా బాటలు వేయగల కార్యక్రమాలను వైఎస్ జగన్ ప్రభుత్వం ప్రారంభించింది. మెజారిటీ ప్రజలకు ఇది స్వాగతించదగిన కార్యక్రమమే కావచ్చు. కానీ పాతకాలపు వ్యవస్థలో ప్రయోజనం పొందుతున్న పెత్తందారీ వర్గాలకు ఇది కంటగింపు కలిగించే కార్యక్రమమే. అందుకే ఈ వర్గాలు కత్తిగట్టాయి. రాష్ట్ర ప్రభుత్వం మినహా మిగిలిన అన్నిరకాల పబ్లిక్ సంస్థలపై, వ్యవస్థలపై ఈ పెత్తందార్ల పట్టు ఇంకా కొనసాగుతూనే ఉన్నది. తిమ్మిని బమ్మిగా, బమ్మిని తిమ్మిగా చూపెట్టగల సామర్థ్యం ఇంకా ఈ వర్గాలకు ఉన్నది. తాము చెప్పిందే న్యాయంగా, తాము చెప్పిందే ధర్మంగా, తాము చెప్పిందే అభివృద్ధిగా ఒప్పించగల నైపుణ్యం ఇంకా పెత్తందార్లకు ఉన్నది. ఎందుకంటే ఇంతకాలం గేమ్ రూల్స్‌ను నిర్ణయించింది వీరే కనుక. మీడియా వీరి చేతిలో ఉన్నది. వ్యవస్థలు వీరి చేతిలో ఉన్నాయి. జగన్ ప్రభుత్వ సమానత్వ ఎజెండా వలన ప్రజలు సోమరిపోతులవుతున్నారని ప్రచారం మొదలు పెట్టింది. అభివృద్ధి ఆగిపోయిందనే భ్రాంతిని సృష్టిస్తున్నది.

జగన్ ప్రభుత్వ కార్యక్రమాల వలన ప్రత్యక్షంగా లబ్ధిపొందుతున్న అరవై నుంచి డెబ్బయ్ శాతం పేద వర్గాలకు పైనున్న వర్గాల్లో విషం చిమ్మే కార్యక్రమాన్ని చేపట్టింది. మధ్యతరగతి, ఉన్నత మధ్యతరగతి శ్రేణుల మెదళ్లను కలుషితం చేస్తున్నది. రాష్ట్రంలోని ప్రభుత్వోద్యోగుల్లో కొందరు, ఉన్నత ప్రైవేట్ ఉద్యో గులు, వ్యాపార వర్గాలు ఈ శ్రేణుల్లోకి వస్తారు. పేద ప్రజలను పేదరికం నుంచి విముక్తి చేసి అభివృద్ధి పథం వైపు పయనింప జేయడంలో ముందువరసన నిలబడవలసిన వారు ప్రభుత్వోద్యోగులు. పేద ప్రజలూ – ప్రభుత్వోద్యోగులు శత్రు వర్గాలు కాదు. ప్రభుత్వోద్యోగుల్లో మెజారిటీ పేద వర్గాల నుంచి వచ్చిన వారే. రాజ్యాంగ లక్ష్యాల మేరకు పేదలకు అండగా నిలబడ వలసిన వారు కూడా ప్రభుత్వోద్యోగులే. పేద ప్రజల ప్రయోజ నాలకు వ్యతిరేకంగా వీరిలో కొందరి మనసులను కలుషితం చేయడంలో పెత్తందార్లు విజయం సాధించడం ఒక విషాదం. రాష్ట్ర ప్రభుత్వ విధానాలు పెత్తందార్లకు వ్యతిరేకం. తమకు వ్యతిరేకమైన ప్రభుత్వాన్ని ఉద్యోగ వ్యతిరేకిగా ఉద్యోగుల ముందు చిత్రించే ప్రయత్నం పెత్తందారీ వర్గం చేస్తున్నది.

పట్టభద్రుల నియోజకవర్గాల నుంచి రాష్ట్ర శాసన మండలికి జరిగిన ఎన్నికల్లోనూ పెత్తందారీ వర్గం ఈ ప్రయత్నాలను యధేచ్ఛగా చేసింది. ఇంత చేసినా వారు ఆశించిన ప్రయోజనం నెరవేరిందా? నెరవేరిందని ఎల్లో మీడియా, కొందరు విశ్లేషకులు, జగన్ ప్రభుత్వ వ్యతిరేకులు ఢంకా భజాయిస్తున్నారు. ఇదెంతవరకు వాస్తవం? గతంలో అధికారంలో ఉన్న పార్టీలు కూడా పట్టభద్రుల స్థానాలకు జరిగిన ఎన్నికల్లో గెలిచిన దృష్టాంతాలు చాలా తక్కువ. ఈ పరిణామం కొత్తది కాదు. ఈసారి రెండు స్థానాలను టీడీపీ గెలవడం, మూడో స్థానంలో గట్టి పోటీలో గట్టెక్కడం వెనుక ప్రత్యేక కారణాలున్నాయి. ఒకటి – ఈ ఓటర్లలో అత్యధిక సంఖ్యలో ఉండే ప్రభుత్వోద్యోగులలో ప్రభుత్వ వ్యతిరేకత నింపడం, రెండు – ఈ నియోజకవర్గాల్లో సంప్రదాయకంగా బలంగా పోటీ పడే పీడీఎఫ్ (సీపీఎం అనుకూలురు) అభ్యర్థులు పేలవమైన పోటీ ఇవ్వడం (తమ ఓట్లను గంపగుత్తగా టీడీపీకి బదిలీ చేయడం కారణం). మూడు – గతంలో ఉత్తరాంధ్రలో గెలిచిన బీజేపీ ఓట్లు కూడా టీడీపీకి బదిలీ చేయడం. నాలుగు – టీడీపీ తరపున ఉత్తరాంధ్ర, తూర్పు రాయలసీమల నుంచి పోటీచేసిన అభ్యర్థులు ఓటర్లలో విస్తృత పరిచయాలు కలిగి ఉండడం, ఏడాది కాలంగా వారు ఓటర్ల నమోదు, ప్రచార కార్య క్రమాల్లో నిమగ్నమై ఉండటం. ఇవన్నీ బయటకు కనిపిస్తున్న కారణాలు. ఇంకో ముఖ్య విషయమేమిటంటే ఈ మూడింటిలో ఒక్కటి మాత్రమే (పశ్చిమ రాయలసీమ) గతంలో వైసీపీ మద్దతుతో ఇండిపెండెంట్ గెలిచిన సీటు. మిగిలిన రెండు సీట్లలో వైసీపీ ఎన్నడూ పోటీ చేయలేదు. ఆ ఒక్క సీటులోనూ తొలి లెక్కింపులో ఆధిక్యతను నిలబెట్టుకున్నది. రెండో లెక్కింపులో బీజేపీ – పీడీఎఫ్ ఓట్ల సాయంతో టీడీపీ గెలవగలిగింది.

ఇక ఈ మూడు సీట్లలో గెలుపుతో వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలిచినట్టేనని ఎల్లో మీడియా ప్రచారాన్ని ప్రారంభించింది. మూడు పట్టభద్రుల నియోజకవర్గాల పరిధిలో 108 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయనీ, వాటన్నింటిలో టీడీపీ గెలిచినట్టేనని ‘ఈనాడు’ గాలిమేడలు కట్టేసింది. గతంలో ఉత్తరాంధ్ర నుంచి జరిగిన ఎన్నికల్లో ప్రధానంగా బీజేపీ – పీడీఎఫ్ అభ్యర్థులు పోటీ పడ్డారు. బీజేపీకి గానీ, సీపీఎంకు గానీ చెరో అసెంబ్లీ సీటు కూడా దక్కలేదు. చిత్తూరు నుంచి తూర్పు గోదావరి వరకు మూడు పట్టభద్రుల స్థానా లనూ పీడీఎఫ్ గెలిచింది. ‘ఈనాడు’ లెక్క ప్రకారం సీపీఎంకు ఎన్ని అసెంబ్లీ సీట్లు వచ్చి ఉండాలి? అరవై శాతం పేద వర్గాల్లో గణనీయమైన పలుకుబడితో ఉన్న వైసీపీ ప్రభావాన్ని తక్కువ చేసి చూపడం కోసం, కొంతమందిని ప్రభావితం చేయడం కోసం ఎల్లో మీడియా ప్రచారం ఉపయోగపడవచ్చేమో కానీ ఫలితాలను తారుమారు చేయగలంత బలమైన సీన్ ఈ సినిమాలో లేదు. కాకపోతే వరస విజయాలతో మత్తెక్కి ఉన్న వైసీపీ మత్తేభానికి పట్టభద్రులు సరైన సమయంలో వాతలు పెట్టినట్టు భావించాలి. ఆ మేరకు పట్టభద్రులకు వైసీపీ కృతజ్ఞతతో ఉండాలి.

vardhelli1959@gmail.com

నదీజలాలపై ఆధిపత్య దుర్నీతి

హిమాలయ పర్వత ప్రాంతాలలోని టిబెట్‌లో పుట్టిన బ్రహ్మ పుత్ర నదిని అక్కడ ‘యర్లంగ్ ఝంగ్బో’ అంటారు. అరుణా చల్‌ప్రదేశ్‌లో భారత్‌లో ప్రవేశించి అస్సాంలో ప్రవహించి బంగాళాఖాతంలో కలిసే ముందు, బంగ్లాదేశ్‌లో ప్రవహిస్తోంది. అరుణాచల్‌ప్రదేశ్‌లోని భారత్ సరిహద్దుల సమీపంలో మిడాగ్ ప్రాంతంలో కొండవాగు కనుమలలో చైనా, సూపర్ జల విద్యుత్ కేంద్రం నిర్మిస్తున్న ఉపగ్రహ చిత్రాలు ఇటీవల ట్విట్టర్‌పై వెలుగు చూశాయి. నదిలో దిగువ ప్రవాహంలో ఉన్న ఇండియా, బంగ్లా దేశ్‌లు బ్రహ్మపుత్ర నదీ జలాల వినియోగం విషయంలో తమ ప్రయోజనాలకు భంగం కలుగకుండా వ్యవహరించాలని చైనాను హెచ్చరిస్తున్నా, చైనా పట్టించుకోవడం లేదు. ఇండియా, నేపాల్ సరిహద్దుల త్రిభుజ కూడలి 2021 మే నెలలో టిబెట్ బురంగ్ కంట్రీ ప్రాంతంలోని లోతైన కనుమలలో రిజర్వాయర్‌తో బండ్ నిర్మాణం ప్రారంభమైంది. ఈ ఏడాది జనవరి 19న, ‘డేమియన్ సైమన్’ అనే జియో స్పాటియల్ ఇంటెలిజెన్స్ పరిశోధకుని ట్విట్టర్ ప్రొఫైల్ పోస్టును భారతీయ పత్రికలు ప్రముఖంగా ప్రచురించాయి. సెక్యూరిటీ వ్యవస్థ సంబంధిత సమాచారం ప్రకారం ఉత్తరాఖండ్ కాలాపానీ ప్రాంతంలో త్రికోణ కూడలి దగ్గరలో ఈ జలాశయ నిర్మాణం సాగుతోంది. టిబెట్‌లో ఈ నది, ఇండియాలో గంగా నదిలో కలిసే ముందు ఘాఘర నదిలోకి నేపాల్ మీదుగా ప్రవహిస్తోంది. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం కారణంగా ఘాఘర, కర్నాలి నదుల నీటి మట్టాలు క్షీణిస్తాయి. పైగా సరిహద్దుల సమీపంలో ఈ జలాశయ నిర్మాణం వలన వివాదాస్పద ప్రాంతాలలో చైనా ఆధిపత్యం చలాయిస్తుంది. త్రికోణ కూడలిలో చైనా మిలటరీ స్థావరం ఏర్పాటు చేసుకొనే అవకాశం ఉంది. 70 జీడబ్ల్యూ విద్యుత్ ఉత్పత్తి సాధించనున్న ఈ భారీ జల విద్యుత్ కేంద్రం... సరిహద్దు దురాక్రమణల నేపథ్యంలో ఉద్రిక్తత సృష్టించగలదు. చైనా, భారత్‌కు సృష్టించదలచిన కొత్త బెడద ఈ జల విద్యుత్ ప్రాజెక్టు.

బ్రహ్మపుత్ర నదీ జలాలలో 2021– 2025, 14వ పంచవర్ష ప్రణాళిక అమలులో భాగంగా చైనా నీటి దోపిడీకి యథేచ్ఛగా పాల్పడుతోంది.



2015లో టిబెట్‌లో ‘ఝున్‌గ్ము’ తొలి జల విద్యుత్ కేంద్రం తర్వాత డాగు, జైక్సు, జియాచ అప్పర్, మిడిల్ నదీ పరీవాహక ప్రవాహాలలో చేపట్టింది. చైనా ప్రభుత్వ హైడ్రో పవర్ కంపెనీ దిగువ నదీ ప్రవాహంలో కూడా నిర్మిస్తున్న ప్రాజెక్టుకు, టిబెట్ అటానమస్ రీజియన్ (టీఏఆర్)తో ఒప్పందం చేసుకొంది. ‘మూడు త్రి గార్జెస్’ భారీ విద్యుత్ కేంద్రాల సామర్థ్యం కంటే ఈ కొత్త విద్యుత్ కేంద్రం ఉత్పత్తి చేసే 60 మిలియన్ కెడబ్ల్యూహెచ్ జల విద్యుత్, 300 బిలియన్‌ల కెడబ్ల్యూహెచ్ స్వచ్ఛమైన, పునర్వినియోగ, జీరో కార్బన్ వార్షిక ఉత్పత్తి సాధించగలదని చైనా మాట.

బ్రహ్మపుత్ర నదీ ప్రవాహంలో అప్పర్, మిడిల్, డౌన్ రీచెస్‌లోని జల విద్యుత్ కేంద్రాలు నిస్సందేహంగా భారత్– చైనా దౌత్య సంబంధాలపై ప్రభావం చూపిస్తున్నాయి. మన దేశ సరిహద్దులలో ఉన్న అరుణా చల్‌ప్రదేశ్‌పై చైనా కన్ను పడింది. సిచుయన్ – టిబెట్ రైల్వే లైన్ నిర్మాణం రెండేళ్ల క్రితమే ప్రారంభమైంది. చైనా అధికార పత్రిక చైనా న్యూస్ ప్రకారం, అరుణా చల్‌ప్రదేశ్‌కు అత్యంత సమీపంలో ఉన్న ‘లింఝి’కి రాకపోకలు ప్రారంభమవుతున్నాయి.

ప్రస్తుత దశాబ్దాలలో ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా చైనా, అమెరికా సామ్రాజ్యాధిపత్యాన్ని నిలదీస్తోంది. మూడో సారి 69 ఏళ్ల జిన్‌పింగ్ మళ్ళీ అధ్యక్షుడయ్యాడు. భూగోళం మొత్తానికి ‘జియో పొలిటికల్ పెను ప్రమాదం’ సృష్టించే రాజనీతి కమ్యూనిస్ట్ చైనా అనుసరిస్తోంది.

టిబెట్, తైవాన్, హాంగ్‌కాంగ్ తమ దేశ అంతర్గత సంఘర్షణలు, నినాదాలుగా చైనా నియంతృత్వ ధిక్కార స్వరంతో కుతంత్ర వ్యూహాలు అమలు చేస్తోంది. ఇక చైనాకు దలైలామా ఆగర్భశత్రువే. 60 ఏళ్ల నుంచి సరిహద్దు దురాక్రమణలకు పాల్పడుతూనే చైనా శాంతి మంత్రం జపిస్తోంది. ప్రపంచంలో అత్యంత సంపన్న దేశంగా 60 ట్రిలియన్ బ్యాంకింగ్ సంపన్నత సాధించి, ఒక దశాబ్దంలో 54 ట్రిలియన్ యూఎస్ (సుమారు 7.6 ట్రిలియన్ యూఎస్ డాలర్లు) నుంచి 114 ట్రిలియన్ యూఎస్ డీడీపీ పెరగడంతో 18.5 శాతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను గుప్పెట్లో పెట్టుకొంది.

ప్రస్తుత ప్రపంచ రాజకీయ అగ్ర రాజ్య మేధావులు డ్రాగ న్‌కు ఏనుగుకు ముఖాముఖీ ఊహిస్తున్నారు. డ్రాగన్ గాలిలోకి ఎగిరే భీకర జంతువే కానీ అది వాస్తవంగా లేని మిధ్యా మృగం. భూగోళంపై అతిపెద్ద జంతువైన ఏనుగు మృదు స్వభావి అయినా, ఆగ్రహం కలిగితే మిన్నూమన్ను ఏకం చేస్తుంది.

– జయసూర్య, సీనియర్ జర్నలిస్ట్

అప్పటి పెళ్లి సరదా వేడుకలు ఉన్నాయా?

అభిప్రాయం



వనం జ్వాలా నరసింహారావు

పెళ్లంటి ఎన్నో ఆచారాలు, సంప్రదాయాలు, ఉద్వేగాలు, సరదాల సమ్మేళనం. హిందూమత ప్రకారం జరిగే పెళ్లిలో ఒకప్పుడు కనిపించిన ఆచార సంప్రదాయాలు ఇప్పుడు పెద్దగా కనిపించడం లేదు. భవిష్యత్తులో ఇవి పూర్తిగా కనుమరుగైపోయే ప్రమాదం ఉంది. హిందూ కుటుంబాల్లో పెళ్లిరోజుకు ఒక రోజు ముందర ‘స్నాతకం’ అనే ముఖ్యమైన కార్యక్రమం జరుపుకోవడం ఆచారం. పెళ్లి కుమారుడి ఇంట్లో కానీ, కల్యాణ మండపంలో కానీ లేదా విడిది (ఆడ పెళ్ళివారు ఏర్పాటుచేసిన అతిథిగృహం)లో కానీ, పురోహితులు స్నాతక కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. విఘ్నేశ్వర పూజతో మొదలుపెట్టి, అన్ని ప్రాయశ్చిత్తాల కోసం, శరీర శుద్ధి కోసం బ్రాహ్మణులు వరుడితో గోత్ర ప్రవరలు చేయిస్తారు. స్నాతకం అనే ఈ ‘సంస్కారం’, ప్రధానంగా, వరుడిని ‘బ్రహ్మచర్యం’ నుండి గురువు (ఇక్కడ పురోహితుడు) ఆదేశంతో, అంగీకారంతో ‘గృహస్థాశ్రమం’ స్వీకరించడానికి సిద్ధం చేస్తున్న వేడుక. ఆ సమయంలో గురువు చేయాల్సిన హితబోధ తైత్తిరీయోపనిషత్తులోని ‘సత్యాన్న’ అన్న ఒక శ్లోక రూపంలో ఉంటుంది.

‘సత్యం, ధర్మం, తెలివితేటల విషయాల్లో పొరపాటు పడవద్దు’ అన్న ఆదేశం అది. పెద్దవారి నుంచి ధర్మ సూక్ష్మాలను తెలుసుకొని, వారు అనుసరించిన మార్గాన్ని ఎంచుకోమని అంటూ... ‘వరుడికి శుభం కలుగుగాక’ అని ఆశీర్వదించి గురువు వరుడిని గృహస్థాశ్రమానికి సిద్ధం చేస్తాడు. స్నాతకానికి ‘సమావర్తనం’ అన్న పేరు కూడా ఉంది. సమావర్తనమంటే, తిరిగి రావడమని అర్థం. విద్యాభ్యాసం పూర్తి చేసుకొని, గురువు హిత బోధతో పాదయాత్ర చేస్తూ తిరిగి రావడాన్నే సమావర్తనం అంటారు.

హోమ కార్యాలు నిర్వర్తించి, దండాన్ని ధరించి, గొడుగు పట్టుకొని కాశీ యాత్రకు బయలుదేరే ఘట్టం మరో ముఖ్యమైన ఆచారం. వరుడు కాశీ ప్రయాణం, బాజా భజంత్రీల మధ్య గొడుగు పట్టుకొని, చేత్తో కర్ర పుచ్చుకొని, కాళ్లకు పావుకోళ్లు ధరించి, మెడలో పసుపు బట్టను వేసుకొని, సన్యాసం స్వీకరించేందుకు కాశీకి పోతున్నానని చెప్పి బయలుదేరుతాడు. కాశీ యాత్రా ఘట్టం స్నాతకంలో చాలా సరదాగా జరిగే కార్యక్రమం. తన శేష జీవితం ఇక కాశీలో గడపాలని భావిస్తున్నాననీ; దానికి బంధు, మిత్రుల అనుజ్ఞ కావాలనీ వరుడు కోరతాడు. క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయం సరైందికాదనీ, గృహస్థాశ్రమం స్వీకరించి,



ధర్మబద్ధంగా ఇంద్రియ సుఖాలను అనుభవించి, పరిపూర్ణమైన వైరాగ్యం కలిగిన తర్వాతనే భార్యా సమేతంగా వానప్రస్థాశ్రమంలో ప్రవేశించాలనీ పురోహితుడు హితవు పలుకుతాడు.

వధువు సోదరుడు వచ్చి ‘అయ్యా, బ్రహ్మచారిగారూ! మీ కాశీ ప్రయాణం విరమించుకోండి. మా సోదరిని వివాహం చేసుకొని గృహస్థుగా జీవించండి’ అని చెప్పి బొట్టు పెట్టి, బెల్లం (తీపి పదార్థం) నోటికి రుచి చూపించి, నూతన వస్త్రాలను ఇచ్చి వరుడిని వెనుకకు తీసుకొని వస్తాడు. శాస్త్రం ప్రకారం కాబోయే బావమరిదికి వరుడు నూతన వస్త్రాలను బహూకరిస్తాడు. ఆనాటి పెళ్లిళ్లలో ఇదొక ప్రధానమైన వేడుక. చాలా కోలాహలంగా పెళ్ళికి ‘తరలి పోయే ముందర’ జరిగే సరదా కార్యక్రమం ఇది.

ఇలా స్నాతకం వ్రతాన్ని పూర్తి చేసుకొని, వరుడి బంధు, మిత్రులందరూ బయలుదేరే ముందు, మంగళ స్నానాలు చేయడం, అలంకరించుకోవడం, పల్లకీ లాంటి వాహనాలు సిద్ధం చేసుకోవడం మామూలే. శుభకార్యానికి బయలుదేరుతున్నామనీ, వెనక్కు పిలవడం, నిందించడం, దగ్గడం, తుమ్మడం లాంటివి లేకుండా ఉండాలన్న అర్థం వచ్చే మంత్రాన్ని చదువుతారు.

పెళ్ళికి ముందర ఒక మంచి రోజున గానీ; స్నాతకం, అంకురార్పణల రోజున గానీ పెళ్ళికొడుకును, పెళ్ళికూతురును (సిద్ధం) చేయడం ఒక ఆచారం. మంగళ స్నానాలతో ఆ ఉదయం కార్యక్రమం మొదలవుతుంది. వధూవరుల ఇళ్లలో, ఉదయం తెల తెలవారుతుండగానే, మంగళ వాద్యాల మధ్య ఇంటి ముందర మామిడి ఆకులతో తోరణం కట్టే కార్యక్రమం ముందుగా జరుగుతుంది. వధువుకు, కన్యాదాత దంపతులకు, తోటి పెళ్ళి కూతురుకు (వధువు సొంత చెల్లెలు గాని, వరుసకు చెల్లెలు గాని), తెల్లవారక ముందే, ముత్తయిదువలు బొట్టు పెట్టి, మాడుపై నూనె అద్ది, హారతిచ్చి, మంగళ స్నానాలకు సిద్ధం చేస్తారు. అలానే వరుడికీ, తల్లితండ్రులకూ, తోటి పెళ్ళికొడుకుకూ (వరుడి సొంత తమ్ముడు గాని, వరుసకు తమ్ముడు గాని) కూడా జరుగుతుంది. అంకురార్పణగా పిలిచే ఆ వేడుకకు కన్యాదాత దగ్గరి బంధువులందరూ వస్తారు. నవధాన్యాలను మట్టి మూకుళ్లలో పుట్ట మన్నులో కలిపి మొలకెత్తే విధంగా అమర్చడాన్ని ‘అంకురార్పణ’ అంటారు.

అలనాటి మంగళ స్నానాలు, మామిడితోరణాలు, స్నాతకం, కాశీయాత్ర లాంటి వేడుకలు ఇంకా ఉన్నాయా? అక్కడక్కడా ఉండవచ్చునేమో!

వ్యాసకర్త తెలంగాణ సీఎం సీపీఆర్ఓ

అప్పుడు కదా సుఖించడం!

‘నాకు సుఖం ఎప్పుడు?’ అని ప్రశ్నించుకున్నప్పుడు, మామూలు మనుషుల జీవితాల్లో, ఎవరెవరి ఆశలకు, ఆశయాలకు తగినట్లుగా వారికి సమాధానం దొరుకుతుంది. లోక కల్యాణం కోరే మహర్షుల సంగతి ఇందుకు భిన్నంగా ఉంటుందని ఒక అందమైన ఊహ చేశాడు బిజ్జల తిమ్మభూపాలుడు తన ‘అనర్ఘ రాఘవం’ కావ్యంలో (ద్వితీయా శ్వాసం, 125వ పద్యం).

అప్పటి దాకా అంతా స్తబ్ధుగా ఉన్న దశరథుని ఆస్థానం విశ్వామిత్రుని ఆగమ నంతో ఉలిక్కిపడినట్లవుతుంది. ఆ ఉలికి పాటు నుండి తేరుకోని దశరథుడిని– రామలక్ష్మణులను తనతో పాటు పంపమని విశ్వామిత్రుడు అడగడంతో కథ మొదలవుతుంది. ఇంకా పసివాళ్ళని మథనపడుతున్న దశరథునికి, వారి క్షేమానికి తానే భరోసాగా నిలబడి, రామలక్ష్మణులను తనతో పాటు తెచ్చుకుంటాడు విశ్వామిత్రుడు. వాళ్ళను మళ్ళీ క్షేమంగా దశరథునికి అప్పగించినదాకా అతనికి శాంతి లేదు. శ్రీరాముడిని తిరిగి అప్పగించడం ఒంటరిగా కాదు, సీతమ్మతో కలిపి జంటగా! ఈ సందర్భంలో విశ్వామిత్రుడు స్వగతాన్ని వివరించాడు తిమ్మభూపాలుడు.

జ్యోతిర్మయం

‘తలపెట్టిన యజ్ఞం ఇక నిర్విఘ్నంగా కొనసాగుతుంది. ముగిసే సమయానికి తనయునితో సహా తాటకి నశిస్తుంది. శివ ధనుర్భంగం చేసిన శ్రీరాముడిని సీతమ్మ వరిస్తుంది. ఇనకుల తిలకుడైన శ్రీరాముడు, తన వంశంలో పూర్వులు నడిచిన దారిలోనే తానూ నడుస్తూ, రాజ్యపాలనకు సంబంధించిన విధుల్ని నిర్వర్తించడంలో మునిగిపోతాడు. జరగవలసిన పనులను పూర్తిగా జరిపించిన వాడినై, అప్పుడు కదా నేను కాస్త సేదదీరి సుఖించడం!’ అని విశ్వామిత్రుడంతటివాడు తాను చేయవలసిన పనులను ఒకటొకటిగా తలుచుకుంటూ లెక్క వేసుకోవడం సముచితమైన ఊహగా పాఠకుని మనసును రంజింపజేస్తుంది.

– భట్టు వెంకట్

మిర్చి ధర పైపైకి!

- క్వింటా గరిష్ఠ ధర రూ.48,699

కర్నూలు (అగ్రికల్చర్): కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డులో మిర్చికు మంచి ధర పలుకుతోంది. శనివారం కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డుకు తెలంగాణ రైతు సూర్యదాసు 1.40 క్వింటాళ్ల బాడిగ రకం ఎండుమిర్చి తెచ్చాడు. ఈ లాట్‌కు గరిష్ఠంగా రూ.48,699 ధర లభించింది. మార్కెట్ యార్డులో ఇంతవరకు లభించిన అత్యధిక ధర ఇదే. 2.40 కిలోల మరో లాట్‌కు రూ.47,699 ధర లభించింది. మార్కెట్‌కు 199 మంది రైతులు 327 క్వింటాళ్ల మిర్చి తీసుకురాగా.. కనిష్ఠం రూ.10,501, గరిష్ఠం రూ.48,699 ధరలు లభించాయి. మోడల్ ధర రూ.22,699 నమోదైంది.

వేదం పరిరక్షణ మన బాధ్యత

- హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దుర్గాప్రసాదరావు



వేద విద్యాలయంలో జస్టిస్ దుర్గాప్రసాదరావు దంపతులు

విజయవాడ రూరల్: భారతీయ సంస్కృతికి మూలం వేదం, అటువంటి వేదాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత భారతీయులందరిపై ఉందని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దుర్గాప్రసాదరావు అన్నారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లి గ్రామంలోని శ్రీ షణ్ముఖ వేద విద్యాలయాన్ని శనివారం ఆయన సందర్శించారు. వేద విద్యాలయ నిర్వహణ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేదాలు అనంతమైన విజ్ఞానానికి పునాదిగా ఉంటాయన్నారు. మాక్స్ ముల్లర్ వంటి విదేశీయులు మన దేశానికి వచ్చి సంస్కృతం నేర్చుకొని, వేదాలను అధ్యయనం చేసిన సందర్భాలను గుర్తుంచుకోవాలని చెప్పారు. భరద్వాజ మహర్షి చేసిన వైమానిక యంత్ర నిర్మాణాలు మన వేదంలో ఉన్నాయన్నారు. వ్యక్తి జీవన వికాసం, సామాజిక సంఘటనకు వేదం దారి చూపిస్తుందని తెలిపారు.

ముగ్గురు ఎర్రచందనం స్మగ్లర్ల అరెస్టు

- 28 దుంగలు స్వాధీనం



పట్టుబడిన స్మగ్లర్లు, ఎర్రచందనం దుంగలతో స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు

కావలి రూరల్: నెల్లూరు జిల్లా కావలి పట్టణంలోని అన్నపూర్ణ రైస్ మిల్లు సమీపంలో స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఎర్రచందనం స్మగ్లర్లు గల్లా ఉదయ్ భాస్కర్ (నెల్లూరు), అబ్బు భాస్కర్ (బద్వేలు), రియాజ్(బాలయపల్లి)లను శనివారం అరెస్టు చేశారు. ఎర్రచందనం దుంగలు స్మగ్లింగ్ చేస్తున్నట్లు సమాచారం అందడంతో టాస్క్‌ఫోర్స్ బృందం తనిఖీలు చేపట్టింది. అన్నపూర్ణ రైస్ మిల్లు వద్ద కొందరు వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతుండగా పట్టుకుని వారి వద్ద నుంచి 28 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న మరో ముగ్గురి కోసం గాలిస్తున్నారు. పట్టుబడిన ఎర్ర చందనం దుంగల విలువ సుమారు రూ.75 లక్షలు ఉంటుందని డీఎస్పీ మురళీధర్ తెలిపారు. నిందితులను, ఎర్రచందనం దుంగలను తిరుపతి స్పెషల్ టాస్క్‌ఫోర్స్ కార్యాలయానికి తరలించారు.

సేవ్ స్పారో

కృత్రిమ ఆవాసాలతో పిచ్చుకల్ని కాపాడుతున్న పక్షి ప్రేమికులు

మార్కెట్‌లోనూ లభ్యమవుతున్న స్పారో హౌస్‌లు

రేపు పిచ్చుకల దినోత్సవం



స్పారో హౌస్‌లతో చిన్నారులు



గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్): పిచ్చుక గూడు నిర్మాణమే ఓ అద్భుతం. ప్రకృతి తీర్చిదిద్దిన గొప్ప ఇంజనీర్లుగా పిచ్చుకలు పేరొందాయి. రేడియేషన్, వాతావరణ పరిస్థితులలో మార్పుల కారణంగా పిచ్చుకలు అంతరించిపోతున్నాయి. పట్టణాలు కాంక్రీట్ జంగిల్‌గా మారుతున్న తరుణంలో చెట్లు లేక పిచ్చుకలు ఆవాసాలు ఏర్పాటు చేసుకోలేకపోతున్నాయి. పల్లెల్లో చెట్లు ఉన్నా.. అరకొరగానే పిచ్చుక గూళ్లు కనిపిస్తున్నాయి.

కాపాడుతున్న పక్షి ప్రేమికులు

గతంలో పట్టణాలలో పూరిళ్లు, పెంకుటిళ్లలో గూళ్లు ఏర్పాటు చేసుకుని పిచ్చుకలు సంతానాన్ని వృద్ధి చేసుకునేవి. నగరీకరణ నేపథ్యంలో ఇపుడా పరిస్థితి కనిపించడం లేదు. ఆహార పంటల స్థానే వాణిజ్య పంటలు సాగు చేస్తుండటంతో పిచ్చుకలు ఆహారానికి ఇబ్బందులు పడుతున్నాయి. సంతానోత్పత్తి మాట అలా ఉంచి ప్రాణాలు కాపాడుకోవడానికే ఇబ్బందులు పడుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో నగరవాసుల్లో పక్షుల పట్ల ప్రేమ పెరుగుతోంది. ముఖ్యంగా పిచ్చుకల కిచకిచలు వినాలని.. వాటికి ఆవాసాలు ఏర్పాటు చేయాలన్న స్పృహ చాలా మందిలో పెరిగింది. ఈ నేపథ్యంలోనే చెక్కతో చేసిన స్పారో హౌస్‌లు ఏర్పాటు చేస్తున్నారు. ఆపార్ట్‌మెంట్స్‌లోని బాల్కనీలు, ఇళ్ల ముంగిట వీటిని అమరుస్తున్నారు. పిచ్చుకలకు కావాల్సిన ఆహారాన్ని, నీటిని సమకూరుస్తున్నారు. బియ్యం నూక, జొన్నలు, సజ్జలు వివిధ రకాల ధాన్యపు గింజలు వాటి కోసం పెడుతున్నారు. పక్షి ప్రేమికుల కోసం గడ్డితో తయారు చేసిన పిచ్చుక గూళ్లు సైతం కొన్ని మాల్స్‌లో విక్రయిస్తున్నారు.

'స్ఫూర్తి' నింపుతున్నారు

పిచ్చుకలను రక్షించే లక్ష్యంతో విజయవాడకు చెందిన స్ఫూర్తి క్రియేటివ్ ఆర్ట్ ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టింది. పిల్లలకు పిచ్చుకల రక్షణపై అవగాహన కల్పించడం, వాటికి ఆవాసాలు ఏర్పాటుపై ఆసక్తి కల్పిస్తున్నారు. పిచ్చుకలను రక్షించుకోవడం ఎలా అనే అంశంపై వర్క్‌షాపులు, చిత్ర ప్రదర్శనలు సైతం నిర్వహిస్తోంది. అంతటితో సరిపెట్టకుండా చెక్కతో చేసిన కృత్రిమ ఆవాసాలను సైతం చిన్నారులకు అందిస్తోంది. కొందరు వ్యక్తులు పిచ్చుకలపై ప్రేమతో తమ ఇంటి పరిసరాల్లో వాటికోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ప్లాస్టిక్ గిన్నెల్లో నీళ్లు నింపి, గింజలు పెడుతున్నారు. మార్కెట్‌లో లభించే స్పారో హౌస్‌లను తమ ఇళ్ల వద్ద ఏర్పాటు చేస్తున్నారు. ఏలూరుకు చెందిన తోట శ్రీనివాసరావు తన ఇంటి పెరట్లోని చిన్న చెట్లకు 10కి పైగా స్పారో హౌస్‌లు ఏర్పాటు చేశారు. వాటిలో చేరే పిచ్చుకలకు నీళ్లు, ఆహారం అందిస్తున్నారు. వేసవి కాలం పిచ్చుక సంతానోత్పత్తి సమయమని.. ఈ కాలంలో వాటి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపితే మంచిదని ఆయన సూచిస్తున్నారు.

పిచ్చుకలను కాపాడుకోవాలి

పంటలకు హాని చేసే క్రిములను తినడం ద్వారా పిచ్చుకలు రైతులకు సహాయకారిగా ఉండేవి. చిన్న జీవి అయినా పిచ్చుకతో ఎన్నో ప్రయోజనాలున్నాయి. అన్నిటికంటే ముఖ్యంగా జీవ వైవిధ్యాన్ని కాపాడాల్సిన అవసరం చాలా ఉంది. మా సంస్థ ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నాం. ప్రతి ఒక్కరూ తమవంతుగా పిచ్చుకలకు కృత్రిమ ఆవాసాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.

– శ్రీనివాస్, వ్యవస్థాపకులు, స్ఫూర్తి క్రియేటివ్ ఆర్ట్, విజయవాడ

గేట్-2023 పరీక్షల్లో ఆర్జీయూకేటీ విద్యార్థుల ప్రతిభ



నవ జీవన్ సాగర్



సత్యశేఖర్

సాక్షి, అమరావతి/నూజివీడు: జాతీయ స్థాయిలో జరిగిన గేట్–2023 పరీక్షల్లో రాష్ట్రంలోని రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం(ఆర్జీయూకేటీ) విద్యార్థులు తమ సత్తా చాటినట్లు వైస్ చాన్సలర్ ఆచార్య ఎం.విజయ్‌కుమార్ తెలిపారు. ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో ఎంఎంఈ విభాగానికి చెందిన నవజీవన్ సాగర్ ఆలిండియా స్థాయిలో 7వ ర్యాంకు, నూజివీడు ట్రిపుల్ ఐటీలో కెమికల్ ఇంజినీరింగ్ బ్రాంచికి చెందిన సత్యశేఖర్ ఆలిండియా స్థాయిలో 8వ ర్యాంకు సాధించినట్లు చెప్పారు. 50 లోపు ర్యాంకులు ఏడుగురు, 100 లోపు ర్యాంకులు ముగ్గురు, 500 లోపు ర్యాంకులు 10 మంది, వెయ్యి లోపు ర్యాంకులు 12 మంది, రెండు వేల లోపు ర్యాంకులు 13 మంది, మూడు వేల లోపు ర్యాంకులు ఆరుగురు, ఆపైన 80 మంది ర్యాంకులు సాధించినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను చాన్సలర్ ఆచార్య కేసీ రెడ్డి, వైస్ చాన్సలర్ ఆచార్య ఎం.విజయ్‌కుమార్, నాలుగు ట్రిపుల్ ఐటీల డైరెక్టర్లు ఆచార్య జి.వి.ఆర్.శ్రీనివాసరావు, ఆచార్య కె.సంధ్యారాణి, ఆచార్య బి.జయరామిరెడ్డి, పి.జగదీశ్వరరావు తదితరులు అభినందించారు.

క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 'ఆదిత్య' ప్రభంజనం



ఇన్ఫోసిస్ క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): కాకినాడ జిల్లా కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రముఖ మల్టీనేషనల్ కంపెనీ ఇన్ఫోసిస్ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 4,089 మంది బీబీఎం ఉద్యోగాలకు ఎంపికయ్యారని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ ఎన్.శేషారెడ్డి శనివారం తెలిపారు. వార్షిక ఆదాయం రూ.2.20లక్షల జీతంతో పాటు ఇతర అలవెన్స్‌లు ఉంటాయని పేర్కొన్నారు. డిగ్రీ కళాశాల చరిత్రలో రాష్ట్ర స్థాయిలో ఎక్కడా లేని విధంగా ఇంతమంది ఉద్యోగాలు సాధించడం సంతోషంగా ఉందన్నారు. పట్టా, ఉద్యోగంతో బయటకు పంపడమే లక్ష్యంగా ఆదిత్య విద్యాసంస్థలు పనిచేస్తున్నాయని తెలిపారు. ఉద్యోగాల సాధనకు కృషి చేసిన కళాశాల అకడమిక్ డైరెక్టర్ బి.ఈ.వి.ఎల్.నాయుడును అభినందించారు.

విధి నిర్వహణలో ఉద్యోగులకు భద్రత

- రాష్ట్ర రవాణాశాఖ మంత్రి విశ్వరూప్



చిన్నారావును పరామర్శిస్తున్న మంత్రి విశ్వరూప్

కాకినాడ క్రైం: విధినిర్వహణలో ఉన్న సమయంలో అధికారులకు భద్రతను కల్పించేందుకు అవసరమైన మార్గదర్శకాలను రూపొందించనున్నట్లు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్ వెల్లడించారు. వాహన తనిఖీల నేపథ్యంలో హత్యాయత్నానికి గురైన అసిస్టెంట్ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ చిన్నారావు, అతని డ్రైవర్ సత్యనారాయణను రాష్ట్ర రవాణాశాఖా మంత్రి పినిపే విశ్వరూప్ శనివారం కాకినాడ జీజీహెచ్‌లో పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రభుత్వం తరపున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఉద్యోగులకు భద్రత కల్పించే విషయమై రాష్ట్రస్థాయి అధికారులతో చర్చించి సమగ్ర విధానాన్ని రూపొందిస్తామన్నారు. రక్షణగా ఆర్మ్‌డ్ సిబ్బందిని నియమించాలన్న ఉద్యోగ సంఘాల విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకుంటామని మంత్రి తెలిపారు. ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం ఏర్పాటు అంశంపైనా ముఖ్యమంత్రితో చర్చిస్తామని హామీ ఇచ్చారు. కాగా, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ హేమలతాదేవిని క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ హత్యాయత్నం ఘటన అత్యంత దురదృష్టకరమన్నారు. ఘటన అనంతరం సకాలంలో ఆస్పత్రికి తరలించిన పోలీసు సిబ్బందిని మంత్రి అభినందించారు. జీజీహెచ్ వైద్యులు తమ వైద్య నైపుణ్యంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న చిన్నారావును బతికించారని కొనియాడారు. నిందితుడుకి తగిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జేటీసీ శ్రీదేవి, డీటీసీ మోహన్, డీఎస్పీ మురళీకృష్ణారెడ్డి, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ హేమలతాదేవి, డీసీఎస్ ఆర్‌ఎంవో డాక్టర్ అనిత తదితరులు పాల్గొన్నారు.

'క్యాన్సర్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్'కు గిన్నిస్ వరల్డ్స్ రికార్డ్

- విజ్ఞాన్‌లో 3,465 మందికి పైగా మహిళలకు ఒకేసారి సెర్వికల్ క్యాన్సర్ అవేర్‌నెస్



లావు రత్తయ్య, చిన్నబాబు సుంకవల్లికి గిన్నిస్ వరల్డ్స్ రికార్డు ధ్రువపత్రం అందజేస్తున్న స్వప్నిల్ డంగారికర్

చేబ్రోలు: గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీ, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, సీపీవోఐల (కలెక్టివ్ పవర్ ఆఫ్ వన్ ఇంటర్నేషనల్, యూఎస్ఏ) సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన లార్జెస్ట్ సెర్వికల్ (గర్భాశయ) క్యాన్సర్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్‌కు గిన్నిస్ వరల్డ్స్ రికార్డ్ లభించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి గిన్నిస్ వరల్డ్స్ రికార్డ్ తరఫున జడ్జిగా హాజరైన స్వప్నిల్ డంగారికర్ మాట్లాడుతూ దాదాపు 3,465 మందికి పైగా మహిళలకు ఒకేసారి సెర్వికల్ క్యాన్సర్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్‌ను నిర్వహించడం ఇదే తొలిసారి కావడం వలన గిన్నిస్ వరల్డ్ రికార్డు నమోదైందని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్ రోబోటిక్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డైరెక్టర్ డాక్టర్ చిన్నబాబు సుంకవల్లి, యూఎస్ఏ–టెక్సాస్‌లోని సీపీవోఐ ఫౌండర్, సీఈవో డాక్టర్ సత్య ఎస్. కలంగి, యూఎస్ఏ– టెక్సాస్‌లోని సీపీవోఐ బోర్డ్ మెంబర్ డాక్టర్ డేల్ క్లెమ్మీ, ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ వెంకట సుజాత వెల్లంకి, విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు హాజరయ్యారు. క్యాన్సర్ వ్యాధి గురించి వివరించారు. అనంతరం గిన్నిస్ వరల్డ్స్ రికార్డ్ తరఫున ధ్రువపత్రం డాక్టర్ లావు రత్తయ్య, డాక్టర్ చిన్నబాబు సుంకవల్లి, డాక్టర్ సత్య ఎస్. కలంగిలకు స్వప్నిల్ డంగారికర్ అందజేశారు. ఏపీఎస్ఏఎఫ్ఎల్ చైర్మన్ పి.గౌతమ్‌రెడ్డి పాల్గొన్నారు.

అన్ని ప్రాంతాల అభివృద్ధికే ప్రజామోదం

- 902వ రోజు రిలే దీక్షలో బహుజన నాయకులు



రిలే దీక్షలో పాల్గొన్న బహుజన నేతలు

తాడికొండ: ఐదు కోట్ల మంది సంపద అంతా ఒకే ప్రాంతంలో కుమ్మరించేందుకు ప్రజలు వ్యతిరేకమని, అన్ని ప్రాంతాల అభివృద్ధికే ప్రజామోదం లభిస్తుందని బహుజన పరిరక్షణ సమితి నాయకులు స్పష్టం చేశారు. తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు శనివారం నాటికి 902వ రోజుకు చేరుకున్నాయి. పలువురు మాట్లాడుతూ.. కులవాదులంతా ఏకమై ఓ ప్రాంతంలో తాము భూములు కొనుగోలు చేసి ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి కోట్లకు పడగలెత్తేందుకే బాబు అండ్ కో ఎత్తుగడలు వేసి డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు. పరిణతి లేని రాజకీయ అజ్ఞానిగా మారిన లోకేశ్‌బాబు చేస్తున్న వ్యాఖ్యలు ఆయన పరిపక్వత లేని తనానికి నిదర్శనమని, బహుజనులకు అన్యాయం చేసి తిరిగి అధికారం కోసం అబద్ధపు హామీలు వల్లెవేస్తున్న అబ్బా, కొడుకులకు రాజకీయ చరమగీతం తప్పదన్నారు. బాబు ఒంటరిగా పోటీచేసి ఎన్నికలకు వెళ్లిన దాఖలాలు ఎప్పుడూ లేవని చెప్పారు. నయవంచనకు మారుపేరయిన బాబు ప్రతి ఎన్నికల్లో కూరలో కరివేపాకులా ఎవరో ఒక ప్యాకేజీ పార్టీని వాడుకుని వదిలేయడం పరిపాటేనన్నారు. ఈ పర్యాయం ప్యాకేజీ స్టార్‌కు ఆ గతి తప్పదని హెచ్చరించారు. అమరావతి పేరుతో జరిగిన అవినీతిపై విచారణ జరపకుండా తప్పుడు మార్గాల్లో స్టేలు తెచ్చుకున్న బాబు దమ్ముంటే విచారణ కోరాలని సూచించారు. నాయకులు మాదిగాని గురునాథం, పెరికే వరప్రసాద్, ఇందుపల్లి సుభాషిణి, ఈపూరి ఆదాం, పులి దాసు, నూతక్కి జోషి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ

చిలుకూరులో వెయ్యేళ్ల నాటి శివాలయం

- రాష్ట్రకూటుల శైలి నిర్మాణంగా గుర్తింపు

సాక్షి, హైదరాబాద్: చిలుకూరు అనగానే అందరికీ బాలాజీ దేవాలయం గుర్తుకొస్తుంది. హైదరాబాద్ నుంచే కాకుండా రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు ఈ ఆలయానికి వస్తుంటారు. అమెరికా వెళ్లాలనుకునే యువత ప్రదక్షిణలతో నిత్యం ఈ ఆలయం రద్దీగా ఉంటుంది. వీసా బాలాజీ అంటూ వారు పిలుచుకుంటుంటారు. చిలుకూరు బాలాజీ దేవాలయం చేరువలోనే మరో అత్యంత పురాతన శివాలయం ఉందని, ఈ ప్రాంతాన్ని పాలించిన రాష్ట్రకూటుల కాలం నాటిదని తాజాగా చరిత్ర పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ సీఈవో డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి గుర్తించారు. స్థానికులు దానికి సున్నం వేసి పూజాదికాలు నిర్వహిస్తున్నప్పటికీ, అది బాగా శిథిలావస్థకు చేరుకుంది. తాజాగా శివనాగిరెడ్డి 'ప్రిజర్వ్ హెరిటేజ్ ఫర్ పోస్టెరిటీ' కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని చారిత్రక ఆనవాళ్లపై పరిశోధించారు. ఈ సందర్భంగా ఈ శివాలయాన్ని పరిశీలించి, నిర్మాణ శైలి, అందులోని విగ్రహాల శైలి ఆధారంగా అది వెయ్యేళ్ల క్రితంనాటిదని తేల్చారు. ఆలయ అధిష్టానం ఇప్పటికే భూమిలోకి కూరుకుపోయిందని, ఆలయ రాళ్ల మధ్య పగుళ్లేర్పడి విచ్చుకుపోతున్నాయని, శిఖరభాగంలోని రాళ్లు దొర్లిపోతున్నాయని పేర్కొన్నారు. 9–10 శతాబ్దాల్లో నిర్మించిన ఈ ఆలయాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ప్రభుత్వానికి సూచించారు.

జైన బసదిగా విలసిల్లిన గ్రామం

వేములవాడ చాళుక్యుల కాలంలో ఈ గ్రామం జైన బసదిగా విలసిల్లిందని, ఇక్కడ అద్భుత జైన నిర్మాణాలుండేవని, ఇక్కడి కొన్ని శిల్పాలు ప్రస్తుతం గోల్కొండలోని ఖజానా బిల్డింగ్ మ్యూజియంలో భద్రంగా ఉన్నాయని, ఇప్పటికీ గ్రామంలోని చాలా ప్రాంతాల్లో జైన శిల్పాలు కనిపిస్తున్నాయని శివనాగిరెడ్డి చెప్పారు. రాష్ట్రకూటుల శైలి శివాలయం పక్కన కూడా జైన శిల్పముందన్నారు. గ్రామంలోని పోచమ్మ గుడి వద్ద చెల్లాచెదురుగా పడి ఉన్న భైరవ, వీరుల, నాగదేవత, భక్తురాలి శిల్పాలను సరిగ్గా ప్రతిష్ఠించాలని, చెరువుకట్ట వద్ద ఉన్న పురాతన మండపాన్ని కూడా పునరుద్ధరించాలని సూచించారు.

శునకాలు, పిల్లులే టాప్ పెట్స్

దేశంలో పెరుగుతున్న పెంపుడు జంతువులు

ఏటా 6 లక్షల పెంపుడు జంతువుల దత్తత

ప్రపంచ వ్యాప్తంగా బెస్ట్ పెట్‌గా శునకాలకు అగ్రస్థానం



భారత దేశంలో శునక శకం నడుస్తోంది. విశ్వాసపాత్రమైన జంతువుగా పేరొందిన శునకాలను పెంచుకునే వారి సంఖ్య దేశంలో ఏటా విపరీతంగా పెరుగుతోంది. మరోవైపు కొందరు అపశకునంగా భావించే పిల్లులు సైతం పెంపుడు జంతువుల స్థానాన్ని క్రమంగా ఆక్రమిస్తున్నాయి. అమెరికా వంటి దేశాలకే పరిమితమైన గినియా పందులు సైతం మన దేశంలో అడుగు పెడుతున్నాయి. ప్రపంచ దేశాల వైపు చూస్తే.. యూఎస్‌లో 5.55 లక్షల గృహాల్లో పాములు పెంపుడు జంతువుల స్థానాన్ని ఆక్రమించగా.. యూకేలో పెంపుడు జంతువులుగా చేపలు అత్యంత ప్రాచుర్యం పొందాయి. మరో విషయం ఏమంటే.. స్విట్జర్లాండ్‌లో శునకాల పెంపకం తగ్గిపోతుంటే భారత్‌లో మాత్రం పెరుగుతోంది.

పిల్లుల పెంపకంపైనా భారతీయుల్లో పెరుగుతున్న ఆసక్తి



భారత్‌లో పెంపుడు శునకాలు, పిల్లుల సంఖ్య ఇలా (కోట్లలో)..	సంవత్సరం	శునకాలు	పిల్లులు
	2014	12.58	1.21
	2018	19.41	1.71
	2019	21.42	1.84
	2023	31.41	2.44

సాక్షి, అమరావతి: దేశంలో పెంపుడు జంతువుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ముఖ్యంగా కోవిడ్ తర్వాత పెంపుడు జంతువుల దత్తత భారీగా పెరుగుతోంది. మధ్య, ఉన్నతి తరగతుల కుటుంబాలు ఎక్కువగా జంతువులను పెంచుకునేందుకు ఇష్టపడుతున్నాయి. దేశవ్యాప్తంగా ఏటా 6 లక్షల పెంపుడు జంతువులను దత్తత తీసుకుంటున్నారు. 2023 నాటికి దేశంలో 3.10 కోట్ల పెంపుడు శునకాలు ఉన్నట్టు అంచనా. మరోవైపు పిల్లుల పెంపకానికి భారతీయులు మొగ్గు చూపుతున్నారు. పర్షియన్, సియామీ వంటి విదేశ జాతుల పిల్లులను పెంచుకునేందుకు ఇష్టపడుతున్నారు. మరోవైపు కుందేళ్లు సైతం పెంపుడు జంతువుల జాబితాలో వేగంగా పెరుగుతున్నాయి. యూఎస్, ఇతర పాశ్చాత్య దేశాల్లో పెంపుడు జంతువుగా ప్రసిద్ధి చెందిన గినియా పందులు కూడా దేశంలోకి అడుగుపెట్టాయి. మరోవైపు చాలా తక్కువ శాతం మంది చీమలు, చుంచులు, బల్లులు, ఊసరవెల్లులను కూడా పెంచుకుంటున్నారు.

పెరుగుతున్న పెట్ యానిమల్ మార్కెట్

దేశంలో పెంపు జంతువుల మార్కెట్ ఏటా 13.90 శాతం వృద్ధి చెందుతోంది. ఇది 2025 నాటికి 800 మిలియన్ డాలర్లకు చేరుకుంటుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రస్తుతం దేశంలో పెంపుడు జంతువుల ఆహార మార్కెట్ విలువ 310 మిలియన్ల డాలర్లుగా ఉంది. పెంపుడు జంతువుల యజమానులు వాటి కోసం నెలకు రూ.4 వేల వరకు ఖర్చు చేస్తున్నారు.

అంతర్జాతీయంగా ఇలా..

- అంతర్జాతీయంగా శునకాల తర్వాత చేపలు, పక్షులు పెంపుడు జంతువుల జాబితాలో కొనసాగుతున్నాయి.
- అమెరికాలో సగానికిపైగా ఇళ్లలో శునకం లేదా పిల్లి పెంపుడు జంతువుగా ఉంది.
- యూఎస్‌లో 5.55 లక్షల గృహాల్లో పాముల్ని పెంచుకుంటున్నారు.
- యూకేలో చేపలు పెంపుడు జంతువులుగా అత్యంత ప్రాచుర్యం పొందాయి.
- రొమేనియా ప్రపంచంలోనే అత్యంత పెంపుడు జంతువుల సమతుల్యతను చాటుతోంది. ఇక్కడ దాదాపు 45 శాతం ఇళ్లలో శునకాలు, 45 శాతం గృహాల్లో పిల్లులు ఉన్నాయి.
- ప్రపంచంలోనే అత్యధికంగా న్యూజిలాండ్‌లో 68 శాతం కుటుంబాలు పెంపుడు జంతువులను కలిగి ఉన్నాయి.
- సౌదీ అరేబియాలో ప్రపంచంలోనే అత్యధికంగా 70 శాతం పెద్ద శునకాలు, బ్రెజిల్‌లో చిన్న శునకాలు ఎక్కువగా ఉన్నాయి.

వేసవిలో దాహార్తికి చెక్

సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం

- ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో తాగునీటి ఎద్దడి నివారణకు కార్యాచరణ
- రూ.5 కోట్లతో బోర్లు, చేతిపంపులు, పైప్‌లైన్ల మరమ్మతులు
- ఇప్పటికే 70 శాతం చెరువుల్లో పూర్తి స్థాయిలో తాగునీరు

ఏలూరు (మెట్రో): వేసవిలో తాగునీటి సమస్య అధికంగా మెట్ట ప్రాంతంలో తలెత్తే అవకాశం ఉండనుండటంతో అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఏలూరు జిల్లాలోని అన్ని మండలాల్లో ఆయా గ్రామాల పరిధిలో ముందుగా తాగునీటి ట్యాంకుల పరిశుభ్రత, పైప్‌లైన్‌లకు మరమ్మతులు చేసేందుకు చర్యలు చేపట్టనున్నారు. అలాగే మూతపడిన ఆర్‌వో ప్లాంట్‌లను తెరిపించి వాటి ద్వారా తాగునీటిని అందించాలని నిర్ణయించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 122 బోర్లకు మరమ్మతులు చేసి దాహార్తి తీర్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అదేవిధంగా గ్రామాల్లో మూగజీవాలకు సైతం తాగునీరు అందుబాటులో ఉంచేందుకు నీటి తొట్టెలను ఏర్పాటు చేయనున్నారు. 269 మంచినీటి చెరువులకు గాను ఇప్పటికే 228 చెరువులను నీటితో నింపారు. అదే విధంగా నీటి ఎద్దడి సమస్య తీవ్రంగా ఉండే గ్రామాలను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోనున్నారు.

పశ్చిమగోదావరి జిల్లాలో..

డెల్టా ప్రాంతమైన పశ్చిమగోదావరి జిల్లాలో 20 తాగునీటి చెరువులను ఇప్పటికే పూర్తి స్థాయిలో నీటిని నింపారు. ఆయా చెరువులకు అనుబంధంగా ఉన్న ట్యాంకులను పరిశుభ్రపరిచి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. రాష్ట్ర విపత్తుల శాఖ సూచనల మేరకు ఈ ఏడాది వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉండటంతో ప్రజలకు పూర్తి స్థాయిలో తాగునీరు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. నగరపాలక, పురపాలక, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మంచినీటి వనరులను వేసవిలో పూర్తిస్థాయిలో ఉపయోగించుకునేలా కసరత్తు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జిల్లా పంచాయతీ, గ్రామీణ నీటిసరఫరా, నీటిపారుదల, జిల్లా పరిషత్, మున్సిపల్ శాఖలు, అదేవిధంగా వ్యవసాయశాఖ, విద్యుత్ శాఖ, డ్వామా శాఖల సమన్వయంతో ఎటువంటి తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఉమ్మడి జిల్లా కలెక్టర్లు ప్రత్యేక యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేశారు. దీనిలో భాగంగా రెండు జిల్లాల్లో రూ.5 కోట్ల నిధులను కేటాయించి, తాగునీటి సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోనున్నారు.

ముందస్తు చర్యలు తీసుకుంటున్నాం

ఈ వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకండా ఇప్పటికే ప్రత్యేక కార్యాచరణ రూపొందించాం. ఇప్పటికే జిల్లావ్యాప్తంగా ఉన్న తాగునీటి చెరువులను పూర్తిస్థాయిలో నీటితో నింపాం. రానున్న రోజుల్లో తాగునీటి కొరత సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నాం. తాగునీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించాం.

– వె.ప్రసన్న వెంకటేష్, కలెక్టర్, ఏలూరు జిల్లా

మంచినీటి సరఫరా ప్రత్యేక శ్రద్ధ

ఈ ఏడాది వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ సూచనలు చేసింది. ఈ నేపథ్యంలో తాగునీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశాం. ఇప్పటికే జిల్లాలో ఉన్న మంచినీటి చెరువులను పూర్తి స్థాయిలో నింపేలా చర్యలు తీసుకున్నాం. వేసవిలో తాగునీటి కొరత లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం.

– పి.ప్రశాంతి, కలెక్టర్, పశ్చిమగోదావరి జిల్లా

క్లుప్తంగా...

నన్ను అరెస్ట్ చేస్తారేమో: ట్రంప్



న్యూయార్క్: అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తనపైనున్న లైంగిక ఆరోపణల విషయాలు బయటకు రాకుండా కొందరు మహిళలకు భారీగా డబ్బులు ఇచ్చారన్న కేసుపై న్యూయార్క్ పోలీసు యంత్రాంగం దృష్టి సారించింది. న్యూయార్క్ ప్రాసిక్యూటర్ ఈ కేసులో నేరాభియోగాలు నమోదు చేయడానికి సిద్ధమవుతున్నారని, బహుశా మంగళవారం తనను అరెస్ట్ చేస్తారని ట్రంప్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. మన్‌హాటన్ జిల్లా అటార్నీ కార్యాలయం ద్వారా ఈ మేరకు సంకేతాలు వెలువడ్డాయన్నారు. ట్రంప్ అధ్యక్షుడు కాక ముందు 2006 ప్రాంతంలో ఒక ప్లేబాయ్‌లా ఎందరో మహిళలతో సంబంధాలు పెట్టుకున్నారని ఆరోపణలున్నాయి. వారిలో ఇద్దరి నోరు మూయించేందుకు 2016లో వారికి ట్రంప్ డబ్బులిచ్చారంటూ ఆయన మాజీ లాయర్ మైకేల్ కొహెన్ కూడా సాక్ష్యమిచ్చారు.

భారత్ నుంచి బంగ్లాకు పైప్‌లైన్ ద్వారా డీజిల్

ఆన్‌లైన్‌లో ప్రారంభించిన మోదీ, హసీనా

న్యూఢిల్లీ: భారత్ నుంచి బంగ్లాదేశ్‌కు డీజిల్ రవాణా కోసం రూ.377 కోట్లతో నిర్మించిన పైప్‌లైన్‌ను ప్రధాని మోదీ, బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా శనివారం వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ప్రారంభించారు. భారత్–బంగ్లాదేశ్ సంబంధాల్లో కొత్త అధ్యాయం ప్రారంభమైందని ఈ సందర్భంగా మోదీ అన్నారు. ఈ లైన్ వల్ల రవాణా ఖర్చులతోపాటు కాలుష్యం కూడా తగ్గుతాయని చెప్పారు. ప్రస్తుతం డీజిల్ భారత్ నుంచి 512 కిలోమీటర్ల పొడవైన రైలు మార్గంలో బంగ్లాదేశ్‌కు సరఫరా అవుతోంది. నూతనంగా అస్సాంలోని నుమాలిఘడ్ నుంచి బంగ్లాదేశ్‌కు 131.5 కిలోమీటర్ల మేర నిర్మించిన పైప్‌లైన్ ద్వారా ఏడాదికి 10 లక్షల టన్నుల డీజిల్ రవాణాకు వీలుంటుంది. ఈ 15 ఏళ్ల ఒప్పందాన్ని దశలవారీగా విస్తరించుకునే వీలుంది.

రాజస్తాన్‌లో 19 కొత్త జిల్లాలు

జైపూర్: రాజస్తాన్‌లో కొత్తగా 19 జిల్లాలను, మూడు డివిజన్లను ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి అశోక్ గహ్లోత్ శుక్రవారం అసెంబ్లీలో ప్రకటించారు. దీంతో రాష్ట్రంలో జిల్లాల సంఖ్య 50కి చేరనుంది. 2008 తర్వాత రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటు ఇదే తొలిసారి. కొత్త జిల్లాల్లో అత్యధికంగా జైపూర్‌లో నాలుగు జిల్లాలు, జోధ్‌పూర్‌లో మూడు ఏర్పాటు కానున్నట్టు గహ్లోత్ వెల్లడించారు. కొత్త జిల్లాలు, డివిజన్లలో మౌలిక వసతులు, మానవ వనరుల కల్పనకు బడ్జెట్‌లో రూ.2 వేల కోట్లు కేటాయించామన్నారు. విస్తీర్ణపరంగా దేశంలో రాజస్తాన్ అతిపెద్ద రాష్ట్రమన్న విషయం తెలిసిందే.

ఆ వారెంట్ చిత్తు కాగితమేనా?

పుతిన్‌ను బోనెక్కించడం ఐసీసీకి సాధ్యమేనా?



రష్యా అధ్యక్షుడు పుతిన్ ఏడాదికి పైగా ఉక్రెయిన్‌పై దండయాత్ర సాగిస్తున్నారు. బాంబులు, ఫిరంగులు, క్షిపణులతో దారుణ కాండ సాగిస్తున్నారు. ఎవరెన్ని చెప్పినా, పాశ్చాత్య దేశాలు ఎన్ని ఆంక్షలు విధించినా డోంట్ కేర్ అన్న ధోరణిలో పోతున్నారు. అలాంటి సమయంలో ఐసీసీ ఆయనపై అరెస్ట్ వారెంట్లు జారీ చేయడం సంచలనంగా మారింది. ఇంతకీ ఈ వారెంట్లతో పుతిన్‌ను అరెస్ట్ చేయొచ్చా ? మాస్కో చెబుతున్నట్టుగా అ వారెంట్లు చిత్తు కాగితాలతో సమానమా?

పుతిన్‌పైనున్న ఆరోపణలేంటి?

ఉక్రెయిన్‌లో ఆక్రమిత ప్రాంతాల నుంచి రష్యాకు పిల్లల్ని చట్టవిరుద్ధంగా తరలిస్తున్నారు. ఇప్పటివరకు ఉక్రెయిన్ నుంచి రష్యాకి దాదాపుగా 16,221 మంది తరలివెళ్లారని ఐక్యరాజ్య సమితి విచారణలో తేలింది. ఈ పిల్లల్ని తాత్కాలికంగా తరలిస్తున్నట్టు బయటకి చెబుతున్నారు. కానీ ఆ చిన్నారుల్ని రష్యాలో పెంపుడు కుటుంబాలకు ఇచ్చేసి వారిని శాశ్వతంగా రష్యా పౌరుల్ని చేస్తున్నారు. దీంతో ఉక్రెయిన్‌లో మిగిలిపోయిన తల్లిదండ్రులకు కడుపు కోత మిగులుతోంది. ఇలా పిల్లల్ని తరలించడం అంతర్జాతీయ నిబంధనల ప్రకారం యుద్ధ నేరం కిందకే వస్తుంది. పిల్లల్ని తరలిస్తున్న సైనికుల్ని, ఇతర అధికారుల్ని నియంత్రించలేకపోయిన పుతిన్ యుద్ధ నేరస్తుడేనని ఐసీసీ చెబుతోంది. పుతిన్‌తో పాటుగా రష్యా బాలల హక్కుల కమిషనర్ మారియా లోవా బెలోవా కూడా సహ నిందితురాలుగా ఉంది.

పుతిన్ అరెస్ట్ అవుతారా?

పుతిన్ సొంత దేశంలో అపరిమితమైన అధికారాలను అనుభవిస్తున్నారు. రష్యాలో ఉన్నంత కాలం ఆయన సేఫ్. ఐసీసీకి సొంత పోలీసు బలగం లేదు. ఏ పని చెయ్యాలన్నా సభ్యదేశాలపైనే ఆధారపడుతుంది. రష్యాను వీడి పుతిన్ వేరే దేశానికి వెళితే ఐసీసీ అరెస్ట్ చేయొచ్చు. ఈ అరెస్ట్ వారెంట్ల జారీతో ఆయన విదేశీ ప్రయాణాలపై ఆంక్షలు ఏర్పడ్డాయి. అయితే 2022లో ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రారంభించడం తెలిసిందే. ఐసీసీ నోటీసులతో అంతర్జాతీయ సమాజం కూడా ఇక పుతిన్ కదలికలను నిశితంగా గమనిస్తుంది కాబట్టి ఆయన వేరే దేశం వెళితే మాత్రం అరెస్ట్ కాక తప్పకపోవచ్చు.

విచారణ ఎదుర్కొంటారా?

పుతిన్ విచారణకు కొన్ని అడ్డంకులున్నాయి. ఐసీసీని రష్యా గుర్తించడంలేదు. అమెరికా, రష్యా వంటి దేశాలు ఇందులో సభ్యులు కావు. ఐసీసీ విచారణ పరిధిని అగ్రరాజ్యం అమెరికా కూడా ఆమోదించడం లేదు. మరో అడ్డంకి ఏమిటంటే ఐసీసీ వాద, ప్రతివాదులిద్దరూ హాజరైతే తప్ప విచారణ కొనసాగించదు. ఎవరైనా విచారణకు గైర్హాజరైతే విచారణ ముందుకు సాగదు. పుతిన్‌ను విచారించాలంటే ఐక్యరాజ్యసమితి గుర్తింపు పొందిన దేశాల్లో విచారణ చేయొచ్చు. పుతిన్‌ను అలా వేరే దేశానికి తీసుకురావడం అసాధ్యం.

ఉక్రెయిన్ యుద్ధంపై ప్రభావం ఎంత?

ఉక్రెయిన్‌పై రష్యా సాగిస్తున్న అరాచకాలు అంతర్జాతీయ చట్టాలకు వ్యతిరేకమని మరోసారి పుతిన్‌కు స్పష్టంగా తెలిసేలా, అంతర్జాతీయ సమాజం దీనిపై ఆగ్రహంగా ఉందని సంకేతాలు ఇచ్చేలా ఈ అరెస్ట్ వారెంట్లు ఉన్నాయి. అయితే రష్యా ఈ వారెంట్లను లెక్క చేయలేదు. తాము ఐసీసీని గుర్తించడం లేదు కాబట్టి ఆ వారెంట్లు చిత్తు కాగితంతో సమానమని మాస్కో పెద్దలు వ్యాఖ్యానించారు. పుతిన్ అధికార ప్రతినిధి ఒకరు ఈ వారెంట్లు ఎంతమాత్రం ఆమోద యోగ్యం కాదని అన్నారు. ఐసీసీని ఏ మాత్రం పట్టించుకోని పుతిన్ ఈ వారెంట్లకి భయపడి ఉక్రెయిన్ అంశంలో వెనకడుగు వేస్తారని అనుకుంటే పొరపాటేనని అంతర్జాతీయ వ్యవహారాల నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ఇప్పటిదాకా ఏ దేశాల నేతలను శిక్షించారు?

- అరాచకాలు సృష్టించిన జర్మనీ నాజీ నాయకుల్ని రెండో ప్రపంచ యుద్ధం తర్వాత న్యూరెంబర్గ్, టోక్యో ట్రిబ్యునళ్లలో విచారించి శిక్షించారు. నియంత అడాల్ఫ్ హిట్లర్‌కు కుడిభుజంగా చెప్పుకునే రుడాల్ఫ్ హెస్‌కి జీవిత ఖైదు పడింది.
- బోస్నియా, రువాండా, కాంబోడియా దేశాల నాయకుల్ని కూడా తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ట్రిబ్యునళ్లలో విచారించారు
- 1990లో యుగోస్లోవియా ముక్కలైనప్పుడు అక్కడ హింసాకాండను ప్రేరేపించిన ఆ దేశాధ్యక్షుడు స్లొబోదాన్ మిలోసెవిచ్‌ను ఐక్యరాజ్యసమితి హేగ్‌లో విచారించింది. తీర్పు వచ్చేలోపే ఆయన జైల్లో గుండెపోటుతో మరణించారు. ఆ సమయంలో ఏకంగా 90 మందికి శిక్ష పడింది.
- అత్యాచారాలను ప్రేరేపించిన లైబీరియా మాజీ అధ్యక్షుడు చార్లెస్ టేలర్‌కు 50 ఏళ్ల కారాగార శిక్ష విధించారు
- చాడ్ దేశం మాజీ నియంత హిస్సేని హాబ్రేకి యావజ్జీవ కారాగార శిక్ష విధించారు.
- ఐసీసీ ఏర్పాటయ్యాక 40 మందిపై నేరారోపణలు రుజువయ్యాయి. వీరంతా ఆఫ్రికా దేశాలకు చెందినవారు.

ఏమిటీ ఐసీసీ?

ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు (ఐసీసీ) 1998లో ''రోమ్ స్టాచ్యూట్'' ఒప్పందం కింద ఏర్పాటైంది. దీని ప్రధాన కార్యాలయం నెదర్లాండ్స్‌లోని హేగ్‌లో ఉంది. అంతర్జాతీయ సమాజంపైనా, మానవత్వంపైన జరిగే తీవ్రమైన నేరాలు, మారణహోమాలు, యుద్ధనేరాలను విచారించి శిక్షలు విధిస్తుంది. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో న్యూరెంబర్గ్ విచారణ తరహాలోనే ఐసీసీ ఏర్పాటైంది. ప్రస్తుతం బ్రిటన్, జపాన్, అఫ్గానిస్తాన్, జర్మనీ సహా 123 దేశాలు ఇందులో సభ్యులుగా ఉన్నాయి. రష్యా, అమెరికా దీనిని గుర్తించలేదు. అదే విధంగా భారత్, చైనా కూడా సభ్యత్వాన్ని తీసుకోలేదు. తీవ్రమైన నేరాల విషయాల్లో ఆయా దేశాల దర్యాప్తు సంస్థలు విచారణలో విఫలమైతే ఐసీసీ జోక్యం చేసుకుంటుంది.

ఎక్స్‌బీబీ.1.16

- దేశంలో కరోనా కొత్త వేరియంట్
- 76 కేసుల్ని గుర్తించాం: ఇన్సాకాగ్

న్యూఢిల్లీ: దేశంలో కోవిడ్–19 కొత్త వేరియంట్ ఎక్స్‌బీబీ.1.16 వైరస్‌ను 76 నమూనాల్లో గుర్తించినట్లు ఇండియన్ సార్స్–కోవ్–2 జెనోమిక్స్ కన్సార్టియం (ఇన్సాకాగ్) తెలిపింది. ఇటీవలి కాలంలో దేశంలో కరోనా కేసుల్లో పెరుగుదలకు ఈ వేరియంటే కారణం కావచ్చని పేర్కొంది. 76 కేసుల్లో కర్ణాటకలో 30, మహారాష్ట్రలో 29, పాండిచ్చేరిలో 7, ఢిల్లీలో 5, తెలంగాణలో 2, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, ఒడిశాల్లో ఒక్కోటి ఉన్నాయి. ఎక్స్‌బీబీ.1.16 వేరియంట్ మొదటగా జనవరిలో 2 శాంపిళ్లలో బయటపడింది. ఫిబ్రవరిలో 59కి చేరింది. మార్చిలో 15 శాంపిళ్లలో బయటపడ్డట్టు ఇన్సాకాగ్ పేర్కొంది. ఎక్స్‌బీబీ.1.16 వేరియంట్ 12 దేశాల్లో బయటపడినప్పటికీ అమెరికా, బ్రూనై, సింగపూర్, యూకేల కంటే భారత్‌లోనే అత్యధిక కేసులు నమోదైనట్లు ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ అండ్ కన్సల్టెంట్ పీడియాట్రిషియన్ మాజీ కన్వీనర్ విపిన్ ఎం. వశిష్ట చెప్పారు. ఈ వేరియంట్ కారణంగా దేశంలో గత 14 రోజుల్లో కేసులు 281%, మరణాలు 17% పెరిగాయని ట్వీట్ చేశారు. దేశంలో ఒక్క రోజు వ్యవధిలో 800 పైగా కరోనా కేసులు నమోదయ్యాయి. 126 రోజుల తర్వాత ఇదే అత్యధికం. యాక్టివ్ కేసులు 5,389కు చేరాయని కేంద్రం తెలిపింది.

ఇమ్రాన్‌కు ఊరట

- అరెస్ట్ వారెంట్ రద్దు చేసిన కోర్టు
- తోషాఖానా కేసు విచారణ వాయిదా



ఇస్లామాబాద్: తోషాఖానా కేసులో పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ నాన్‌బెయిలబుల్ వారెంట్‌ను కోర్టు రద్దు చేసింది. శనివారం ఆయన ఇస్లామాబాద్‌లోని జిల్లా కోర్టులో హాజరయ్యారు. చేరుకున్నారు. పరిస్థితులు తీవ్రంగా ఉద్రిక్తంగా మారడంతో ఇమ్రాన్ హాజరైనట్టు కోర్టు ఆవరణలో వాహనంలోనే సంతకం తీసుకున్నారు. కోర్టు కాంప్లెక్స్‌లోకి ఇమ్రాన్ మద్దతుదారులు రాళ్లు రువ్వగా పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించారు. దాంతో విచారణ సాగదన్న జడ్జి, ఇమ్రాన్‌పై జారీ అయిన నాన్‌బెయిలబుల్ వారెంట్‌ను రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎటువంటి అభియోగపత్రం లేకుండానే అక్కడి నుంచే తిరిగి వెళ్లేందుకు ఆయన్ను అనుమతించారు. విచారణను ఈనెల 30కి వాయిదా వేశారు. ఇమ్రాన్ ఇస్లామాబాద్‌లో ఉండగానే లాహోర్‌లోని ఆయన నివాసంలో పోలీసులు సోదాలు జరిపారు. 20 రైఫిళ్లు, పెట్రోల్ బాంబులు దొరికాయన్నారు. విచారణకు వెళ్తుండగా మార్గమధ్యంలో ఇమ్రాన్ కాన్వాయ్‌లో మూడు వాహనాలు ప్రమాదానికి గురయ్యాయి.

ఆహార సంక్షోభానికి 'చిరు' పరిష్కారం

- ప్రపంచ చిరుధాన్యాల సదస్సులో మోదీ
- వాటి వాడకం బాగా పెరగాలని సూచన



న్యూఢిల్లీ: ప్రపంచ ఆహార సంక్షోభానికి చిరుధాన్యాలు పరిష్కారం కాగలవని ప్రధాని నరేంద్ర మోదీ అభిప్రాయపడ్డారు. అంతేగాక తప్పుడు ఆహారపు అలవాట్ల వల్ల వచ్చే రోగాలను కూడా ఇవి దూరం చేస్తాయన్నారు. ''ప్రస్తుతం భారత్‌లో చిరుధాన్యాల వాడకం 5 నుంచి 6 శాతమే ఉంది. దీన్ని ఇతోధికంగా పెంచి, ఆహారంలో చిరుధాన్యాలు తప్పనిసరిగా మారేలా వ్యవసాయ శాస్త్రవేత్తలు కృషి చేయాలి'' అని పిలుపునిచ్చారు. శనివారం ఇక్కడ ప్రపంచ చిరుధాన్యాల (శ్రీ అన్న) సదస్సును ఆయన ప్రారంభించారు. అందులో పాల్గొంటున్న దేశ, విదేశీ ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రపంచం నేడు రెండు రకాల ఆహార సవాళ్లను ఎదుర్కొంటోందని ఈ సందర్భంగా మోదీ అభిప్రాయపడ్డారు. ''దక్షిణార్ధ గోళంలోని దేశాల్లోనేమో పేదలకు తినడానికి తిండి దొరకని దుస్థితి! ఉత్తరార్ధ గోళంలోనేమో తప్పుడు ఆహారపుటలవాట్ల వల్ల రోగాలు కొనితెచ్చుకుంటున్న పరిస్థితి. ఒకచోట ఆహార సంక్షోభం. మరోచోట అలవాట్ల సమస్య. సాగులో రసాయనాల మితిమీరిన వాడకంపై ప్రపంచ దేశాలన్నీ ఆందోళన చెందుతున్నాయి. వీటన్నింటికీ చిరుధాన్యాలు చక్కని పరిష్కారం'' అని వివరించారు. పలు రాష్ట్రాలు ప్రజా పంపిణీ పథకంలో చిరుధాన్యాలను కూడా చేర్చాయని చెప్పారు. మిగతా రాష్ట్రాలూ దీన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో కూడా చిరుధాన్యాలకు స్థానం కల్పించాలన్నారు. అలాగే పొలం నుంచి మార్కెట్ దాకా, ఒక దేశం నుంచి మరో దేశం దాకా చిరుధాన్యాలకు పటిష్టమైన సరఫరా వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

చిన్న రైతులకు భాగ్యసిరి

చిరుధాన్యాలు గ్రామాలు, పేదలతో ముడిపడి ఉన్నాయని మోదీ అన్నారు. చిన్న, సన్నకారు రైతులకు అవి సిరులు కురిపించగలవని అభిప్రాయపడ్డారు. ''దాదాపు 2.5 కోట్ల మంది రైతులు వీటిని పండిస్తున్నారు. ప్రభుత్వం ఉద్యమ స్ఫూర్తితో చేపట్టిన చిరుధాన్యాల ప్రచారం వారికి ఎంతో మేలు చేయనుంది. వీటిని రసాయనాల అవసరం లేకుండా, తక్కువ నీటితో పండించవచ్చు. తద్వారా వాతావరణ మార్పుల సమస్యకు కొంతవరకు అడ్డుకట్ట వేయవచ్చు. గనుకనే వీటికి శ్రీ అన్న అని నామకరణం చేశాం'' అని చెప్పారు. చిరుధాన్యాలు దేశమంతటా సమగ్ర ఆహారపుటలవాట్లకు మాధ్యమంగా మారుతున్నాయన్నారు. భారత్ తన వ్యవసాయ పద్ధతులను ప్రపంచ దేశాలతో పంచుకోవడానికి, వారి అనుభవాల నుంచి నేర్చుకోవడానికి సిద్ధంగా ఉందన్నారు. చిరుధాన్యాలపై 500కు పైగా స్టార్టప్‌లు పుట్టుకొచ్చాయన్నారు. హైదరాబాద్‌లోని భారత చిరుధాన్యాల పరిశోధన సంస్థ (ఐసీఏఆర్)ను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా ప్రకటించారు. ఈ ఏడాదిని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా జరుపుకుంటున్న నేపథ్యంలో అందుకు గుర్తుగా పోస్టల్ స్టాంపును, 75 రూపాయల నాణాన్ని మోదీ విడుదల చేశారు.

కొలీజియమే అత్యుత్తమం: సీజేఐ

జడ్జీల సామర్థ్యానికి లైంగిక ప్రవృత్తితో సంబంధం లేదు • కోర్టులపై కేంద్రం ఒత్తిళ్లు లేవన్న జస్టిస్ చంద్రచూడ్



న్యూఢిల్లీ: ప్రజాస్వామ్యంలో ఏ వ్యవస్థా పరిపూర్ణమూ, లోపరహితమూ కాజాలదని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ అభిప్రాయపడ్డారు. సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల నియామక వ్యవస్థ అయిన కొలీజియాన్ని గట్టిగా సమర్థించారు. కేంద్రం, న్యాయవ్యవస్థ మధ్య కొలీజియం వ్యవస్థ తీవ్ర విభేదాలకు కారణంగా మారడం తెలిసిందే. ఈ నేపథ్యంలో శనివారం ఇండియాటుడే సదస్సులో సీజేఐ మాట్లాడుతూ కొలీజియంను అత్యుత్తమ వ్యవస్థగా అభివర్ణించారు. న్యాయవ్యవస్థపై బయటి ఒత్తిళ్లు, ప్రభావాలు లేకుండా కాపాడుకోవాల్సి ఉందంటూ నర్మగర్భ వ్యాఖ్యలు కూడా చేశారు. అప్పుడే అది స్వతంత్రంగా పని చేయగలుగుతుందన్నారు. కొలీజియం చేసిన కొన్ని సిఫార్సులకు ఆమోదం తెలపకపోవడానికి ప్రభుత్వం పేర్కొన్న కారణాలను కొలీజియం బయట పెట్టడంపై కేంద్ర న్యాయ మంత్రి కిరెన్ రిజిజు అసంతృప్తిని సీజేఐ తోసిపుచ్చారు. ''వీటిపై న్యాయ మంత్రితో చర్చకు దిగదలచుకోలేదు. కానీ భిన్నాభిప్రాయాలు సర్వసాధారణం'' అన్నారు. అయితే కేసుల విచారణ విషయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి తమపై ఎలాంటి ఒత్తిడీ లేదని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం కేసులో సుప్రీంకోర్టు వెలువరించిన తాజా తీర్పే ఇందుకు ఉదాహరణ అని చెప్పారు. ఏ కేసులో ఎలాంటి తీర్పు ఇవ్వాలో గత 23 ఏళ్లలో ఎవరూ తనపై ఒత్తిడి తేలేదన్నారు. అలాగే న్యాయమూర్తుల లైంగిక ప్రవృత్తికి, వారి సామర్థ్యానికి సంబంధం లేదంటూ ఈ సందర్భంగా సీజేఐ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇటీవల కొలీజియం సిఫార్సు చేసిన వారిలో కొందరు తాము స్వలింగ సంపర్కులమని ప్రకటించుకోవడం తెలిసిందే.

అమృత్‌పాల్ అరెస్టు!

సినీ ఫక్కీలో గంటలకొద్దీ చేజింగ్
- 100 కార్లలో వెంటాడిన పోలీసులు
- రాష్ట్రవ్యాప్తంగా అనుచరుల అరెస్టులు



చండీగఢ్: ముందు ఓ ప్రైవేట్ కాన్వాయ్. దాన్ని తరుముతూ 100కు పైగా పోలీసు వాహనాలు! అచ్చం హాలీవుడ్ సినిమాను తలపించేలా గంటల కొద్దీ చేజింగ్!! ముందుజాగ్రత్తగా రాష్ట్రమంతటా ఇంటర్నెట్, ఎస్ఎంఎస్ సేవల నిలిపివేత. పంజాబ్‌లో వివాదాస్పద ఖలిస్తాన్ వేర్పాటువాద నేత, వారిస్ దే పంజాబ్ సంస్థ చీఫ్ అమృతపాల్‌సింగ్‌ను పట్టుకునే ప్రయత్నంలో చోటుచేసుకున్న దృశ్యాలివి. అత్యంత నాటకీయ పరిస్థితుల నడుమ పంజాబ్ పోలీసులు శనివారం అతన్ని ఎట్టకేలకు అరెస్టు చేసినట్టు చెబుతున్నారు. ఆరుగురు మద్దతుదారులను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఈ ఉదంతం పంజాబ్‌లో తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసిన నేపథ్యంలో అమృత్‌పాల్ అరెస్టుపై పోలీసులు అధికారికంగా ఎలాంటి ప్రకటనా చేయలేదు. రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల భద్రతను కట్టుదిట్టం చేశారు. ఎస్ఎంఎస్, ఇంటర్నెట్ సేవలను నిలిపేశారు. 78 మంది 'వారిస్ దే...' సంస్థ సభ్యులను అదుపులోకి తీసుకున్నారు.

ఏం జరిగింది?

గత నెలలో ఓ కిడ్నాపింగ్ కేసులో అమృత్‌పాల్ అనుచరుడు లవ్‌ప్రీత్‌సింగ్ అలియాస్ తూఫాన్‌సింగ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. దాంతో ఫిబ్రవరి 24న అమృత్‌పాల్ వీరంగమే సృష్టించారు. వేలాదిగా తన అనుచరులతో కలిసి కత్తులు, తుపాకులు చేబూని అమృత్‌సర్ నగర శివార్లలోని అజ్నాలా పోలీస్ స్టేషన్‌పై దాడికి దిగారు. బారికేడ్లను ధ్వంసం చేస్తూ విధ్వంసం సృష్టించారు. దాంతో విధి లేక లవ్‌ప్రీత్‌ను పోలీసులు వదిలేయాల్సి వచ్చింది! విద్వేష ప్రసంగాలతో యువతను రెచ్చగొట్టారంటూ అమృత్‌పాల్, అతని ఆరుగురు అనుచరులపై కేసు నమోదైంది. మందీమార్బలంతో జలంధర్‌లోని షాకోట్ వెళ్తున్న అమృత్‌పాల్‌ను ఒక్కసారిగా చుట్టుముట్టారు. చాలాసేపు వెంటాడి చివరికి జిల్లా సరిహద్దుల్లోని మెహత్‌పూర్ సమీపంలో అమృత్‌పాల్‌ను అదుపులోకి తీసుకున్నట్టు చెబుతున్నారు.

ఓర్వలేకే దేశంపై నిందలు

రాహుల్ వ్యాఖ్యలపై ప్రధాని మోదీ ధ్వజం

న్యూఢిల్లీ: భారత్‌లో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని బ్రిటన్లో కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలను ప్రధాని మోదీ తూర్పారబట్టారు. ఇండియాటుడే సదస్సులో మాట్లాడిన ఆయన రాహుల్ పేరు ప్రస్తావించకుండా దుయ్యబట్టారు. ''భారత ప్రజాస్వామ్యం సాధిస్తున్నప్రగతిని, ఘన విజయాలను కొందరు ఓర్చుకోలేకపోతున్నారు. అందుకే దేశంపై నిందలేస్తున్నారు. మాటల దాడులు చేస్తున్నారు'' అంటూ విమర్శలు గుప్పించారు. ''దేశంలో ఆత్మవిశ్వాసం నిండుగా తొణికిసలాడుతోంది. ప్రపంచవ్యాప్తంగా నాయకులు, మేధావులు, ఆర్థికవేత్తలు అందరూ భారత్‌పై ఎంతో విశ్వాసం కనబరుస్తున్నారు. ఇలాంటి వేళ ప్రతికూల వ్యాఖ్యలతో దేశాన్ని తక్కువ చేసే, ప్రజల స్థైర్యాన్ని దెబ్బ తీసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. శుభ సందర్భాల్లో దిష్టిచుక్క పెట్టడం మన సంప్రదాయం. ఇలాంటి వ్యక్తులు తమ చేష్టల ద్వారా బహుశా అలా దిష్టిచుక్క పెట్టే బాధ్యత తీసుకున్నట్టున్నారు'' అంటూ చురకలంటించారు. ఇలాంటి కురచ ప్రయత్నాలను పట్టించుకోకుండా దేశం ప్రగతి పథంలో దూసుకుపోతూనే ఉంటుందన్నారు. ''గత పాలకుల హయాంలో అవినీతి, కుంభకోణాలే నిత్యం పతాక శీర్షికల్లో ఉండేవి. ఇప్పుడేమో అలాంటి అవినీతిపరులంతా వారిపై ప్రభుత్వ యంత్రాంగం తీసుకుంటున్న చర్యలకు వ్యతిరేకంగా ఒక్కటవుతున్న వార్తలు హెడ్‌లైన్స్‌గా మారుతున్న విచిత్ర పరిస్థితిని మనమంతా చూస్తున్నాం'' అంటూ ఎద్దేవా చేశారు.

సరిహద్దుల వద్ద ప్రమాదకర పరిస్థితి

ఉద్రిక్తంగానే తూర్పు లద్దాఖ్: జై శంకర్



న్యూఢిల్లీ: ''తూర్పు లద్దాఖ్‌లో చైనాతో సరిహద్దుల వెంట ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. చైనాతో మన సంబంధాలు సవాలుగా మారాయి. అసాధారణ దశకు చేరుకున్నాయని భావిస్తున్నా'' అని విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ చెప్పారు. వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంట కొన్నిచోట్ల రెండు దేశాల సైన్యాలు అత్యంత సమీపంలో మోహరించి ఉండటంతో పరిస్థితులు కొంత ప్రమాదకరంగా ఉన్నాయన్నారు. సమస్య పరిష్కారానికి 2020 సెప్టెంబర్‌లో కుదిరిన ఒప్పందాన్ని అమలు చేయాల్సిన బాధ్యత చైనాదేనని స్పష్టం చేశారు. లేదంటే సంబంధాలు సాధారణ స్థాయికి చేరుకునే అవకాశాల్లేవని శనివారం ఇండియా టుడే సదస్సులో కుండబద్దలు కొట్టారు. 2020లో ద్వైపాక్షిక ఒప్పందాలను చైనా ఉల్లంఘించడం మొదలు పెట్టినప్పటి నుంచే గల్వాన్‌తోపాటు ఇతర ప్రాంతాల్లో ఘర్షణలు మొదలయ్యాయని జైశంకర్ వివరించారు. ''చైనాకు దీటుగా మనం కూడా సరిహద్దులకు అత్యంత సమీపంలోకి భారీగా బలగాలు, సైనిక సంపత్తి తరలించాల్సి వచ్చింది. బలగాల ఉపసంహరణపై చర్చలు కొనసాగుతున్నాయి. మేం శాంతియుత పరిస్థితులకు భంగం కలిగించం, మీరు ఒప్పందాలను ఉల్లంఘించొద్దని చైనాకు చెప్పాం'' అన్నారు.

కోవిడ్ డేటాను చైనా తొక్కిపెడుతోంది

ప్రపంచ దేశాలతో పంచుకోవాలి: డబ్ల్యూహెచ్‌వో

బెరాస/జెనీవా: 2020లో వూహాన్ మార్కెట్‌లో సేకరించిన శాంపిళ్ల డేటాను చైనా తొక్కిపెడుతోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) ఆరోపించింది. కరోనా మూలాలను అంచనా వేయడంలో ఈ సమాచారమే కీలకమని పేర్కొంది. కోవిడ్ పరిశోధనల ఫలితాలను అంతర్జాతీయ సంస్థలతో పంచుకుంటూ పారదర్శకంగా వ్యవహరించాలని హితవు పలికింది. మహమ్మారి పుట్టుకను అర్థం చేసుకోవడం నైతిక, శాస్త్రీయ అవసరమని డబ్ల్యూహెచ్‌వో డైరెక్టర్ జనరల్ డాక్టర్ టెడ్రోస్ ఘెబ్రెసియస్ అన్నారు. ''వూహాన్‌లోని హునాన్ మార్కెట్‌లో సేకరించిన నమూనాల డేటాను ఈ ఏడాది జనవరి చివర్లో ఆన్‌లైన్ నుంచి తొలగించారు. దాన్ని తిరిగి అందరికీ అందుబాటులో ఉంచాలని చైనాకు చెప్పాం'' అన్నారు. చైనాలోని వూహాన్ నగరంలో 2019 ఆఖరులో పుట్టిన కరోనా వైరస్ సార్స్–కోవ్–2 ప్రపంచమంతటా వ్యాపించి, లక్షలాది మరణాలకు కారణంగా మారడం తెలిసిందే.

అమెరికాలో మన టెకీల మెడపై...

'గడువు' కత్తి!

- ఉద్యోగాలు కోల్పోయి దుర్భర పరిస్థితి
- ముగుస్తున్న '60 రోజుల' గ్రేస్ పీరియడ్
- కొత్త కొలువు రాకుంటే దేశం వీడాల్సిందే
- వేలాది కుటుంబాల్లో పెను సంక్షోభం
- బాధితుల్లో లక్ష మంది భారతీయులే



వాషింగ్టన్: అమెరికాలో ఉద్యోగాలు కోల్పోయిన హెచ్–1బీ ప్రొఫెషనల్స్ పరిస్థితి నానాటికీ దయనీయంగా మారుతోందని ఫౌండేషన్ ఫర్ ఇండియా అండ్ ఇండియన్ డయాస్పొరా స్టడీస్ (ఎఫ్ఐఐడీఎస్) ఆందోళన వ్యక్తం చేసింది. ''సదరు కుటుంబాలకు ఇది పెను సంక్షోభం. వారికి చూస్తుండగానే సమయం మించిపోతోంది. అమెరికాలో పుట్టిన తమ పిల్లలను వెంటపెట్టుకుని వారి త్వరలో దేశం వీడాల్సిన పరిస్థితులు దాపురించాయి'' అంటూ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుత నిబంధనల ప్రకారం ఉద్యోగం పోయిన 60 రోజుల గ్రేస్ పీరియడ్‌లోగా మరో ఉద్యోగం గానీ, ఉపాధి గానీ చూసుకోని పక్షంలో అమెరికా వీడాల్సి ఉంటుంది. జాబ్ మార్కెట్ అత్యంత ప్రతికూలంగా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో అంత తక్కువ సమయంలో మరో ఉద్యోగం వెతుక్కోవడం చాలామందికి దాదాపుగా అసాధ్యంగా మారుతోంది. దొరికినా అత్యంత సంక్లిష్టంగా ఉన్న హెచ్–1బీ మార్పు తదితర నిబంధనల ప్రక్రియను గ్రేస్ పీరియడ్‌లోపు పూర్తి చేయడం కష్టతరంగా మారింది. ఈ నేపథ్యంలో దాన్ని కనీసం 180 రోజులకు పెంచాలంటూ ఆసియా అమెరికన్ల వ్యవహారాలకు సంబంధించిన అధ్యక్షుని సలహా కమిటీ ఇటీవలే సిఫార్సు చేయడం తెలిసిందే. ''దీనిపై ప్రభుత్వం తక్షణం స్పందించి చర్యలు తీసుకున్నా అవి ఆమోదం పొంది అమల్లోకి రావడానికి సమయం పడుతుంది. ఈలోపు 60 రోజుల గ్రేస్ పీరియడ్ పూర్తయ్యే వారికి నిస్సహాయంగా దేశం వీడటం మినహా మరో మార్గం లేదు'' అంటూ ఎఫ్ఐఐడీఎస్ ఆవేదన వెలిబుచ్చింది. ఈ నేపథ్యంలో గ్రేస్ పీరియడ్ పెంపు సిఫార్సును పరిశీలించి నిర్ణయం తీసుకునే ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేసింది.

భారీగా ఉద్వాసనలు...: గూగుల్, మైక్రోసాఫ్ట్ మొదలుకుని పలు దిగ్గజ కంపెనీలు కొన్నాళ్లుగా భారీగా ఉద్యోగుల తొలగింపు బాట పట్టడం తెలిసిందే. దాంతో గత నవంబర్ నుంచి అమెరికాలో కనీసం 2.5 లక్షల మందికి పైగా ఐటీ తదితర ఉద్యోగులు ఉద్వాసనకు గురయ్యారు. ''వీరిలో దాదాపు లక్ష మంది దాకా భారతీయులేనని అంచనా. ఆదాయ పన్ను చెల్లించే హెచ్–1బీ ఇమిగ్రెంట్లయిన వీరు 60 రోజుల్లోగా కొత్త ఉద్యోగం వెదుక్కుని సదరు కంపెనీ ద్వారా హెచ్–1బీకి దరఖాస్తు చేసుకోలేని పక్షంలో దేశం వీడాల్సిన దుస్థితిని ఎదుర్కొంటున్నారు'' అని ఎఫ్ఐఐడీఎస్ పేర్కొంది.

సాక్షి 24|7 కర్ణాటక

KARNATAKA

ఆదివారం • 19 • మార్చి • 2023

నగరంలో ఉరుములతో వర్షం

శివాజీనగర: బెంగళూరులో పలుచోట్ల శుక్రవారం రాత్రి భారీ వర్షం కురిసింది. కొన్నిచోట్ల శనివారం ఉదయం వరకు కురిసింది. ద్రోణి ప్రభావంతో ఐటీ సిటీలో ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. ఆదివారం వరకు వర్షాలు కొనసాగుతాయని వాతావరణ నిపుణులు తెలిపారు. నగరంలో ఈ ఏడాది కురిసిన తొలివర్షాలు ఇవే. పలు ప్రాంతాల్లో ట్రాఫిక్, నీరు, విద్యుత్ సరఫరా సమస్యలు తలెత్తాయి. సోషల్ మీడియా ద్వారా నగరవాసులు ఆగ్రహం వ్యక్తంచేశారు. విద్యుత్ అధికారులకు ఫోన్ చేసినా స్పందించడం లేదని ఆరోపించారు. బీటీఎం లేఔట్ తొలి స్టేజీలో చిన్నపాటి వర్షానికి గంటల తరబడి కరెంటు పోయింది. నేను పల్లెలో ఉండేవాన్ని, కానీ బెంగళూరు కంటే పల్లెల్లోనే కరెంటు బాగుంటోందని ఓ నగరవాసి ఆక్రోశం వ్యక్తంచేశారు. చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిపోయి ప్రమాదాలు జరుగుతాయని అధికారులు వర్షం రాగానే కరెంటును కట్ చేయడంతో కోత ఏర్పడింది.

న్యూస్‌రీల్

ఉడుతడిలో అక్కమహాదేవి భారీ విగ్రహం



శివమొగ్గ: 12వ శతాబ్దపు మహా శివశరణ అక్కమహాదేవి జన్మస్థలం శివమొగ్గ జిల్లా శికారిపుర తాలూకా ఉడుతడిలో ఏర్పాటు చేసిన అతి పెద్ద విగ్రహం అందరినీ ఆకర్షిస్తోంది. దాదాపు 51 అడుగుల ఎత్తులో ఉన్న అక్క మహాదేవి విగ్రహాన్ని శుక్రవారం ముఖ్యమంత్రి బసవరాజ బొమ్మై ఆవిష్కరణ చేశారు. అక్కమహాదేవి విగ్రహం ఉన్న ఈ స్థలాన్ని ఢిల్లీ అక్షరధామం తరహాలో అభివృద్ధి చేయనున్నారు. అక్కడ ఒక సుందర ఉద్యానవనం, దాని చుట్టూ కందకాన్ని తవ్వించి బోటింగ్ వ్యవస్థను కల్పించనున్నారు. ఇందుకోసం తుంగా నది నీటిని వినియోగించుకోనున్నారు.

నడిరోడ్డుపై లారీ దగ్ధం



తుమకూరు: నడిరోడ్డుపై లారీ దగ్ధమైన ఘటన శనివారం శిరా–తుమకూరు జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. చిత్రదుర్గ నుంచి బెంగళూరుకు శానిటరీ నాప్కిన్ల లోడ్‌తో వస్తున్న లారీకి ఆకస్మికంగా మంటలు వ్యాపించి పూర్తిగా కాలిపోయింది. అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేశారు. డ్రైవర్, క్లీనర్ ప్రాణాలతో బయటపడ్డారు. అగ్ని ప్రమాదానికి కారణాలు తెలియరాలేదు. కళ్లంబెళ్ల పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది.

పది శాతం రిజర్వేషన్ కల్పించాలి



మైసూరు: బ్రాహ్మణులకు పది శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ బ్రాహ్మణ యువ వేదిక ఆధ్వర్యంలో మైసూరులో శనివారం పోస్టల్ ఉద్యమం చేపట్టారు. రామస్వామి సర్కిల్‌లో గుమిగూడిన ఆందోళనకారులు కొంత సమయం నినాదాలు చేశారు. కర్ణాటకలో బ్రాహ్మణులకు జీవిత కాల శాశ్వత కుల ధ్రువీకరణ పత్రం ఇవ్వాలని, ఈడబ్ల్యూఎస్‌ను సవరించాలని రెవెన్యూ శాఖకు లేఖలు రాసి పోస్టు చేశారు.

వీలింగ్ వివాదం.. యువకుడి హత్య

యశవంతపుర: వీలింగ్ విషయంపై జరిగిన గొడవ హత్యకు దారితీసింది. ఈ ఘటన హాసన తాలూకా గవేనహళ్లిలో జరిగింది. ఆటో డ్రైవర్ సుమంత్ (20) తన బైక్‌పై గవేనహళ్లి వద్ద వీలింగ్ చేసేవాడు. వద్దని గ్రామస్తులు సుమంత్‌ను హెచ్చరించారు. ఇదే విషయంపై గ్రామ యువకులు, సుమంత్‌ల మధ్య గొడవ జరిగింది. పెద్దలు కలగజేసుకుని బుద్ధి చెప్పి పంపేశారు. మళ్లీ సుమంత్ ఇద్దరు స్నేహితులతో మారణాయుధాలతో వచ్చి గొడవకు దిగాడు. అభ్యంతరం చెప్పిన వారిపై దాడికి యత్నించాడు. ప్రజ్వల్‌తో పాటు ఇతర యువకులు లాంగ్, కత్తులను లాక్కొని సుమంత్‌పై ఎదురుదాడి చేసి కడుపు, హృదయ భాగంలో పొడిచారు. తీవ్ర రక్తస్రావంతో సుమంత్ అక్కడికక్కడే మృతి చెందాడు. హాసన బడావణె పోలీసు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.


క్షయ దడ



కోవిడ్ సోకినవారిలో బయటపడుతున్న టీబీ ముప్పు

- రాష్ట్రంలో చాపకింద నీరులా విస్తరణ
- రెండునెలల్లో 11,021 మందికి పాజిటివ్
- కోవిడ్ నుంచి కోలుకున్న వారిలో అధికం

బనశంకరి: కోవిడ్ నుంచి కోలుకున్నాము అన్న ఆనందం నిలవడం లేదు. రాష్ట్రంలో కోవిడ్ నియంత్రణలోకి వచ్చిన అనంతరం ట్యూబర్‌కులోసిస్ బ్యాక్టీరియా (క్షయ) కేసులు పెరుగుతున్నాయి. ఈ ఏడాది మొదటి రెండునెలల్లో 11,021 మందిలో



క్షయ రోగం వెలుగుచూసింది. కరోనా రోగులు కోలుకున్న తరవాత క్షయ మహమ్మారి కనబడుతోందనే వాదనలు వినిపిస్తున్నాయి.

ఇంటింటా నమూనాల సేకరణ

- ఆరోగ్య కార్యకర్తలు కోవిడ్ నుంచి కోలుకున్న వ్యక్తుల ఇళ్లను సందర్శించి లక్షణాలు ఆధారంగా వారి శాంపిల్స్ సేకరించారు.
- శాంపిల్స్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని టీబీ–పీసీఆర్ ల్యాబొరేటరీకి పంపించారు. ల్యాబొరేటరీ పరీక్షల్లో కొందరిలో క్షయ జబ్బు నిర్ధారణ అయ్యింది.
- కోవిడ్ వైరస్ వ్యాప్తి, నియంత్రణ తరువాత క్షయ రోగ పరీక్షలకు పెద్దపీట వేశారు. కరోనాకు ముందు వైద్యసిబ్బంది క్షయ గురించి పెద్దగా పట్టించుకునేవారు కాదు.
- 2020లో 65,933 మంది టీబీ బాధితుల ఆచూకీ కనిపెట్టగా, గత ఏడాది 80 వేల మందిలో కొత్తగా ఈ జబ్బును గుర్తించారు.
- ఎక్కువగా కేసులు నమోదవుతున్న ప్రాంతాలను గుర్తించి 1.4 లక్షల మందికి టీబీ పరీక్షలు చేయగా, 1,918 మందిలో క్షయరోగం ధృవీకరణ అయింది.



2025 నాటికి క్షయ రహిత రాష్ట్రమే లక్ష్యం

కర్ణాటకను 2025 నాటికి క్షయరోగ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ఆరోగ్యశాఖ లక్ష్యంగా పెట్టుకుంది. క్షయ వ్యాధి ఆచూకీ కనిపెట్టడానికి 65 సిబీ నాట్, 80 ట్రూ నాట్ యంత్రాలను వినియోగిస్తున్నారు. క్షయ రోగుల్లో 96 శాతం మందికి హెచ్ఐవీ పరీక్షలు కూడా చేస్తారు. కేంద్ర ప్రభుత్వ నిక్షయ్ పోషణ పథకం కింద రోగులకు అవసరమైన పౌష్టిక ఆహారం అందించడానికి రూ.500 చొప్పున అందిస్తుంది. ప్రారంభ దశలోనే క్షయరోగాన్ని గుర్తించి చికిత్స తీసుకోవాలని, ఇందుకు ఆరోగ్యశాఖతో ప్రజలు చేతులు కలపాలని డా.అన్సర్ అహ్మద్ తెలిపారు.

ఈ లక్షణాలుంటే అనుమానించాలి

రెండు వారాలకంటే ఎక్కువ కాలం జలుబు – దగ్గు, రాత్రి సమయంలో జ్వరం, బరువు తగ్గిపోవడం, అలసట, ఆకలి లేకపోవడం లాంటి లక్షణాలతో ఊపిరితిత్తులను తీవ్రంగా దెబ్బతీస్తుంది. ఈ లక్షణాలు కనబడితే తక్షణం సమీపంలోని ప్రభుత్వాసుపత్రిలో కఫ పరీక్షలు చేసుకోవాలని ఆరోగ్య శాఖ క్షయ విభాగ డిప్యూటీ కమిషనర్ డా. అన్సర్ అహ్మద్ తెలిపారు. క్షయ బాధితులు ఆరు నెలల పాటు రోజూ ఔషధాలను వాడాలి, వీటిని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా అందిస్తారు. చికిత్సతో రోగాన్ని పూర్తిగా నయం చేయవచ్చు.

గతం కంటే కేసులు తగ్గుముఖం

బెళగావి, ఉడుపి, ఉత్తరకన్నడ, బెంగళూరు నగర, యాదగిరి జిల్లాల్లో క్షయ రోగం 2015తో పోలిస్తే 40 శాతం తగ్గుముఖం పట్టింది. బెంగళూరు గ్రామాంతర, విజయపుర, చామరాజనగర, దావణగెరె, ధారవాడ, కోలారు, మండ్య, శివమొగ్గ, తుమకూరు జిల్లాల్లో 20 శాతం తగ్గుముఖం పట్టింది. అంటురోగమైన క్షయ రోగ పరీక్షలకు ప్రస్తుతం ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారు.

125 మంది కాంగ్రెస్ అభ్యర్థుల ఖరారు

శివాజీనగర: త్వరలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశమై 125 మంది ఎమ్మెల్యే అభ్యర్థుల పేర్లను ఖరారు చేసింది. శుక్రవారం ఢిల్లీలో జరిగిన భేటీలో ఈ మేరకు తీర్మానించారు. 71 మంది ప్రస్తుత ఎమ్మెల్యేలకు మళ్లీ టికెట్ ఖాయమైంది. ఉగాది పండుగ తరువాత జాబితా విడుదల చేయనున్నారు. కాగా, సీఎల్పీ నేత సిద్దరామయ్య ఈసారి కోలారు నుంచి పోటీ చేయనున్నట్లు ప్రకటించడం తెలిసిందే. దీనిపై పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ అభ్యంతరం తెలిపినట్లు వెల్లడైంది. సిద్దుకు సొంతమైన వరుణ నియోజకవర్గం నుంచే పోటీ చేయాలని రాహుల్ సలహా ఇచ్చారని తెలిసింది.

రాహుల్ అలా చెప్పలేదు: సిద్దు

కోలారు నుంచి పోటీ చేయొద్దని రాహుల్ సలహా తనకు ఎటువంటి సలహా ఇవ్వలేదని సిద్దరామయ్య చెప్పారు. రాహుల్ సలహా ఇచ్చారన్న వార్తల్లో వాస్తవం లేదన్నారు. తాను ఎక్కడ పోటీ చేయాలనేది హైకమాండ్ నిర్ణయమన్నారు.

విచిత్ర మార్గాల్లో బంగారం స్మగ్లింగ్



వివిధ రూపాల్లో బంగారం దాచిన వైనం

యశవంతపుర: విదేశాల నుంచి బంగారాన్ని స్మగ్లర్లు విచిత్రమైన మార్గాల్లో తెస్తూ దొరికిపోతున్నారు. రెండేళ్ల చిన్నారి డైపర్‌లో బంగారాన్ని దాచి తీసుకొచ్చిన ప్రయాణికున్ని మంగళూరు విమానాశ్రయంలో అధికారులు అరెస్ట్ చేశారు. మరో వ్యక్తి బెల్ట్‌లో నడుం కట్టుకొని తెస్తుండగా పట్టుకున్నారు. మరో వ్యక్తి లో దుస్తుల్లో ద్రావణం రూపంలో బంగారాన్ని తెచ్చారు. తనిఖీల్లో గుర్తించి బంగారాన్ని సీజ్ చేసి నిందితులను అరెస్టు చేశారు. మార్చి 1 నుండి 15 వరకు రూ. 90 లక్షలు విలువగల 1.606 కేజీల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.

పోలీస్‌స్టేషన్‌కు వెళ్తే అంతేనంటూ ఆత్మహత్య

యశవంతపుర: పోలీసులకు సమాచారమిస్తే నా జీవితం నాశనమైందని డెత్‌నోట్ రాసి యువకుడు ఒకరు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన బెళగావి జిల్లా అథణి తాలూకా తావంశి శనివారం గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన ఆకాశ్ మహదేవ మిర్జీ (22) మృతుడు. ఆకాశ్ అథణి పట్టణంలోని ఎస్ఎస్ఎంసీ కాలేజీలో బీకాం రెండవ ఏడాది చదువుతున్నాడు. ఏం గొడవ జరిగిందో కానీ గ్రామానికి సమీపంలోని ఒక తోటలో ఉరి వేసుకున్నాడు. అథణి పోలీసులు కేసు నమోదు చేశారు. నా మరణానికి నేనే కారణం. మా కుటుంబం, అమ్మాయి కాదు. ఎవరైనా పోలీసుస్టేషన్‌కు వెళ్తే వారి కుటుంబం సర్వనాశనం అవుతుందంటూ డెత్‌నోట్‌లో రాసి ఉంది.

నకిలీ ఐపీఎస్‌కు అరదండాలు

- రూ.36 లక్షల నగదు, రూ.54 లక్షల విలువైన సొత్తు సీజ్

బనశంకరి: ఐపీఎస్ అధికారినని నమ్మించి లక్షలు వంచనకు పాల్పడిన వంచకున్ని శనివారం తలఘట్టపుర పోలీసులు అరెస్ట్ చేశారు. చంద్రలేఔట్ మారుతినగర నేత్రావతి రోడ్డు నివాసి శ్రీనివాస్ నిందితుడు. ఇతని వద్ద నుంచి రూ.36.20 లక్షల నగదు, రూ.54 లక్షల విలువ చేసే కారు, మొబైల్ ఫోన్, నాలుగు బైక్‌లు, నకిలీ పిస్తోల్, ల్యాప్‌టాప్, నాలుగు వాకీటాకీలు, నకిలీ గుర్తింపు కార్డులను స్వాధీనం చేసుకున్నారు.

విలాసాలకు అలవాటు పడి..:

విలాసాలకు అలవాటు పడిన శ్రీనివాస్ డిప్లొమా కంప్యూటర్ కోర్సును మధ్యలోనే వదిలివేశాడు. 2010లో రెండు కార్లు చోరీ చేసిన కేసులో విజయనగర పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపారు. అనంతరం జామీనుపై బయటకు వచ్చాడు. ఆ తరువాత కర్ణాటక ఓపెన్ యూనివర్శిటీలో బీసీఏ చదివి బన్నేరుఘట్ట బేగూరుకొప్ప హుల్లహళ్లి వద్ద ఉన్న కాలేజీలో గ్రాఫిక్ డిజైనర్‌గా పనిచేశాడు. అదే కాలేజీలో



పోలీసులకు పట్టుబడిన నకిలీ ఐపీఎస్, స్వాధీనం చేసుకున్న నగదు, వాహనాలు

పనిచేస్తున్న రమ్య అనే యువతిని పరిచయం చేసుకుని తాను ఐపీఎస్ అధికారి అని నమ్మించి ఆమెతో తిరిగి మోసం చేశాడు.

నేర కార్యకలాపాలు, విలాసాలకు అలవాటుపడి సినిమాల్లో వచ్చే పోలీస్ అధికారుల పాత్రను చూసి సులభంగా డబ్బు సంపాదన చేయడానికి నకిలీ ఐపీఎస్ అధికారి వేషం వేశాడు. వెంకటనారాయణ అనే వ్యక్తికి స్నేహితుడి ద్వారా పరిచయమైన శ్రీనివాస్ పోలీస్ అధికారి అని నమ్మించి రూ. కోట్లు తీసుకున్నాడు. బాధితుని ఫిర్యాదు ఆధారంగా పోలీసులు గాలింపు జరిపి నిందితున్ని అరెస్ట్ చేశారు.

విమానంలో ధూమపానం

- ప్రయాణికుడు అరెస్టు

దొడ్డబళ్లాపురం: విమానంలో సిగరెట్ తాగిన ప్రయాణికున్ని కెంపేగౌడ విమానాశ్రయం పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం అర్ధరాత్రి 1–30 గంటల సమయంలో ఇండిగో విమానం భోపాల్ నుంచి బెంగళూరుకు వస్తుండగా శౌహరి చౌదరి అనే ప్రయాణికుడు టాయ్‌లెట్‌లోకి వెళ్లి సిగరెట్ తాగాడు. తరువాత వెళ్లిన ప్రయాణికులు అక్కడ పొగ చూసి ఆందోళన చెంది విమాన సిబ్బందికి తెలిపారు. శౌహరి చౌదరి సిగరెట్ తాగినట్టు తేలడంతో విమానం బెంగళూరులో దిగగానే అతడ్ని ఎయిర్‌పోర్టు భద్రతా సిబ్బందికి అప్పగించారు. విమానంలో సిగరెట్ తాగినందుకు కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. రెండువారాల కిందట కూడా కోల్‌కతా నుంచి బెంగళూరుకు వస్తున్న విమానంలో ఒక యువతి టాయ్‌లెట్లో సిగరెట్ తాగడంతో అరెస్టు చేసి, తరువాత బెయిలుపై విడుదల చేశారు.



ప్రయాణికుల గందరగోళం

కెంపేగౌడ ఎయిర్‌పోర్టులో ప్రయాణికులను దిగాల్సిన చోట కాకుండా మరో చోట దింపిన సంఘటన చోటుచేసుకుంది. కొలంబో నుంచి శ్రీలంక ఎయిర్‌లైన్స్ విమానంలో 30 మంది కెంపేగౌడ విమానాశ్రయానికి వచ్చారు. ప్రయాణికులను అంతర్జాతీయ ప్రవేశద్వారం బస్ గేట్ వద్ద కాకుండా బ్యాగేజ్ క్లైమ్ ఏరియాలో దింపడంతో గందరగోళం జరిగింది. తరువాత ప్రయాణికులను బస్ గేట్ వద్దకు తీసుకెళ్లారు.

గొంతు కోసుకోలేదు.. కోశారు

దొడ్డబళ్లాపురం: ప్రేమించిన యువతిని పెళ్లి పీటలపై చూసి భగ్నప్రేమికుడు గొంతు కోసుకున్న ఘటనలో కొత్త ట్విస్టు చోటుచేసుకుంది. ప్రియురాలి బంధువులే గొంతు కోసినట్టు తేలింది. 16వ తేదీన దొడ్డ తాలూకా ఘాటి సుబ్రమణ్య పుణ్యక్షేత్రంలోని కళ్యాణ మండపంలో తను ప్రేమించిన యువతి వివాహం జరుగుతోందని బెంగళూరుకు చెందిన నితీష్ అనే యువకుడు పెళ్లిమండపానికి వచ్చి గొడవ చేసాడు. దీంతో నితీష్‌ను బయటకు తీసుకువచ్చిన పెళ్లికూతురి బంధువులు చితకబాదారు. దీంతో నితీష్ ఆత్మహత్య చేసుకుంటానని జేబులోంచి బ్లేడ్ తీసి బెదిరించడంతో బంధువులే నితీష్ గొంతు కోసి అక్కడే వదిలి పరారయ్యారు. రక్తపుమడుగులో ఉన్న నితీష్‌ను స్థానికులు ఆస్పత్రికి తరలించారు. వివాహం నిలిపివేయడం జరిగింది. అయితే మొదట నితీష్ గొంతు కోసుకుని ఆత్మహత్యాయత్నం చేసినట్టు అందరూ భావించారు. ఆస్పత్రిలో కోలుకున్న నితీష్ పోలీసుల విచారణలో నిజం చెప్పాడు. యువతి తరఫు బంధువులు ఏడుగురిపై హత్యాయత్నం కేసు నమోదు చేసారు.



నితీష్

8 ఏళ్లకు వీడిన మర్డర్ మిస్టరీ



నిందితులు భాగ్యశ్రీ, సుపుత్ర శంకరప్ప

- సొంత తమ్ముడ్నే హత్య చేసిన అక్క, ఆమె ప్రియుడు.. నాసిక్‌లో అరెస్టు

బనశంకరి: దారితప్పిన ఓ మహిళ తన ఆనందానికి అడ్డుగా ఉన్నాడని ప్రియునితో కలిసి ఏకంగా సొంత తమ్ముడ్నే హతమార్చింది. తరువాత ఇద్దరూ ఇతర రాష్ట్రానికి వెళ్లిపోయి జీవించసాగారు. కానీ చట్టం చేతుల నుంచి తప్పించుకోలేకపోయారు. సినిమా కథను పోలిన నేరంలో ఎన్నో ఏళ్ల తరువాత నిందితులు దొరికిపోయారు. 8 ఏళ్ల క్రితం జరిగిన హత్య కేసులో జిగణి పోలీసులు పరారీలో ఉన్న జంటను శనివారం అరెస్ట్ చేశారు. నిందితులు విజయపురవాసులు భాగ్యశ్రీ , సుపుత్ర శంకరప్ప తళవార.

అడ్డుచెప్పాడని హత్య చేసి..

వీరిద్దరూ బెంగళూరు జిగణి పారిశ్రామికవాడలో ప్రైవేటు ఫ్యాక్టరీలో ఉద్యోగం చేస్తూ వడేరమంచనహళ్లిలో అద్దె ఇంట్లో సహ జీవనం చేస్తున్నారు. భాగ్యశ్రీ గతంలోనే భర్త నుంచి విడిపోయి నగరానికి వచ్చింది, తరువాత మాజీ ప్రియుడు సుపుత్రతో కాపురం పెట్టింది. ఈ విషయం భాగ్యశ్రీ సోదరుడు లింగరాజ్ పూజారికి తెలిసింది. సోదరి ప్రవర్తనను వ్యతిరేకిస్తూ అతడు గొడవ పడ్డాడు. తమ వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్న తమ్ముడు లింగరాజ్ ను హత్యచేయడానికి భాగ్యశ్రీ, ప్రియుడు సుపుత్రతో కలిసి కుట్ర పన్నింది. 2015 ఆగస్టు 11వ తేదీన ఇద్దరు కలిసి లింగరాజ్ ను హత్యచేశారు. మృతదేహాన్ని ముక్కలు చేసి వాటిని ప్లాస్టిక్ సంచిలో నింపుకుని వేర్వేరు స్థలాల్లో పడేసి మహారాష్ట్రకు వెళ్లి నాసిక్‌లో మకాం వేశారు. అక్కడ ఇద్దరూ పేర్లు మార్చుకుని జీవించసాగారు.



విచారణ సాగిందిలా

జిగణి సమీపంలోని వి ఇన్ హోటల్ వద్ద బ్యాగులో లింగరాజు కాళ్లు, చేతులు లభించాయి. ఈ ఘటన పై కేసు నమోదు చేసుకున్న పోలీసులు 8 ఏళ్ల నుంచి ముమ్మరంగా గాలింపు చేపట్టారు. హత్య చేసింది భాగ్యశ్రీ, సుపుత్రలు అని గుర్తించారు. వారి ఫోటోలను, వేలిముద్రలు తదితరాలను సేకరించి అన్ని పోలీస్ స్టేషన్లకు, ఇతర రాష్ట్రాలకు పంపారు. ఈ నేపథ్యంలో నాసిక్‌లో తలదాచుకున్నట్లు తెలిసి అరెస్టు చేసి బెంగళూరుకు తరలించారు.

మహదేశ్వర వైభవం

- 108 అడుగుల ఎత్తైన బృహత్ విగ్రహం ఆవిష్కారం
- మలె మహదేశ్వర బెట్టపై మరో ఆకర్షణ

మైసూరు: కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు ఆనుకుని ఉండే చామరాజనగర జిల్లా హనూరు తాలూకా మలే మహదేశ్వర బెట్టలో మరో ఆధ్యాత్మిక వైభవం ఆరంభమైంది. అపార శివభక్తుడైన మలే మహదేశ్వర స్వామి 108 అడుగుల బృహత్ విగ్రహాన్ని సీఎం బసవరాజు బొమ్మై శనివారం ఆవిష్కరించారు. మలె మహదేశ్వర దేవస్థానం ప్రముఖ పుణ్యక్షేత్రంగా విలసిల్లడం తెలిసిందే. సుమారు రూ. 20 కోట్ల ఖర్చుతో బెట్టలోని ఏ దిక్కు నుంచి చూసిన కనిపించేలా 108 అడుగుల ఎత్తులో పులిపై ఆశీనుడైన మాదప్ప సుందర విగ్రహం నిర్మాణమైంది. సీఎం తదితరులు క్రేన్ సహాయంతో విగ్రహం ఎత్తుకు వెళ్లి పుష్పార్చన చేశారు. అనంతరం రూ. మూడు కోట్లతో 560 కేజీల వెండితో రూపొందించిన తేరును ఆవిష్కరించారు. రథంలోని మహదేశ్వర మూర్తి విగ్రహానికి ప్రత్యేకంగా పూజలు చేశారు.

యడ్డి గైర్హాజరుపై సీఎం స్పందన

అంతకుముందు బెట్టలో మీడియాతో సీఎం మాట్లాడుతూ చామరాజనగర జిల్లాకు మరో రెండు రోజుల్లో ఆర్థిక ప్యాకేజీను ప్రకటిస్తామన్నారు. అలాగే ఎన్‌హెచ్ఎం కాంట్రాక్టు ఉద్యోగుల ఆందోళన గురించి మాట్లాడుతూ ప్రభుత్వం వారికేమి అవసరమో అది చేస్తుందన్నారు. మైసూరు ఎక్స్‌ప్రెస్ వేపై వర్షపు నీరు నిలబడడంపై స్పందిస్తూ ఇలాంటి చిన్న విషయాలు, సమస్యలు అన్ని చోట్ల ఉంటాయని, అయినా దాన్ని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ సరి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ సీఎం యడియూరప్ప గైర్హాజరవడంపై సీఎం మాట్లాడుతూ ఆయన చిక్కమగళూరులో విజయ సంకల్ప యాత్రలో పాల్గొనాల్సి ఉందని, అందుకే రాలేకపోయారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సుత్తూరు మఠాధిపతి శివరాత్రి దేశికేంద్ర స్వామి, సాలూరు గురుస్వామి, శ్రీకాంతమల్లికార్జున స్వామి, మంత్రులు ఎస్‌టీ సోమశేఖర్, వి.సోమణ్ణ, ఎమ్మెల్యే ఎస్.మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



పది అంతస్తుల భవనం ఎత్తుతో సమానమైన విగ్రహం



స్వామివారికి నూతన వెండి తేరు

• మాంసాహారం వద్దంటాం





పాలు, గుడ్డు, మాంసం వాడకండి, శుద్ధ శాకాహారం మాత్రమే ఉపయోగించాలని శనివారం బెంగళూరు జయనగరలో జరిగిన ప్రదర్శన

క్లుప్తంగా

ముమ్మరంగా అభివృద్ధి



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రి ఫగాన్‌సింగ్ కులాస్తె

గౌరిబిదనూరు: కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ బీజేపీ ప్రభుత్వాలు వేగవంతంగా అభివృద్ధి పనులను చేస్తూ ఉన్నాయని, నరేంద్రమోదీ నాయకత్వంలోని అభివృద్ధిని చూసి ఓటేయాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రి ఫగాన్‌సింగ్ కులాస్తె అన్నారు. శనివారం ఎంజీ సర్కిల్ లో జిల్లా ఎస్టీ మోర్చా సమావేశాన్ని ప్రారంభించి ప్రసంగించారు. పేదలకు, రైతులకు బీజేపీ ప్రభుత్వం అండగా ఉందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వాల తీరును దుయ్యబట్టారు. రామలింగప్ప, రంగనాథ్, రవి నారాయణరెడ్డి, శివశంకర్, దా శశిధర్, రమేశ్‌రావ్ శేల్కె పాల్గొన్నారు.

140 సీట్లు వస్తాయి: యడ్డి

తుమకూరు: వచ్చే విధానసభ ఎన్నికల్లో బీజేపీ 135 నుంచి 140 సీట్లను గెలిచి మళ్లీ అధికారంలోకి రాబోతుందని మాజీ సీఎం యడియూరప్ప చెప్పారు. తిపటూరులో జరిగిన విజయ సంకల్ప యాత్రలో పాల్గొనేందుకు ముందు ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో అన్ని వైపుల బీజేపీకి సానుకూల పరిస్థితులు కనిపిస్తున్నాయని, ఊహించినదాని కంటే ఎక్కువగా ప్రజల నుంచి స్పందన కనిపిస్తోందని అన్నారు. సోమణ్ణ అంశాన్ని విలేకరులు ప్రస్తావించగా తమ మధ్య ఎలాంటి సమస్యల లేదని, అంతా సవ్యంగా జరుగుతుందని చెప్పారు. ఎమ్మెల్యే పూర్ణిమా శ్రీనివాస్‌తో పాలు పలువురు కాంగ్రెస్ పార్టీలోకి వెళుతున్నారని వస్తున్న వార్తల్లో నిజం లేదన్నారు.

గ్రామాల సమగ్రాభివృద్ధే ధ్యేయం



గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పరణ్ణ

గంగావతి రూరల్: క్యాంపులు, గ్రామాల సమగ్రాభివృద్ధే ధ్యేయమని ఎమ్మెల్యే పరణ్ణ మునవళ్లి అన్నారు. వడ్డిరహట్టి గ్రామంలో రూ.29 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం, భారత నిర్మాణ సేవా కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు తదితర సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. బీజేపీ నాయకుడు నెక్కంటి సూరిబాబు గ్రామ పంచాయతీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

గనుల బాధిత ప్రాంతాల అభివృద్ధి జరగాలి



మాట్లాడుతున్న శివానందయ్య

బళ్లారి రూరల్: గనుల బాధిత ప్రాంతాల అభివృద్ధి కోసం బళ్లారి రూరల్, సండూరు, హొస్పేట, హగిరిబొమ్మనహళ్లి, చిత్రదుర్గం, హొళల్కెరె, హొసదుర్గ, చిక్కనాయకనహళ్లి, చిత్రదుర్గం, గుబ్బి, తిపటూరులో కేఆర్‌పీపీ పోటీ చేయాలని మహాత్మా గాంధీ వివిధ ప్రయోజిత సంఘ సంస్థాపకుడు హెచ్.ఎం.శివానందయ్య డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని పత్రికాభవన్‌లో ఆయన మాట్లాడారు. బీజేపీ, కాంగ్రెస్, జేడీఎస్, మిశ్రమప్రభుత్వాలు జేఎస్‌డబ్ల్యూ తదితర ఉక్కుకర్మాగారాలకు తొత్తులుగా మారి ఆర్ అండ్ ఆర్ నిధులను దుర్వినియోగం చేశాయని ఆరోపించారు. గనులబాధిత ప్రాంతాల ప్రజలకు న్యాయం జరగాలంటే ఆయా నియోజకవర్గాల్లో కేఆర్‌పీపీ పోటీ చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. గంగాధర్, ప్రవీణ్ జి.పాల్గొన్నారు.

మహిళను ఏమార్చి దోపిడీ



ఫిర్యాదుచేసేందుకు భర్తతో కలిసి పోలీస్‌స్టేషన్‌కు వస్తున్న పార్వతమ్మ

గంగావతి: దుండగుడు మహిళను ఏమార్చి దోపిడీకి పాల్పడ్డాడు. ఈ ఘటన నగరంలోని మాజీ ఎమ్మెల్యే హెచ్ఎస్.మురధర్ నివాసం సమీపంలో చోటుచేసుకుంది. నగరానికి చెందిన పార్వతమ్మ అనే మహిళ చౌక దుకాణానికి వెళ్లి వస్తుండగా ఓ వ్యక్తి ఆమెను పలుకరించాడు. తాను పోలీసునని, మెడలో విలువైన నగలు వేసుకోవద్దని చెప్పాడు. అనంతరం మెడలోని ఐదు తులాల బంగారు గొలుసు ఇప్పించుకొని పేపర్‌లో చుట్టి ఆమెకు ఇచ్చాడు. ఆమె ఇంటికి వెళ్లి చూడగా పేపర్ ఉండలో నగలు కనిపించలేదు. మోసపోయినట్లు గుర్తించిన బాధితురాలు భర్తతో కలిసి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది. పోలీసులు ఆ ప్రాంతంలో సీసీకెమెరాల ద్వారా నిందితుడి ఆనవాళ్లను గుర్తించి కొప్పళ, యలబుర్గ, హొస్పేట, కంప్లి, కుక్కనూరు పోలీసులకు సమాచారం ఇచ్చారు. నిందితుడిని పట్టుకుంటామని టౌన్ సీఐ అడియప్ప తెలిపారు.

కాళ్ల పారాణి ఆరకనే కాటికి..

పెళ్లి వేడుక సందడి.. తీపి జ్ఞాపకాల్లోంచి బంధువులు, ఆత్మీయులు ఇంకా బయట కురానేలేదు. పెళ్లై పట్టుమని వారం రోజులు కూడా గడవలేదు.. కట్టుకున్న భర్తతో మూడు రోజులు కలసి లేదు. ఏం కష్టమొచ్చిందో కూడా ఎవరికీ అర్థం కావడం లేదు.. ఇంట్లో ఫ్యానుకు ఉరి వేసుకుని ప్రాణాలు తీసుకున్న ఓ యువతి అయినవాళ్లను శోకసంద్రంలోకి నెట్టింది. పెళ్లి సందడిగా జరగడంతో మొక్కు తీర్చుకుందామని తిరుమల వేంకటేశ్వరస్వామి సన్నిధికి వెళ్లిన తల్లిదండ్రులు పిడుగులాంటి వార్త హతాశులయ్యారు. విగతజీవిగా పడిఉన్న కుమార్తె మృతదేహం వద్ద వారు రోదించిన తీరు కలచి వేసింది.

- అనంతపురంలో విషాదం
- మృతురాలు కూడ్లిగివాసి



మృతదేహం వద్ద బంధువుల రోదనలు



శశికళ, రమేష్‌నాయక్ పెళ్లినాటి ఫొటో

అనంతపురం శ్రీకంఠంసర్కిల్: కాళ్ల పారాణి ఆరక ముందే ఓ నవ వధువు అనుమానస్పద స్థితిలో తనువు చాలించింది. త్రీటౌన్ సీఐ కత్తి శ్రీనివాసులు తెలిపిన మేరకు.. బళ్లారి జిల్లా, కూడ్లిగి తాలూకా, చిరుమనెహళ్లికి చెందిన శశికళ నగరంలోని స్థానిక ముత్తూట్ ఫైనాన్స్ కార్యాలయంలో పనిచేసేది. ఆత్మకూరు మండలం, పంపనూరు తండాకు చెందిన రమేష్‌నాయక్‌కు ఈ నెల 12న ఈమెతో వివాహం జరిగింది. 13న కొత్త దంపతులు శశికళ పుట్టింటికి వెళ్లారు. ఈ నెల 14న అనంతపురం వచ్చారు. ఇల్లు ఇంకా ఎక్కడా సరిపోలేదని రెండు రోజులు శశికళను హాస్టల్‌లో ఉంచిన రమేష్‌నాయక్ 16న నాల్గవరోడ్డు సమీపంలోని ఎస్‌వీఎస్‌ఆర్ అపార్టుమెంటుకు తీసుకెళ్లాడు. ఏం జరిగిందో తెలియదు గాని మరుసటి రోజు అంటే 17వ తేది రాత్రి శశికళ ఫ్యాన్‌కు ఉరి వేసుకుంది.

భర్త ప్రవర్తనపై అనుమానాలు..

కొత్త దంపతులు ఇంట్లో ఇద్దరే ఉంటున్నారు. శుక్రవారం రాత్రి శశికళకు ఆమె భర్త రమేష్‌నాయక్‌కు మధ్య గొడవ జరిగినట్లు తెలిసింది. ఈ క్రమంలోనే శశికళ ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించింది. ఘర్షణ జరిగిన కొద్దిసేపటికే తనను లోపలి గదిలో పెట్టి బయట తలుపులకు శశికళ తాళం వేసినట్లు రమేష్‌నాయక్ చెబుతున్నాడు. బయట వాళ్ల సాయం కోసం గట్టిగా కేకలు వేస్తే వచ్చి తలుపులు విరగ్గొట్టారని తెలిపాడు. అయితే, అపార్ట్‌మెంట్‌లోని రెండో ఫ్లోర్‌లోకి వచ్చి తలుపులు తీసిన వారెవరో చెప్పడంలేదు. పైగా శశికళ ఫ్యాన్‌కు ఉరి వేసుకునేందుకు ఎత్తు కోసం ఎలాంటి చైర్‌గాని ఉపయోగించలేదు. దీంతో రమేష్‌పై బాధిత కుటుంబ సభ్యులకు మరింత అనుమానం పెరుగుతోంది. ఇంత జరిగినా శశికళ కుటుంబ సభ్యులకు ఉదయం 10.30 వరకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. 11 గంటల సమయంలో ఫోన్ చేసి మీ పాప ఉరివేసుకుంది, కొన ఊపిరితో ఉందని ఆస్పత్రికి తీసుకెళుతున్నామని చెప్పాడు. మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో శశికళ చనిపోయిందని తెలిపాడు. పోలీసులకు కూడా ఉదయం 10.30 వరకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు.

హతమార్చాడని బంధువుల ఆరోపణ

రమేష్‌నాయక్ వ్యవహారంపై శశికళకు అనుమానం వచ్చినట్లు తెలుస్తోంది. అతనికి మరొకరితో సంబంధాలున్నాయిన ,ఈ విషయం శశికళకు తెలియడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. దీంతో ఆమెను హతమార్చి ఉండవచ్చని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

కన్నీరు మున్నీరైన కన్నవారు..

నాలుగు రోజుల క్రితం నవ్వుతూ అత్తారింటికి వెళ్లొస్తానని చెప్పిన కూతురుని గుర్తు చేసుకుని తండ్రి ఠాగూర్‌నాయక్ రోదించిన తీరు అందరిని కలచి వేసింది. ఠాగూరునాయక్‌ది అతి పెద్ద కుటుంబం. ఏడుగురు అన్నదమ్ములు. అంతా కలసే ఉంటున్నారు. ఠాగూర్‌నాయక్‌కి ఐదుగురు ఆడపిల్లలు, ఒక కుమారుడు. అందరిలో చిన్నదైన శశికళంటే ఆ కుటుంబానికి చాలా ఇష్టం. తిరుమల వెంకన్న స్వామి దయతో చిన్న బిడ్డ పెళ్లి కూడా బాగా జరిపించానని సంబరపడ్డానని తెలిపారు. నా బాధ్యతలు సంతృప్తిగా తీర్చుకోవడానికి తిరుమల వెంకటేశ్వరస్వామి దయే కారణమని, ఈక్రమంలో మొక్కు తీర్చుకునేందుకు 16వ తేదీ భార్య జయబాయితో కలిసి వెళ్లానని, తీరా ఉదయం ఫోన్ వస్తే తిరుమల నుంచి ఇటే అనంతకు చేరుకున్నామని కన్నీరుమున్నీరయ్యారు.

అక్కకు బంగారం ఇద్దామని..

శనివారం ఉదయం శశికళ తమ్ముడు వైద్య విద్యార్థి విశ్వనాథ్‌నాయక్ అనంతపురం రావాల్సి ఉంది. ఈ విషయంపై నిన్న అక్కతో మాట్లాడాను. రేపు మా ఇంటికి వస్తావా? అని అక్క పిలిచింది. ఉదయాన్నే అక్కబావల వద్దకు వెళ్లాలని ఎంతో సంతోషపడ్డాను. ఇంతలో ఇలా జరిగిపోయిందంటూ సోదరుడు గుండెలవిసేలా రోదించాడు.

కేసు నమోదు: నవ వధువు ఆత్మహత్య సమాచారం అందుకున్న త్రీటౌన్ సీఐ కత్తి శ్రీనివాసులు ఘటనా స్థలానికి చేరుకుని ఆరా తీశారు. బిడ్డ చావుకు అల్లుడే కారణమని బాధితు కుటుంబసభ్యులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని మార్చూరీకి తరలించారు.

అంజన్నకు అభిషేకం



బొమ్మనహాళ్: మండలంలోని నేమకల్లు అంజన్నకు శనివారం అభిషేకం నిర్వహించారు. స్వామి మూలవిరాట్‌ను పట్టువస్త్రాలు, పుష్పాలతో శోభాయమానంగా అలకరించారు. ప్రధాన అర్చకుడు అనిల్‌కుమార్ స్వామి ఆధ్వర్యంలో కుంకుమార్చన, పంచామృతాభిషేకం, ఆకుపూజ, విశేష వెండి తమలపాకు అలంకరణ, అర్చనలు, అభిషేకాలు చేశారు. భక్తులు స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

ఘనంగా ఏకాదశి పూజలు



అలంకరణలో రుక్మిణీ పాండురంగస్వామి

బొమ్మనహాళ్: మండలంలోని ఉంతకల్లు రుక్మిణీ పాండురంగస్వామికి ఏకాదశి పూజలు వైభవంగా నిర్వహించారు. శనివారం తెల్లవారుజామున ప్రత్యేక జలంతో స్వామికి వేదమంత్రోచ్చారణల మధ్య అభిషేకం చేసి, మూలవిరాట్‌ను పట్టువస్త్రాలు, పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. అనంతరం స్వామికి కుంకుమార్చన, పంచామృతాభిషేకం, ఆకుపూజ మహామంగళహారతి నిర్వహించారు. విఠల..విఠల రుక్మిణి పాండురంగ విఠల అంటూ భక్తులు స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

బీజేపీ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరు

- మాజీ సీఎం సిద్దూకు ఓటమి తప్పదు
- ఆయన పాకిస్థాన్ లేదా ఆఫ్ఘనిస్థాన్ నుంచి పోటీ చేస్తే మంచిది
- రెవెన్యూ శాఖ మంత్రి ఆర్. అశోక్



మాట్లాడుతున్న మంత్రి అశోక్

సాక్షి,బళ్లారి: కేంద్రం, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వాలు చేపట్టిన అభివృద్ధి పనులు, వచ్చే ఎన్నికల్లో తాము గెలిస్తే అమలు చేయనున్న పథకాలను ప్రజలకు తెలియజేస్తూ చేపట్టిన విజయ సంకల్పయాత్ర దిగ్విజయంగా కొనసాగుతోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ఆర్.అశోక్ పేర్కొన్నారు. ఆయన శనివారం బళ్లారి నగరంలో విలేకరులతో మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ విజయాన్ని అడ్డుకునే శక్తి ఏ రాజకీయ పార్టీకి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మాజీ సీఎం సిద్దరామయ్య రాష్ట్రంలో, లేదా దేశంలో ఎక్కడ పోటీ చేసినా ఓడిపోవడం ఖాయమన్నారు. పాకిస్థాన్ లేదా ఆఫ్ఘనిస్థాన్ నుంచి పోటీ చేస్తే మంచిదని ఎద్దేవా చేశారు. సిద్దూను ఓడించేది కాంగ్రెస్ పార్టీకి చెందిన డీకేశీ, ఆయన అనుచరులేనన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీ చేపట్టిన అభివృద్ధి పనులను జనం ముందు ఉంచి ఎన్నికలకు వెళ్తామని, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏమి చెప్పి ఓట్లు అడుగుతుందని ఆయన ప్రశ్నించారు. మంత్రి సోమణ్ణ బీజేపీని వీడరని స్పష్టం చేశారు. బళ్లారి జిల్లాలో అన్ని స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు గెలుపొందుతారన్నారు. సమావేశంలో జిల్లా బీజేపీ అధ్యక్షుడు మురహరగౌడ, నాయకుడు రామలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

మహిళలు విద్యావంతులు కావాలి

హొసపేటె: మహిళలకు సమాజంలో ఉన్నత స్థానం ఉందని జనవాది మహిళా సంఘం రాష్ట్ర నేత జె.చంద్రకుమారి అన్నారు. కూడ్లిగిలోని ప్రవాస మందిరంలో శనివారం ఆ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మహిళలు విద్యావంతులై అన్ని రంగాల్లో రాణించాలన్నారు. సంఘం నేతలు లక్ష్మీదేవి, దొడ్డబసవరాజ్, రాఘవేంద్ర, మల్లికార్జున, విరుపాక్ష, హులిగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

గంగాకల్యాణ పథకం రైతులకు వరం

గంగావతి: ఎస్సీ రైతులకు గంగాకల్యాణ పథకం వరమని ఎమ్మెల్యే పరణ్ణ అన్నారు. ఆ పథకం కింద ఎంపికైన 8 మంది రైతులకు శనివారం ఆయన రూ.3లక్షల విలువైన వ్యవసాయ పంప్‌సెట్ సామగ్రిని అందజేశారు. పథకాన్ని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని రైతులకు సూచించారు.

26న అమిత్‌షా రాక

రాయచూరు రూరల్: దేవదుర్గకు ఈనెల 26న కేంద్ర హోం మంత్రి అమిత్ షా రానున్నారని దేవదుర్గ ఎమ్మెల్యే శివనగౌడ నాయక్ శనివారం తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో రూ.3800 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఆ రోజు ఉదయం 11 గంటలకు గబ్బూరులో శంకుస్థాపన చేస్తారన్నారు. రూ.350 కోట్లతో నారాయణపుర కుడి కాలువ మరమ్మత్తులు, డిగ్రీ కళాశాల, జలజీవన్, జలధార పథకాలకు అమిత్‌షా శ్రీకారం చుడతారన్నారు. రాయచూరులో 14 చెరువులకు నీటి పంపింగ్, మైనార్టీ కళాశాల, విమానాశ్రయం, పిల్లల ఆస్పత్రి, మోడల్ బాలికల కళాశాల భవన పనులకు భూమిపూజ చేస్తారని తెలిపారు.

ఎస్టీ జాబితాలో చేర్చాలి

రాయచూరురూరల్ : విశ్వకర్మలను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ ఆ సముదాయం యువ జిల్లాధ్యక్షుడు రవికుమార్ డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం కలెక్టరేట్ వద్ద సముదాయ ప్రజలతో కలిసి ఆందోళన నిర్వహించారు.

కర్ణాటక రాష్ట్ర సమితి ఎన్నికల ప్రణాళిక విడుదల



ఎన్నికల ప్రణాళికను విడుదల చేస్తున్న దృశ్యం

బళ్లారిటౌన్: కర్ణాటక రాష్ట్ర సమితి (కేఆర్ఎస్) జిల్లాలోని మూడు నియోజక వర్గాలకు అభ్యర్థుల పేర్లను ఖరారు చేసినట్లు ఆ పార్టీ జిల్లాధ్యక్షుడు కాపు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈమేరకు జాబితా విడుదల చేశారు. బళ్లారి నగర అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించారని, గ్రామీణ అభ్యర్థిగా కావలి మారెణ్ణ, సిరుగుప్పకు అభ్యర్థి దొడ్డయల్లప్పను ఖరారు చేసినట్లు తెలిపారు. సండూరు, కంప్లి అభ్యర్థులుగా మహిళలకు అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం పార్టీ ఎన్నికల ప్రణాళికను విడుదల చేశారు. పార్టీ అధికారంలోకి వస్తే ఖాళీగా ఉన్న 30 లక్షల ఉద్యోగాలను ఏడాదిలోగా భర్తీ చేస్తామన్నారు. సంపూర్ణ మద్య నిషేదం అమలు చేస్తామని, ప్రతి జిల్లాలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తామన్నారు.

టెక్స్‌టైల్ పార్కు మంజూరు చేయండి

రాయచూరు రూరల్: రాయచూరుకు మెగా టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేయాలని దక్షిణ మధ్య రైల్వే బోర్డు సభ్యుడు బాబురావ్ డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం ధార్వాడలో కేంద్ర మంత్రి ప్రహ్లాద జోషికి వినతిపత్రం సమర్పించారు.

పంచరత్న యాత్రకు శ్రీకారం

రాయచూరు రూరల్ : రాయచూరులోని అశాపూర్ రహదారిలో జేడీఎస్ నాయకులు శనివారం పంచరత్నయాత్రకు శ్రీకారం చుట్టారు. నగరసభ మాజీ అధ్యక్షుడు వినయ్ కుమార్ ఇంటింటికీ వెళ్లి..కుమారస్వామి హయాంలో చేపట్టిన విద్య, ఆరోగ్య, రైతు సంక్షేమ పథకాలను వివరించారు.

దేశాన్ని ముందుకు తీసుకెళ్లేది యువతే

- ఎమ్మెల్యే గాలి సోమశేఖరరెడ్డి



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాలి సోమశేఖరరెడ్డి,బళ్లారి ధర్మ గురువు బిషప్

సాక్షి,బళ్లారి: ప్రపంచంలోని అన్ని దేశాల కన్నా భారత దేశంలో యువకుల సంఖ్య ఎక్కువని, వారే దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నారని ఎమ్మెల్యే గాలి సోమశేఖరరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని అంథోని హాలులో నెహ్రూ యువక కేంద్రం, లియా సంస్థ సంయుక్తాధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన యువ ఉత్సవ 2023 కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇతర దేశాల్లో కూడా మన దేశ యువకులు ప్రతిభ చాటుతున్నారని కొనియాడారు. మారుతున్న కాలానుగుణంగా సాంకేతిక రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లుతున్నది కూడా యువతేని గుర్తు చేశారు. బళ్లారి ధర్మ గురువు బిషప్ మాట్లాడుతూ యువత పెడదోవ పడితే ఎంతో ప్రమాదమని,చిన్నప్పటి నుంచి చదువుతో పాటు,ఆధ్యాత్మికను కూడా పెంపొందించే విధంగా తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. అనంతరం యువత ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. మేయర్ మోదుపల్లి రాజేశ్వరీ, కమిషనర్ రుద్రేష్, కేఎంఎఫ్ డైరెక్టర్ వీరశేఖరరెడ్డి, కార్పొరేటర్ మోత్కూరు శ్రీనివాసరెడ్డి, ప్రముఖులు అబ్రహాం పాల్గొన్నారు.

మహిళలకు హక్కులు కల్పించాలి

రాయచూరురూరల్: సదృఢ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర కీలకమని సీఐటీయూ కార్యదర్శి సునంద అన్నారు. ఎల్ఐసీ డివిజనల్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. పురుషులతో పాటు మహిళలకు సమాన హక్కులు ఉంటేనే అన్ని రంగాల్లో రాణించేందుకు అవకాశం ఉంటుందన్నారు. బీమా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శరణే గౌడ, పద్మ, కరియప్ప, వీరేష్, శరణబసవ పాల్గొన్నారు.

మహిళలకు ప్రోత్సాహం అందించాలి

గంగావతి రూరల్: మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారికి మరింత ప్రోత్సాహం అందించాలని సాహితీవేత్త డాక్టర్ శివకుమార్ పాటిల్ సూచించారు. నగరంలోని శ్రీ దుర్గామాత కల్యాణ మంటపంలో శనివారం ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవంలో శివకుమార్ పాటిల్ పాల్గొని మాట్లాడారు. అన్ని రంగాల్లో మహిళలు పురుషులతో సమానంగా దూసుకెళ్తుండటం అభినందనీయమన్నారు. ఆరోగ్య సిబ్బంది మంజులా, ఆశా కార్యకర్తుల సంఘం జిల్లాధ్యక్షురాలు శరణమ్మ గడ్డి, గంగావతి తాలూకా అధ్యక్షురాలు జ్యోతి లక్ష్మి ఆయోధ్య, గౌరవాధ్యక్షురాలు శారద పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయండి



పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

కంప్లి: ప్రభుత్వ భూమిని సాగుచేసుకుంటున్న పేదలకు అక్రమ సక్రమ పథకం కింద హక్కు పత్రాలు అందించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న తహసీల్దార్ కార్యాలయం ముందు చేపట్టనున్న ధర్నాను విజయవంతం చేయాలని భూ వంచిత పోరాట సమితి అధ్యక్షుడు కరియప్పగుడియని పిలుపునిచ్చారు. ఈమేరకు శనివారం పట్టణంలో పోస్టర్లు విడుదల చేశారు. బగర్ హుకుం అర్జీదారులు పోరాటంలో పాల్గొనాలని కోరారు.

24న రాయచూరు బంద్

రాయచూరు రూరల్: రాయచూరులో ఎయిమ్స్ ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో ఈనెల 24న రాయచూరు నగర బంద్ చేపట్టనున్నట్లు ఎయిమ్స్ పోరాట నేతలు బసవ రాజ్, అశోక్ కుమార్ తెలిపారు. శనివారం వారు నగరంలో విలేకరులతో మాట్లాడారు. ఎయిమ్స్ ఏర్పాటుకు జిల్లాలో అన్ని వనరులున్నా కేంద్రం నిర్లక్ష్యం చేస్తోందన్నారు.

ఉగాది పురస్కారాలు వీరికే

శివాజీనగర: తెలుగు విజ్ఞాన సమితి ప్రతి ఉగాదికీ కళాకారులకు, సాహితీవేత్తలకు అందజేసే శ్రీకృష్ణదేవరాయ అవార్డులను ఈ నెల 25న ప్రదానం చేయనున్నట్లు సమితి అధ్యక్షుడు ఏ.రాధాకృష్ణరాజు తెలిపారు. ఈసారి కన్నడ నటుడు డాక్టర్ శ్రీనాథ్‌కు, తెలుగు సినీనటుడు డాక్టర్ రాజశేఖర్ - జీవితలకు అవార్డులను ఇవ్వనున్నట్లు తెలిపారు. అవార్డుతో పాటు జ్ఞాపిక, శాలువా, రూ.25 వేల నగదు బహూకరిస్తారు. ఈ కార్యక్రమానికి మాజీ సీఎం డీ.వీ.సదానందగౌడ, మంత్రి డాక్టర్ సీ.ఎన్.అశ్వత్థనారాయణ హాజరవుతారని, శ్రీకృష్ణదేవరాయ కళామందిరంలో కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటన

గౌరిబిదనూరు: దేశ స్వాతంత్రానికై పోరాడిన, శతాబ్దాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీని గెలిపించి దేశాభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే శివశంకరరెడ్డి అన్నారు. శనివారం విదురాశ్వత్థం, కురుడి, ఇడగూరు, దొడ్డకురుగోడు, గంగసంద్ర గ్రామాలలో పర్యటించి కార్యకర్తల సమావేశాల్లో పాల్గొన్నారు. రాబోయే శాసనసభ ఎన్నికలలో పార్టీ నాయకులు డీకె శివకుమార్, సిద్దరామయ్యల హామీల మేరకు ప్రతి వ్యక్తికి 10 కేజీల బియ్యం, ఉచిత విద్యుత్, 2 వేల రూపాయలను ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. నాయకులు కేశవరెడ్డి, మరళూరు హనుమంతరెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, వెంకటాద్రి, సోమయ్య, వేణు తదితరులు పాల్గొన్నారు.

కోలారు వార్తలు...

మద్యం దుకాణానికి అనుమతి ఇవ్వొద్దు

కోలారు: కేజీఎఫ్ తాలూకా ఏ మొతకపల్లి గ్రామంలో మద్యం దుకాణం ఏర్పాటుకు అనుతి ఇస్తే ప్రతిఘటన నిర్వహిస్తామని అంబేడ్కర్ సేవా సంఘం సంస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మంజునాథ్ హెచ్చరించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామంలో పేద దళితులు, కూలీలుపెద్ద సంఖ్యలో నివాసం ఉంటున్నారన్నారు. ఈక్రమంలో అక్కడ మద్యం షాపు కోసం కొందరు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. మద్యం దుకాణం ఏర్పాటుకు అనుమతి ఇస్తే కార్మికులు మద్యానికి బానిసలై కుటుంబాలను వీధి పాలు చేసుకుంటారన్నారు. కార్మికులు, కూలీల హితవును దృష్టిలో ఉంచుకొని మద్యం దుకాణానికి అనుమతి ఇవ్వరాదన్నారు.

అభివృద్ధి చేశాననే తృప్తి ఉంది



సముదాయ భవన నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేఆర్ రమేష్‌కుమార్

శ్రీనివాసపురం: శ్రీనివాసపురం నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకునేందుకు ప్రామాణిక ప్రయత్నం చేస్తానని ఎమ్మెల్యే కేఆర్ రమేష్‌కుమార్ తెలిపారు. వెనుకబడిన వర్గాల శాఖ ఆధ్వర్యంలో తాలూకాలోని అజ్జిహళ్లి గ్రామంలో రూ.21 లక్షలతో సముదాయ భవన నిర్మాణ పనులకు శనివారం ఆయన శ్రీకారం చుట్టారు. అనంతరం మాట్లాడుతూ అత్యధిక సంఖ్యలో పేదలకు గృహ నిర్మాణం చేపట్టిన ఘనత నియోజకవర్గానికి దక్కుతుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి శ్రమించాననే తృప్తి ఉందన్నారు. కోచిముల్ మాజీ అధ్యక్షుడు బ్యాటప్ప, జిల్లా సహకార యూనియన్ డైరెక్టర్ అజ్జిహళ్లి నాగరాజ్, క్యానుభోగనహళ్లి మునివెంకటరెడ్డి పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక

మాలూరు : తాలూకాలోని వప్పచ్చహళ్లి గ్రామంలో 50 మందికి పైగా యువకులు శనివారం బీజేపీలో చేరారు. వీరికి బీజేపీ లబ్ధిదారుల సమితి సభ్యుడు హూడి విజయకుమార్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. జిల్లా పంచాయతీ మాజీ ఉపాధ్యక్షుడు పి.నారాయణస్వామి, తాలూకా మాజీ అధ్యక్షుడు బీఆర్ వెంకటేష్, రాష్ట్ర సమితి సభ్యుడు హనుమప్ప పాల్గొన్నారు.

వైభవంగా రావణోత్సవం

శ్రీనివాసపురం: తాలూకాలోని సుగటూరు గ్రామంలో శుక్రవారం రాత్రి రావణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. రావణుడికి పూజలు నిర్వహించే విశిష్ట సాంప్రదాయం నేటికి సుగటూరు గ్రామంలో ఉంది. గ్రామంలోని ఈశ్వర దేవాలయంలో ఉంచిన రావణాసుర శివన విగ్రహాలను భవ్యమైన పల్లకిలో ఉంచి ఊరేగించారు. ఈ సందర్భంగా గ్రామాన్ని విద్యుత్ దీపాలతో సింగారించారు. ఎమ్మెల్యే కేఆర్ రమేష్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే జీకే వెంకటశివారెడ్డి, జెడ్పీ మాజీ అధ్యక్షుడు తూపల్లి నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.



రావణ ఉత్సవమూర్తికి ఊరేగింపు

అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం వాయిదా

కేజీఎఫ్: బంగారుపేట తాలూకా అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి నగరసభ మైదానంలో శనివారం నిర్వహించాల్సిన ప్రారంభోత్సవాలను జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి మునిరత్న వాయిదా వేసుకున్నారు. దీంతో రెవెన్యూ శాఖ అధికారులు లక్షల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన ఏర్పాట్లు వృథా అయ్యాయి. కార్యక్రమానికి హాజరైన ప్రజలు శాపనార్థాలు పెడుతూ వెనుదిరిగారు. కాగా బంగారుపేట ఎమ్మెల్యే ఘటనపై స్పందిస్తూ అధికారులు తన దృష్టికి తీసుకు రాకుండానే అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాన్ని ఏర్పాటు చేశారనిఅసంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమాన్ని రద్దు చేసిన విషయాన్ని కూడా తన దృష్టికి తీసుకు రాలేదన్నారు.

తాలూకాలో వర్షం



వర్షం కురుస్తున్న దృశ్యం

సిరుగుప్ప: తాలూకాలో తెక్కలకోట, సిరిగేరి, కరూరు, హచ్చొళ్లి, రావిహాళ్, రారావి తదతర ప్రాంతాల్లో శనివారం వర్షం కురిసింది. రహదారులు జలమయం అయ్యాయి. వర్షం రాకతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ఎండలతో ఉక్కిరిబిక్కిరైన ప్రజలు చల్లదనాన్ని ఆస్వాదించారు.

సమస్యలపై స్పందించేవారికే పట్టం కట్టండి

కేజీఎఫ్: ఎన్నికల సమయంలో కేవలం ఓట్లకోసం వచ్చేవారికి కాకుండా ప్రజల కష్ట సుఖాలకు స్పందించే వారినే ఎన్నుకోవాలని ఎమ్మెల్యే ఎస్ ఎన్ నారాయణస్వామి సూచించారు. గుట్టహళ్లి గ్రామంలో పలు అభివృద్ధిను నిర్వహించిన అనంతరం మాట్లాడారు. జేడీఎస్ అభ్యర్థి మల్లేష్‌బాబు గత ఎన్నికల్లో 49 వేల ఓట్లు పొంది ఎన్నికల అనంతరం ప్రజలను మరచి పోయారన్నారు. ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తుండడంతో మళ్లీ ప్రజల వద్దకు వస్తున్నారన్నారు. తాను ఎమ్మెల్యే అయిన తరువాత పార్టీల కతీతంగా నియోజకవర్గంలోని 378 గ్రామాలలోను అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎస్.ఎన్. నారాయణస్వామి

భవనం ప్రారంభోత్సవంపై సమాచారం ఇవ్వరా?

కోలారు: తమకు సమాచారం ఇవ్వకుండానే కోలారు నగరంలో మహర్షి వాల్మీకి భవనం ప్రారంభోత్సవానికి అధికారులు ఏర్పాట్లు చేశారని ఆ సముదాయ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈమేరకు కలెక్టర్‌ను కలిసి అధికారుల తీరుపై ఫిర్యాదు చేశారు. ప్రహరీ పూర్తికాలేదని, అప్పుడే భవనం ఎలా ప్రారంభిస్తారని ప్రశ్నించారు. భవన ప్రారంభోత్సవానికి సముదాయ స్వామీజీలు, రాష్ట్ర ప్రముఖులను ఆహ్వానించాలని కోరారు.

క్లుప్తంగా

ఎక్స్‌ప్రెస్ వేపై వర్షపునీరు



అనిత ట్వీట్ చేసిన ఫొటో

దొడ్డబళ్లాపురం: బెంగళూరు–మైసూరు ఎక్స్‌ప్రెస్ వే రహదారి నిత్యం ఏదో రకంగా వార్తల్లో నిలుస్తోంది. శనివారం ఉదయం కురిసిన మోస్తరు వర్షానికి రహదారి మీద వర్షం నీరు నిలిచి చెరువులను తలపిస్తోంది. రామనగర ప్రాంతంలోని రహదారి మరింత అధ్వాన్నంగా మారిందని రామనగర ఎమ్మెల్యే అనితాకుమారస్వామి కొన్ని ఫొటోలను ట్వీట్ చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై మండిపడ్డారు. ఎన్నికలు వస్తున్నాయని, పనులు పూర్తవకుండానే ప్రధాని మోదీ రహదారిని ప్రారంభించారని విమర్శించారు. రూ.270 టోల్ కట్టి రహదారిపై ప్రయాణించే వాహనదారులకు ప్రాణాలకు ఎవరు గ్యారంటీ అని ప్రశ్నించారు. తక్షణం సర్వీస్ రోడ్లను పూర్తి చేయాలని కోరారు.

పులి కళేబరం లభ్యం

మైసూరు: జిల్లాలోని హుణసూరు తాలూకా నాగరహొళె పులి సంరక్షిత అటవీ ప్రాంతం బీఆర్ కట్టె వద్ద ఒక పులి కళేబరాన్ని గుర్తించారు. కళేబరంపై అక్కడక్కడ గాయాలు కనిపించాయి. కాగా ఈ పులి వయసు సుమారు నాలుగు నుంచి ఐదేళ్లు ఉంటుందని అంచనా వేశారు. మరో పులితో పోట్లాడినట్లు కనిపిస్తోంది. అలాగే గాయపడిన ఈ పులి ఆకలి వేసి ముళ్ల పందిని వేటాడబోయి ముళ్లు నోటికి, కాలికి గుచ్చుకున్నట్లు కనిపిస్తున్నట్లు పోస్టుమార్టంలో తేలింది. నారగహొళె పులి యోజన డైరెక్టర్ హర్షకుమార్ తదితరులు అక్కడికి చేరుకుని కళేబరానికి అంత్యక్రియలు నిర్వహించారు.

బైక్‌ను ఢీకొన్న లారీ.. ఇద్దరి దుర్మరణం

యశవంతపుర: బైక్‌ను లారీ ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు మృతి చెందిన ఘటన దక్షిణ కన్నడ జిల్లా మంగళూరు సమీపంలోని నంతూరు సిగ్నల్ వద్ద శనివారం ఉదయం జరిగింది. బైక్ నడుపుతున్న జేసుదాసు (67), వెనుక కుర్చోన్న యువతి మృతి చెందారు. యువతి వివరాలు తెలియాల్సి ఉంది. లారీ డ్రైవర్‌ను స్థానికులు పట్టుకుని చితకబాది పోలీసులకు అప్పగించారు.

చెట్టును ఢీకొన్న కారు, ఒకరు మృతి

మైసూరు: రోడ్డుపై అడ్డంగా వచ్చిన పందిని తప్పించబోయి చెట్టును కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులోని వ్యక్తి మరణించాడు. మరో ముగ్గురు గాయపడ్డారు. ఈ ఘటన చామరాజనగర జిల్లా హనూరు తాలూకా ఎళ్లేమాళ సమీపంలో ఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద జరిగింది. చరణ్ అనే యువకుడు మరణించగా, కిశోర్, నంద, రఘు గాయపడ్డారు. ఈ నలుగురు మైసూరు నుంచి మలే మహదేశ్వర బెట్టకు కారులో వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది.

మహిళపై అత్యాచారయత్నం

యశవంతపుర: ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహిళపై అత్యాచారానికి యత్నించిన ఘటన శుక్రవారం అర్ధరాత్రి కలబురిగి జిమ్స్ ఆస్పత్రిలో జరిగింది. కలబురిగికి చెందిన మొహబూబ్ పాషా శుక్రవారం రాత్రి జిమ్స్ ఆస్పత్రికి వచ్చాడు. రాత్రి సమయంలో మహిళల వార్డులోకి దూరాడు. అక్కడ చికిత్స పొందుతున్న మహిళపై అత్యాచారానికి యత్నించడంతో ఆమె గట్టిగా కేకలు వేయడంతో ఆస్పత్రిలో ఉన్న వారు నిందితుడిని పట్టుకుని చితకబాది పోలీసులకు అప్పగించారు. బ్రహ్మపుర పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి విచారణ చేస్తున్నారు.

రేస్‌కోర్స్ రోడ్డుకు అంబరీశ్ పేరు

యశవంతపుర: బెంగళూరు నగరంలోని రేస్‌కోర్స్ రోడ్డుకు దివంగత నటుడు అంబరీశ్ పేరును పెట్టడానికి సీఎం బసవరాజ బొమ్మై గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రేస్‌కోర్స్ రోడ్డుకు అంబరీశ్ పేరు పెట్టాలని గతంలో కర్ణాటక చలన చిత్ర వాణిజ్య మండలి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. బోర్డు ఏర్పాటు చేసి వారంలోపు సీఎంతో ప్రారంభించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వాణిజ్య మండలి అధ్యక్షుడు బీఎం హరీశ్ తెలిపారు.

దేవెగౌడతో బసవజయ మృత్యుంజయ స్వామి భేటీ

- రాజకీయాలు చర్చించలేదు : హెచ్‌డీకే

శివాజీనగర: పంచమసాలి సామాజిక వర్గానికి రిజర్వేషన్ కల్పించే విషయంపై పోరాటం చేస్తున్న బసవజయ మృత్యుంజయ స్వామి శనివారం మాజీ ప్రధాని హెచ్.డీ.దేవెగౌడను కలిశారు. పద్మనాభనగరలోని ఆయన నివాసానికి వచ్చిన స్వామీజీ దేవెగౌడ ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పంచమసాలి సామాజికవర్గం రిజర్వేషన్లపై చర్చించినట్లు సమాచారం. ఆ సమయంలో మాజీ సీఎం కుమారస్వామి కూడా ఉన్నారు. భేటీ తరువాత కుమారస్వామి విలేకరులతో మాట్లాడుతూ...దేవెగౌడ ఆరోగ్యం గురించి తెలుసుకునేందుకు స్వామీజీ వచ్చారని, వారి మధ్య ఎలాంటి రాజకీయ చర్చలు జరగలేదన్నారు. ఇక సీఎల్‌పీ నేత సిద్ధరామయ్య ఎక్కడ నుంచి పోటీ చేసినా తమకు అభ్యంతరం లేదని, జేడీఎస్‌కు మద్దతుగా ఓటర్లు ఉన్నారని, తమ అభ్యర్థి గెలుపే ముఖ్యమన్నారు.

ఆస్పత్రిలో శిశువు అపహరణ కలకలం

- స్కానింగ్ చేయించాలని ఎత్తుకెళ్లిన యువతి
- గంటల వ్యవధిలోనే నిందితురాలిని పట్టుకున్న పోలీసులు
- మైసూరు చెలువాంబ ఆస్పత్రిలో ఘటన





మైసూరు: ఇక్కడి చెలువాంబ ఆస్పత్రిలో శిశువును ఒక మహిళ శనివారం ఉదయం అపహరించింది. పోలీసులు ఐదు గంటల్లో శిశువును స్వాధీనం చేసుకుని తల్లికి అప్పగించారు. కాగా, నిందితురాలికి ఏడేళ్ల నుంచి పిల్లలు లేని కారణంతో చిన్నారిని పెంచుకుందామని దొంగతనం చేసినట్లు విచారణలో ఆ మహిళ తెలిపింది. వివరాలు.. చెలువాంబ ఆస్పత్రి వార్డులో 11 రోజుల కిందట సుమతి అనే గర్భిణి బిడ్డకు జన్మనిచ్చింది. నిందితురాలు ఆస్పత్రి సిబ్బందిలా వచ్చి ఆ శిశువు తండ్రి ప్రేమ్‌తో బిడ్డకు స్కానింగ్ చేయించాలని తెలిపింది. స్కానింగ్ గదిలోకి మగవారికి అనుమతి లేదని నమ్మబలికి ఆ శిశువును తీసుకుని నిందితురాలు పరారైంది. శిశువు తండ్రి చుట్టుపక్కల వెతికినా ఫలితం లేకపోవడంతో సమీపంలోని దేవరాజ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు ఆస్పత్రి సీసీ కెమెరాల చిత్రాలను, ప్రత్యక్ష సాక్షుల సమాచారం ఆధారంగా అపరిచిత మహిళ వెళ్లిన దారిలో పరిశీలించారు. ఆ తర్వాత ఆమె ఉంటున్న కుంబార కొప్పలు అనే ఏరియాను అడుగడునా అన్వేషించారు. చివరికి మహిళ ఇంటిని గుర్తించి అరెస్టుచేశారు. ఆ తర్వాత ఆ చిన్నారిని తన తల్లి వద్దకు పోలీసులు చేర్చారు. పోలీసులు స్పందించి వెంటనే శిశువును రక్షించినందుకు స్థానికులు, ప్రజలు అభినందించారు.

తూకంలో చిప్స్ అమర్చి వంచన

- ఇద్దరు కేటుగాళ్ల సహా 17 మంది అరెస్ట్

బనశంకరి: యూట్యూబ్ చూసి వెయింగ్ స్కేళ్లలో చిప్ అమర్చి రిమోట్, అదనపు బటన్ ద్వారా బరువు మార్చే వ్యవస్థను ఏర్పాటు చేసిన ఇద్దరు కేటుగాళ్లతో పాటు 15 మంది దుకాణదారులను పోలీసులు అరెస్ట్ చేశారు. మారుతినగర విఘ్నేశ్వర ఓల్డ్‌పేపర్ మార్ట్‌లో రిమోట్ ద్వారా తూకంలో మోసం చేసినట్లు గణేశ్ అనే వ్యక్తి కామాక్షీపాళ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఇదే తరహాలో పలు దుకాణాల్లో మోసాలు చేస్తున్నట్లు తేలింది. పశ్చిమ విభాగ డీసీపీ లక్ష్మణ్ నింబరగి ప్రత్యేక పోలీస్ బృందం నిఘా ఉంచి 17 మందిని అరెస్ట్ చేశారు.

యూట్యూబ్ చూసి మోసాలు :

పట్టుబడిన వారిలో సోమశేఖర్, నవీన్‌కుమార్ గతంలో తూనికలు కొలతలు శాఖతో లైసెన్సు తీసుకుని స్కేల్ సర్వీస్ పనిచేస్తుండగా యూట్యూబ్ చూసి తూకం యంత్రంలో వైర్లు మార్చడం నేర్చుకున్నారు. రెండు మూడేళ్లుగా దుకాణాల్లో స్కేళ్లలో రిమోట్, అదనపు బటన్లు పెట్టి మోసగిస్తున్నారు. వీరిద్దరూ ఇచ్చిన సమాచారం ఆధారంగా వివిధ దుకాణాల్లో పోలీసులు దాడి చేసి తూకాల్లో మోసగిస్తున్న వారిని అరెస్ట్ చేసి స్కేల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. నవీన్‌కుమార్‌పై కేపీ.అగ్రహార పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైనట్లు తెలిసింది. ఫిర్యాదు చేసిన అసిస్టెంట్ కంట్రోలర్‌ను బెదిరించడంతో విధానసౌధ పీఎస్‌లో కేసు నమోదు చేశారు.

వైట్‌టాపింగ్ పేరుతో కోట్లు కొల్లగొట్టారు

బనశంకరి: కేవలం రూ.6.48 కోట్ల వ్యయంతో అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాలతో యడియూరువార్డులో వైట్‌టాపింగ్ రోడ్లను నిర్మించామని బీజేపీనేత ఎన్ఆర్.రమేశ్ తెలిపారు. బీబీఎంపీ పరిధిలో అనేక అభివృద్ధి పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం వైట్‌టాపింగ్ రోడ్ల పేరుతో కోట్లాది రూపాయలు లూటీ చేశారని శనివారం ఆయన ఆధారాల సహా బహిర్గతం చేశారు. 2015–16లో వైట్‌టాపింగ్ పథకం పేరుతో ప్రతికిలోమీటరు రూ.15 నుంచి రూ.16 కోట్లు రూపాయలు ఖర్చుచేసి నిర్మించారని, అయితే యడియూరు వార్డులో అత్యంత నాణ్యతప్రమాణాలతో రూ.6.48 కోట్లు వ్యయంతో నిర్మించామని తెలిపారు. టెండర్‌ షూర్‌రోడ్డు పేరుతో కాంగ్రెస్ అవధిలో వందలాది కోట్లు కొల్లగొట్టారని ఆయన ఆరోపించారు.



యడియూరు వార్డులో నిర్మించిన వైట్‌టాపింగ్ రోడ్డు

బాల్కని నుంచి తోసేశా !

బనశంకరి: కోరమంగల అపార్టుమెంట్ నాలుగో అంతస్తు నుంచి నుంచి ప్రియురాలు అర్చనా దీమన్ (28)ను తానే కిందకు తోసేసినట్లు ప్రియుడు పోలీసుల ముందు నోరువిప్పాడు. కోరమంగల పోలీసులు నిందితుడు ఆదేశ్‌ను అరెస్ట్ చేసి తమదైన శైలిలో విచారణ చేపట్టగా ప్రియురాలిని అపార్టుమెంటు నాలుగో అంతస్తు బాల్కని నుంచి కిందికి తోసి హత్య చేసినట్లు అంగీకరించాడు. వివాహం చేసుకోవడానికి ఒప్పుకోకపోతే లైంగిక దాడి కేసు పెట్టి చట్టపరంగా చర్యలు తీసుకుంటానని అర్చనాదీమన్ బెదిరించింది. దీంతో ఇరువురి మధ్య గొడవ జరిగి అంతిమంగా అర్చనా దీమన్‌ను బాల్కనిపై నుంచి కిందికి తోసి హత్య చేసినట్లు ఆదేశ్ తెలిపాడు.

చలానాలపై రాయితీకి ముగింపు

బనశంకరి: ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన కేసుల్లో వాహనదారులు తమ పెండింగ్ చలానాలను 50 శాతం రాయితీతో చెల్లించే గడువు శనివారం రాత్రితో ముగిసింది. నగరంలో గత 14 రోజులుగా మొత్తం రూ.10.37 కోట్లు వసూలు కాగా చివరిరోజు భారీగా చెల్లించినట్లు సమాచారం. మొదటిసారి రాయితీ సమయంలో వాహనదారులు ఉత్సాహంగా జరిమానా చెల్లించారు, కానీ రెండోసారి అంత జోరు కనిపించలేదు. కాగా ప్రభుత్వం మరోసారి పొడిగిస్తుందా, లేదా అనేది తెలియాల్సి ఉంది.

రాష్ట్ర సరిహద్దుల్లో పటిష్ట భద్రతా చర్యలు

పుట్టపర్తి అర్బన్: రాష్ట్ర, జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో నిరంతరం పటిష్టమైన భద్రత ఏర్పాట్లకు చర్యలు తీసుకుంటామని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ కర్ణాటక రాష్ట్ర అధికారులకు వివరించారు. కర్ణాటక రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా శనివారం జిల్లాలోని చిలమత్తూరు చెక్‌పోస్ట్ సమీపంలోని రక్షా అకాడమీలో ఇరు రాష్ట్రాలకు సరిహద్దు ప్రాంతాల్లోని జిల్లా అధికారులు, రవాణ, ఎక్సైజ్ శాఖ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలుపై తుమకూరు, చిక్‌బల్లాపూర్ ఎన్నికల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో చిక్‌బల్లాపూర్ కలెక్టర్ నాగరాజు, తుమకూరు కలెక్టర్ పాటిల్, ఎస్పీలు, ఉన్నత స్థాయి అధికారులు పాల్గొన్నారు.

కన్నడ భాషకు చట్టబద్ధత కల్పించాలి



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అతిథులు

పావగడ: కన్నడ భాషకు చట్ట బద్ధత కల్పించాలని, కర్ణాటక ప్రాంతాలలో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా కన్నడ భాషలోనే మాట్లాడాలనే చట్టాన్ని రూపొందించాలని ప్రఖ్యాత నవలాకారుడు నృపతుంగ అవార్డు గ్రహీత డా వీరభద్రప్ప అభిప్రాయపడ్డారు. స్థానిక ఎస్ఎస్‌కే రంగ మందిరంలో శనివారం నిర్వహించిన 7వ కన్నడ సాహిత్య సమ్మేళన వేడుకల్లో ఆయన మాట్లాడుతూ..ఆంధ్ర సరిహద్దులో ఉన్న పావగడలో తెలుగు, కన్నడ భాషల సంస్కృతి ఎక్కువగా కన్పిస్తుందని, అయితే ప్రపంచంలోనే అతి సుందరమైన భాష కన్నడ భాష అని కొనియాడారు. కర్ణాటక రాష్ట్రంలో నివసించే ప్రతి ఒక్కరు కన్నడ భాష లోనే మాట్లాడాలన్నారు. స్థానిక కసాప, కన్నడపర సంఘాలు పావగడలో కన్నడ భాషాభివృద్ధికి పాటు పడాలన్నారు.

చదివేది కన్నడ, మాట్లాడేది తెలుగు

ఎమ్మెల్యే వెంకటరమణప్ప మాట్లాడుతూ... పావగడ చుట్టూ ఆంధ్రప్రదేశ్ ఉండడంతో తెలుగు భాష ప్రభావం ఎక్కువగా ఉందన్నారు. ఇక్కడ చదివేది కన్నడ, రాసేది కన్నడ అయితే మాట్లాడేది మాత్రం తెలుగు అని చమత్కరించారు. కార్యక్రమంలో స్వామి జపానంద, హెచ్ రామచంద్రప్ప, చెలువరాజన్, జిల్లా కసాప అధ్యక్షుడు సిద్ధలింగప్ప, పావగడ కసాప అధ్యక్షుడు కట్టా నరసింహమూర్తి, కన్నడ భాష అభివృద్ధి గురించి మాట్లాడారు. పలువురు రచించిన కన్నడ సాహిత్య పుస్తకాలను విడుదల చేశారు. తొలుత గురు భవన్ నుంచి సమ్మేళనం వేదిక వరకు భారీ ఊరేగింపు నిర్వహించారు. సాయంత్రం జరిగిన కవి గోష్టి అందర్ని ఆకట్టుకుంది.

వంతెన పనులు పూర్తి చేయండి

క్రిష్ణగిరి: సూళగిరి నుంచి భోగీపురం వెళ్లే మార్గంలో చిన్నారు డ్యాంకు అడ్డంగా నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను పూర్తి చేయాలని భోగీపురం చుట్టుపక్కల గ్రామస్తులు కోరుతున్నారు. సూళగిరి సమీపంలోని భోగీపురం గ్రామానికి చిన్నారు డ్యాంను దాటే వెళ్లాల్సి ఉంది. ఈ గ్రామం నుంచి సుమారు 50 మందికిపైగా విద్యార్థులు పడవ ప్రయాణాల ద్వారా సూళగిరిలోని ప్రభుత్వ పాఠశాలలకు వచ్చి వెళ్తుంటారు. గత ఏడాది సూళగిరి – భోగీపురం మధ్య చిన్నారు డ్యాంకు అడ్డంగా వంతెన నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రారంభ దశలో పనులను వేగవంతంగా చేసినా ప్రస్తుతం ఆపివేశారు. దీంతో భోగీపురం గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షాలకు ముందే వంతెన నిర్మాణ పనులు పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.



ఆగిపోయిన వంతెన పనులు

కేంద్రమంత్రి ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌కు తప్పిన ముప్పు

శివాజీనగర: ఇటీవల కల్బుర్గిలో సంకల్ప యాత్రలో పాల్గొనేందుకు బెంగళూరు నుంచి హెలికాప్టర్‌లో వచ్చిన బీఎస్ యడ్యూరప్పకు ప్లాస్టిక్ సంచులు గాల్లో అడ్డుగా వచ్చాయి. అదే తరహాలో శనివారం కూడా కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ల్యాండింగ్ సమయంలో త్రుటిలో ప్రమాదం తప్పింది. శనివారం వివిధ పథకాల లబ్ధిదారుల సమావేశానికి కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి హెలికాప్టర్‌లో బయలుదేరారు. విజయపుర నగర సైనిక పాఠశాల ఆవరణంలో ల్యాండింగ్ సమయంలో హెలికాప్టర్ ఫ్యాన్ల గాలికి బారికేడ్లు చెల్లాచెదరుగా పడ్డాయి. వెంటనే అప్రమత్తమైన పోలీసులు వాటిని సరిచేశారు. ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

రైతులకు తీపి కబురు

- పంపుసెట్‌లకు ఉచిత విద్యుత్

శివాజీనగర: రైతులకు సీఎం బొమ్మై తీపి కబురు అందించారు. 10 హెచ్‌పీ వరకు పంప్‌సెట్లకు ఉచిత విద్యుత్ ఇస్తామని, దీనిపై అధికారులకు మౌఖిక ఆదేశాలిచ్చానని ముఖ్యమంత్రి బసవరాజ బొమ్మై తెలిపారు. శనివారం మడికేరిలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడిన ముఖ్యమంత్రి 10 హెచ్‌పీ వరకు పంప్‌సెట్లకు ఉచిత విద్యుత్ ఇస్తామని, పాత బకాయిలు పరిగణలోకి తీసుకోకుండా విద్యుత్ సరఫరా ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు.

హోసూరు వార్తలు..

కళాశాల విద్యార్థిని కిడ్నాప్

హోసూరు: తన కూతురిని ఓ యువకుడు కిడ్నాప్ చేశాడని విద్యార్థిని తండ్రి హోసూరు మహిళా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కార్పొరేషన్ ప్రాంతానికి చెందిన 17 ఏళ్ల బాలిక హోసూరులోని కళాశాలలో డిగ్రీ చదువుతోంది. రెండు రోజుల క్రితం కళాశాల కెళ్లి తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు చుట్టుపక్కల, బంధువుల ఇళ్లలో గాలించారు. స్థానికుల సమాచారం మేరకు వాణియంబాడి ప్రాంతానికి చెందిన ఆకాష్ (20) కిడ్నాప్ చేసినట్లు తెలిసింది. ఈ ఘటనపై మహిళా పోలీసులకు చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని ఆకాష్ కోసం గాలిస్తున్నారు.

బ్యాంకులకు అవార్డులు



జ్ఞాపికలను అందజేసి ఉద్యోగులను అభినందిస్తున్న కలెక్టర్ దీపక్‌జేకబ్

హోసూరు: క్రిష్ణగిరి జిల్లాలో గత 2021–2022లో ఉత్తమ సేవలందజేసిన బ్యాంకులకు కలెక్టర్ దీపక్ జేకబ్ జ్ఞాపికలను అందజేసి ఉద్యోగులను అభినందించారు. గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా క్రిష్ణగిరి కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రిష్ణగిరి ఇండియన్ బ్యాంకుకు మొదటి బహుమతితో పాటు సర్టిఫికెట్, జ్ఞాపికను అందజేశారు. తమిళనాడు గ్రామ బ్యాంకుకు నగదు బహుమతి, జ్ఞాపికను, కావేరిపట్టణం ఇండియన్ బ్యాంకుకు నగదు బహుమతి, కుందారపల్లి తమిళనాడు గ్రామ బ్యాంకుకు నగదు బహుమతిని అందజేసి ఉద్యోగులను ప్రోత్సహించారు. కార్యక్రమంలో అధికారులు జాకీర్‌హుస్సేన్, పద్మావతి శ్రీకాంత్, మహేంద్రన్, ప్రసన్నబాల మురుగన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై పారుతున్న మురుగు



హోసూరు: హోసూరు కార్పొరేషన్ పరిధిలోని సీతారామ్‌దిన్న ప్రాంతంలో మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. అశ్విని కళ్యాణ మండపానికెళ్లే మార్గంలో వెయ్యి కుటుంబాలకు పైగా నివాసముంటున్నారు. ఈ ప్రాంతంలో డ్రైనేజీ నీరు రోడ్డుపై ప్రవహించడంతో బురద దుర్వాసన ఏర్పడి ప్రజలు రోడ్డుపై వెళ్లలేని స్థితిలో ఉన్నామని తెలిపారు. డ్రైనేజీని బాగు చేయాలని, గుంతలమయంగా మారిన రోడ్డుకు మరమ్మతులు చేయాలని గత ఆరు నెలలుగా కార్పొరేషన్ యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని తెలిపారు. మురుగునీటి వల్ల పరిశుభ్రత లోపించి రోగాలు వ్యాపించే ప్రమాదం ఉందని వాపోయారు.

మైదానంలో ఫ్లెక్సీల రగడ

- గోవిందరాజనగరలో కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలపై కేసులు



గోవిందరాజనగర పోలీస్ స్టేషన్ వద్ద బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు

బనశంకరి: ఫ్లెక్సీలు అమర్చే విషయంలో విజయనగర ఎంసీలే ఔట్‌లోని బీజీఎస్ క్రీడా మైదానంలో కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తల మధ్య శుక్రవారం సాయంత్రం జరిగిన గొడవకు సంబంధించి గోవిందరాజనగర పోలీస్‌స్టేషన్‌లో మూడు కేసులు నమోదయ్యాయి. పరస్పర దాడుల్లో ఇద్దరు పోలీసులతో పాటు 8 మంది గాయపడ్డారు. ఘటనకు సంబంధించి పరారీలో ఉన్న వారి కోసం పోలీసులు గాలిస్తున్నారు. గోవిందరాజనగర నియోజకవర్గంలోని బీజీఎస్ మైదానంలో శుక్రవారం సాయంత్రం కాంగ్రెస్ కార్యకర్తలు ఏర్పాట్లలో భాగంగా ఫ్లెక్సీలు కడుతున్నారు. ఇదే సమయంలో బీజేపీ కార్యకర్తలు ఒక్కసారిగా మైదానంలోకి చొరబడి గొడవకు దిగారు. రెండు పార్టీల కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. రాళ్లు, కర్రలతో దాడులకు దిగారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని లాఠీచార్జ్ చేసి అందరిని చెదరగొట్టారు. ఈ దాడిలో ఇద్దరు పోలీసులకు గాయాలయ్యాయి. పది మంది బీజేపీ కార్యకర్తలు మైదానంలో ఉన్న తనపై దాడి చేశారని, మాంగళ్యం లాక్కుని అసభ్యంగా దూషించారని కాంగ్రెస్ మహిళా కార్యకర్త ప్రేమలత పోలీసులకు ఫిర్యాదు చేశారు.

బీజేపీ కూడా ఫిర్యాదు : విజయనగర బీజేపీ నేతలు పోలీస్ కమిషనర్‌ను కలిసి తమపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేశారని ఫిర్యాదు చేశారు. గొడవ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఆదివారం నిర్వహించే కార్యక్రమాన్ని రద్దు చేశామని పోలీస్ కమిషనర్ ప్రతాప్ రెడ్డి తెలిపారు.

మహిళల కోసం ప్రత్యేక పథకాలు



తుమకూరు: మహిళా సాధికారత, విద్య కోసం పలు కీలక పథకాలు, కార్యక్రమాలను చేపట్టిన ఘటన డబుల్ ఇంజిన్ ప్రభుత్వానిదని కేంద్రమంత్రి శోభా కరంద్లాజే తెలిపారు. తుమకూరు తాలూకా బళ్లగెరె వద్ద జరిగిన బీజేపీ మహిళ మోర్చా సమావేశాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో ఆడపిల్లల సంఖ్య తక్కువవుతుండడాన్ని గమనించి 2008లో యడియూరప్ప సీఎం అయిన వెంటనే భాగ్యలక్ష్మి పథకాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. మహిళా ఉద్యోగుల కోసం బీజేపీ ప్రభుత్వం 26 వారాల ప్రసవ సెలవులు ప్రకటించినట్లు వెల్లడించారు. ప్రతి ఇంటికి నీరు అందించేందుకు ప్రధాని నరేంద్రమోదీ రూ. 150 కోట్లను కేటాయించారని గుర్తు చేశారు. తుమకూరు గ్రామీణ నియోజకవర్గం ఎమ్మెల్యే బి.సురేశ్‌గౌడ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు మిగిలిన నియోజకవర్గాలకు ఆదర్శంగా నిలిచాయన్నారు. బీజేపీ ప్రభుత్వాలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి మరోసారి ప్రజలు ఆశీర్వదించాలని అభ్యర్థించారు.

ప్రధానోపాధ్యాయుడిపై ఫిర్యాదు



ఉపాధ్యాయుడిపై ఫిర్యాదు చేస్తున్న గ్రామస్తులు

తుమకూరు: పాఠశాలకు ఆలస్యంగా వస్తుండడం, ముందుగానే వెళ్లిపోవడం గమనించిన గ్రామస్తులు.. పలుమార్లు ప్రధానోపాధ్యాయుడిని హెచ్చరించినా అతని ప్రవర్తనలో మార్పు రాలేదు. ఈ క్రమంలో ప్రాంతీయ విద్యాధికారికి గ్రామస్తులంతా కలసి ఫిర్యాదు చేశారు. ఈ ఘటన శిరా తాలూకా బుక్కాపట్టణ హోబళి కుంబారహళ్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగింది. ప్రధానోపాధ్యయుడు ఉమేశ్ ప్రవర్తనకు విసిగిపోయిన గ్రామస్తులు తాలూకా విద్యా శాఖాధికారి దృష్టికి సంగతి తీసుకొచ్చారు. గ్రామస్తుల ఫిర్యాదును స్వీకరించిన అధికారి కృష్ణప్ప శనివారం హఠాత్తుగా పాఠశాలను సందర్శించి సుమారు నాలుగు గంటల పాటు స్కూల్లోనే ఉండి విషయాలన్నింటిని తెలుసుకున్నారు.

అటవీ ప్రాంతంలో రెండు ఏనుగులు హల్‌చల్



అటవీ ప్రాంతంలో సంచరిస్తున్న ఏనుగులు (ఫైల్)

హోసూరు: హోసూరు సమీపంలోని శ్యానమావు అటవీ ప్రాంతం నుంచి గ్రామాలవైపు వెళ్లిన రెండు ఏనుగులు రైతుల పంటలపై దాడి చేసి ధ్వంసం చేస్తున్నాయి. శ్యానమావు అటవీ ప్రాంతంలో ప్రస్తుతం ఐదు ఏనుగులు సంచరిస్తున్నాయి. వీటిలో రెండు ఏనుగులు విడిపోయి గ్రామాలవైపు కదిలాయి. రెండు రోజులుగా శ్యానమావు చుట్టుపక్కల ప్రాంతాల్లో రైతులు పండిస్తున్న టమోటో, బీన్స్, క్యాబేజ్, బంగాళ దుంప తదితర పంటలపై పడి నాశనం చేస్తున్నాయని రైతులు అటవీ అధికారులకు సమాచారం ఇచ్చారు. అటవీశాఖ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని టపాకాయలు పేల్చి ఏనుగులను అటవీ ప్రాంతాలకు మళ్లిస్తున్నారు. రైతులు పొలాల వద్దకు కాపలా వెళ్లరాదని, కాపరులు పశువుల మేతకు అటవీ ప్రాంతాలకు వెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేశారు.

ఆలయంలో సుమంగళి పూజ



ఆలయంలో పూజలు చేస్తున్న మహిళలు

హోసూరు: హోసూరు కార్పొరేషన్ భారతీదాసన్ నగర్‌లో శ్రీ కళ్యాణ కామాక్షి ఆలయంలో శుక్రవారం సాయంత్రం సుమంగళి పూజ అత్యంత వైభవంగా జరిగింది. దేశం సుభిక్షంగా ఉండాలని, పశుసంతతి పెంపొందాలని, పాడిపంటలు సంవృద్ధిగా పండాలని కోరుతూ సుమారు 350 మందికిపైగా సుమంగళి మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని దీపాలను అలంకరించి జ్యోతి వెలిగించి పూజలు నిర్వహించారు. శ్రీ కళ్యాణ కామాక్షి ఆలయంలో ప్రతి సంవత్సరం వర్షాభిషేకోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని సుమంగళి పూజ నిర్వహించడం ఆనవాయితీ. అందులో భాగంగా 27వ తేదీ వర్షాభిషేకోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. మొదటగా శుక్రవారం సుమంగళి పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వేదపండితుల మంత్రోచ్ఛరణతో దీపాలను వెలిగించి అమ్మవారిని ఆరాధించారు.

సంయుక్త వ్యవసాయంపై శిక్షణ



రైతులకు శిక్షణ ఇస్తున్న అధికారులు

హోసూరు: హోసూరు తాలూకా నాగొండపల్లి గ్రామంలో వ్యవసాయ విస్తరణ పథకం ద్వారా సంయుక్త వ్యవసాయంపై రైతులకు ఒక్క రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. హోసూరు వ్యవసాయ శాఖ ఉపడైరెక్టర్ భువనేశ్వరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యాంత్రిక పద్ధతిలో వ్యవసాయం, సంయుక్త వ్యవసాయం ద్వారా లాభాలు, వర్షపునీరు సేకరణ, ఉపయోగాలు, బిందుసేద్యంలో పాటించవలసిన మెలకువలు, పంటల బీమా పథకం ద్వారా పరిహారం అందజేయడం, కిసాన్ క్రెడిట్‌కార్డు ఉపయోగాలపై రైతులకు వివరించారు. కార్యక్రమంలో అత్తిముగం ఆదియమ్మాన్ వ్యవసాయ కళాశాల అధ్యాపకులు హరీష్, వ్యవసాయ శాఖాధికారులు రేణుక, చిన్నస్వామి, ఆత్మా పథక మేనేజర్ సుగుణ తదితరులు రైతులకు శిక్షణ ఇచ్చారు.

బాలల హక్కులపై జాగృతి



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

క్రిష్ణగిరి: తమిళనాడు సామాజిక సంక్షేమ శాఖ, పిల్లల సంరక్షణ శాఖ సంయుక్తంగా పిల్లల హక్కులు, సంరక్షణపై మహిళా సంఘాల ప్రతినిధులకు శిక్షణా కార్యక్రమాన్ని సూళగిరి బీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ చైర్పర్సన్ లావణ్యమధు అధ్యక్షత వహించారు. పలు శాఖల అధికారులు పాల్గొని మహిళా సంఘ ప్రతినిధులకు శిక్షణ అందజేశారు. సూళగిరి, చుట్టు ప్రక్కల గ్రామాలకు చెందిన మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన ఖాద్రీ ఆలయం

కదిరి టౌన్: ఖాద్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. కదిరి పరిసరాల నుంచే కాకుండ కర్ణాటక, కడప, చిత్తూరు జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఖాద్రీశుడిని దర్శించుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదానం చేశారు.

మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

ఖాద్రీ ఆలయంలో ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఎండలు ఎక్కువగ ఉండడంతో దూరప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు.

వేరుశనగలో 'విశిష్ట'మైనది

వేరుశనగ సాగులో బెట్ట, ఆకుమచ్చ తెగులును తట్టుకునే కొత్త రకం


విశిష్ట రకం వేరుశనగ

సాక్షి, అమరావతి: వేరుశనగ రైతులకు తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం తీపి కబురు అందించింది. బెట్ట పరిస్థితులు.. ఆకుమచ్చ తెగులును తట్టుకోవడమే కాకుండా.. 15 శాతం అదనంగా గింజ దిగుబడినిచ్చే కొత్త వంగడం టీసీజీఎస్–1694 (విశిష్ట) రకాన్ని రానున్న ఖరీఫ్ నుంచి అందుబాటులోకి తెస్తున్నట్లు ప్రకటించింది. గతేడాది విడుదల చేసిన టీసీజీఎస్–1694 (విశిష్ట) ప్రయోగాత్మక సాగు విజయవంతం కావడంతో ఖరీఫ్ నుంచి పూర్తి స్థాయిలో రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో వర్షాధారం కింద కదిరి–6 (కే–6), నారాయణి, ధరణి, నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో టీఏజీ–24, కే–6 రకాలు ప్రాచుర్యంలో ఉన్నాయి. కానీ.. ఈ రకాలు బెట్ట (నీటి ఎద్దడి)ని తట్టుకోలేకపోతున్నాయి. మరోవైపు వీటి దిగుబడులపై టిక్కా ఆకుమచ్చ తెగులు తీవ్ర ప్రభావం చూపుతోంది. తెగుళ్ల నివారణకు రెండు, మూడుసార్లు ఖరీదైన శిలీంధ్ర నాశిని మందులను పిచికారీ చేయాల్సి రావడం రైతులకు భారంగా పరిణమించింది.

గింజ శాతంలో కదిరి లేపాక్షిని మించి..

రాష్ట్రంలో ఖరీఫ్‌లో 16.85 లక్షల ఎకరాలు, రబీలో 2.35 లక్షల ఎకరాల్లో వేరుశనగ సాగవుతోంది. వర్షాధార భూముల్లో బెట్ట, తెగుళ్లను తట్టుకునే వంగడాలను అభివృద్ధి చేయడంలో భాగంగా.. అధిక దిగుబడి ఇచ్చేలా తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం టీసీజీఎస్–1694 (విశిష్ట) వంగడాన్ని రూపొందించింది. కదిరి–6, ఐసీజీ (ఎఫ్‌డీఆర్ఎస్)–79 రకాలను సంకరపరచడం ద్వారా దీనిని అభివృద్ధి చేశారు. 2022లో విడుదల చేసిన ఈ విత్తనాన్ని ప్రయోగాత్మకంగా సాగు చేసి సత్ఫలితాలను సాధించారు. ఇది 25 రోజుల వరకు బెట్టను తట్టుకోగలదు. జాతీయ స్థాయిలో విశేష ప్రాచుర్యం పొందిన కదిరి లేపాక్షి హెక్టార్‌కు 20నుంచి 25 క్వింటాళ్ల దిగుబడి వస్తుండగా.. గింజ దిగుబడి 60 శాతం దాటడం లేదు. కొత్తగా అభివృద్ధి చేసిన విశిష్ట రకం మాత్రం బెట్ట, ఆకుమచ్చ తెగులును తట్టుకోవడంతోపాటు గింజ దిగుబడి శాతం 72నుంచి 75 శాతం నమోదవడం రైతులకు లాభించే అంశం.

దీని విశిష్టతలివీ

- పంటకాలం 100–105 రోజులు (ఖరీఫ్), 105–110 రోజులు (రబీ).
- పొడవు 31–37 సెం.మీ. (ఖరీఫ్), 28–30 సెం.మీ. (రబీ).
- హెక్టారుకు సగటు దిగుబడి 22–25 క్వింటాళ్లు (ఖరీఫ్), 25–30 క్వింటాళ్లు (రబీ).
- 100 గింజల బరువు 42–45 గ్రాములు. గింజ శాతం 72–75.. నూనె శాతం 50.
- పైరు లేత ఆకుపచ్చ రంగులో సన్నగా పొడవుగా ఉంటుంది.
- ఊడలు ఒకేసారి దిగడం వల్ల కాయలు ఒకేసారి పక్వానికి వస్తాయి.
- గింజలు లేత గులాబీ రంగులో గుండ్రంగా సన్నగా ఉంటాయి.

బెట్ట, తెగుళ్లను తట్టుకుంది

మాది సముద్ర తీర ప్రాంతం. ఇప్పటి వరకు టీఏజీ–24 రకాన్ని ఎక్కువగా సాగు చేశా. కాయల దిగుబడి 16–20 క్వింటాళ్లకు మించి రాలేదు. దాదాపు ప్రతి సీజన్‌లో ఆకుమచ్చ తెగులు బారినపడటంతో సాగు ఖర్చులు భారంగా ఉండేవి. విశిష్ట రకాన్ని ప్రయోగాత్మకంగా సాగు చేశా. టీఏజీ–24తో పోలిస్తే పంట కాలం 7నుంచి 10 రోజులు ఆలస్యమైనా బెట్ట, తెగుళ్లను తట్టుకుంది. గింజ నాణ్యత చాలా బాగుంది. సగటు దిగుబడి 22 క్వింటాళ్లు వచ్చింది.

– మధుసూదనరావు, రామతీర్థం, నెల్లూరు జిల్లా

గింజ దిగుబడి 75 శాతం నమోదైంది



కే–6 రకం సాగు చేస్తే ఎకరాకు 8 క్వింటాళ్ల దిగుబడి వచ్చేది. చీడపీడల ఉధృతి ఎక్కువగా ఉండేది. కదిరి లేపాక్షి రకాన్ని కూడా సాగు చేశా. అది ఎకరాకు 13 క్వింటాళ్లు వచ్చింది. చీడపీడల ఉధృతి కాస్త తట్టుకున్నప్పటికీ గింజ శాతం తక్కువగా నమోదైంది. ఇప్పుడు విశిష్ట రకాన్ని సాగు చేశా. ఎకరాకు 13 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చింది. కానీ.. గింజ శాతం 75గా నమోదైంది. గింజ నాణ్యత కే–6 రకాన్ని పోలి ఉండడంతో మార్కెట్ ధరకు ఢోకా లేదు.

– అల్లాబక్షు, తోపుదుర్తి, అనంతపురం

వర్షాభావ ప్రాంతాలకు అనుకూలం



టీసీజీఎస్–1694 (విశిష్ట) వర్షాభావ ప్రాంతాల్లో సాగుకు ఎంతో అనువైనది. ఎకరాకు 50 కేజీల విత్తనం సరిపోతుంది. శాస్త్రవేత్తల సిఫార్సు మేరకు ఎరువులు, పురుగుల మందులు వినియోగిస్తే పెట్టుబడి ఎకరాకు రూ.25 వేలకు మించదు. పంటకాలంలో రెండుసార్లు ఎకరాకు అరకిలో సూక్ష్మ ధాతువులు వేస్తే మంచి ఫలితాలను రాబట్టవచ్చు. మదర్ సీడ్ ఉత్పత్తి చేస్తున్నాం. వచ్చే ఖరీఫ్ నుంచి పూర్తిస్థాయి విత్తనం అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఏపీ సీడ్స్ కృషి చేస్తోంది.

– డాక్టర్ ఎ.ప్రసన్న రాజేష్, ప్రధాన శాస్త్రవేత్త, వేరుశనగ పరిశోధనా కేంద్రం

భారీ వర్షాలు.. పిడుగులు

- బాపట్ల, తిరుపతి, కృష్ణా, గుంటూరు నెల్లూరు, వైఎస్సార్ జిల్లాల్లోనూ భారీ వర్షాలు
- ఉభయ, గోదావరి, కృష్ణా, గుంటూరు, కర్నూలు, చిత్తూరు జిల్లాల్లో పిడుగుల తీవ్రత
- అక్కడక్కడ వడగండ్ల వర్షాలు కూడా..

సాక్షి, అమరావతి/సాక్షి, విశాఖపట్నం/సాక్షి నెట్‌వర్క్ : ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో పిడుగులు, వడగళ్లు హడలెత్తిస్తున్నాయి. దక్షిణ అంతర్గత కర్ణాటక నుంచి జార్ఖండ్ వరకు.. రాయలసీమ, తెలంగాణ, ఒడిశాల మీదుగా ఉత్తర ఛత్తీస్‌గఢ్ వరకు కొనసాగుతున్న ద్రోణి, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో వర్షాలు కురుస్తున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం కలవచర్లలో శనివారం అత్యధికంగా 8 సెం.మీ. వర్షం కురిసింది. ఎచ్చెర్ల (శ్రీకాకుళం)లో 7.5, ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం అల్లూరులో 7 సెం.మీ., సీతంపేట (పార్వతీపురం మన్యం) 6.8, అనకాపల్లి జిల్లా గోలుగొండలో 6.5, కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం ఇంజరంలో 5.8, ఏలూరు జిల్లా పోలవరం మండలం లక్ష్మీనారాయణదేవీపేటలో 5.2 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. అలాగే, వైఎస్సార్ కడప, అన్నమయ్య, తిరుపతి, బాపట్ల, కాకినాడ, నెల్లూరు, తూర్పుగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, కర్నూలు, విజయనగరం జిల్లాల్లో విస్తృతంగా వర్షాలు కురిశాయి. మిగిలిన ప్రాంతాల్లోనూ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. పూర్వపు ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు, చిత్తూరు, కర్నూలు, అనంతపురం, నెల్లూరు జిల్లాల్లోని అనేకచోట్ల పిడుగులు పడ్డాయి. వర్షాల కారణంగా పలుచోట్ల ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లినట్లు సమాచారం. పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఉమ్మడి అనంతపురం జిల్లాల్లోని పలు మండలాల్లో వడగండ్ల వాన, ఈదురుగాలులు సంభవించాయి. ఈ స్థాయిలో వడగళ్ల వాన కురవడం ఇక్కడ ఇదే తొలిసారి అని చెబుతున్నారు. మరోవైపు.. ఈ వర్షంవల్ల ఉమ్మడి తూర్పుగోదావరిలోని మెట్ట, డెల్టా రైతులకు మేలు జరిగిందని భావిస్తున్నారు. గోదావరి డెల్టాలో రబీ సాగుకు శివారు, మెరక ప్రాంతాలకు నీటి సరఫరాకు అవాంతరాలు ఏర్పడుతున్న సమయంలో భారీ వర్షం కురవడం వారికి ఊరటనిచ్చింది. ముఖ్యంగా కోనసీమజిల్లా ముమ్మిడివరం, అమలాపురం, రాజోలు, పి.గన్నవరం నియోజకవర్గాలలో శివారు రైతులకు వర్షం మేలుచేసింది. కొబ్బరి, కోకో, ఆయిల్‌పామ్ వంటి ఉద్యాన పంటల రైతులు కూడా వర్షంవల్ల మేలు జరుగుతుందని చెబుతున్నారు. మెట్ట ప్రాంతంలో మామిడి, జీడి మామిడి రైతులకు ఈ వర్షం మేలు చేస్తుంది. మామిడి పిందె గట్టిపడి తమకు ప్రయోజనం కలుగుతుందని మెట్ట ప్రాంతం రైతులు చెబుతున్నారు. వాతావరణం మారే వరకు మొక్కజొన్న కోతలు కోయవద్దని వ్యవసాయ శాఖాధికారులు సూచిస్తున్నారు. ఇక ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి గ్రామంలో శనివారం వీచిన ఈదురు గాలులకు ఒక ఇంటిపై రావిచెట్టు పడి సంధ్య (37) అనే మహిళ అక్కడికక్కడే మృతిచెందింది.


విజయనగరం జిల్లా రామభద్రపురంలో చెరువును తలపిస్తున్న పశువైద్యశాల ప్రాంగణం


వైఎస్సార్ జిల్లా పెండ్లిమర్రి మండలం కొత్తగంగిరెడ్డిపల్లె గ్రామంలో కురిసిన వడగళ్ల వాన

మరో రెండు రోజులు వర్షాలు

రాష్ట్రంలో ఆది, సోమవారాల్లో కూడా తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖాధికారులు తెలిపారు. ఆదివారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశముందని పేర్కొన్నారు. అలాగే, శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో సోమవారం అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలుపడే అవకాశముందని తెలిపారు. రాష్ట్రంలో విస్తారంగా వర్షాలతోపాటుగా పిడుగులు పడే అవకాశమున్న నేపథ్యంలో ఉరుములతో కూడిన వర్షం కురిసేటపుడు పొలాల్లో పనిచేసే కూలీలు, పశు–గొర్రె కాపరులు చెట్లకింద ఉండకూడదని సూచించారు. ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని విశాఖలోని భారత వాతావరణ విభాగం అధికారులు కూడా శనివారం రాత్రి నివేదికలో సూచించారు.

ఆర్థిక నేరాలపై సీఐడీ దర్యాప్తు చేయొచ్చు

- కోట్ల రూపాయల మోసం కేసులో హైకోర్టు కీలక తీర్పు
- నిందితుల పిటిషన్ కొట్టివేత
- త్వరగా దర్యాప్తు పూర్తి చేయాలని సీఐడీకి ఆదేశం

సాక్షి, అమరావతి: మనీ లాండరింగ్, బ్యాంకు మోసాలు, ఫోర్జరీ, నిధుల దుర్వినియోగం, మోసం తదితర నేరాలపై దర్యాప్తు చేసే అధికారం సీఐడీకి ఉందని హైకోర్టు స్పష్టం చేసింది. రియల్ ఎస్టేట్ పేరుతో కోట్ల రూపాయలను వసూలు చేసి మోసం చేసిన వ్యవహారంలో సీఐడీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడాన్ని సమర్థించింది. ఈ దశలో సీఐడీ దర్యాప్తులో జోక్యం చేసుకోలేమని చెప్పింది. కేసు కొట్టేయాలంటూ నిందితులు వేసిన పిటిషన్‌ను కొట్టేసింది. అమాయక ప్రజలను మోసం చేసిన ఈ కేసులో దర్యాప్తును త్వరగా పూర్తి చేయాలని సీఐడీకి స్పష్టం చేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ కొనకంటి శ్రీనివాస రెడ్డి ఇటీవల కీలక తీర్పు వెలువరించారు.

ఇదీ నేపథ్యం..

గుంటూరుకు చెందిన పారేపల్లి రాఘవేంద్ర రావు ఇంటి నిర్మాణానికి కేతినేని సాంబశివ రావు అనే వ్యక్తికి 2019లో రూ.14 లక్షలు ఇచ్చారు. సాంబశివరావు ఆ డబ్బును ఆలపాటి కార్తీక్‌కు ఇచ్చారు. ఈ ఇద్దరితోపాటు అదనపు పీపీగా పనిచేస్తున్న ఓ న్యాయవాది, మరికొందరు కలిసి రియల్ ఎస్టేట్ పేరుతో ప్రజలను మోసం చేస్తున్నట్లు రాఘవేంద్రరావు తెలుసుకున్నారు. దీనిపై సీఐడీ అధికారులకు ఫిర్యాదు చేశారు. సీఐడీ పోలీసులు కేసు నమోదు చేసి, పలువురిని అరెస్ట్ చేశారు. తమపై కేసు కొట్టేయాలని కోరుతూ ఎం.చిన్న హరిబాబు, పోతినేని అశోక్, కాసు వెంకటరెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై జస్టిస్ శ్రీనివాసరెడ్డి విచారణ జరిపారు. నిందితుల తరఫు న్యాయవాది వీవీ లక్ష్మీనారాయణ వాదనలు వినిపిస్తూ.. ఈ వ్యవహారంలో కేసు నమోదు చేసే పరిధి సీఐడీకి లేదన్నారు. ఈ వాదనలను సీఐడీ తరఫు న్యాయవాది వై. శివకల్పనారెడ్డి తోసిపుచ్చారు. చట్ట ప్రకారమే సీఐడీ అధికారులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. నిందితులు అమాయక ప్రజలను కోట్ల రూపాయల మేర మోసం చేశారని, ఫిర్యాదు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని బెదిరించారని చెప్పారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి జస్టిస్ శ్రీనివాసరెడ్డి పిటిషనర్ల వాదనను తోసిపుచ్చారు.

తెలంగాణ

హైదరాబాద్‌లో కుండపోత వర్షం

సాక్షి, హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో శనివారం సాయంత్రం వర్షం దంచికొట్టింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం, వడగళ్లు పలు ప్రాంతాల్లో బీభత్సం సృష్టించాయి.నగర రోడ్లపై వరద పోటెత్తింది. ఆఫీసుల నుంచి ఇళ్లకు వెళ్తున్న ఉద్యోగులు తడిసి ముద్దయ్యారు. ఇళ్లకు చేరేందుకు నానా యాతన పడ్డారు. నగరంలోని పలుచోట్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దాదాపు నగరంలోని అన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. ప్రగతినగర్, కుత్బుల్లాపూర్, సూరారం, గండిమైసమ్మ, జగద్గిరిగుట్ట, టోలీచౌకీ, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, తదితర ప్రాంతాల్లో అంగుళం నుంచి రెండు అంగుళాల సైజుతో కూడిన వడగళ్లు పడ్డాయి. అకాల వర్షంతో పలు ప్రాంతాల్లోని ఇళ్లలోకి వరదనీరు వచ్చి చేరింది. కుషాయిగూడలోని సాయినగర్, టోలిచౌకి, బేగంపేట్, సికింద్రాబాద్‌లలోని పలు లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. అత్యధికంగా గాజుల రామారంలో 4.4 సెంటీమీటర్లు, జీడిమెట్లలో 4.2, రామచంద్రాపురంలో 4.0, చర్లపల్లిలో 3.6 సెంటీమీటర్లు చొప్పున వర్షపాతం నమోదైంది.

ఊరు.. కన్నతల్లి తీరు!

మర్యాదలకు పెట్టింది పేరు ఉద్దానం ● కళాకారుల నుంచి ఉద్యోగుల వరకు అందరికీ సమున్నత గౌరవం

● ఉద్దానంలో అతిథి గౌరవాలు మరువలేమంటున్న అధికారులు

గోదావరి నాసిక్‌లో పుడితే.. మర్యాదలు గోదారిలో పుట్టాయని అంటుంటారు. ఆ మాట కొస్తే గోదారే కాదు శ్రీకాకుళం జిల్లాలోని ఉద్దానం దారుల్లో తిరిగినా అవే మర్యాదమన్నలు దొరుకుతాయి. ఇది జనం మాట మాత్రమే కాదు.. ఇక్కడ పనిచేసిన అధికార గణం మాట కూడా. ఓ కళాకారుడు ఊరికి వస్తే.. అతని మనసు నిండిపోయేలా సత్కరించడం.. ఓ అధికారి విధి నిర్వహణపై వస్తే పని పూర్తయ్యే వరకు గౌరవంగా పలకరించి ఆదరించడం.. ఓ ఉద్యోగి ఊరిలో నివాసం ఉంటే ఆప్పుడిలా చూసుకోవడం.. ఉద్దానం ఊళ్లకు పుట్టుకతో వచ్చిన లక్షణం. మనుమలను గౌరవించడం, అతిథులను బాగా చూసుకోవడం నగటు సిక్కోలువాసికి అలవాటు. ఉద్దానంలో ఆ అలవాటు మరికాసింత ఎక్కువ.


సీహెచ్.కోటేశ్వరరావును తల్లిదండ్రులతో కలిపి సత్కరిస్తున్న దొంకపుట్టుగ గ్రామస్తులు

కవిటి : పండగ పూట ఓ కళాకారిణి వచ్చి ఉద్దానంలో పాట పాడిందంటే ఆమె ఆ ఊరి ఆడపడుచు అయిపోవాల్సిందే. కొత్తగా ఒక టీచర్ ఊరిలో కాపురం పెడితే.. మనిషి తెలిసినా తెలియకపోయినా అన్ని శుభలేఖలూ ఆ ఇంటికి వెళ్లాల్సిందే. ఇక్కడి పనస పొట్టు కూర తినకుండా.. పనస తొనల రుచి చూడకుండా.. ఉద్దానం కొబ్బరి నీటితో కడుపు నింపుకోకుండా ఏ అతిథీ బయటకు వెళ్లడు. ఉద్దానం అతిథి గౌరవాలు లోకప్రసిద్ధి. సాధారణంగా జిల్లా చివర ఉద్యోగం చేయాలంటే.. చాలా మంది సంశయిస్తూ ఉంటారు. కానీ ఉద్దానంలో నివాసం ఉండి.. ఇక్కడి ఊరి తీరుతెన్నులు అర్థం చేసుకున్న వారు బతుకంతా ఇక్కడి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ ఉంటారు. చిక్కటి మజ్జిగ, చల్లని చల్లని కొబ్బరి నీరుతో పలకరించడం కడుపుతోపాటు మనసు నిండిపోయేలా భోజనం పెట్టడం ఉద్దానం పల్లెల ప్రత్యేకత. తమ తోటల్లో పండే పనస, మామిడి, జీడిపిక్కలు, అరటిగెలలు, కొబ్బరికురిడీలు, మునగ వంటివి అతిథులకు ఇచ్చి సాగనంపడం వచ్చిన వారి మనసు దోచుకుంటాయి. ఈ ప్రాంతంలో పనిచేసే వారు ఉద్యోగులుగానే ఉండిపోరు.. చాలా కుటుంబాలకు సొంత మనుషులుగా మారిపోతారు. ప్రతి శుభకార్యానికి ప్రత్యేక ఆహ్వానం ఉంటుంది. ఇక్కడి నుంచి బదిలీపై వెళ్లిన తర్వాత కూడా వారితో సంబంధ బాంధవ్యాలు సజీవంగా ఉంటాయి.

ఇక్కడోసారి తిరగాలి..

పాతికేళ్లుగా ఉద్దానంలో తిరుగాడుతున్నాను. మర్యాదమన్నలకు ఉద్దానం ఊళ్లు పెట్టింది పేరు. ఎవరికైనా సందేహం ఉంటే ఇక్కడ ఓ సారి తిరగాలి.

– కేకేఎల్ స్వామి, జాతీయ స్థాయి నాటక దర్శకుడు, రచయిత, గరివిడి, విజయనగరం జిల్లా.

ఆడపడుచులా ఆదరణ..



పుట్టింటికి వచ్చిన ఆడబిడ్డకు ఏ రీతిన పలకరిస్తారో ఉద్దానంలో నన్ను అలాగే చూసుకున్నారు. 25 ఏళ్లుగా ఈ ప్రాంతంలో నేను హరికథలు చెప్పడానికి వస్తున్నాను. ఇక్కడ ఇచ్చే గౌరవం ఇంకెక్కడా దొరకదు. పసుపు కుంకుమలు, చీర గాజులు పెట్టి ఏటా నన్ను సత్కరిస్తుంటారు.

– సప్ప భారతి, హరికథా భాగవతారిణి, ఏలూరు.

ఎన్ని మర్యాదలో..



నేను 35 ఏళ్ల కిందట కవిటిలో ఓ కచేరీ కోసం వచ్చాను. మమ్మల్ని భారీగా స్వాగతించడం, గౌరవంగా వీడ్కోలు పలకడం ఇంకా గుర్తుంది. ఇక్కడ ఉన్న రెండు రోజులు పనస తొనలు, మామిడి పళ్లు, లేతకొబ్బరినీళ్లు, పట్టు తేనె, జీడిపప్పు వంటి వాటితో రుచికరమైన జ్ఞాపకాలు పంచారు.

– మోదుమూడి సుధాకర్, మ్యూజిక్ ప్రొడ్యూసర్, ఆల్ ఇండియారేడియో, విజయవాడ.

నా సొంతూరులో లేని పరపతి..



నేను స్కూల్‌అసిస్టెంట్ నుంచి హెచ్ఎంగా కవిటి మండలం ముత్యాలపేటలో జాయిన్ అయ్యాను. తొలుత రెండు నెలలు నేను కుటుంబాన్ని అక్కడకు తీసుకురాలేకపోవడంతో ఒంటరిగా ఉండేవాడిని. ఆ రోజుల్లో మూడుపూటలా మా ఇంట్లో భోజనం చేయండి లేకుంటే క్యారియర్ పంపిస్తాం అని చాలా మంది అన్నారు. ఇక్కడ నాకు దక్కిన ఆదరణ, అభిమానం ఇంకెక్కడా దొరకలేదు.

– డి.కృష్ణారావు, హెడ్మాస్టర్, మందరాడ.

మళ్లీ వెళ్లాలనిపిస్తోంది..



ఉద్దానంలో నేరాల రేటు చాలా తక్కువ. నేను కవిటిలో పనిచేస్తున్నప్పుడు టైఫాయిడ్ వచ్చింది. అప్పుడు ఇక్కడి వారు నాపై చూపిన ఆదరణ అభిమానం మరువలేనిది. సొంత కుటుంబ సభ్యులు చూసుకున్నట్లు నన్ను చూసుకున్నారు. నా సర్వీసులో ఇలాంటి ప్రజలను ఎక్కడా చూడలేదు. వీరి అభిమానం వెలకట్టలేనిది.

– కె.వాసునారాయణ, ఏసీబీ ఎస్ఐ, విజయనగరం.

ఇక చకచకా 'అన్నమయ్య'

ప్రాజెక్టుకు గతంలో ఉన్న గేట్లు:	5
నీటి విడుదల సామర్థ్యం:	2.17 లక్షల క్యూసెక్కులు
అదనంగా నిర్మించనున్న గేట్లు:	20
మొత్తం గేట్లద్వారా నీటి విడుదల:	5.60 లక్షల క్యూసెక్కులు
నిర్మాణానికి కాలపరిమితి:	24 నెలలు
ఖరారైన టెండర్ మొత్తం:	రూ.660కోట్లు

ప్రాజెక్టు నిర్మాణంలో పురోగతి ● ఖరారైన టెండర్లు

- టెండర్లు దక్కించుకున్న రాఘవ కన్‌స్ట్రక్షన్స్
- అమోదం తెలిపిన స్టేట్ లెవెల్ టెక్నికల్ కమిటీ
- వారంలోపు అగ్రిమెంట్ ఖరారు



సాక్షి ప్రతినిధి, కడప: అన్నమయ్య ప్రాజెక్టు నిర్మాణానికి పురోగతి పడింది. రూ.660 కోట్లతో నిర్మాణానికి టెండర్లు ఖరారయ్యాయి. రెండేళ్ల కాలపరిమితిలో ప్రాజెక్టు నిర్మించేందుకు రాఘవ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ టెండర్ దక్కించుకుంది. ఆ మేరకు స్టేట్ లెవెల్ టెక్నికల్ కమిటీ (ఎస్ఎల్‌టీసీ)అమోదం లభించింది. రికార్డులు పరిశీలించి అగ్రిమెంటు చేయడానికి ఇరిగేషన్ అధికారులు శ్రీకారం చుట్టారు. వారంలోపు అగ్రిమెంటు ప్రక్రియ పూర్తి కానుంది.

2021 నవంబర్ 19న వరద ఉధృతికి అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోయింది.ఒక్కమారుగా పరిసర గ్రామాలను వరద నీరు ముంచెత్తింది. దాదాపు 22 మంది మృత్యువాత పడ్డారు. వేలాది ఎకరాలల్లో పంట పొలాలు దెబ్బతిన్నాయి. పశుపక్ష్యాదులు మృతి చెందాయి. ఒక్కమాటలో చెప్పాలంటే అన్నమయ్య ప్రాజెక్టు దిగువనున్న గ్రామాలు కకావికలమయ్యాయి. ముంపు గ్రామాలల్లో పర్యటించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అప్పట్లో అన్నమయ్య ప్రాజెక్టు పటిష్ట నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ఆమేరకు ప్రాజెక్టు నిర్మాణానికి 2022 డిసెంబర్ 26న టెండర్లను ఆహ్వానించారు.

పటిష్ట నిర్మాణానికి రూపకల్పన...

2.24 టీఎంసీ సామర్థ్యంతో నిర్మించే అన్నమయ్య ప్రాజెక్టు పటిష్ట నిర్మాణానికి డిజైన్ రూపొందించారు. 10వేల ఎకరాల ఆయకట్టుతోపాటు, రాజంపేట, పుల్లంపేట ప్రాంతాలకు తాగునీరు అందించే లక్ష్యంతో రూపొందించారు. ఈ ప్రాజెక్ట్‌కు ఇదివరకూ ఉన్న మట్టి కట్టల స్థానంలో కాంక్రీట్ కట్టలను ఏర్పాటు చేయనున్నారు. అలాగే ఎంతటి వరద ఉధృతి ఉన్నా ఏకకాలంలో 5.60లక్షల క్యూసెక్కుల నీరు విడుదల చేసేందుకు అనువైన స్పిల్‌వే, 25గేట్లు ఏర్పాటు చేసేలా డిజైన్ రూపొందించారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ దిగువనున్న గ్రామాలకు ఉపద్రవం అనే సమస్యే లేకుండా అనువైన ఆనకట్ట నిర్మాణానికి బీజం పడింది.

25 గేట్లు..5.60 లక్షల క్యూసెక్కు డిశ్చార్జి...

అన్నమయ్య ప్రాజెక్టుకు గతంలో 5గేట్లు మాత్రమే ఉండేవి. వాటి ద్వారా 2.17లక్షల క్యూసెక్కులు మాత్రమే విడుదల(డిశ్చార్జి) చేసేలా స్పిల్‌వే ఉండేది. అదనంగా 20 గేట్లు ఏర్పాటు చేయనున్నారు. మొత్తం 25 గేట్లు ఏర్పాటు చేస్తూ, 5.60లక్షల క్యూసెక్కుల నీటి విడుదలకు యోగ్యంగా ఉండే స్పిల్‌వే నిర్మించనున్నారు. రెండేళ్ల కాలపరిమితిలో రూ.660.2 కోట్లతో నిర్మించే ఈ ప్రాజెక్టు టెండర్లను హైదరాబాద్‌కు చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ దక్కించుకుంది. కమీషనర్ ఆఫ్ టెండర్స్ అనుమతి తర్వాత ఎస్ఎల్‌టీసీకి సిఫార్సు చేసింది. ఎస్ఎల్‌టీసీ రికార్డులను టెండర్ ప్రక్రియను పరిశీలించి మార్చి 9న అమోదం తెలిపింది. బ్యాంకు గ్యారెంటీ, కాంట్రాక్టు సంస్థ అనుభవం పరిశీలన చేపట్టి, 2వారాల్లో అగ్రిమెంటు చేసుకోవాలని ఆహ్వానించింది. మార్చి 24లోపు అగ్రిమెంటు చేసుకోవాల్సి ఉంది.

రెండేళ్లల్లో పూర్తి చేయాలని లక్ష్యం

అన్నమయ్య ప్రాజెక్టుకు టెండర్లు ఖరారయ్యాయి. ఎస్ఎల్‌టీసీ అమోదం సైతం లభించింది. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ అగ్రిమెంట్ చేయించుకునేందుకు పిలుపు పెట్టాం. రెండేళ్ల కాలంలో అన్నమయ్య ప్రాజెక్టు పూర్తి చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నాం. నిపుణుల సిఫార్సుల మేరకు పటిష్ట నిర్మాణానికి అనువైన డిజైన్‌కు అమోదం దక్కనుంది. ఇరిగేషన్ విభాగం, కడప రెగ్యులర్ సర్కిల్ ఎస్ఈ పర్యవేక్షణలో నిర్మాణ పనులు చేపడతాం.

– హరినారాయణరెడ్డి, ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్

విద్యార్థుల చేత హోమం చేయిస్తున్న సోదరీమణులు



నలుగురు అక్కచెల్లెళ్లు.
లక్ష్మి ఆర్య, కవిత ఆర్య, రజిత ఆర్య, సరిత ఆర్య.
వీరిది తెలంగాణలోని ఓ వ్యవసాయ కుటుంబం.
ఈ నలుగురూ వేదాలను అభ్యసించారు.
కంప్యూటర్ యుగంలో అందులోనూ
ఆడపిల్లలకు వేదాలెందుకు
అనేవారి నోళ్లను మూయిస్తూ
యజ్ఞయాగాది క్రతువులు చేస్తూ,
అపార పాండిత్యంతో ఔరా అనిపిస్తూ
సంస్కృతంలో విద్యార్థులను నిష్ణాతులు చేస్తూ
తమ ప్రతిభను చాటుతున్నారు.
రంగారెడ్డి జిల్లా ఎదిర గ్రామమైన
ఈ అక్కాచెల్లెళ్లను కలిస్తే
వేదాధ్యయనం గురించి
ఎన్నో విషయాలు ఇలా మన ముందుంచారు.

* గురుకులం

వేద విద్యామణులు



లక్ష్మి, కవిత, రజిత, సరిత

''మా అమ్మానాన్నలు అంచ సుమిత్ర, జంగారెడ్డి. నాల్గవ తరగతి వరకు ఊళ్లోనే చదువుకున్నాం. మా మామయ్య విద్వాంసుడవడంతో అతని సూచన మేరకు మా నలుగురు అక్కచెల్లెళ్లను కాశీలోని పాణిని కన్యా మహావిద్యాలయంలో చేర్చారు. కాశీ అంటేనే విద్యానగరి. విద్యలన్నీ అక్కడ సులభంగా లభిస్తాయని ప్రతీతి. అక్కడే పదేళ్లపాటు వేదాదేవి సాన్నిధ్య శిష్యరికాలలో విద్యాభ్యాసం చేశాం. ఆత్మరక్షణ కోసం శస్త్ర, శాస్త్రాలు సాధన చేశాం.

■ ఆడపిల్లలకు వేదాలా..?

వేదాలు బ్రాహ్మణులు కదా చదివేది అనేవారున్నారు. ఆడపిల్లలకు వేదం ఎందుకు అన్నారు. ఎక్కడ రాసుంది స్త్రీ వేదాలు చదవకూడదని, వేద మంత్రమే చెబుతుంది ప్రతి ఒక్కరూ వేదాన్ని పఠించవచ్చు అని. మేం చదివిన గురుకులాన్ని కూడా ప్రజ్ఞాదేవి, భేదాదేవి అనే అక్కచెల్లెళ్లు ఎంతో కృషితో నడిపిస్తున్నారు. రిషిదయానంద్ అనే విద్వాంసుడు స్త్రీని బ్రహ్మ పదవిపై కూర్చోబెట్టారు. వారి వద్ద విద్యను నేర్చుకున్న ఆ అక్కచెల్లెళ్ల వాళ్లు. ఆడపిల్లలు వేదాలు వినడమే నిషేధం అనే రోజుల్లోనే వారిద్దరూ వేదాధ్యయనం చేసి, గురుకులాన్ని స్థాపించారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో వారి శిష్యులు గురుకులాలు స్థాపించి, వేదాన్ని భావితరాలకు అందిస్తున్నారు.

■ అన్ని కర్మలు

ఉపనిషత్తులు, పురాణాలు, ఇతిహాసాలను ఔపోసన పట్టడమే కాదు పౌరోహిత్యం, పుట్టినప్పటి నుంచి మరణించేవరకు మధ్య ఉన్న అన్ని కర్మలూ విధి విధానాలతో చేస్తున్నాం. కొంత మంది 'ఇదేం విచిత్రం' అన్నవారూ లేకపోలేదు. అనేవారు చాలా మందే అంటారు. కానీ, మేం వాటికి మా విద్య ద్వారానే సమాధానం చెబుతున్నాం. పురాణ, ఇతిహాసాల్లో గార్గి, మైత్రి, ఘోశ, అపాల .. వంటి స్త్రీలు వేదాభ్యాసం చేసి, తమ సమర్థత చూపారు. అయితే, చాలా మందికి వారి గురించి తెలియదు.

■ ఉచిత తరగతులు

మా నలుగురిలో లక్ష్మి ఆర్య, సరిత ఆర్య చిన్నజీయర్ స్వామి ఆశ్రమంలో విద్యార్థులకు వేద విద్యను బోధిస్తున్నారు. పౌరహిత్యంతో పాటు ఆన్‌లైన్‌లోనూ, ఆఫ్‌లైన్‌లోనూ భగవద్గీత, సంస్కృత పాఠాలను ఉచితంగా చెబుతున్నాం. మా నలుగురి ఆలోచన ఒక్కటే సంస్కృతం విస్తృతంగా ప్రచారం కావాలి. ఆడపిల్లలూ వేద విద్యలో ముందంజలో ఉండాలి. మా వద్ద పిల్లలతోపాటు పెద్దవాళ్లు కూడా సంస్కృతం అభ్యసిస్తున్నారు'' అని వివరించారు ఈ నలుగురు అక్కచెల్లెళ్లు.

నేటి కాలంలో వేద విద్యపై ఎవరూ ఆసక్తి చూపడం లేదని, అందుకోసమే తాము వేద విద్యలో పట్టు సాధించాలనుకున్నాం అని తెలిపారు ఈ సోదరీమణులు. తిరుపతిలోని సంస్కృత విశ్వవిద్యాలయం నుంచి సంస్కృత వ్యాకరణంలో రజిత ఆర్య, సరిత ఆర్య పీహెచ్‌డీ పట్టా అందుకుని ప్రముఖుల ప్రశంసలు అందుకున్నారు.

– నిర్మలారెడ్డి
– బాలయ్య, కొందుర్గు, రంగారెడ్డి జిల్లా, సాక్షి

స్త్రీ శక్తి



లండన్ మ్యూజియానికి పింక్ శారీ!

ఎగరడానికి రెక్కలు సవరించిన కాలం అది. 'పోనీలే' అని రాజీపడే జీవులు సమరశంఖం కోసం గొంతు సవరించిన కాలం అది. 'గులాబీ గ్యాంగ్' అంటే పోరాట చరిత్ర. ఇప్పుడు ఆ చరిత్ర లండన్ మ్యూజియానికి చేరనుంది.

ప్రపంచంలోని ప్రఖ్యాత మ్యూజియంలలో లండన్ 'డిజైన్ మ్యూజియం' ఒకటి. ప్రపంచ నలుమూలలకు సంబంధించి భిన్నమైన డిజైన్‌లకు ఇదో వేదిక. ఈ వేదికపై స్త్రీ శక్తిని ప్రతిఫలించే, ప్రతీకగా నిలిచే గులాబీ రంగు చీర సగర్వంగా రెపరెపలాడనుంది.

2006లో.. ఉత్తర్‌ప్రదేశ్‌లోని బాందా జిల్లాలో ఏ కొద్ది మందో మహిళలలో తప్ప ఎవరూ ప్రశాంతంగా లేరు. పట్టపగలు రోడ్డు మీదికి వెళ్లాలన్నా భయపడే రోజులు. మరోవైపు కట్నపు వేధింపులు, గృహహింస!

అలాంటి సమయంలో 'మనం ఏం చేయలేమా!' అనే నిస్సహాయతలో నుంచి పుట్టుకు వచ్చిందే గులాబీ గ్యాంగ్!

'నువ్వు నేను కాదు... మనం' అనే నినాదంతో బృందంగా ముందుకు కదిలారు. పింక్ శారీని యూనిఫామ్‌గా చేసుకున్నారు. ఈ బృందానికి సంపత్‌పాల్‌దేవి నాయకత్వం వహించింది. పదుల సంఖ్యతో మొదలైన గులాబీ గ్యాంగ్‌లో ఇప్పుడు దేశవ్యాప్తంగా 11 లక్షల మంది సభ్యులు ఉన్నారు.

తాజాగా...

లండన్ 'డిజైన్ మ్యూజియం' క్యూరేటర్ ప్రియా ఖాన్‌చందాని నుంచి సంపత్‌పాల్ దేవికి ఇ–మెయిల్ వచ్చింది. అందులో ఉన్న విషయం సంక్షిప్తంగా...'ప్రియమైన గులాబీ గ్యాంగ్ సభ్యులకు, మీ ధైర్యసాహసాలకు సంబంధించిన వార్తలను ఎప్పటికప్పుడు చదువుతూనే ఉన్నాను. నాకు అవి ఎంతో ఉత్తేజాన్ని, బలాన్ని ఇస్తుంటాయి. మీ పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలిచే గులాబీ రంగు చీరను ఆఫ్‌బీట్ శారీ టైటిల్‌తో మ్యూజియంలో ప్రదర్శించాలనుకుంటున్నాం. ఈ అవకాశాన్ని గర్వంగా భావిస్తున్నాము'


'మా పోరాట స్ఫూర్తి విదేశీగడ్డపై అడుగు పెట్టబోతున్నందుకు సంతోషంగా ఉంది. మా సభ్యులలో ఒకరు ధరించిన చీరను పంపబోతున్నాం' అంటుంది సంపత్‌పాల్‌దేవి.



బెల్లి, బొమ్మన్

● ఆ ఇద్దరికి తోడు ఏనుగు

మావటీల జీవితాల్లో వెలుగు తెచ్చారు



'నాకు అడివంటే చాలా భయం' అంటుంది బెల్లి. ఆస్కార్ వచ్చిన 'ఎలిఫెంట్ విస్పరర్స్' డాక్యుమెంటరీలో మావటి బొమ్మన్ భార్య ఆమె. భర్తతో కలిసి రఘు అనే పిల్ల ఏనుగును ఆమె సాకుతుంది. దాంతోపాటు 'అమ్ము' అనే ఇంకో పిల్ల ఏనుగు బాగోగులను బెల్లి చూస్తుంది. బొమ్మన్ ప్రభుత్వ ఉద్యోగి. బెల్లి కాదు. అయినా సరే భర్త డ్యూటీలో ఆమె భాగం పంచుకుంది. భర్తతో పాటే పని ఏనుగులను చూసుకుంది.

'నా భర్తను పులి చంపింది. అప్పటి నుంచి అడివంటే భయం. బొమ్మన్‌ను చేసుకున్నాక కొంచెం భయం పోయింది. పిల్ల ఏనుగుల బాగోగుల్లో పడ్డాక, వాటి వెంట తిరుగుతుంటే అడివంటే భయం పోయింది' అంటుంది బెల్లి.

నీలగిరి (ఊటీ) అడవుల్లో ఉండే ఎలిఫెంట్ క్యాంపుల్లో ఏనుగుల సంరక్షణ మావటీలు చూస్తారు. వీళ్లంతా దాదాపు ఆ ప్రాంత గిరిజనులే. ఏనుగులను చూసుకోవడం మగవారి పనే. అయితే బొమ్మన్ చూసేది పిల్ల ఏనుగులను కనుక వాటి అమాయకత్వానికి ముగ్ధురాలై అమ్ము కూడా వాటితో అనుబంధం పెంచుకుంటుంది.

ఆమెకు రఘు, అమ్ము ఎంత మాలిమి అంటే డాక్యుమెంటరీలో అమ్మును పిలిచి 'ఏయ్... నా ఒడిలో కాదు. పక్కన పడుకో. లేకుంటే దెబ్బలు పడతాయి' అనంటే ఆ ఏనుగు ఆమె పక్కన మెల్లగా ఒత్తిగిలి పడుకోవడం ముచ్చట గొలుపుతుంది. అమ్ముకు బెల్లి రెండు జడలు వేసి నవ్వుకుంటూ ఉన్నప్పుడు ఈ డాక్యుమెంటరీ ముగుస్తుంది.

అయితే బొమ్మన్ వల్ల, అమ్ము వల్ల, ఈ డాక్యుమెంటరీకి దర్శకత్వం వహించిన కార్తికి వల్ల దేశంలో ఇప్పుడు ఏనుగుల సంరక్షణ గురించి చర్చలు జరుగుతున్నాయి. తమిళనాడు సి.ఎం స్టాలిన్ వెంటనే స్పందించి బొమ్మన్, బెల్లిలను పిలిచి చెరొక లక్ష డబ్బు ఇచ్చి సన్మానం చేశారు. తమిళనాడులో ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్న 91 మంది మావటీలకు కూడా మనిషికో లక్ష ఇవ్వనున్నారు. వీరి నివాసాల కోసం 9 కోట్లు మంజూరయ్యాయి. అలాగే ఏనుగుల క్యాంపుల కోసం 13 కోట్లు మంజూరయ్యాయి.

ప్రేమ, ఆదరణల వల్ల ఎప్పుడూ మంచే జరుగుతుంది. బొమ్మన్, బెల్లిలతో అది మరోసారి రుజువయ్యింది.

హెల్త్

ప్రోస్టేట్ పెరిగితే?



మన మానవాళి విస్తరిస్తోందంటే దానికి తోడ్పడే గ్రంథుల్లో కీలకమైనది ప్రోస్టేట్. కేవలం పురుషులలో మాత్రమే ఉంటూ పునరుత్పత్తికి తోడ్పడే ఈ గ్రంథే లేకపోతే సంతానమే లేదు. వృషణాలు వీర్యకణాలను ఉత్పత్తి చేస్తాయి. ఆ వీర్యకణాలు ఈదడానికి కావాల్సిన ద్రవాన్ని ఉత్పత్తి చేసే ఈ ప్రోస్టేట్ గ్రంథి... చాలామందిలో వాళ్ల 50వ ఏళ్ల వయసు తర్వాత అమాంతం పెరిగిపోయి కొన్ని అనర్థాలను తెచ్చిపెడుతుంది. అవేమిటో, వాటిని అధిగమించాల్సిన మార్గమేమిటో వివరించే కథనమిది.

ప్రోస్టేట్ సాధారణంగా 18–22 గ్రాముల బరువుంటుంది. కానీ 50 ఏళ్లు దాటిన కొందరిలో ఇది అకస్మాత్తుగా సైజు పెరిగిపోయే అవకాశం ఉంది. మానవ శరీర నిర్మాణం ఎంత సంక్లిష్టంగా ఉంటుందంటే... మూత్రనాళం చుట్టూతా ఈ ప్రోస్టేట్ గ్రంథి ఆవరించి ఉండటంతో... ఇది హఠాత్తుగా సైజ్ పెరగడంతో ఆ నాళం నొక్కుకుపోయి... క్రితం రోజుదాకా సాఫీగా వచ్చిన మూత్రం అకస్మాత్తుగా ఆగిపోయి, లోపల ఎంతగానో మూత్రం వస్తున్నట్లు అనిపిస్తున్నా, ఎంతగా ముక్కుతున్నా రాక బెంబేలెత్తిస్తుంది. అలాంటి సమయాల్లో అత్యవసరంగా హాస్పిటల్‌కు వెళ్లాల్సిన స్థితిలో 'ప్రోస్టేట్ పెరుగుదల' (ప్రోస్టేట్ ఎన్‌లార్జ్‌మెంట్) తెలుస్తుంది. కొందరిలో మాత్రమే ఇలా పెరిగిపోయే ఈ గ్రంథి సైజు... ఎందుకంత హఠాత్తుగా పెరిగిపోతుందనేది ఇప్పటికీ వైద్యవర్గాలకు తెలియని రహస్యమే. అది వయసు పెరగడం వల్ల వచ్చే అనేక పరిణామాల్లో అదీ ఒకటిగా భావిస్తున్నారు.

రెండు రకాలుగా పెరుగుదల: ప్రోస్టేట్ పెరుగుదల రెండు రకాలుగా ఉంటుంది. సైజు పెరిగినప్పటికీ ఆ కణాల్లో ఏదీ ప్రమాదకరం కాకుండా కేవలం సైజు మాత్రమే పెరుగుతుంది. ఇలాంటి పెరుగుదలను 'బినైన్ ప్రోస్టేటిక్ హైపర్‌ప్లేసియా' అంటారు.

ఇక రెండోది క్యాన్సర్ కణాల వల్ల సంభవిస్తుంది. ప్రోస్టేట్ క్యాన్సర్ కారణంగా ఆ గ్రంథి సైజు పెరుగుతుంది. ఇది ప్రమాదకరం. ఒక్కోసారి ప్రాణాంతకం కూడా.

లక్షణాలు: ప్రోస్టేట్ పెరుగుదలలో రెండు విధాలుగా లక్షణాలు కనిపిస్తాయి. మొదటిది స్టోరేజీ... అంటే మూత్రం భర్తీ అవడం వల్ల కనిపించే లక్షణాలు. రెండోది వాయిడింగ్... అంటే మూత్రపు సంచి (బ్లాడర్) ఖాళీ కావడానికి సంబంధించిన లక్షణాలు.

స్టోరేజీ: ● రాత్రివేళల్లో మామూలు కంటే ఎక్కువసార్లు మూత్రానికి వెళ్లాల్సిరావడం. ● పగటి వేళల్లో కూడా చాలా ఎక్కువసార్లు మూత్రానికి వెళ్లాల్సిరావడం. ● మూత్రం ఏమాత్రం ఆపుకోలేకపోవడం. ● మూత్రవిసర్జనపై ఎలాంటి నియంత్రణ లేకపోవడం.

వాయిడింగ్: ● మూత్రవిసర్జన కోసం నిలబడ్డ తర్వాత ఎంతోసేపటికి గాని మూత్రపు ధార మొదలుకాకపోవడం. ● మూత్రపుధార మెల్ల మెల్లగా, ఆగుతూ ఆగుతూ వస్తుండటం. ● మూత్రపు సంచి (బ్లాడర్) ఖాళీ కావడానికి చాలా సమయం తీసుకోవడం. ● మూత్రవిసర్జన అన్నది ఎప్పటిలా సాఫీగా కాకుండా చాలా శ్రమతో, బాధతో జరుగుతున్నట్లుగా అనిపించడం. ● మూత్రవిసర్జనలో నొప్పి. ● మూత్రవిసర్జన ముగిసే సమయానికి ముక్కి ముక్కి పోయాల్సిరావడం. ● ఆ తర్వాత కూడా మూత్రం ఎంతోకొంత లోపలే ఉండిపోవడం (లేదా అలా ఉండిపోయిన ఫీలింగ్ ఉండటం). ● ఒక్కోసారి మూత్రపు ధారలో రక్తపు చారిక కనిపించడం (మూత్రంలో లేదా బ్లాడర్‌లో ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడు ఇది కనిపిస్తుంది).

నివారణ: ప్రోస్టేట్ ఎన్‌లార్జ్‌మెంట్ నివారణ పూర్తిగా మన అదుపులో ఉండదు. అయితే కొన్ని సాధారణ జాగ్రత్తల ద్వారా ప్రోస్టేట్ సమస్యలను కొంతవరకు నివారించవచ్చు. అవి...

● మూత్రవిసర్జన ఫీలింగ్ రాగానే... ఆపుకోకుండా వెంటనే మూత్రవిసర్జన చేసేయాలి. ● కెఫిన్ మోతాదులు ఎక్కువగా ఉండే కూల్ డ్రింకులూ, కాఫీ వంటి వాటికి దూరంగా ఉండాలి. ఒకవేళ తీసుకోవాల్సి వస్తే చాలా పరిమితంగా మాత్రమే తీసుకోవాలి. ● నిద్రకు ఉపక్రమించబోయే ముందర 2 – 3 గంటల ముందుగా మాత్రమే నీళ్లు తాగడం / ద్రవాహారాలు తీసుకోవడం. ● డాక్టర్ సలహా లేకుండా అలర్జీల కోసం / ఊపిరితిత్తుల్లోకి గాలి సాఫీగా ప్రవహించేలా చేసే డీ-కంజెస్టెంట్స్ లేదా యాంటీహిస్టమైన్ మందులు తీసుకోకపోవడం. ఇవి బినైన్ ప్రోస్టేటిక్ హైపర్‌ప్లేసియా ముప్పును పెంచే అవకాశం ఉంది. ● చాలా చల్లని వాతావరణంలో మనల్ని మనం వెచ్చగా ఉంచుకోవడం (చలి వాతావరణం ఈ సమస్యను మరింత పెంచుతుంది). ● చురుగ్గా ఉండాలి. ఇందు కోసం క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ● పొత్తికడుపు కండరాలపై నియంత్రణను పెంచే 'కెగెల్స్ ఎక్సర్‌సైజ్'లు ప్రాక్టీస్ చేయడం కొంతవరకు మేలు చేస్తుంది. ● శారీరకంగా, మానసికంగా ఒత్తిడికి లోనుకాకుండా చూసుకోవడం.

చికిత్స: ప్రోస్టేట్ గ్రంథికి వచ్చిన సమస్య, పెరుగుదలకు కారణాలూ, దాని తీవ్రతా, లక్షణాలూ... బాధితులు ఎదుర్కొనే సమస్యలను బట్టి చికిత్స ఉంటుంది. ఉదాహరణకు...

● **ప్రోస్టెటైటిస్ :** ప్రోస్టేట్ గ్రంథికి వచ్చే ఇన్ఫెక్షన్‌ను ప్రోస్టెటైటిస్ అంటారు. మిగతా ఇన్ఫెక్షన్‌ల లాగానే దీనికి యాంటీబయాటిక్స్‌తో చికిత్స చేస్తే పూర్తిగా తగ్గుతుంది. కాకపోతే కాస్త ఎక్కువ కాలం పాటు ఈ చికిత్స చేయాల్సి ఉంటుంది.

● మూత్రాన్ని ఏమాత్రం ఆపుకోలేకపోవడం, మూత్రధారలో రక్తపు చారిక, పెరిగిన ప్రోస్టేట్ గ్రంథి అన్నివైపుల నుంచి నొక్కేయడం వల్ల మూత్రం లోపలే ఉండిపోవడం, మాటిమాటికీ వచ్చే ఇన్ఫెక్షన్లూ, కిడ్నీ దెబ్బతినడం వంటి సమస్యల్ని తొలుత మందులతో అదుపు చేయడానికి ప్రయత్నిస్తారు. అప్పటికీ మందులతో అదుపు సాధ్యం కాకపోతే అప్పుడు శస్త్రచికిత్స అవసరమవుతుంది. ● ప్రోస్టేట్ పెరిగిన పరిమాణం, దాని ఆకృతి వంటి అంశాలను బట్టి వేర్వేరు రకాల ప్రక్రియలు (ప్రొసీజర్స్) అవసరమవుతాయి. వీటన్నింటిలో బినైన ప్రోస్టేటిక్ హైపర్‌ప్లేసియా సమస్య కోసం సాధారణంగా 'ట్రాన్స్ యురెథ్రల్ రిసెక్షన్ ఆఫ్ ప్రోస్టేట్'(టీయూఆర్‌పీ) అనే శస్త్రచికిత్స ప్రక్రియను అనుసరిస్తుంటారు. ● కొందరిలో లేజర్ సహాయంతో 'లేజర్ ప్రోస్టెక్టమీ' చేస్తుంటారు. మామూలు శస్త్రచికిత్సతో పోలిస్తే దీనిలో కొన్ని ప్రయోజనాలు ఎక్కువ. రక్తాన్ని పలచబార్చే మందులు వాడుతున్నవారికీ, ప్రోస్టేట్ సైజు విపరీతంగా పెరిగినవారు, గుండె సమస్యలున్నవారికీ లేజర్ సహాయంతో చేసే చికిత్స వల్ల ప్రయోజనాలుంటాయి. ఉదాహరణకు ● రక్తస్రావం చాలా తక్కువ ● హాస్పిటల్‌లో ఉండాల్సిన వ్యవధి కూడా తక్కువ కావడం ● త్వరగా కోలుకోవడానికి ఎక్కువ ఆస్కారం ఉంటాయి.

పై అంశాలను దృష్టిలో ఉంచుకుని... మూత్రవిసర్జన కోసం చాలాసేపు టాయ్‌లెట్‌లో గడపాల్సి వస్తున్నా, ధార సరిగా లేకపోయినా, విసర్జన తర్వాత కొంత మిగిలిపోయినట్లు అనిపిస్తున్నా... ఒకసారి యూరాలజిస్టును సంప్రదించి, తగిన పరీక్షలు చేయించుకుని, అవసరాన్ని బట్టి తగిన చికిత్స తీసుకోవడం మేలు.

సమస్య నిర్ధారణ ఇలా

● ఈ సమస్య నిర్ధారణ కోసం వైద్యులు 'డిజిటల్ రెక్టల్ ఎగ్జామినేషన్' (డీఆర్‌ఈ) ద్వారా ప్రోస్టేట్ పెరిగినదీ, లేనిదీ తెలుసుకుంటారు. దాంతో పాటు...
● మైక్రోస్కోప్ సహాయంతో ఏవైనా ఇన్ఫెక్షన్స్‌ను అన్వేషిస్తూ చేసే మూత్రపరీక్ష ● యూరిన్ కల్చర్ ఎగ్జామినేషన్ ● మూత్ర ప్రవాహ వేగం (యూరనరీ ఫ్లో / యూరోఫ్లోమెట్రీ) ● పొత్తికడుపు భాగంలో నిర్వహించే అల్ట్రాసౌండ్ స్కానింగ్. ● ఈ పరీక్ష ద్వారా మూత్రపిండాలు (కిడ్నీ), యురేటర్ (మూత్రపిండం నుంచి మూత్రపు సంచి వరకు ఉండే ట్యూబ్), మూత్రపు సంచి (బ్లాడర్)ల పరిమాణంతో పాటు మూత్రపు సంచిలో మూత్రం మిగిలిపోతోందా అన్న విషయాలు తెలుస్తాయి. ● బ్లడ్ యూరియా, క్రియాటినైన్ పరీక్షలు.




డా. వి. చంద్రమోహన్,
సీనియర్ యూరాలజిస్ట్,
యూరో సర్జన్

అన్ని పోషకాలూ అందించడం ఎలా?

మెడి టిప్

అన్నం సయించడం లేదంటూ పెద్దగా తినలేని వారికి... వారు తినే కొద్దిపాటి ఆహారంలోనే వీలైనన్ని రకరకాల పదార్థాలు తినిపించేందుకు ప్రయత్నించాలి. దాంతో కొద్దిగానే తిన్నప్పటికీ వారికి అవసరమైన మోతాదులో అన్ని పోషకాలూ అందించేందుకు వీలవుతుంది. అందుకే చేయాల్సింది ఇది... ఇలాంటి వారికి రోజూ చపాతి లేదా అన్నంతో పాటు పప్పులు (దాల్) లేదా శెనగలు, రాజ్మా వంటివి ఇవ్వాలి. దాంతో వారికి కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్లు సమకూరుతాయి. భోజనం చివర్లో ఓ కప్పు పెరుగన్నం తినిపించాలి. భోజనానికి ముందు కూరగాయలను సలాడ్స్‌గా తీసుకునేలా చేయాలి. ప్రతిరోజూ నిద్రకు కాసేపు ముందు ఓ కప్పు పాలు ఇస్తే ఆరోగ్యకరమైన కొవ్వులు, క్యాల్షియమ్ కూడా సమకూరుతాయి. ఆ సీజన్‌లో దొరికే అన్ని రకాల తాజా పళ్లు తీసుకోవాలి. అప్పుడప్పుడూ తృణధాన్యాలతో చేసిన చిరుతిండ్లు తినాలి. అవి చిరుతిండ్లు కావడం, అందునా తీసుకునే పరిమాణం కూడా చాలా తక్కువ కావడంతో సయించకపోవడం ఉండదు. ఇలా ఇన్నిరకాల వెరైటీలు తీసుకోవడం వల్ల దేహానికి అవసరమైన పిండిపదార్థాలూ (కార్బోహైడ్రేట్లు), ప్రొటీన్లు, కొవ్వులు, విటమిన్లు, ఖనిజలవణాలూ, మైక్రో, మ్యాక్రో న్యూట్రియెంట్లు... అన్నీ అందేందుకు అవకాశం ఉంది.

చిన్నారుల్లో దొడ్డికాళ్ల సమస్య పరిష్కారాలిలా..!



పిల్లల్లో నిటారుగా నిలబడ్డ సమయంలో... మోకాళ్ల వద్ద ఉండాల్సిన దూరం కంటే బాగా ఎక్కువగా ఉంటూ, అరికాళ్ల దగ్గరగా ఉండే కండిషన్‌ను విల్లు కాళ్లు లేదా 'బౌడ్ లెగ్స్' లేదా జీనూవేరమ్ అని అంటారు. అప్పుడే పుట్టిన పిల్లల్ని చూసినప్పుడు ఆ ఎముకలు ఇలా కనిపించడం చాలా సాధారణం. ఎందుకంటే పుట్టినపుడు పిల్లలందరూ దాదాపు ఎంతోకొంత బౌడ్ లెగ్స్‌తోనే ఉండటానికి కారణం... పిండ దశలో శిశువు కాళ్లు బాగా దగ్గరకు ముడుచుకుని (ఫోల్డెడ్ పొజిషన్‌లో) ఉంటాయి. అందుకే అవి అలా కనిపిస్తాయి. కానీ ఎదుగుతున్న కొద్దీ ఈ లోపం క్రమంగా మాయమవుతుంది. పిల్లలు నడక మొదలు పెట్టడం, తమ కాళ్లపై బరువు మోపడం ప్రారంభం కావడంతోనే ... అంటే... ఏడాదిన్నర లేదా రెండేళ్ల నాటి నుంచి కాళ్లు మామూలుగా కావడం మొదలై మూడేళ్ల వయస్సు వచ్చేసరికి నార్మల్ షేప్‌కు వస్తాయి. మూడేళ్లు పైబడ్డాక కూడా బౌడ్ లెగ్స్ ఎక్కువగా (సివియర్ బౌడ్ లెగ్స్) ఉంటే అలాంటి పరిస్థితికి కారణాలు ఏమై ఉంటాయా అని ఆలోచించాల్సి ఉంటుంది. అలాగే ఇంకొంతమంది పిల్లల్లో సరిగ్గా దీనికి పూర్తిగా విరుద్ధమైన కండిషన్ ఉంటుంది. అంటే నిటారుగా నిలబడ్డప్పుడు వాళ్ల కాళ్లు... మోకాళ్ల దగ్గర బాగా దగ్గరగా, చీలమండల దగ్గర దూరంగా ఉంటాయి. ఈ కండిషన్‌ను వంకర మోకాళ్లు లేదా 'జీనూ వల్గమ్' అని అంటారు.

నిర్ధారణ పరీక్షలు: సాధారణంగా డాక్టర్లు వ్యక్తిగత పరిశీలనలోనే చాలావరకు ఈ సమస్యను గుర్తిస్తారు. అటు తర్వాత ఎక్స్–రే, ఈ సమస్యలకు కారణాలు కనుగొనడం కోసం కొన్ని రక్తపరీక్షలు అవసరమవుతాయి.

తల్లిదండ్రులు చేయాల్సిందేమిటి?

సాధారణ నడక, పరుగు వంటి చిన్న పిల్లల చేష్టలకు ఈ సమస్యలు ఏమాత్రం అడ్డంకి కాకపోతే పెద్దగా ఆలోచించాల్సిన అవసరం లేదు. కానీ ఒకవేళ పిల్లలు పరుగులు పెడుతున్నప్పుడు ఈ కారణంగా తరచూ పడిపోవడం వంటి సమస్యలు ఉంటే తప్పక వెంటనే చిన్నపిల్లల ఆర్థోపెడిక్ నిపుణులను సంప్రదించాల్సి ఉంటుంది. అయితే కొన్ని కండిషన్స్‌లో చికిత్స ఆలస్యం చేస్తే అది పిల్లల్లో వైకల్యానికి దారితీసే అవకాశం ఉన్నందున... పిల్లల్లో ఈ తరహా సమస్య ఉంటే మాత్రం ఒకసారి డాక్టర్‌కు చూపాక నిశ్చింతగా ఉండటమే మంచిది.

చికిత్స : ఏ కారణాన్ని బట్టి సమస్య వచ్చిందన్న అంశంపై చికిత్స ఆధారపడి ఉంటుంది. ఇది విటమిన్–డి లోపం కారణంగా వస్తే ఆ లోపాన్ని భర్తీ చేయడం ద్వారా చికిత్స అందించాల్సి ఉంటుంది. ఐదేళ్లలోపు పిల్లలకు లెగ్ బ్రేసెస్ (పట్టీలు) వాడాల్సి రావచ్చు. అయితే చాలా మంది పిల్లల్లో ఎలాంటి చికిత్సా లేకుండానే పరిస్థితి చక్కబడుతుంది. ఇక చాలా తక్కువ మందిలో మాత్రం శస్త్రచికిత్స అవసరం పడవచ్చు.

ఈ సమస్యలకు కారణాలు :
● శరీర ఆకృతిలో పుట్టుకతో వచ్చే లోపాలు ● రికెట్స్ వంటి వ్యాధులు (విటమిన్–డి లేదా క్యాల్షియం లోపంతో పాటు కిడ్నీ సంబంధిత కారణాలతో) ● ఇన్ఫెక్షన్ రావడం ● ఫ్రాక్చర్ కావడం ● మోకాళ్ల వద్ద పెరుగుదల ఆగిపోవడం ● ఊబకాయం ● అరుదుగా కణుతులు.



డాక్టర్ వెంకట్ రామ్ త్యాలపల్లి,
పీడియాట్రిక్ ఆర్థోపెడిషియన్ అండ్ ఇలిజారోవ్ స్పెషలిస్ట్, రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్స్, బంజారాహిల్స్, హైదరాబాద్
కాంటాక్ట్ నంబర్: 8882 046 046
www.rainbowhospitals.in

స్పోర్ట్స్



ఇండియన్ వెల్స్ మాస్టర్స్ టోర్నీ ఫైనల్లో బోపన్న జోడీ

ఈ ఏడాది తన అద్భుతమైన ఫామ్ కొనసాగిస్తూ భారత డబుల్స్ టెన్నిస్ స్టార్ రోహన్ బోపన్న మూడో టోర్నీలో ఫైనల్లోకి దూసుకెళ్లాడు. కాలిఫోర్నియాలో జరుగుతున్న ఇండియన్ వెల్స్ ఓపెన్ ఏటీపీ మాస్టర్స్-1000 టోర్నీలో బోపన్న-మాథ్యూ ఎబ్డెన్ (ఆస్ట్రేలియా) ద్వయం టైటిల్ పోరుకు అర్హత సాధించింది. సెమీఫైనల్లో బోపన్న-ఎబ్డెన్ జోడీ 7-6 (8/6), 7-6 (7/2)తో జాన్ ఇస్నెర్-జాక్ సాక్ (అమెరికా) ద్వయంపై గెలుపొందింది. గంటా 38 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో బోపన్న-ఎబ్డెన్ తమ సర్వీస్‌లో తొమ్మిదిసార్లు బ్రేక్ పాయింట్లు కాపాడుకోవడం విశేషం. ఇటీవల దోహా ఓపెన్‌లో బోపన్న-ఎబ్డెన్ జంట టైటిల్ సాధించగా... రోటర్‌డామ్ ఓపెన్‌లో రన్నరప్ ట్రోఫీతో సరిపెట్టుకుంది. బెంగళూరుకు చెందిన 43 ఏళ్ల బోపన్న ఇప్పటి వరకు కెరీర్‌లో 55 టోర్నీల్లో ఫైనల్‌కు చేరగా...23 టోర్నీల్లో టైటిల్స్ నెగ్గి, 32 టోర్నీల్లో రన్నరప్‌గా నిలిచాడు.

గాయత్రి-ట్రెసా జోడీ ఓటమి



బర్మింగ్‌హామ్: ఆల్ ఇంగ్లండ్ ఓపెన్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ టోర్నమెంట్‌లో భారత పోరాటం ముగిసింది. మహిళల డబుల్స్‌లో పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ జోడీ వరుసగా రెండో ఏడాది సెమీఫైనల్లో నిష్క్రమించింది. శనివారం జరిగిన సెమీఫైనల్లో గాయత్రి-ట్రెసా జాలీ జంట 10-21, 10-21తో బేక్ నా హా-లీ సో హీ (దక్షిణ కొరియా) ద్వయం చేతిలో ఓడిపోయింది. 'ఈ మ్యాచ్‌తో చాలా విషయాలు నేర్చుకున్నాం. ప్రత్యర్థి జోడీ ఒక్క షటిల్ కూడా వదలకుండా ఆడగా... మేము కాస్త ఒత్తిడికి గురయ్యాం' అని గాయత్రి వ్యాఖ్యానించింది. సెమీస్‌లో ఓడిన గాయత్రి-ట్రెసా జాలీలకు 17,500 డాలర్ల (రూ. 14 లక్షల 44 వేలు) ప్రైజ్‌మనీతోపాటు 8,400 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

భారత బాక్సర్ల జోరు



నీతూ



మంజు

న్యూఢిల్లీ: ప్రపంచ సీనియర్ మహిళల బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో భారత బాక్సర్ల విజయపరంపర కొనసాగుతోంది. శనివారం బరిలోకి దిగిన ముగ్గురు భారత బాక్సర్లు నీతూ (48 కేజీలు), మంజు బంబోరియా (66 కేజీలు), ప్రీతి (54 కేజీలు) తమ ప్రత్యర్థులను ఓడించి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టారు. కామన్వెల్త్ గేమ్స్ స్వర్ణ పతక విజేత నీతూ కొరియా బాక్సర్ డోయోన్ కాంగ్‌ను ఓడించగా... ప్రీతి 4-3తో లాక్రామియోరా పెరిజోచ్ (రొమేనియా)పై, మంజు 5-0తో కారా వెరెరావ్ (న్యూజిలాండ్)పై విజయం సాధించారు.

పెరెజ్‌కు 'పోల్ పొజిషన్'

జిద్దా: సౌదీ అరేబియా గ్రాండ్‌ప్రి ఫార్ములావన్ ప్రధాన రేసును రెడ్‌బుల్ జట్టు డ్రైవర్ సెర్జియో పెరెజ్ 'పోల్ పొజిషన్'తో ప్రారంభిస్తాడు. శనివారం జరిగిన క్వాలిఫయింగ్ సెషన్‌లో పెరెజ్ అందరికంటే వేగంగా ల్యాప్‌ను పూర్తి చేశాడు. ఫెర్నాండో అలోన్సో (ఆస్టిన్ మార్టిన్) రెండో స్థానం నుంచి... జార్జి రసెల్ (మెర్సిడెస్) మూడో స్థానం నుంచి రేసును మొదలుపెడతారు.

వైజాగ్‌లో సిరీస్ సాధిస్తారా!

- నేడు ఆస్ట్రేలియాతో భారత్ రెండో వన్డే
- బరిలో రోహిత్ శర్మ
- మ్యాచ్ రోజున భారీ వర్షసూచన!
- మధ్యాహ్నం గం. 1:30 నుంచి స్టార్ స్పోర్ట్స్‌లో ప్రత్యక్ష ప్రసారం





రోహిత్

సాక్షి, విశాఖపట్నం: ఆస్ట్రేలియాను టెస్టు సిరీస్‌లో ఓడించిన భారత జట్టు ఇప్పుడు వన్డే సిరీస్‌లో కూడా పడగొట్టేందుకు మరో మ్యాచ్ దూరంలో ఉంది. ఇరు జట్ల నేడు విశాఖపట్నంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో రెండో వన్డే జరుగుతుంది. ఈ పోరులో గెలిస్తే సిరీస్ భారత్ ఖాతాలో చేరుతుంది. మరోవైపు సిరీస్‌ను సజీవంగా ఉంచేందుకు ఆసీస్‌కు ఈ మ్యాచ్‌లో గెలవడం తప్పనిసరి. వ్యక్తిగత కారణాలతో తొలి వన్డే నుంచి తప్పుకున్న రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ ఈ మ్యాచ్‌లో సారథిగా బాధ్యతలు తీసుకుంటాడు.

మూడో స్పిన్నర్‌కు చోటు...

తొలి వన్డేలో భారత పేసర్లు షమీ, సిరాజ్ చక్కగా రాణించారు. స్పిన్ విభాగంలో జడేజా రాణించగా, కుల్దీప్ మాత్రమే కొన్ని పరుగులిచ్చాడు. అయితే ముంబైతో పోలిస్తే వైజాగ్ పిచ్ స్పిన్‌కు మరింత అనుకూలంగా ఉండటంతో రెండో రెగ్యులర్ స్పిన్నర్ ఉంటే బాగుంటుందని టీమ్ మేనేజ్‌మెంట్ భావిస్తోంది. అదే జరిగితే శార్దుల్ ఠాకూర్ స్థానంలో వాషింగ్టన్ సుందర్‌కు అవకాశం దక్కవచ్చు. మూడో పేసర్ పాత్రను హార్దిక్ సమర్థంగా నిర్వహిస్తుండటంతో శార్దుల్ అవసరం ఇప్పుడు జట్టుకు కనిపించడం లేదు. బ్యాటింగ్‌లో ఊహించినట్లుగానే మిడిలార్డర్‌లో శ్రేయస్ లేని లోటు కనిపిస్తోంది. సూర్యకుమార్ మరోసారి వన్డేల్లో అవకాశాన్ని వృథా చేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లోనైనా ఆడకపోతే అతను వన్డే కెరీర్ ఇబ్బందుల్లో పడటం ఖాయం. రోహిత్ రాకతో ఓపెనింగ్‌లో జట్టు బలం పెరిగింది. గత మ్యాచ్‌లో విఫలమైన కోహ్లి తన స్థాయికి తగ్గట్లు ఆడితే భారీ స్కోరు ఖాయం.

వార్నర్ ఆడితే...

మరోవైపు ఆస్ట్రేలియా ఈ మ్యాచ్‌లో కచ్చితంగా గెలవాల్సిన స్థితిలో బరిలోకి దిగుతోంది. అయితే ఆ జట్టు బ్యాటింగ్ బలహీనత తొలి వన్డేలో స్పష్టంగా కనిపించింది. గాయం నుంచి కోలుకున్న వార్నర్ ఆడితే జట్టులో ఎవరిని పక్కన పెడతారనేది ఆసక్తికరం. పైగా బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు జరుగుతాయి. కీపర్ ఇన్‌గ్లిస్ స్థానంలో క్యారీ వస్తాడు. హెడ్, లబుషేన్ రాణించడం కీలకం. అయితే అన్నింటికి మించి స్టీవ్ స్మిత్ ఫామ్ ఆసీస్‌ను ఆందోళన పరుస్తోంది. భారత్‌లో అడుగు పెట్టినప్పటి నుంచి అతను కనీసం ఒక్క అర్ధ సెంచరీ కూడా చేయలేకపోయాడు. ఇప్పటికైనా అతను ఆ లోటును తీర్చుకుంటాడా చూడాలి. స్టార్క్ తన బౌలింగ్ పదును భారత్‌కు చూపించగా... తొలి వన్డేలో ఒక బౌలర్‌ను తక్కువగా ఆడించి ఇబ్బంది పడిన కంగారూలు ఈసారి ఎలా వ్యూహం మారుస్తారో చూడాలి.

వాన గండం...

విశాఖ పిచ్ మొదటి నుంచి బ్యాటింగ్‌కు బాగా అనుకూలం. దాదాపు అన్ని మ్యాచ్‌లలో భారీ స్కోర్లు నమోదయ్యాయి. ఈసారి కూడా అలాంటి పిచ్ ఎదురు కావచ్చు. అయితే వర్షం ఆటకు ఇబ్బందిగా మారవచ్చని తెలుస్తోంది. స్థానిక వాతావరణ సూచన ప్రకారం ఆదివారం వాన పడే అవకాశం చాలా ఎక్కువగా ఉంది.

తుది జట్లు (అంచనా)

భారత్: రోహిత్ (కెప్టెన్), గిల్, కోహ్లి, సూర్యకుమార్, రాహుల్, పాండ్యా, జడేజా, సుందర్, కుల్దీప్, షమీ, సిరాజ్. ఆస్ట్రేలియా: స్మిత్ (కెప్టెన్), మార్ష్, హెడ్, లబుషేన్, క్యారీ, గ్రీన్, మ్యాక్స్‌వెల్, స్టొయినిస్, అబాట్, స్టార్క్, జంపా.

7 విశాఖపట్నంలో భారత్ 9 వన్డేలు ఆడగా...7 గెలిచింది. ఒక మ్యాచ్‌లో ఓడిపోగా, మరో మ్యాచ్ 'టై'గా ముగిసింది. ఈ వేదికపై ఆడిన ఆరు వన్డేల్లో కోహ్లి 118, 117, 99, 65, 157 నాటౌట్, 0 స్కోర్లు నమోదు చేశాడు.

సూపర్ సోఫీ...

- 36 బంతుల్లో 9 ఫోర్లు, 8 సిక్స్‌లతో 99
- 189 పరుగుల లక్ష్యాన్ని 15.3 ఓవర్లలో ఛేదించిన బెంగళూరు



సోఫీ డివైన్

ముంబై: మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) టి20 క్రికెట్ టోర్నీలో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్టు ఫామ్‌లోకి వచ్చింది. ఆడిన తొలి ఐదు మ్యాచ్‌ల్లో ఓడిపోయిన బెంగళూరు జట్టు వరుసగా రెండో విజయం అందుకుంది. గుజరాత్ జెయింట్స్‌తో శనివారం జరిగిన మ్యాచ్‌లో స్మృతి మంధాన సారథ్యంలోని బెంగళూరు 8 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. గుజరాత్ జెయింట్స్ నిర్దేశించిన 189 పరుగుల లక్ష్యాన్ని బెంగళూరు 15.3 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి ఛేదించింది. మహిళల ఫ్రాంచైజీ క్రికెట్‌లో ఇదే అత్యధిక ఛేదన కావడం విశేషం. బెంగళూరుకు ఆడుతున్న న్యూజిలాండ్ క్రికెటర్ సోఫీ డివైన్ (36 బంతుల్లో 99; 9 ఫోర్లు, 8 సిక్స్‌లు) మెరుపు ఇన్నింగ్స్ ఆడింది. కేవలం పరుగు తేడాతో సెంచరీని కోల్పోయింది. స్మృతి (31 బంతుల్లో 37; 5 ఫోర్లు, 1 సిక్స్), సోఫీ తొలి వికెట్‌కు 9.2 ఓవర్లలో 125 పరుగులు జోడించడం విశేషం. సోఫీ అవుటయ్యాక ఎలీస్ పెరీ (12 బంతుల్లో 19 నాటౌట్; 3 ఫోర్లు), హీథెర్ నైట్ (15 బంతుల్లో 22 నాటౌట్; 4 ఫోర్లు) దూకుడు కొనసాగిస్తూ బెంగళూరు జట్టును విజయ తీరానికి చేర్చారు. అంతకుముందు గుజరాత్ జెయింట్స్ 20 ఓవర్లలో 4 వికెట్లకు 188 పరుగులు చేసింది. లౌరా వోల్వార్ట్ (42 బంతుల్లో 68; 9 ఫోర్లు, 2 సిక్స్‌లు), యాష్లే గార్డ్‌నర్ (26 బంతుల్లో 41; 6 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు.

ముంబై ఇండియన్స్‌కు తొలి ఓటమి

ఆడిన ఐదు మ్యాచ్‌ల్లో గెలిచి అజేయంగా ఉన్న ముంబై ఇండియన్స్‌కు తొలి ఓటమి ఎదురైంది. శనివారం జరిగిన మ్యాచ్‌లో యూపీ వారియర్స్ ఐదు వికెట్ల తేడాతో ముంబై జట్టును ఓడించింది. తొలుత ముంబై జట్టు 20 ఓవర్లలో 127 పరుగులకు ఆలౌటైంది. హేలీ మాథ్యూస్ (35; 1 ఫోర్, 3 సిక్స్‌లు), ఇసీ వాంగ్ (32; 4 ఫోర్లు, 1 సిక్స్), హర్మన్‌ప్రీత్ కౌర్ (25; 3 ఫోర్లు) మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. యూపీ బౌలర్లలో సోఫీ ఎకిల్‌స్టోన్ (3/15), రాజేశ్వరి (2/16), దీప్తి శర్మ (2/35) రాణించారు. అనంతరం యూపీ వారియర్స్ 19.3 ఓవర్లలో 5 వికెట్లకు 129 పరుగులు చేసి గెలిచింది. తాలియా మెక్‌గ్రాత్ (38; 6 ఫోర్లు, 1 సిక్స్), గ్రేస్ హారిస్ (39; 7 ఫోర్లు) మెరిపించగా... 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' దీప్తి శర్మ (13 నాటౌట్; 1 ఫోర్), సోఫీ ఎకిల్‌స్టోన్ (16 నాటౌట్; 1 ఫోర్, 1 సిక్స్) యూపీ జట్టు విజయాన్ని ఖాయం చేశారు.

విలియమ్సన్, నికోల్స్ 'డబుల్' సెంచరీలు



విలియమ్సన్



నికోల్స్

వెల్లింగ్టన్: న్యూజిలాండ్ క్రికెటర్లు కేన్ విలియమ్సన్, హెన్రీ నికోల్స్ ఆ దేశం తరఫున అరుదైన ఘనత సాధించారు. ఒకే ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీలు సాధించిన తొలి కివీస్ ద్వయంగా గుర్తింపు పొందారు. వీరిద్దరి జోరుతో శ్రీలంకతో జరుగుతున్న రెండో టెస్టులో న్యూజిలాండ్ తమ తొలి ఇన్నింగ్స్‌ను 4 వికెట్ల నష్టానికి 580 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. కేన్ విలియమ్సన్ (296 బంతుల్లో 215; 23 ఫోర్లు, 2 సిక్స్‌లు), హెన్రీ నికోల్స్ (240 బంతుల్లో 200 నాటౌట్; 15 ఫోర్లు, 4 సిక్స్‌లు) ద్విశతకాలతో చెలరేగారు. మూడో వికెట్‌కు 363 పరుగులు జోడించిన వీరిద్దరు ఈ క్రమంలో పలు కొత్త రికార్డులు నమోదు చేశారు. టెస్టుల్లో 8 వేల పరుగులు పూర్తి చేసుకున్న విలియమ్సన్... ఈ మైలురాయిని దాటిన తొలి కివీస్ బ్యాటర్‌గా నిలవడంతో పాటు అన్ని ఫార్మాట్‌లలో కలిపి ఆ దేశం తరఫున అత్యధిక సెంచరీలు (41) సాధించిన ఆటగాడిగా కూడా నిలిచాడు. అనంతరం శ్రీలంక రెండో రోజు ఆట ముగిసే సమయానికి తమ తొలి ఇన్నింగ్స్‌లో 2 వికెట్లు కోల్పోయి 26 పరుగులు చేసింది.

ఐఎస్‌ఎల్ విజేత ఏటీకే మోహన్ బగాన్



గోవా: ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్‌ఎల్) టైటిల్‌ను ఏటీకే మోహన్ బగాన్ (కోల్‌కతా) ఫుట్‌బాల్ క్లబ్ తొలిసారి సొంతం చేసుకుంది. ఫైనల్లో ఏటీకే మోహన్ బగాన్ 'పెనాల్టీ షూటౌట్'లో 4-3తో బెంగళూరు ఎఫ్‌సీ జట్టును ఓడించింది. నిర్ణీత సమయం వరకు రెండు జట్లు 2-2తో సమంగా నిలిచాయి. అదనపు సమయంలోనూ స్కోరు సమంగా ఉంది. దాంతో విజేతను నిర్ణయించడానికి 'షూటౌట్' అనివార్యమైంది. 'షూటౌట్'లో మోహన్ బగాన్ తరఫున వరుసగా పెట్రాటోస్, లిస్టన్, కియాన్, మాన్వీర్ గోల్స్ చేశారు. బెంగళూరు తరఫున అలన్ కోస్టా, రాయ్ కృష్ణ, సునీల్ ఛెత్రి సఫలంకాగా... రమిరెస్, పెరెజ్ విఫలమయ్యారు.

సినిమా

యాక్షన్ ట్రైన్

తెరపై విలన్‌ని హీరో రఫ్ఫాడిస్తుంటే ప్రేక్షకులకు దక్కే కిక్కే వేరు. అందుకే యాక్షన్ సీన్స్‌ని ప్రత్యేకంగా డిజైన్ చేస్తుంటారు. ఇప్పుడు కొన్ని సినిమాల కోసం ట్రైన్‌లో ఫైట్ సీన్స్ డిజైన్ చేస్తున్నారు. ట్రైన్‌లో రిస్కీ యాక్షన్ సీన్స్ చూపించనున్న ఆ చిత్రాల గురించి తెలుసుకుందాం.



● కమల్ హాసన్



● రామ్‌చరణ్

ట్రైన్‌లో భారతీయుడు

దర్శకుడిగా శంకర్ పరిచయమైన తొలి సినిమా 'జెంటిల్‌మేన్'. ఈ సూపర్‌డూపర్ హిట్ ఫిల్మ్‌లో యాక్షన్ కింగ్ అర్జున్ హీరోగా నటించారు. ఈ సినిమా ప్రారంభంలోనే ఓ ట్రైన్ యాక్షన్ సీక్వెన్స్ ఉంటుంది. ఆసక్తికర విషయం ఏంటంటే... శంకర్ దర్శకత్వం వహించిన ఆ తర్వాతి చిత్రాల్లో రజనీకాంత్ 'రోబో', విక్రమ్ 'ఐ' (తెలుగులో 'మనోహరుడు') వంటి వాటిలో భారీ యాక్షన్ సీక్వెన్స్‌లు ఉన్నాయి. ఇప్పుడు మరోసారి ట్రైన్ యాక్షన్ సీక్వెన్సెస్‌పై స్పెషల్ ఫోకస్ పెట్టారు శంకర్. 1996లో హీరో కమల్‌హాసన్, దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో రూపొందిన 'ఇండియన్' (తెలుగులో 'భారతీయుడు') సినిమా బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. దాదాపు పాతికేళ్ల తర్వాత కమల్, శంకర్ కాంబోలోనే 'ఇండియన్'కు సీక్వెల్‌గా 'ఇండియన్ 2' తెరకెక్కుతోంది. ఈ సినిమా తాజా షెడ్యూల్ సౌత్ ఆఫ్రికాలో జరగనుంది. అక్కడ దాదాపు రెండు వారాలపాటు షూటింగ్‌ని ప్లాన్ చేశారు. ఈ షెడ్యూల్‌లోనే ఓ భారీ ట్రైన్ యాక్షన్ సీక్వెన్స్‌ను ప్లాన్ చేశారట శంకర్. ఫారిన్ ఫైటర్స్, ఫారిన్ యాక్షన్ మాస్టర్స్ ఈ ఫైట్‌ను డిజైన్ చేయనున్నట్లు సమాచారం. 'ఇండియన్ 2'లో ఉన్న మేజర్ హైలైట్స్‌లో ఇదొకటనే టాక్ కోలీవుడ్‌లో వినిపిస్తోంది.

పది కోట్ల ఫైట్

ఒకవైపు కమల్‌హాసన్‌తో 'ఇండియన్ 2' సినిమా చేస్తూనే మరోవైపు రామ్‌చరణ్‌తో 'సీఈవో' (ప్రచారంలో ఉన్న టైటిల్) సినిమా చేస్తున్నారు శంకర్. ఈ సినిమా షూటింగ్‌ని యాక్షన్ సీన్‌తోనే ఆరంభించారు. భారీ స్థాయిలో ఓ ట్రైన్ యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్రీకరించారు దర్శకుడు శంకర్. ఈ యాక్షన్ సీక్వెన్స్‌లో వందమందికి పైగా ఫైటర్స్ పాల్గొన్నారని, ఈ ఫైట్ ఖర్చు రూ. పది కోట్లు పైనే అనే టాక్ వినిపిస్తోంది. మరి.. ఈ ఫైట్ ఏ విధంగా ఉంటుందనేది తెలియాలంటే వచ్చే ఏడాది వరకూ ఆగాల్సిందే. ఎందుకంటే ఈ సినిమాను వచ్చే ఏడాది రిలీజ్ చేయాలనుకుంటున్నారు. ఈ నెల 27న రామ్‌చరణ్ బర్త్ డే. ఈ సందర్భంగా ఈ సినిమా టైటిల్, రిలీజ్ డేట్‌పై అధికారిక ప్రకటన వెల్లడయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం ఈ చిత్రం కోసం రామ్‌చరణ్ పాల్గొనగా ఓ పాట చిత్రీకరణ జరుగుతోంది. ఈ పాటకు ప్రభుదేవా కొరియోగ్రాఫర్.



● రవితేజ

నాగేశ్వరరావు దోపిడీ

స్టువర్టుపురం దొంగగా పేరు గాంచిన టైగర్ నాగేశ్వరరావు జీవితం ఆధారంగా రూపొందుతున్న చిత్రం 'టైగర్ నాగేశ్వరరావు'. రవితేజ టైటిల్ రోల్ చేస్తున్నారు. ఈ సినిమా ప్రీ లుక్‌లో రవితేజ రైలు పట్టాలపై ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. కథ రీత్యా ట్రైన్‌లో నాగేశ్వరరావు దోపిడీ చేసే సీన్ అట అది. ట్రైన్‌లో చిన్నపాటి యాక్షన్ టచ్ కూడా ఉంటుందట. వంశీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఈ ఏడాదే విడుదల కానుంది.

బొగ్గు దొంగ

తెలంగాణలోని సింగరేణి బొగ్గు గనుల సమీపంలో గల ఓ కల్పిత గ్రామంలో జరిగే కథగా రూపొందిన చిత్రం 'దసరా'. ఇందులో మద్యానికి బానిస అయి, బొగ్గు దొంగతనం చేసే ధరణి పాత్రలో కనిపిస్తారట నాని. ఇటీవల విడుదలైన 'దసరా' ట్రైలర్‌లో బొగ్గు ఉన్న గూడ్స్ ట్రైన్‌పై నాని ఉన్న సీన్ కనిపిస్తుంది. ఇది ట్రైన్ యాక్షన్ సీక్వెన్స్ అని టాక్. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈ నెల 30న విడుదల కానుంది.

లోకల్ ట్రైన్‌లో ఏజెంట్

లోకల్ ట్రైన్‌లో ఫైట్స్ చేశారట అక్కినేని అఖిల్. సురేందర్ రెడ్డి దర్శకత్వంలో అఖిల్ హీరోగా నటించిన స్పై యాక్షన్ ఫిల్మ్ 'ఏజెంట్'. గత ఏడాది వేసవిలో 'ఏజెంట్' షూటింగ్ హైదరాబాద్ మెట్రో రైల్‌లో జరిగింది. ట్రైన్‌లో కొన్ని కీలక సన్నివేశాలతో పాటు ఓ యాక్షన్ సీక్వెన్స్‌ను కూడా సురేందర్ రెడ్డి చిత్రీకరించారనే టాక్ తెరపైకి వచ్చింది. ఇక 'ఏజెంట్' చిత్రం ఏప్రిల్ 28న విడుదల కానుంది.



● నాని



● అఖిల్



● కల్యాణ్ రామ్

ఎనిమిది కోట్ల యాక్షన్

సూరి, విజయ్ సేతుపతి, గౌతమ్ మీనన్ ప్రధాన పాత్రల్లో వెట్రిమారన్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'విడుదలై'. రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈ చిత్రంలోని తొలి భాగం 'విడుదలై పార్ట్ 1' ఈ నెల 31న విడుదల కానుంది. ఈ చిత్రం కోసం దర్శకుడు వెట్రిమారన్ ఓ భారీ ట్రైన్ యాక్షన్ సీక్వెన్స్‌ను తీశారు. ఈ యాక్షన్ సీక్వెన్స్ ఖర్చు దాదాపు రూ. 8 కోట్లు అని సమాచారం. కాగా 'విడుదలై' రెండో భాగం విడుదలపై కూడా త్వరలోనే ఓ స్పష్టత రానుంది.



● విజయ్ సేతుపతి

డెవిల్ పోరాటం

స్వాతంత్ర్యానికి పూర్వం అంటే 1945లో బ్రిటిష్‌వాళ్ళు పరిపాలించిన మద్రాస్ ప్రెసిడెన్సీ నేపథ్యంలో జరిగే కథతో రూపొందుతున్న చిత్రం 'డెవిల్: ది బ్రిటిష్ సీక్రెట్ ఏజెంట్'. ఈ చిత్రంలో కల్యాణ్ రామ్ టైటిల్ రోల్ చేస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌లో కల్యాణ్ రామ్ ఓ ట్రైన్‌పై ఉన్నట్లు కనిపిస్తుంది. యాక్షన్ సీన్‌లో భాగంగా ఈ ట్రైన్ వస్తుందని తెలుస్తోంది. నవీన్ మేడారం దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందుతోంది.

ఈ చిత్రాలతో పాటు మరికొన్ని చిత్రాల్లో ట్రైన్ యాక్షన్ సీక్వెన్స్‌లు ఉన్నాయి.

ముహూర్తం కుదిరింది



● ఎన్టీఆర్

'జనతా గ్యారేజ్' (2016) చిత్రం తర్వాత హీరో ఎన్టీఆర్, దర్శకుడు కొరటాల శివ కాంబినేషన్‌లో మరో సినిమా తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తారు. ఎన్టీఆర్ ఆర్ట్స్ పతాకంపై నందమూరి కల్యాణ్ రామ్ సమర్పణలో మిక్కిలినేని సుధాకర్, కె. హరికృష్ణ ఈ సినిమాను నిర్మించనున్నారు. ఈ సినిమా ప్రారంభోత్సవాన్ని ఈ నెల 23న జరపనున్నట్లు శనివారం చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ప్రస్తుతం ఈ సినిమా కోసం హైదరాబాద్ శివార్లలో పోర్టు సెట్‌ను రూపొందిస్తున్నారు. కాగా ఈ సినిమాను వచ్చే ఏడాది ఏప్రిల్ 5న రిలీజ్ చేయనున్నట్లు చిత్ర యూనిట్ ఆల్రెడీ ప్రకటించిన సంగతి తెలిసిందే.

ఆ ఆలోచన లేదు

- నాని



● దీక్షిత్ శెట్టి, శ్రీకాంత్ ఓదెల, కీర్తీ సురేశ్, నాని, సుధాకర్

''దసరా' కోసం ప్రాణం పెట్టి చేశాను. ఈ సినిమా తర్వాత నా కెరీర్ ఏ స్థాయిలో ఉంటుందనేది దేవుడికి వదిలేస్తున్నా. ఫలానా ఇమేజ్‌ని కాపాడుకోవాలనే ఆలోచన నాకెప్పుడూ లేదు. నా మనసుకు నచ్చిన సినిమాలు చేసుకుంటూ వెళుతున్నా'' అని హీరో నాని అన్నారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో నాని, కీర్తీ సురేశ్ జంటగా నటించిన చిత్రం 'దసరా'. సుధాకర్ చెరుకూరి నిర్మించిన ఈ సినిమా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ నెల 30న విడుదలకానుంది. ఈ సందర్భంగా జరిగిన ప్రెస్‌మీట్‌లో నాని మాట్లాడుతూ– ''డైరెక్టర్ శ్రీకాంత్‌కు తెలిసిన ప్రపంచమే 'దసరా' సినిమా. మాకు కొత్త ప్రపంచాన్ని చూపించాడు. తెలంగాణలోని వీర్లపల్లి ప్రాంతమంతా సెలబ్రేట్ చేసుకునే చిత్రమిది. దేశమంతా మా 'దసరా' విడుదల కోసం ఎదురు చూస్తోందని ప్రమోషన్ టూర్‌లో మాకు అర్థమయింది. సుధాకర్‌గారికి ఈ సినిమాతో రివార్డులు, అవార్డులు మొదలవుతాయని భావిస్తున్నాను'' అన్నారు. ''నానీగారితో 'దసరా' తీసేందుకు మూడేళ్లు ఎదురు చూశాం'' అన్నారు సుధాకర్ చెరుకూరి. ''ఈ మూవీని అందరూ ఎంజాయ్ చేస్తారు'' అన్నారు శ్రీకాంత్ ఓదెల. నటీనటులు ఝాన్సీ, నాగబాబు మాట్లాడారు.


అప్పుడు నచ్చిన సినిమా తీయొచ్చు

- నిర్మాత రాజేష్ దండా



''డిస్ట్రిబ్యూటర్‌గా ప్రయాణం మొదలు పెట్టి, ఆ తర్వాత నిర్మాతగా మారాను. నా వరకు నిర్మాతగానే బావుంది. మనకి నచ్చిన కథతో సినిమా నిర్మించామనే సంతృప్తి ఉంటుంది'' అన్నారు రాజేష్ దండా. సందీప్ కిషన్ హీరోగా వీఐ ఆనంద్ దర్శకత్వంలో 'ఊరు పేరు భైరవకోన', శ్రీవిష్ణు హీరోగా రామ్ అబ్బరాజు దర్శకత్వంలో 'సామజవరగమన' చిత్రాలను అనిల్ సుంకర సమర్పణలో నిర్మించారు రాజేష్ దండా. ఈ రెండు చిత్రాల గురించి రాజేష్ దండా మాట్లాడుతూ– ''స్వామి రారా'తో పాటు దాదాపు 80 చిత్రాలు పంపిణీ చేశాను. 'కేరాఫ్ సూర్య, ఒక్క క్షణం, నాంది' చిత్రాలకి కో ప్రొడ్యూసర్‌గా చేశాను. 'టైగర్' సినిమా నుంచి సందీప్ కిషన్, వీఐ ఆనంద్‌లతో ఉన్న పరిచయంతో హాస్య మూవీస్ బ్యానర్‌ని ప్రారంభించాను. ముందు 'ఊరు పేరు భైరవకోన' ప్రారంభించినా, 'ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం' ఫస్ట్ విడుదలైంది. 'సామజవరగమన' చిత్రాన్ని ఈ వేసవిలో, 'ఊరు పేరు భైరవకోన' చిత్రాన్ని జులై లేదా ఆగస్టులో రిలీజ్‌కు ప్లాన్ చేస్తున్నాం. అలాగే సుబ్బు దర్శకత్వంలో 'అల్లరి' నరేశ్‌తో నిర్మించనున్న మరో సినిమాను ఆగస్టులో ప్రారంభిస్తాం. శ్రీవిష్ణుతో మరో సినిమా చర్చల దశలో ఉంది. సాయిధరమ్ తేజ్‌తో విజయ్ కనకమేడల దర్శకత్వంలో ఓ సినిమా చేయాలనే ప్లాన్ ఉంది'' అన్నారు.

లవర్ బాయ్‌గా...



● సుశాంత్

చిరంజీవి హీరోగా మెహర్ రమేశ్ దర్శకత్వం వహిస్తున్న 'భోళా శంకర్' చిత్రంలో ప్రత్యేక పాత్ర చేస్తున్నారు సుశాంత్. శనివారం సుశాంత్ పుట్టినరోజు సందర్భంగా ఈ విషయాన్ని ప్రకటించి, పోస్టర్‌ని రిలీజ్ చేశారు. క్రియేటివ్ కమర్షియల్స్‌తో కలిసి ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై రామబ్రహ్మం సుంకర ఈ సినిమా నిర్మిస్తున్నారు. ''యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న చిత్రం 'భోళా శంకర్'. ఇందులో సుశాంత్‌ది లవర్‌బాయ్ తరహా పాత్ర'' అని చిత్రయూనిట్ పేర్కొంది.

బుల్.. బుల్...



● సప్తగిరి, గోపీచంద్

వీజే సన్నీ, సప్తగిరి హీరోలుగా, నక్షత్ర, అక్సాఖాన్ హీరోయిన్లుగా నటించిన చిత్రం 'అన్‌స్టాపబుల్'. డైమండ్ రత్నబాబు దర్శకత్వంలో రజిత్ రావు నిర్మించారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించిన ఈ చిత్రంలోని 'బుల్ బుల్ అన్‌స్టాపబుల్..' అనే తొలి పాటని హీరో గోపీచంద్ విడుదల చేశారు. కాసర్ల శ్యామ్ సాహిత్యం అందించిన ఈ పాటని రాహుల్ సిప్లిగంజ్‌తో కలిసి భీమ్స్ పాడారు. ''ఈ పాటలో సన్నీ, సప్తగిరి మాస్ మూమెంట్స్ ఆకట్టుకుంటాయి'' అని చిత్రయూనిట్ తెలిపింది.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



యాదవ/M.Tech /C.Govt.Asst Executive Engineer (ONGC)/ 1 Lakh/ PM/ 5'8"ఎత్తు/28 సం.ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 8008965895 [HA-10383]

మాల క్రిస్టియన్ / M.Tech / C.Govt. Mechanical Engineer (రైల్వే)/70,000/-PM/5'8"ఎత్తు/28 సం.ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9866034870 [HA-10383]

మాల హిందూ/M.Tech / C.Govt. Scientist (DRDO) / 80,000/-PM / 5'8" ఎత్తు/28 సం.ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9866034870 [HA-10383]

వడ్డెర/ విడోయర్/36' 5'6/ Business/ 40,000/- P/M/ పిల్లలు ఉన్న వరునికి తగిన సాంప్రదాయ వధువు కావలెను. కులప్రసక్తి లేదు. Ph: 9908125689 [HA-10756]

ఫ్రీ రిజిస్ట్రేషన్: 1వ, 2వ, లేట్ మ్యారేజ్ వధువులు కావలెను. అన్ని కులాల (OC,BC,SC,ST మైనారిటీ) వారు సంప్ర/ వాట్సాప్ నెం. 7207211109/ 8919607701. వివరాలు సెండ్ చేయండి. సంబంధాలు ఫాస్ట్‌గా చూడబడును. [HA-1036]

వడ్డెర/కట్నం ప్రసక్తి లేదు / B.Tech / C. Govt. బ్యాంక్ మేనేజర్/SBI/80,000/-PM /5'10"ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి తగిన వధువు కావలెను. Ph: 8341650195 [HA-13910]

హిందూ మాల/కట్నం ప్రసక్తి లేదు / B.Tech (EEE)/ Govt.AE/ఎలక్ట్రికల్ Dept.90,000/-PM/5'9"ఎత్తు/28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 6309258463 [HA-13910]

ముదిరాజ్/B.Tech /C.Govt. బ్యాంక్ Asst. మేనేజర్/SBI/80,000/-PM/ 5'10" ఎత్తు/28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 6309258463 [HA-13910]

యాదవ/కట్నం ప్రసక్తి లేదు/B.Tech/ Govt. A.E/ఇరిగేషన్ Dept/80,000/-PM/5'10" ఎత్తు /28 సం॥ల వరునికి తగిన అందమైన వధువు కావలెను. Ph: 7075953400, 7842467951 [HA-13910]

SC మాల/ ఏకైక కుమారుడు / M.Tech/ Govt.Asst.ఇంజనీర్ / TSNPDCL / 1 Lakh. PM/5'10"ఎత్తు/30 సం॥ల వరునికి అందమైన వధువు కావలెను. Ph: 8897389698 [HA-13910]

2వ పెళ్లి/ఏకైక కుమారుడు / M.Tech/ Govt. Asst. Exq.ఇంజనీర్/RWS//1 Lakh. PM/5'8"ఎత్తు/32 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 9963757612 [HA-13910]

యాదవ/M.Tech, (IT)/ C.Govt. Sr. ఇంజనీర్/ రైల్వే/ 85,000/-pm/ 5'9" ఎత్తు/ 29 సం॥ల వరునికి వధువు కావలెను. కట్నం ప్రసక్తిలేదు. Ph: 9515755529 [HA-13911]

SC మాల/M.Tech, (EEE)/ C.Govt. డిప్యూటీ మేనేజర్/SBI/ 65,000/-pm/ 5'8" ఎత్తు/ 28 సం॥ల వరునికి వధువు కావలెను. కట్నం ప్రసక్తిలేదు. Ph: 9676995093 [HA-13911]

బ్రాహ్మణ/డైవర్సీ/ 36/ 5'7"/ B.Tech, MS, H1B వీసా/USA/SWE/ 6 Lakhs pm/ వరునికి Any OC/BC వధువు కావలెను. Ph: 9701743336 [HA-13911]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: kcreddy43@gmail.com, Facebook.com/kcreddymarriagebureau

వధువు కావలెను

Reddy/Aus-Citizen/ BS/ MS/ Job/ USA/Rich Family Very Handsome Boy/1994/5'8"/150K. * Cont : K.C. Reddy-Hyd. Ph:9849321309

Reddy/B.Tech/MS/H1/USA /Now in Hyd/V.Fair/1992/5'9"/50Cr. *Cont: K.C. Reddy - Mar-Bureau- Hyd. Ph: 9849321309/9347807015

Reddy/B.Tech(NIT)/MS/MBA / USA/ 140K / 200Cr Needs Beautiful Girls USA or India. *Cont: K.C. Reddy-Hyd Ph: 9849321309/ 9347807015

Reddy/MBBS/MD / Very Handsome Boy/1995/5'10"/400Cr. * Cont: K.C. Reddy-Road No.3-B.Hills-Hyd Ph: 9849321309/ 9347807015

Reddy/MBBS/MD/1990/5'10"/500Cr /Hyd- *Cont: K.C. Reddy-Mar-Bureau-Road No.3, B.Hills-Hyd. Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/Good Business/Very Handsome Boy/B.Tech/1997/6'/100Cr. *Cont: K.C. Reddy-Mar-Bureau - Hyd- Ph: 9849321309/ 9347807015

Reddy/ MBBS/MD/Hyd/Very Handsome Boy/1995/5'10"/400Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/Divorcee/B.Tech/MBA/Job & Business/1994/5'10"/300Cr/50L/M. Rental Income. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015/9849321309

Reddy/B.Tech/IIT/MS/H1/USA/1992/ 5'11"/495K/10Cr. * Cont : K.C.Reddy-Mar-Bureau-Road No. 3-B.Bhills-Hyd. Ph:9849321309/9347807015

Reddy/USA-Doc / USA - Citizen/ MBBS/ MS (Surgeon)/Very Handsome Boy/1990/6'/50Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015

వరుడు కావలెను

Reddy/USA /Citizen/ Royal Family (Parents Docs) /USA/ BS/MS/ USA/ Richest Family/ 1999/ 5'6". *Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/ MBBS/ Most Beautiful/ 1995 /5'7"/ 10Cr * Needs Doc or Business-India or USA. *Cont: K.C. Reddy-Hyd-Ph: 9849321309

Reddy/BE/BITS PILANI/ MS/Ph.D/ Most Beautiful/ 1995/5'1"/150K. *Cont: K.C. Reddy- Hyd- Ph: 9849321309/9347807015

Reddy/MBBS/MS /Gen Sur/ Most Beautiful/Needs Doc or Business Boy. * Cont: K.C. Reddy- Hyd- Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MS/1993/5'3"/1000Cr. *IIT/B.Tech/1994/5'7"/1500Cr. *Cont: K.C. Reddy-Mar-Bureau-Road No.3-B.Hills-Hyd. Ph: 9849321309

Reddy/BBA/Most Beautiful/ 1997/ 5'4"/100Cr. *Cont: K.C. Reddy-Mar-Bureau-Road No.3-B.Hills-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/(Divorcee)Most Beautiful/ B.Tech/MS/1993/5'7"/15Cr-Most Beautiful. *Cont: K.C. Reddy - Hyd- Ph:9849321309/9347807015

Reddy/CATHOLIC/B.Tech/MS/India/1993/5'3"/Beautiful/100Cr-Hyd. *Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/USA-Doctor/Most Beautiful/1992/5'7"/50Cr. *Cont: K.C. Reddy-Marriage Bureau- Hyd- Ph: 9849321309/9347807015

Reddy/ Divorcee / B.Tech / Most Beautiful/1993/5'6"/50Cr. *Cont: K.C. Reddy-Mar-Bureau-Road No.3-B.Hills-Hyd- Ph: 9849321309/9347807015 [D-595]

CNB/మున్నూరు కాపు/29/5'11"/ MBA, LLB/ 12 Lakhs PA/ కోట్ల ప్రాపర్టీ గల వరునికి మంచి అందం, వ్యక్తిత్వం, సాంప్రదాయ వధువు కావలెను. Ph: 9247217621 [HA-13911]

సున్నీ ముస్లిం/ డైవర్సీ/ 46సం॥ 5'10' V.Fair, Software Engineer, Hyd, 25L PA. గల వరునికి. 30-40సం॥ల 1వ, 2వ, డైవర్సీ, విడో. Q: డిగ్రీ, పిల్లలు లేని వధువు కావలెను. డైరెక్ట్ : 9849909795 [HA-10384]

మాల / MBBS, MS(Ortho) / 5'8" / 28 Y / V.Fair / 10 Cr. / సొంత హాస్పిటల్ కల్గిన వరుని కొరకు (అర్జంట్)గా కావలెను. సంప్ర॥ 8106501199, 9248494810. [M-251]

క్రిస్టియన్ మాల 39, 6ft, ప్రైవేట్ జాబ్ వరుడికి వధువు కావలెను. కులం, కట్నం పట్టింపులేదు. విడోయర్స్, డైవర్సీస్, నో బ్రోకర్స్, ఓన్లీ జెన్యూన్ పర్సన్స్ కాల్ డైరెక్ట్ సెల్ : 9550913919 [Y-784357]

కాపు/60 సం॥/5'7"/M.Sc.,/గవర్నమెంట్ జాబ్ గెజిటెడ్ ఆఫీసర్ నెలకు 1,50,000/- సంపాదించు వరునకు తగిన వధువు కావలెను. బ్రోకర్లు లేరు. ✆ : 95503 95951 [R-1687]

క్రిస్టియన్ Male 34 years Govt Bank Manager అందమైన వరునికి వధువు కావలెను. No Brokers Contact No. 81790 44834, 94914 58002 [R-1697]

Cast No Bar, Yadav, Divorce, 43 Y, 5'10" height, MBBS-MS Doctor, 50L PA, Hyd. Well settled Groom should have a suitable Doctor/Engineer / Graduate Bride. 94401 24742, Email : drnani2023@gmail.com [B-975]

★

మాదిగ: రిటైర్డ్/10000/62/5.8 ఒంటరి తగిన తోడుకై 55సం. పై మాత్రమే కుల, వయస్సు ప్రసక్తి లేదు. తగిన ఆర్థిక స్థితి, ఇల్లు గల ఏ బాదరబంది లేని వధువు కావలెను. సెల్: 7993634366. [WA-6921]

రెడ్డి/34/5'8"MBA/Govt. Emp. "33/5'9"/Dip Mechanical/Old Car Showroom. "28/5'8"/ BE/ SWE/Hyd. "39/5'8"/రేడియాలజిస్ట్/PG MIT. "46/ 5'5"/ Asst.Professor/Hyd. హైదరాబాద్‌లో పనిచేయు అబ్బాయిలకు తగిన వధువులు కావలెను. సం॥ "శుభమస్తు" HydDSNR, S.రాములు గౌడ్. Ph: 8790690309 [H-793294]

★★

పద్మశాలి, 29సం., 5'11", ఎరుపు, మేనేజర్ HDFC బ్యాంక్, 10L PA, అందమైన యువకునికి 5'3" ఎత్తు తగ్గని అందమైన యువతి కావలెను. సంప్ర॥ 93921 34606, 73828 99350. [B-786514]

BC/ కుల ప్రసక్తి లేదు / 50 yrs / B.Tech, MBA / Govt. Engineer 2 LC PM / 2 పిల్లలు ఉన్నారు / Divorce / వరునికి తగిన వధువు కావలెను.No brokers.Ph : 62810 06161 [B-1166887]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి Business, BBA, 25, 5' 10", Rich Family, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA, 30, 6' Asst Manager, 18 L P/A, 20 Crores. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 30, 5' 10", SWE, 120 K, 5 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Business, BBA, 29, 5' 8", 80 Crores, Hyd, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి BE, 26, 5' 4", SWE, 20 L P/A, 20 Crores, Hyd, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BS, 23, 5' 5", Analyst, 85 K, 25 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 28, 5' 6", Analyst, 17 L P/A, 10 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 26, 5' 5", SWE, 120 K, 1 Crore, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి UK, BE BITS, 28, 5' 10", SWE, 120 K Pounds, 5 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 24, 5' 8", Engineer, 40 Crores, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5' 8", SWE, 100 K, 7 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 29, 5' 11", 22 L P/A, 100 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, 23, 5' 5", Doctor, 60 Crores, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Citizen, BS, 28, 5' 7", Doctor, USA, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Bengaluru, BE, 26, 5' 3", Analyst, 6 L P/A, 2 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, MS, 31, 5' 7", Manager, 200 K, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818. [LETTER]


(BC) నాయిబ్రాహ్మిన్ /Rtd. ఉప MRO/65y/pm. 50వేలు, Well Settled వారికి, ఏ బాధ్యత లేని ఆంధ్రప్రాంతానికి చెందిన 50y పైబడిన (Any) B.C వధువు కావలెను. డైరెక్ట్ Ph: 911076 1160 ,8886339797 [S-1156468]

కాపు కన్వర్ట్/ 2nd మేజ్, వయస్సు 58 సం॥లు H-57" గవర్నమెంట్ గెజిటెడ్ ఆఫీసర్ నెలకు లక్షరూపాయల జీతం. వరుడికి వధువు కావలెను. కేస్ట్ నోబార్ ✆ 77949 11019 [R-1696]

యాదవ/B.Tech/C.Govt.Asst (RBI) / 55,000/-PM / 5'4"ఎత్తు /25 సం.ల అందమైన వధువుకి తగిన వరుడు కావలెను. Ph: 8008965895 [HA-10383]

మాల హిందూ/B.Tech / C.Govt. Account Officer(FCI)/50,000/-PM/ 5'4" ఎత్తు /26 సం.ల అందమైన వధువుకి తగిన వరుడు కావలెను. Ph: 9866034870 [HA-10383]

వరుడు కావలెను



No Caste Bar/1, 2వ 1 కోటి నుండి 100 కోట్ల ప్రాపర్టీ గల వధువులు కలరు, వారికి తగిన వరులు కావలెను. ఇల్లరికం OK త్వరగా చూసుకునే వారి కోసం మాత్రమే. Ph: W: 7794960803 [H-796823]

2వ పెళ్లి కుల ప్రసక్తి లేదు 37yearsM.Sc Maths Govt.టీచర్ 2 లక్షలు PM పిల్లలులేని 10 కోట్ల ఆస్తి గల తెల్లని అందమైన వెల్‌సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను. (ఇల్లరికం ఐన OK) ఫోన్: 7396213324 [H-796823]

రెండో పెళ్లి/Widow/47 / డిస్ట్రిక్ట్ సేల్స్ Tax ఆఫీసర్/ 2L pm/ Own Villa & 30 ఎ॥ ల్యాండ్స్/ కోట్ల ప్రాపర్టీ గల వెల్‌సెటిల్ వధువుకు కుల ప్రసక్తిలేని వరుడు కావలెను. Ph: 7075807800 [H-796876]

వెలమ/విడో/48/5'4"/ MBA/ బ్యాంక్ EMP (VRS), 70K pm/ Own Gold Shop/ అపార్ట్‌మెంట్, House/ 3L pm/ కోట్ల ప్రాపర్టీ గల ఏకైక వధువుకు FC/BC ఇల్లరికం వరుడు కావలెను. Ph: 9177631661 [H-796876]

రెడ్డి/విడో/ 50y/ Hyd / Own House (Rents)/ 1 పాప USA/ వెల్‌సెటిల్/ఏ బాదరబందీలేని అందమైన ఒంటరి వధువుకు FC/BC వరుడు కావలెను. Ph: 7997175138 [H-796876]

రెడ్డి/విడో/49/5'4"/ MA B.Ed/ Govt. టీచర్ (VRS)/ 50K/ Mobile & గార్మెంట్ Business / 3L pm/ కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు FC/BC వరుడు కావలెను. పిల్లలున్నా OK. Ph: 8297518729 [H-796876]

కమ్మ : విడో/49/5'5"/PG/Govt EMP VRS/60K PM/ Own Business Own Houses/ 3L PM/ 10 ఎ॥ పొలం తోటలు/ కోట్ల ప్రాపర్టీ గల ఒంటరి వధువుకు FC/BC ఇల్లరికం వరుడు కావలెను. పిల్లలున్నా OK Ph: 9542259979 [HA-10756]

పద్మశాలి: విడో/48Y/ 5'4"/ MBA/ Fassion Designer/ Family పెద్దర్ గార్మెంట్ బిజినెస్ /4L P.M/ కోట్ల ప్రాపర్టీగల అందమైన వధువుకు FC/BC ఇల్లరికం వరుడు కావలెను పిల్లలు ఉన్నా OK Ph: 9063710965 [HA-10756]

కులపట్టింపు లేదు: విడో/49Y/ 5'4"/ PG/ Govt Emp (VRS)/ Own Business Own House(Rents) 3.5L PM/ Lands కోట్ల ప్రాపర్టీగల ఒంటరి వధువుకు FC/BC ఇల్లరికం వరుడు కావలెను. Ph: 7386919413. [HA-10756]

హిందూ మాల/B.Tech / Govt. AE/ పంచాయతీరాజ్ Dept/50,000/-PM/ 5'4" ఎత్తు/24 సం॥ల అందమైన వధువుకి వరుడు కావలెను. Ph: 6309258463 [HA-13910]

ముదిరాజ్/B.Tech / C.Govt. బ్యాంక్ P.O / కెనరా బ్యాంక్/45,000/-PM/5'5" ఎత్తు/24 సం॥ల అందమైన వధువుకి వరుడు కావలెను. Ph: 6309258463 [HA-13910]

వడ్డెర/B.Sc/C.Govt.Asst.మేనేజర్/కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్/ 60,000/-PM/ 5'4"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618579861 [HA-13910]

SC మాదిగ/B.Tech/Govt.Jr.సెక్షన్ ఆఫీసర్/40,000/-PM / 5'4"ఎత్తు /26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 7032058965 [HA-13910]

2వ పెళ్లి/ 35సం॥లు / MCA చదివిన / 10 కోట్ల ఆస్తి గల బాగా స్థిరపడిన అందమైన వధువుకి వరుడు కావలెను కుల పట్టింపు లేదు (ఇల్లరికం OK పిల్లలు ఉన్నా OK) సంప్రదించండి : 7386550413 [H-793393]

కాపు/ 47సం॥/ 5'5"/కుల పట్టింపులేదు/ఫైనార్/MA. B.Ed / Gpvt. ఎంప్లాయ్ 89K (PM) వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ బిజినెస్ & సొంత ఇల్లు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) సంప్రదించండి : 8008474869 [H-793393]

క్రిస్టియన్/ (కన్వర్టెడ్) / విడో / Fair/ 5'3"/ డిగ్రీ/ సొంత బిజినెస్ /40,000/-PM/ చిన్న ఇల్లు కలిగిన వధువుకు FC/BC వరుడు కావలెను. : 9059150892 [H-793393]

FC విడో/ 60yr. Govt. రిటైర్డ్ Own House/ కల / ఒంటరి వధువుకు కుల ప్రసక్తి లేని మంచి వ్యక్తిత్వం కల వరుడు కావలెను. సంప్ర : 9948402716 [H-793393]

రజక/CA/ అకౌంటెంట్, Govt./ 40,000/-pm/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకి వరుడు కావలెను. Ph: 7075953400, 7842467951 [HA-13911]

కాపు/B.Tech/ C.Govt. బ్యాంక్ P.O/ ఇండియన్ బ్యాంక్/ 55,000/-pm/ 5'4" ఎత్తు/ 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8886512010 [HA-13911]

క్రిస్టియన్ మాదిగ/MBBS & DNB/14 Lakhs PA/ 5'4" ఎత్తు/ 33 సం॥ల Govt. డాక్టర్ వధువుకి MD/DNB/PG/MS/ Any ఎంప్లాయ్ వరుడు కావలెను. Ph: 9515755529, 9912280929 [HA-13911]

బ్రాహ్మణ/30/5'3"/ డిగ్రీ/Pvt. జాబ్/ 15,000/-pm/ అందమైన వధువుకి తగిన జాబ్/ బిజినెస్/పురోహితం వరుడు కావలెను. Ph: 9701743336 [HA-13911]

రెడ్డి/విడో/45 yrs/ 5'6"/ హైదరాబాద్, సొంత ఇల్లు, రెంట్స్, పొలాలు గల కోట్ల ఆస్తి గల రెడ్డి ఒంటరి వధువుకి వరుడు కావలెను. వాట్సప్: 9030129988 [HA-13911]

బ్రాహ్మణ/25/5'3"/ఇంటర్ "28/5'2"/B.Sc "30/5'3"/ఇంటర్ "27/5'3"/MBA వధువులకు వరులు కావలెను. జాబ్/బిజినెస్ Ok. పురోహితులకు సంబంధాలు కలవు. Ph: 7815999246 [HA-13911]

క్రిస్టియన్ మాల/ 28సం॥లు, PG, వెల్ సెటిల్, దైవ సేవకుల ఫ్యామిలీ అమ్మాయికి AP, TS నుండి క్రిస్టియన్ లో కావలె. సంప్ర : 6301972030 (క్రిస్టియన్ High క్లాస్ Matches కలవు) Office Ph: 040-35182541 [HA-10384]

Reddy/ 60సం॥/ 5'4"/ V.Fair, సొంత ఇల్లు, రెంట్స్ రెండు ఎకరాల వంట పొలం గల వధువుకు కుల పట్టింపులేని వరుడు కావలెను. సంప్ర : 9000902536. [HA-10384]

రెడ్డి/27y/5'4"/4 కోట్ల స్థిరాస్తి కలిగి తండ్రిలేని అందమైన ఏకైక వధువుకు అర్జెంటుగా వరుడు కావలెను (ఆస్తి కుల పట్టింపు లేదు) Send your Photos whatsapp 9441145961 [H-796823]

మాల Hindu/28/5'5"/B.Tech/SWE in Hyd/1 Lack PM/మంచి ఫ్యామిలీ గల వధువుకు తగిన వరుడు కావలెను. Fake Ad కాదు Genuine వాళ్ళు మాత్రమే సంప్ర: C.N.B. 8309208120 [H-796823]

OC/50y/విడో /Railway Job/5 Hotels/Rents/18 Acres Land/18 Lac Income గల వధువుకి FC/BC వరుడు కావలెను. Ph: 9989394054 [H-793295]

ఆస్తి/కుల పట్టింపు లేదు/ 56y/విడో/ 5'4"/ Govt.VRS/ 40,000/-PM /సొంత ఇల్లు/ బోర్‌వెల్ బిజినెస్/1 L/PM ఒంటరి వధువుకు వరుడు కావలెను. Ph: 9515939479 [H-793295]

రెడ్డి/విడో/ఒంటరి/52y/5'3"/ఇంటర్/డైరీఫామ్/ సొంత ఫ్లాట్ షో రూం/మంచి ఆస్తి గల వధువుకి కుల, ఆస్తి ప్రసక్తిలేని వరుడు కావలెను. (మనీ సపోర్ట్) (నో బ్రోకర్స్) Ph: 7799083500, 7386660643 [H-793295]

రెడ్డి/విడో/ 50y / 5'5"/ V.Fair/Govt(H.M)/ సొంత ఇల్లు/20 ఎకరాల పొలం/ ఏ బాదర బందీలేని ఒంటరి వధువుకు వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తి లేదు. Ph: 9492718486 [H-793295]

వేదికలు



కుల పట్టింపు లేని అన్ని కులాల వారికి 1వ/2వ/ లేట్/పెన్షనర్స్/విడో/విడోయర్ స్త్రీలకు మరియు పురుషులకు వ॥ 21-80 సం॥ పెళ్లి సంబంధాలు ఫాస్ట్‌గా కుదురుచబడును. సంప్ర : 9492081545 [H-793393]

వడ్డెర వధువు వివాహ సంబంధాలు కుదుర్చబడును. దేశ, విదేశ తక్షణ సంబంధాల కొరకు సంప్రదించండి: 9381553423 [HA-13908]

సాఫ్ట్‌వేర్, డాక్టర్స్, విద్యావంతులు, ఇండియా, విదేశీ అమ్మాయిలు, అబ్బాయిలు అన్ని కులాల వారు ఉన్నారు. మొదటి, సెకండ్, లేట్ పెళ్లి సంబంధాలు, హై ప్రొఫైల్ Matches వాళ్ళ మాత్రమే కాంటాక్ట్: 6304826162 [HA-10384]

గంగపుత్రుల పెళ్లి సంబంధాలకై (బెస్త, గూండ్ల, అగ్నికుల క్షత్రియ, వాడబలిజ, జాలరి, గంగావర్, వడ్డీలు, పల్లికాపు, నయ్యాల, పట్టపు, వన్నెకాపు) హైదరాబాద్. సెల్ : 9000541008 [H-787400]

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో అన్ని కులాల వారికి Govt, Pvt, SWE, Dr's, దేశ, విదేశ, ప్రథమ, ద్వితీయ వధూవరుల సంబంధాలకై వెంటనే సంప్ర: 9666044439 [H-796823]

Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Nikhil. Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13912]

Kamma - Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Nikhil. Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13912]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Nikhil. Ph: 7032712544/Blue Trend Matrimonial (P) Ltd. [HA-13912]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Shyam. Ph: 9949233422/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13912]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam. Ph: 9949233422/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13912]

నమో వెంకటేశాయ! డాక్టర్స్, ఇంజనీర్స్, గ్రూప్ 1& 2, అబ్రాడ్, 1,2 పెళ్ళి సంబంధాలు ఫాస్ట్‌గా చూడబడును. పూర్ణ మ్యాట్రిమోని, తిరుపతి, 7093722724. [T-454]

పద్మశాలి వెల్ఫేర్ సొసైటీ: తెనాలి (గుంటూరు జిల్లా) వారి 12వ వివాహ పరిచయ వేదిక కార్యక్రమము 23.04.2023 ఆదివారము ఉ. 9 గం.ల నుండి. 9963924665, 9849851322. [T-1781]

Registration Free. మీకు తగిన సంబంధాలు ఉంటేనే Subscription తీసుకోండి. 25 సంబంధాలు కేవలం రూ. 500/- మాత్రమే. www.jeelakarrabellam.com, 98497 44707 [G-45]

మాల, మాదిగ స్పెషల్. IAS, IPS, IFS, IRS, గ్రూప్ I, II, PG, డాక్టర్స్, బ్యాంక్ PO, Govt. ఆఫీసర్స్ USA, UK, Ph: 73969 15712 (A) [M-6986]

రజక వివాహ వేదిక (1994)/ డాక్టర్స్/ ఇంజనీర్స్/ Abroad/ USA/ UK/ B.Ed/ Govt Job సంబంధాలకై సంప్రదించండి ఫోన్: 8106303155/ 9391265304. [H-793295]

కావ్య మ్యారేజ్‌లింక్స్:1వ, 2వ లేట్ మ్యారేజెస్, డైవర్సీస్, విడోస్ విడోయర్స్, పెన్షనర్లకు అన్ని కులములవారికి త్వరగా చూపబడును. ఫోన్: 8074670989. [HA-10756]

సెకండ్ మ్యారేజ్‌లకు మాత్రమే శ్రీ బాలాజీ దుర్గ మ్యారేజ్ బ్యూరో అన్ని కులాల వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. Ph: 8555980066 / 6302543297 [H-796876]

శుభమస్తు మ్యారేజ్ బ్యూరో TM/Est: 1995, గౌడ, ఈడిగ, శెట్టి బలిజ, 1st/2nd దేశ/విదేశ సంబంధాలకై సం॥ S.రాములు గౌడ్, లింగాల కాంప్లెక్స్, DSNR, Hyd. వ్యవస్థాపకులు: స్వర్గీయ S.శారదాగౌడ్, Ph: 8790690309 [H-793278]

40 సం॥లుగా వేలాది సంబంధాలు కుదిర్చిన సంస్థ "కాకతీయ మ్యారేజెస్" రెడ్డి, కమ్మ, కాపు, ఇతర కులముల సంబంధాలకై kaakateeya.com. Ph: 9342939345, 9848134222 [HA-10348]

Mala-Madiga Christian/Hindu IAS, IPS, Doctors(PG), Bank PO's, Railways, Govt. Employees, Software (IITs & NITs). Contact : 99497 20682 [H-793651]

Thinking Marriage? List Marriage Profile-Find Perfect Match with Brides Grooms. in No Mediator, No Settlement Fee only one Time Listing Charge. WhatsApp for Registration Cell : 6304826162 [HA-10384]

★

బ్రాహ్మణ వధూవరుల స్వయంవరం (Online) 2/04/23న bhavanimatrimony, Hyd, Free Registration. Ph: 9704656103/ 9533608887 (Whatsap No.) [HA-937]

V.R.Reddy Marriage Bureau U.S.A & Local Matches Proposals For Rich Families Fast settlement. Ph: 9581725589 Email: ramana.Narsingi@gmail.com (Send Bio-data) [H-779943]

★★

క్రిస్టియన్ & హిందూ: మాల, మాదిగ మరియు (OC, BC, SC, ST) అన్ని కులముల లో క్రైస్తవ విశ్వాసుల వివాహ (1st & 2nd) సంబంధముల కొరకు సంప్ర. ✆ 80746 35739 [B-1201781]

మీ జీవితాంతం తోడుండగలిగే మీ జీవిత భాగస్వామి దూరమయ్యారని చింతించకండి. మీ జీవితంలో వెలుగులు నింపడానికై 1వ, 2వ అన్ని కులాల వివాహ సంబంధాలకు సంప్ర॥ 8341220970 [K-1232943]

Free Registration బ్రాహ్మణ మరియు అన్ని కులాల SWE Govt Doctors, MNC Matches, Late & 2nd Matches కై సంప్రదించండి: 9704656103, 9533608887 (Whatsapp). [HA-1004]

35సం॥ నుండి 45 సం॥ మధ్య వయసు గల ఒంటరి, విడోలు మరియు విడాకులు పొందిన స్త్రీ/పురుషులకు కులం, కట్నం, మతం ప్రసక్తిలేని అభ్యుదయ భావాలు కలిగిన ఆదర్శ వివాహ సంబంధాలు ఉచితముగా చూడ బడును. ఈ సేవ ప్రస్తుతం ఉన్న వివాహ వేదికల శైలికి భిన్నమైనది. కావున సంప్రదించాలనుకున్నవారు తప్పని సరిగా పై నిబంధనలు పాటించి, తమ ప్రొఫైల్ వివరాలను మా యొక్క నంబర్ 85230 53468కు వాట్సప్ మాత్రమే పంప గలరు. [O-786998]

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి పెళ్ళిచూపులు

నిజామాబాద్	:99122 20764	తిరుపతి	:99122 20586	తాడేపల్లిగూడెం	:99122 20558
కరీంనగర్	:9705933396	కడప	:99516 02932	రాజమండ్రి	:99122 20358
వరంగల్	:99516 02872	అనంతపూర్	:99122 20718	విజయవాడ	:9912225442
నల్గొండ	:95055 08382	కర్నూల్	:9010825556	గుంటూరు	:99122 20349
మహబూబ్‌నగర్	:99516 02829	శ్రీకాకుళం	:99122 20343	ఒంగోలు	:99122 25431
ఖమ్మం	:99516 02868	విశాఖపట్నం	:99122 20550	నెల్లూరు	:99516 02861

Combined : 1800/- for 4 Lines 485/- Extra Line | Andhra Pradesh: 1350/- for 4 Lines (Incl. Hyd) 375/- Extra Line
Telangana : 1100/- for 4 Lines (Incl. Hyd) 300/- Extra Line | * Color 25% Extra
గమనిక : ఇకపై మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం.

3+2 3 ప్రకటనలకు చెల్లించండి 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

మరియు మీ దగ్గరలోని సాక్షి ప్రాంతీయ కార్యాలయములలో సంప్రదించండి.

6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, Hyd-34 Ph: 040-232 56000 Ext: 6230 / 6235 Cell: 9912225453

గిరిజన తండాలకు

ఇంటర్నెట్ ఇస్తాం

టీడీపీ నాయకుడు నారా లోకేశ్

తనకల్లు/నల్లచెరువు: టీడీపీ అధికారంలోకి రాగానే ప్రతి గిరిజన తండాకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తామని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చెప్పారు. లోకేశ్ పాదయాత్ర శనివారం శ్రీ సత్యసాయి జిల్లా తనకల్లు మండలంలోని చికటిమానిపల్లి నుంచి ప్రారంభమై నల్లచెరువు మండలం ఎర్రగుంటపల్లిలో ముగిసింది. బొమ్మలకుంట గ్రామంలో గిరిజనులతో ముఖాముఖి నిర్వహించారు. లోకేశ్ మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ హయాంలోనే గిరిజన తండాలు అభివృద్ధి చెందాయన్నారు. గంగసానివారిపల్లి వద్ద లోకేశ్‌ను టమోటా రైతులు కలిసి ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు కృషిచేయాలని వినతిపత్రం అందజేశారు.

వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై టీడీపీ శ్రేణుల దాడి


టీడీపీ కార్యకర్తల దాడిలో గాయపడిన మనోహర్

ఎర్రగుంటపల్లికి లోకేశ్ పాదయాత్ర చేరుకున్న సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు రెచ్చిపోయారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై దాడి చేశారు. తనకల్లు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగభూషణతోపాటు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు రెడ్డెప్ప, లక్ష్మీపతి, సురేష్, మనోహర్, నరేష్, వెంకటరమణ వ్యక్తిగత పనిమీద ఎర్రగుంటపల్లి గ్రామ సచివాలయానికి వెళ్లగా... వారిని చూడగానే పాదయాత్రలో ఉన్న కదిరికి చెందిన టీడీపీ నాయకులు కళ్యాణ్ చిన్ని, బేకరి నాగరాజు, సూర్యనారాయణ, చంద్రశేఖర్ రెచ్చిపోయారు. వారిపై కర్రలు, కంకర రాళ్లతో దాడికి తెగబడ్డారు. పోలీసులు కూడా టీడీపీ వారికి సహకరించారు. ఈ దాడిలో నాగభూషణతోపాటు మరో ఐదుగురు గాయపడగా, వారిని స్థానికులు కదిరి ప్రభుత్వంలో చేర్పించారు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

భద్రాద్రి రాములోరి కల్యాణానికి చీరాల గోటి తలంబ్రాలు

తమ అదృష్టంగా భావిస్తున్న చీరాల వాసులు

- 2015 నుంచి తలంబ్రాలు అందిస్తున్న శ్రీరఘురామ భక్తసేవా సమితి
- స్థానికులతో పాటు విదేశాల్లోని వారికి క్రతువులో భాగస్వామ్యం
- నియమనిష్టలతో శాస్త్రోక్తంగా తలంబ్రాల తయారీ


తలంబ్రాలకు పసుపు సిద్ధం చేస్తున్న మహిళలు

చీరాల: భద్రాద్రి సీతారాముల కల్యాణం అంటే రెండు తెలుగు రాష్ట్రాలకు ప్రజలకు ఎనలేని భక్తిభావం. అవకాశం ఉన్నవాళ్లు భద్రాద్రి వెళ్లి ఆ కల్యాణాన్ని కనులారా వీక్షించి పులకించిపోతారు. వెళ్లలేని వాళ్లు టీవీల్లో వీక్షిస్తూనే భక్తిభావంతో ఉప్పొంగిపోతారు. సీతారాముల కల్యాణ క్రతువులో వినియోగించే తలంబ్రాలకు ఎంతో ప్రత్యేకత ఉంది. తలంబ్రాలలో వినియోగించే బియ్యాన్ని గోటితో ఒలిచి స్వామివారికి సమర్పించే అవకాశం క్షీరపురిగా పిలిచే చీరాల వాసులకు వరుసగా తొమ్మిదోసారి దక్కింది. సీతారాముల కల్యాణానికి వడ్లను గోటితో ఒలిచి ఇక్కడి నుంచి పంపించడం ఈ ప్రాంత ప్రజలు తమ పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నారు. ఈ మహాసంకల్పానికి చీరాలకు చెందిన సిద్ధాంతి పి.బాలకేశవులు, మరికొందరు పూనుకుని నియమనిష్టలతో నిర్వహిస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. చీరాలలో శ్రీ రఘురామ భక్తసేవా సమితి 2011లో 11మందితో ఏర్పాటైంది. వీరికి భద్రాద్రి రామయ్య కల్యాణోత్సవానికి తలంబ్రాలు అందించే అవకాశం పూర్వజన్మ సుకృతంలా వచ్చింది. తలంబ్రాల కొరకు వడ్లను ఎంతో శ్రమించి ఒలిచి, పసుపు, ఇతర సుగంధ ద్రవ్యాలతో కలిపి.. నియమనిష్టలతో, శాస్త్రోక్తంగా తలంబ్రాలు చేస్తారు. విజయదశమి నుంచి ప్రారంభించి ఉగాది వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. 2015 అక్టోబర్ 23న చేపట్టిన ఈ మహా కార్యక్రమంలో.. ఏటా వందలాది భక్తులు పాల్గొంటున్నారు.

విదేశాల్లోని వారికీ భాగస్వామ్యం

రాములోరి కల్యాణానికి అవసరమైన తలంబ్రాలను తయారు చేసే క్రతువులో స్థానికంగానే గాక దేశ, విదేశాల్లోని తెలుగు వారిని కూడా భాగస్వాములు చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఢిల్లీ, తమిళనాడు, ఒడిశా, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, కేరళ రాష్ట్రాలతో పాటు అమెరికా, కెనడా, దక్షిణాఫ్రికా దేశాల్లోని 10 వేల మంది భక్తులు ఇందులో భాగస్వాములయ్యారు. కమిటీ ప్రతినిధులు సీతారామ కల్యాణ వైభోగం, భద్రాద్రి సీతారామ కల్యాణం పేర్లతో వాట్సాప్ గ్రూపులు ప్రారంభించారు. ఆసక్తి ఉన్న భక్తులను గ్రూపుల్లో చేర్చుకుని ఆయా ప్రాంతాలలో పర్యవేక్షకులుగా ఉన్న వారి ద్వారా భక్తులకు వడ్లు ఇచ్చారు. మరికొందరికి కొరియర్ ద్వారా పంపారు. అమెరికా నుంచి నాలుగేళ్లగా వక్కలగడ్డ వెంకటేశ్వరరావు, పద్మజ దంపతుల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. అలానే దక్షిణాఫ్రికాలో 400 మంది భక్తులు మూడు సంవత్సరాలుగా వడ్లు ఒలిచి పంపిస్తున్నారు. ఇక్కడ ఆత్మకూరి శ్రీనివాసరావు, అప్పాజోస్యుల వీరవెంకటశర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈనెల 25న భద్రాద్రికి తలంబ్రాలు, పసుపు, కుంకుమ, భద్రాద్రికి తీసుకెళ్తారు.

పూర్వజన్మ సుకృతంలా భావిస్తున్నాం

భద్రాద్రిలో జరిగే సీతారాముల కల్యాణానికి ఉపయోగించే తలంబ్రాలను అందించే అవకాశం మాకు కలగడం పూర్వజన్మ సుకృతమే. ప్రతి సంవత్సరం మేమంతా కలిసి తలంబ్రాలు తయారు చేస్తున్న విధానంపై దేవస్థానం అధికారులు, ధర్మకర్తలు సంతృప్తి చెందుతున్నారు. ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములే.

– పొత్తూరి బాలకేశవులు, చీరాల

'భారత్ గౌరవ్' రైలుకు ఘన స్వాగతం




విజయవాడ స్టేషన్‌లో భారత్ గౌరవ్ రైలు

రైల్వేస్టేషన్ (విజయవాడ పశ్చిమ): భారత సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక, పర్యాటక ప్రదేశాలను దేశ నలుమూలలకు విస్తరించేలా రైల్వే మంత్రిత్వ శాఖ ప్రవేశపెట్టిన 'భారత్ గౌరవ్' రైలుకు శనివారం విజయవాడలో ఘన స్వాగతం లభించింది. ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్‌సీటీసీ) ఆధ్వర్యంలో దేశంలో ముఖ్యమైన పుణ్యక్షేత్రాలు, చారిత్రక, పర్యాటక ప్రదేశాలను దర్శించుకునేలా 'పుణ్యక్షేత్ర యాత్ర పూరీ, కాశీ, అయోధ్య' ప్రత్యేక పర్యాటక రైలు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. రైలును శనివారం సికింద్రాబాద్‌లో రైల్వే అధికారులు లాంఛనంగా ప్రారంభించారు. సాయంత్రం 6 గంటలకు విజయవాడ చేరుకున్న ఈ రైలుకు సీనియర్ డీసీఎం వావిలపల్లి రాంబాబు, ఇతర అధికారులు ఘనస్వాగతం పలికారు. రైలులోని యాత్రికులను పలకరించి ఈ యాత్ర చిరస్మరణీయ ప్రయాణంగా గుర్తుండిపోవాలని ఆకాంక్షించారు. ఈ రైలులో విజయవాడ నుంచి 76 మంది ఎక్కారు. 8 రాత్రుళ్లు, 9 పగళ్లు సాగే ప్రయాణంలో ఉదయం కాఫీ, అల్పాహారం, భోజనంతో పాటు సందర్శన ప్రదేశాలకు రోడ్డు మార్గాలలో రవాణా సదుపాయం, యాత్రికుల భద్రత కోసం ప్రతి కోచ్‌లో సెక్యూరిటీ, సీసీ కేమెరాలు తదితర ఏర్పాట్లు ఉన్నాయి. ప్రయాణికుల నుంచి వస్తున్న డిమాండ్‌ను బట్టి ఇదే ప్యాకేజీతో ఏప్రిల్ 18న మరో రైలును నడపనున్నట్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ డైరెక్టర్ పీబీఎన్ ప్రసాద్, పీఆర్ఓ నుస్రత్ మండ్రుప్కర్, ఏఎస్‌సీ జి.మధుసూదనరావు, ఐఆర్‌సీటీసీ అధికారులు పాల్గొన్నారు.

● తెలంగాణ

టీఎస్‌పీఎస్సీ పరీక్షలన్నీ రీషెడ్యూల్?

కొత్త ప్రశ్నపత్రాల తయారీకి కసరత్తు మొదలుపెట్టిన అధికారులు

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) నిర్వహించనున్న ఉద్యోగ అర్హత పరీక్షల తేదీల్లో మార్పులు జరిగే పరిస్థితి కనిపిస్తోంది. ఇప్పటికే జరిగిన నాలుగు పరీక్షలను రద్దు చేసిన కమిషన్.. మరో రెండు పరీక్షలను నిర్వహించకుండానే వాయిదా వేసింది. వీటితో పాటు వచ్చే నెలలో నిర్వహించే పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాలను కొత్తగా తయారు చేసేందుకు చర్యలు చేపట్టారు. వీటన్నింటి క్రమంలో ఇప్పటికే నిర్దేశించిన తేదీల్లో ఉద్యోగ అర్హత పరీక్షల నిర్వహణ సాధ్యమయ్యే పరిస్థితి లేదని.. కొంతకాలం వాయిదా పడే అవకాశం ఉందని అధికారవర్గాలు చెప్తున్నాయి. దీనిపై టీఎస్‌పీఎస్సీ నుంచి త్వరలోనే ప్రకటన వెలువడవచ్చని అంటున్నాయి.

క్లుప్తంగా...

అగ్నిపథ్‌కు దరఖాస్తు చేసుకోండి

క్రీడాకారులకు శాప్ ఎండీ కె.హర్షవర్ధన్ విజ్ఞప్తి

సాక్షి, అమరావతి: భారత వైమానిక దళంలో ఎంపిక కోసం అర్హులైన క్రీడాకారులు దరఖాస్తు చేసుకోవాలని శాప్ ఎండీ కె.హర్షవర్ధన్ శనివారం ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. అగ్నిపథ్–2023 నియామకం కోసం అభ్యర్థులు మార్చి 31వ తేదీలోగా https://agnipathvayu.cdac.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. అభ్యర్థుల గరిష్ట వయో పరిమితి 21 సంవత్సరాలు కాగా, 26–12–2002 నుంచి 26–6–2006 మధ్య కాలంలో జన్మించి ఉండాలని తెలిపారు.

ఈఏపీ సెట్ ర్యాంకుల ఆధారంగా బీఎస్సీ నర్సింగ్ ప్రవేశాలు



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో 2023–24 విద్యాసంవత్సరంలో బీఎస్సీ నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాలు ఏపీ ఈఏపీ సెట్–2023 ర్యాంకుల ఆధారంగానే జరుగుతాయని ఏపీ ఉన్నత విద్యామండలి కార్యదర్శి నజీర్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ తాజా ఉత్తర్వుల ప్రకారం ఈఏపీ సెట్లో అభ్యర్థులు సాధించిన ర్యాంకుల ప్రకారం ప్రవేశాలను డాక్టర్ వైఎస్సార్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ కౌన్సెలింగ్ నిర్వహిస్తుందని పేర్కొన్నారు. బీఎస్సీ నర్సింగ్ కోర్సుల్లో చేరదల్చుకొనే వారు ఏపీ ఈఏపీ సెట్‌లో అర్హత సాధించాలని తెలిపారు.

రాష్ట్రంలో పారా వెటర్నరీ, అనుబంధ కౌన్సిల్

- పారా మెడికల్ బోర్డు తరహాలో ఏర్పాటు
- ఏపీ పారా వెటర్నరీ, అనుబంధ కౌన్సిల్ బిల్లు–2023కు అసెంబ్లీ ఆమోదం

సాక్షి, అమరావతి: పారా మెడికల్ బోర్డు తరహాలోనే రాష్ట్రంలో ప్రత్యేకంగా పారా వెటర్నరీ, అనుబంధ కౌన్సిల్ ఏర్పాటు కానుంది. ఈ మేరకు ఏపీ పారా వెటర్నరీ, అనుబంధ కౌన్సిల్ బిల్లు–2023ను రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అసెంబ్లీలో ప్రవేశపెట్టగా శనివారం సభ ఆమోదించింది. శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయం పశుసంవర్థక, పాల ఉత్పత్తుల ప్రాసెసింగ్‌లో డిప్లమో కోర్సులను అందిస్తోంది. ఏపీ మత్స్య విశ్వవిద్యాలయం డిప్లొమా, డిగ్రీ, పీజీ, డాక్టరేట్ ప్రోగ్రామ్స్‌ను నిర్వహిస్తోంది. గ్రామస్థాయిలో ఏర్పాటుచేసిన ఆర్బీకేలు, ఇతర సేవల కోసం రాష్ట్రంలో పెద్ద ఎత్తున పారా వెటర్నరీ సిబ్బంది అవసరం ఉంది. అందువల్ల రాష్ట్రంలో పాలిటెక్నిక్‌లను నియంత్రించడం, పశు సంవర్థక, పాడి, మత్స్య పరిశ్రమ డిప్లొమా అభ్యర్థుల గుర్తింపు, సంబంధిత విద్యాసంస్థల రిజిస్ట్రేషన్, వాటిలో విద్యా ప్రమాణాలు, అర్హతలను నిర్ధారించేందుకు పారా మెడికల్ బోర్డు చట్టం–2006 తరహాలోనే ప్రత్యేక కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో ఏపీ పారా వెటర్నరీ, అనుబంధ కౌన్సిల్ బిల్లు–2023ను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించింది. దీనికి శాసనసభలో సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. భవిష్యత్‌లో పారా వెటర్నరీ, అనుబంధ పరీక్షల్లో ఉత్తీర్ణులై కౌన్సిల్ ద్వారా ధ్రువీకరణ పొందినవారే ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగ అవకాశాలకు అర్హత సాధిస్తారు.

మరో బిల్లుకు సభ ఆమోదం

ఏపీ విలువ ఆధారిత పన్ను చట్టం–2005కు సవరణ బిల్లుకు కూడా శాసనసభ శనివారం ఆమోదం తెలిపింది. ఈ బిల్లుకు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.

మాగుంట రాఘవ జ్యుడీషియల్ రిమాండ్ పొడిగింపు

సాక్షి, న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మాగుంట రాఘవరెడ్డి జ్యుడీషియల్ రిమాండ్‌ను ఈ నెల 28 వరకు రౌజ్ అవెన్యూ ప్రత్యేక న్యాయస్థానం మరోసారి పొడిగించింది. తీహార్ జైలులో ఉన్న రాఘవ జ్యుడీషియల్ కస్టడీ శనివారంతో ముగియడంతో ఈడీ అధికారులు న్యాయస్థానంలో హాజరుపరిచారు. ఈ కేసులో విచారణ కొనసాగుతున్నందున రాఘవ జ్యుడీషియల్ కస్టడీ పొడిగించాలని ఈడీ అధికారులు కోరారు. కాగా, ఈ నెల 28 వరకు జ్యుడీషియల్ కస్టడీని పొడిగిస్తూ ఉత్తర్వులిచ్చారు. మరోవైపు ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో శనివారం విచారణకు హాజరుకావాలని ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డికి ఈడీ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఎంపీ మాగుంట ఈడీ విచారణకు హాజరుకాలేదు. కాగా, ఏ కారణంతో తాను శనివారం విచారణకు హాజరుకాలేదన్నది ఈడీ అధికారులకు ఈ మెయిల్ ద్వారా మాగుంట తెలిపారని సమాచారం.

సదా'సేవా'మూర్తి!

కాళ్లు లేని వారిని నడిపిస్తున్న సదాశివమూర్తి

- తన రెండు కాళ్లూ కోల్పోవడంతో కృత్రిమ కాళ్ల తయారీలో సత్తా
- ఇప్పటివరకు 10 వేల మందికి కృత్రిమ కాళ్లు
- డాక్టరేట్, 'ప్రైడ్ ఆఫ్ ఇండియా'తో సత్కరించిన ఆస్ట్రేలియా యూనివర్సిటీ

పాలకొల్లు (సెంట్రల్): పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన ఆయన పేరు వేదాంతం సదాశివమూర్తి. పాతికేళ్ల వయసు (1981)లో రైలు దిగుతుండగా కాలుజారి ప్లాట్‌ఫామ్, బోగీ మధ్యలో పడిపోవడంతో ఆయన రెండు కాళ్లూ కోల్పోయారు. పూనేలోని డిఫెన్స్ రిహేబిలిటేషన్ సెంటర్‌లో మూడు నెలలపాటు చికిత్స చేయించుకున్న సదాశివమూర్తి కృత్రిమ కాళ్లు అమర్చుకున్నారు. 6 నెలల తరువాత కృత్రిమ కాళ్లతోనే బుల్లెట్ వాహనాన్ని నడిపి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశారు. ఆ తర్వాత తాను ధరించే కృత్రిమ కాళ్లకు ఎలాంటి మరమ్మతు వచ్చినా పూనే వెళ్లాల్సి వచ్చేది. అలా 1998 వరకు దాదాపు 17 సంవత్సరాలపాటు ఎన్నో వ్యయప్రయాసలకోర్చి సదాశివమూర్తి పూనే వెళ్లి వస్తుండేవారు. తాను పడుతున్న ఇబ్బందుల్ని తనలాంటి వారు ఎదుర్కోకూడదనే ఉద్దేశంతో స్థానిక రంగమన్నార్‌పేటలో చైతన్య కృత్రిమ అవయవాల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అలా మొదలుపెట్టిన ఈ కేంద్రంలో ఇప్పటివరకు సుమారు 10 వేల మందికి కృత్రిమ కాళ్లను అమర్చారు. ఇటీవల ఓ ఆవుకు సైతం కృత్రిమ కాలు అమర్చి ఔరా అనిపించారు సదాశివమూర్తి.

అతి తక్కువ ధరకే..

ఒక్కో కృత్రిమ కాలు ధర రూ.15 వేల నుంచి సుమారు రూ.25 వేల వరకు ఉంటుంది. కాళ్లతో పాటు చేతి వేళ్లు, చెవులు ఇలా ఏ రంగు వారికి ఆ రంగులోనే కృత్రిమ అవయవాలు తయారు చేస్తున్నారు సదాశివమూర్తి. రూ.14 వేలు ఉండే కృత్రిమ కాలిని రూ.900, రూ.3,500 ఉండే కాలి ధరను రూ.120కు తీసుకువచ్చారు. వివిధ కంపెనీలు వేసే రాడ్‌ల స్థానంలో సైకిల్‌కు వాడే కడ్డీలను కట్ చేసి కృత్రిమ కాళ్ల పరికరాలు తయారు చేయడం ద్వారా కృత్రిమ కాళ్ల ధరలను నిరుపేదలకు సైతం అత్యంత అందుబాటు ధరల్లోకి తెచ్చారు. సదాశివమూర్తి సేవలను గుర్తించిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఆర్థోపెడిక్ సర్జన్స్ 15 ఏళ్ల క్రితం స్వర్ణ పతకాలను అందజేశాయి. కృత్రిమ అవయవాలను కొత్తగా తయారు చేసినందుకు 2010లో ఆలిండియా అవార్డుతో పాటు రూ.2 లక్షల నగదు కూడా అందుకున్నారు. 2007లో పుట్టపర్తి సత్యసాయిబాబా ఆశ్రమ నిర్వాహకులు సదాశివమూర్తిని స్వర్ణ ఉంగరంతో సత్కరించారు.



కృత్రిమ కాలితో ఎద్దు



సదాశివమూర్తి తయారు చేస్తున్న కృత్రిమ కాళ్లు

పేదలను ఆదుకోవాలనే తపనతోనే..



ఎంఏ చదువుతున్నప్పుడు కాళ్లు కోల్పోయాను. అనంతరం డిప్లొమా ఇంజనీరింగ్ చేశాను. మోకాలి కింద వరకు కృత్రిమ కాళ్లను ఉచితంగానే అమరుస్తున్నాం. మోకాలి పైవరకు అమర్చాలంటే రూ.45 వేలకు పైగా ఖర్చవుతుంది. పేదలకు ఉచితంగా సేవలందించాలనేదే సంకల్పం.

– వేదాంతం సదాశివమూర్తి, చైతన్య కృత్రిమ అవయవ కేంద్రం నిర్వాహకుడు, పాలకొల్లు

ఆస్ట్రేలియా వర్సిటీ డాక్టరేట్ ప్రదానం

నూతన టెక్నాలజీతో తక్కువ ధరకు.. పేదవారికైతే ఉచితంగానే కృత్రిమ అవయవాలను అందిస్తున్న సమాచారాన్ని సదాశివమూర్తి ఎప్పటికప్పుడు ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేస్తుండేవారు. అతని ఫేస్‌బుక్ ఖాతాను ముంబైలో నివాసం ఉంటున్న డాక్టర్ వీవీఎల్ఎస్ శాస్త్రి చాలాకాలంగా ఫాలో అవుతూ.. ఆ పోస్టులను భద్రపరిచి ఆస్ట్రేలియా యూనివర్సిటీకి పంపించారు. ఆయన అందిస్తున్న సేవలను గుర్తించిన ఆస్ట్రేలియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. గత నెల 5వ తేదీన ఢిల్లీలో డాక్టరేట్‌ను అందించడంతోపాటు 'ప్రైడ్ ఆఫ్ ఇండియా' అవార్డును సైతం సదాశివమూర్తికి అందజేసింది.



సంద్రం నీరు ఆకాశం తాగుతున్నట్లు..

అల్లూరు: సముద్రం నీరు ఆకాశం తాగుతున్నట్లు ఉన్న సుడిగాలి రూపం నెల్లూరు తీర ప్రాంతంలో అబ్బురపరిచింది. ఈ టోర్నడో అల్లూరు మండలంలోని తాటిచెట్లపాలెం బీచ్‌లో కనిపించింది. ఆకాశంలో నిర్దిష్ట ప్రదేశంలో పీడనం ఏర్పడినపుడు సమీపంలోని సముద్రం నీటిని ఇలా గాలి పైకి లాగడంతో ఆ దృశ్యం ఆవిష్కృతమైందని నిపుణులు చెబుతున్నారు. ఈ వింతను స్థానిక మత్స్యకారులు తమ సెల్ ఫోన్‌లలో బంధించి సోషల్ మీడియాలో పెట్టారు.

పారిశుధ్య కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ తప్పనిసరి

ఏపీ సీఆర్డీఏ కమిషనర్

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపీ సీఆర్డీఏ) పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న పారిశుధ్య కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించాలని ఏపీ సీఆర్డీఏ కమిషనర్ వివేక్ యాదవ్ శనివారం ఆదేశాలు జారీ చేశారు. ఈ సౌకర్యాలను సంబంధిత ఏజెన్సీలే కల్పించాలని తెలిపారు. సీఆర్డీఏ పరిధిలోని మంగళగిరి, తాడికొండ నియోజకవర్గాలలో వివిధ గ్రామాలతో పాటు ఏపీ సచివాలయం, హైకోర్టు సముదాయాలలో మొత్తం 389 మంది పారిశుధ్య కార్మికులు సేవలు అందిస్తున్నారు. కొన్ని ఏజెన్సీలు పీఎఫ్, ఆరోగ్య బీమా కల్పిస్తున్నప్పటికీ మరి కొన్ని సంస్థలు కల్పించడం లేదు. విషయం కమిషనర్ వివేక్ యాదవ్ దృష్టికి రావడంతో ఆయన తీవ్రంగా స్పందించారు. సంబంధిత ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సామాజిక రంగంపై వ్యయం.. అభివృద్ధికి సంకేతం

▶ మొదటి పేజీ తరువాయి

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జనవరి వరకు సామాజిక రంగంపై రూ.82,229.70 కోట్లను ఏపీ ప్రభుత్వం వ్యయం చేసింది.

- ప్రజారోగ్యం, విద్యకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న విషయం తెలిసిందే. నాడు–నేడు ద్వారా ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలను గణనీయంగా మెరుగుపరచడంతోపాటు రికార్డు స్థాయిలో వైద్య పోస్టులను భర్తీ చేసి ప్రజలకు మెరుగైన చికిత్సను అందిస్తున్న విషయం తెలిసిందే. కొత్త మెడికల్ కాలేజీలతో పాటు ప్రస్తుతం ఉన్న కాలేజీలు, ఆస్పత్రుల రూపు రేఖలు మార్చేందుకు రూ.16,222.85 కోట్లను వెచ్చిస్తోంది. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా ఖరీదైన చికిత్సలు ఉచితంగా అందించడంతో పాటు కొత్త వాహనాలను సమకూర్చడం ద్వారా 108, 104 వ్యవస్థను బలోపేతం చేసింది.
- ప్రాథమిక విద్యతో పాటు సెకండరీ, ఉన్నత విద్యకు ప్రభుత్వం పెద్దపీట వేసింది. మన బడి నాడు–నేడు ద్వారా ప్రభుత్వ స్కూళ్ల రూపురేఖలను మార్చేసి ఇంగ్లిష్ మీడియంలో చక్కగా చదువుకునే వాతావరణాన్ని కల్పిస్తోంది. ప్రభుత్వ విద్యా సంస్థల్లో 11 రకాల వసతుల కల్పనకు రూ.16,450 కోట్లను వ్యయం చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే తొలిదశ కింద 15,715 స్కూళ్లలో మౌలిక వసతుల కల్పనను పూర్తి చేయడమే కాకుండా రెండో దశలో మరో 22,344 స్కూళ్లలో పనులను చేపట్టింది. మరోపక్క పిల్లలకు జగనన్న గోరుముద్ద కింద పౌష్టికాహారం అందిస్తున్న విషయం తెలిసిందే. మధ్యాహ్న భోజనానికి గత టీడీపీ హయాంలో బడ్జెట్‌లో రూ.600 కోట్లు కేటాయిస్తే ఇప్పుడు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రూ.1908 కోట్లు వ్యయం చేస్తోంది. గర్భిణులు, పిల్లలకు అంగన్ వాడీల్లో పౌష్టికాహారం సరఫరాకు ప్రాధాన్యం ఇస్తూ వ్యయాన్ని భారీగా పెంచింది. వైఎస్సార్ సంపూర్ణ పోషణ, సంపూర్ణ పోషణ ప్లస్ అమలు చేస్తోంది. పట్టణాలు, గ్రామాల అభివృద్ధితో పాటు ప్రజలకు సురక్షిత మంచినీటి సరఫరాకు పెద్ద ఎత్తున వ్యయం చేస్తోంది. పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యత ఇస్తోంది.
- వేతన సవరణను అమలు చేయడంతో పాటు అవసరమైన రంగాల్లో కొత్త పోస్టులను భర్తీ చేయడంతో ఉద్యోగుల జీతాల వ్యయం భారీగా పెరిగింది. గత ఆర్థిక ఏడాదిలో జనవరి వరకు ఉద్యోగుల వేతనాల రూపంలో రూ.34,593 కోట్లు చెల్లించగా ప్రస్తుత ఆర్థిక ఏడాది జనవరి వరకు రూ.41,270 కోట్లు వ్యయం చేసినట్లు కాగ్ గణాంకాలు వెల్లడించాయి.

ప్రస్తుత ఆర్థిక ఏడాదిలో జనవరి వరకు సామాజిక రంగంపై వ్యయం ఇలా...

రాష్ట్రం	వ్యయం రూ.కోట్లలో
ఆంధ్రప్రదేశ్	82,229.70
తమిళనాడు	75,841.73
కర్నాటక	61,645.35
తెలంగాణ	46,780.32
కేరళ	43,719.53

లిఫ్ట్ వైరు తెగి ఇద్దరు కార్మికుల మృతి

- ఇబ్రహీంపట్నంలోని ఎన్టీటీపీఎస్‌లో దుర్ఘటన
- మృతులు జార్ఖండ్ వాసులు

ఇబ్రహీంపట్నం: లిఫ్ట్ వైరు తెగిపడి ఇద్దరు కార్మికులు మృతిచెందారు. ఈ ఘటన శనివారం ఉదయం ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలోని డాక్టర్ నార్ల తాతారావు థర్మల్ విద్యుత్ ప్లాంట్ (ఎన్టీటీపీఎస్) ప్రాంగణంలో జరిగింది. ఎన్టీటీపీఎస్‌లో నిర్మిస్తున్న 800 మెగావాట్‌ల విద్యుత్ ప్లాంట్‌లో పని చేసేందుకు ఉదయం 9గంటలకు కార్మికులు వచ్చారు. ప్లాంట్‌లోని 16వ చానల్ (అంతస్తు)లో పని చేసే కార్మికులు 20మంది కిందకు వచ్చేందుకు లిఫ్ట్ ఎక్కారు. లిఫ్ట్ కిందకు వచ్చిన తర్వాత 18 మంది దిగారు. జార్ఖండ్‌కు చెందిన కార్మికులు చోటూ కుమార్‌సింగ్ (23), జితేంద్రసింగ్ (24) లిఫ్ట్ నుంచి బయటకు వస్తుండగా, ఒక్కసారిగా డోరు మూసుకుపోయి మళ్లీ పైకి వెళ్లిపోయింది. సుమారు 150 అడుగుల ఎత్తులో ఉన్న 16వ చానల్‌కు వెళ్లిన తర్వాత లిఫ్ట్ వైరు తెగి కిందపడిపోయింది. లిఫ్ట్‌లో చిక్కుకుపోయిన చోటూ కుమార్‌సింగ్, జితేంద్రసింగ్ తీవ్రంగా గాయపడ్డారు. వారిని సహచర కార్మికులు బయటకు తీసి ఎన్టీటీపీఎస్ బోర్డు వైద్యశాలకు తరలించగా, అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. పది మంది ఎక్కాల్సిన లిఫ్ట్‌లో ఒకేసారి 20మంది రాకపోకలు సాగిస్తున్నారని, మెటీరియల్ కూడా దానిలోనే తరలిస్తున్నారని, అధిక బరువు వల్లే ప్రమాదం జరిగిందని కార్మికులు చెబుతున్నారు. భద్రత వైఫల్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని ఎన్టీటీపీఎస్ ప్లాంట్ మేనేజర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. కాగా, మృతుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని, ఉద్యోగాలు ఇవ్వాలని వివిధ పార్టీల నాయకులు ప్లాంట్ వద్ద ఆందోళన నిర్వహించారు. ఇబ్రహీంపట్నం సీఐ పి.శ్రీను నేతృత్వంలో మృతదేహాలను పోస్టుమార్టం కోసం విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు నమోదు చేశారు.



కార్మికులను బయటకు తీసేందుకు సహాయక చర్యలు చేపట్టిన సహచర కార్మికులు



జితేంద్రసింగ్



చోటూ కుమార్‌సింగ్

రెండో ప్రాధాన్యత ఓటుతో గట్టెక్కిన టీడీపీ



చిరంజీవిరావు



కంచర్ల శ్రీకాంత్



బి.రామగోపాల్ రెడ్డి

సాక్షి ప్రతినిధి, అనంతపురం/చిత్తూరు కలెక్టరేట్/సాక్షి, విశాఖపట్నం : తూర్పు, పశ్చిమ రాయలసీమ, ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండవ ప్రాధాన్యత ఓట్లతో టీడీపీ అభ్యర్థులు విజయం సాధించారు. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఎవరూ గెలుపునకు సరిపడా ఓట్లు సాధించ లేక పోవడంతో రెండో ప్రాధాన్యత ఓట్లే గెలుపును నిర్ణయించాయి. మూడు రోజులుగా కొనసాగిన కౌంటింగ్ ప్రక్రియలో శనివారం తుది ఫలితాలు వెలువడ్డాయి. నువ్వా నేనా అన్నట్టు సాగిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి 7,543 ఓట్ల మెజారిటీతో గెలిచారు. తొలి ప్రాధాన్యత ఓట్లలో మెజారిటీ రావడమే కాకుండా.. రెండో ప్రాధాన్యతలోనూ ఆధిక్యంలో కొనసాగిన వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి చివరి రౌండులో ఓటమి పాలయ్యారు. చివరి రౌండులో పీడీఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజుకు వచ్చిన 19వేల పైచిలుకు ఓట్లలో రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు సందర్భంగా టీడీపీకి మెజార్టీ వచ్చింది. బీజేపీ అభ్యర్థి నగనూరు రాఘవేంద్రకు వచ్చిన ఓట్లలోనూ రెండో ప్రాధాన్యత ఓట్లు ఎక్కువగా టీడీపీకి వచ్చాయి. దీంతో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి చెందిన ఎక్కువ ఓట్లు చెల్లుబాటు కాకపోవడం కూడా ఆ పార్టీ అభ్యర్థి ఓటమికి ఒక కారణంగా చెప్పుకుంటున్నారు. మొత్తం మీద బి.రామగోపాల్‌రెడ్డి (టీడీపీ)కి 1,09,781 ఓట్లు, వెన్నపూస రవీంద్రారెడ్డి (వైఎస్సార్‌సీపీ)కి 1,02,238 ఓట్లు వచ్చాయి. కాగా, అనంతపురంలోని కౌంటింగ్ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ప్రధాన నాయకులు తిష్ట వేయడంతో తొలి నుంచి అనుమానాలు తలెత్తాయి. శుక్రవారం రాత్రి ఈ అనుమానాలు నిజమయ్యాయి. వైఎస్సార్‌సీపీ చెందిన ఓట్లు కొన్ని తెలుగుదేశం పార్టీ కట్టల్లోకి వెళ్లినట్టు తేలింది. దీంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి మొత్తం ఓట్లను రీకౌంటింగ్ చేయాలని పట్టుపట్టారు. కానీ ఆ బాక్స్ వరకు మాత్రమే లెక్కిస్తామని, మొత్తం రీ కౌంటింగ్ కుదరదని అధికారులు చెప్పారు. కౌంటింగ్ జరుగుతున్న సేపు తెలుగుదేశం నాయకులు అక్కడున్న సిబ్బందిని భయభ్రాంతులకు గురి చేశారు.

రెండో ప్రాధాన్యత ఓటుపై పీడీఎఫ్‌తో పొత్తు వల్లే గెలుపు

తూర్పు రాయలసీమలో, ఉత్తరాంధ్రలోనూ పీడీఎఫ్ ఓట్ల వల్లే టీడీపీ అభ్యర్థులు గట్టెక్కగలిగారు. పొత్తు లేకపోతే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేతిలో ఓడిపోతామన్న భయంతో ముందే పీడీఎఫ్ నేతలను బతిమాలి మరీ టీడీపీ నేతలు రెండవ ప్రాధాన్యత ఓటుపై పొత్తు పెట్టుకున్నారు. దీంతో రెండో ప్రాధాన్యత ఓట్లతో టీడీపీ గట్టెక్కగలిగింది. ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ (తూర్పు రాయలసీమ)గా టీడీపీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌కు మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో స్పష్టత రాకపోవడంతో.. పీడీఎఫ్ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డికి వచ్చిన రెండవ ప్రాధాన్యత ఓట్లతో గెలుపు వరించింది. శ్రీకాంత్‌కు 1,24,181 ఓట్లు రాగా, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డికి 90,071 ఓట్లు వచ్చాయి. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా టీడీపీ మద్దతిచ్చిన అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు రెండో ప్రాధాన్యత ఓట్లతో విజయం సాధించారు. విజయానికి 94,509 ఓట్లు కావాల్సి ఉండగా, టీడీపీ మద్దతు అభ్యర్థికి 82,958 ఓట్లు.. వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు 55,749, పీడీఎఫ్ అభ్యర్థికి 35,148 ఓట్లు, బీజేపీ అభ్యర్థికి 10,884 ఓట్లు వచ్చాయి. దీంతో 36 రౌండ్లలో ద్వితీయ ప్రాధాన్యత ఓట్లను లెక్కించారు. బీజేపీ, పీడీఎఫ్ ద్వితీయ ప్రాధాన్యత ఓట్లతోనే టీడీపీ అభ్యర్థి విజయం సాధించారు. విజేతలకు రిటర్నింగ్ అధికారులు డిక్లరేషన్ అందజేశారు.

అమ్మ.. అనాథై 'పోయింది'!



అంత్యక్రియలు నిర్వహిస్తున్న చైతన్య సేవాసంస్థ నిర్వాహకురాలు కవిత

మదనపల్లె: వృద్ధాప్యంలో తల్లిని అక్కునచేర్చుకోవాల్సిన కూతురే భారంగా భావించింది. నిర్దాక్షిణ్యంగా ఆర్టీసీ బస్టాండులో వదిలివెళ్లింది. నాలుగు నెలలుగా అనాథ శరణాలయంలో ఎదురు చూస్తూ శనివారం కన్నుమూసింది. ఈ ఘటన అన్నమయ్య జిల్లా మదనపల్లెలో జరిగింది. నాలుగు నెలల క్రితం మదనపల్లె ఆర్టీసీ బస్టాండులో 70ఏళ్ల వయస్సు కలిగిన ఓ మహిళ ఒంటరిగా ఉంది. ఆమెను గమనించిన అక్కడివారు ఆరా తీయగా... తనపేరు సుశీల అని, తమది నెల్లూరులోని రంగనాయకులపేట అని చెప్పింది. తన కూతురు అనూరాధ ఇక్కడకు తీసుకువచ్చి ఇప్పుడే వస్తానని చెప్పి వదిలి వెళ్లిందని తెలిపింది. పోలీసులు సుశీలను స్థానికంగా ఉన్న చైతన్య స్వచ్ఛంద సేవాసంస్థలో చేర్పించారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె శనివారం ఉదయం ఏడు గంటలకు కన్నుమూసింది. టూ టౌన్ సీఐ మురళీకృష్ణ ఆదేశాల మేరకు చైతన్య స్వచ్ఛంద సేవాసంస్థ నిర్వాహకులు ఆనంద్, కవిత, హెడ్ కానిస్టేబుల్ డీజీ రామమూర్తి హిందూ శ్మశానవాటికలో సంప్రదాయ పద్ధతిలో అంతిమ సంస్కారాలు నిర్వహించారు.

సైబర్ నేరగాళ్ల హైటెక్ దోపిడీ


- 'సిమ్ స్వాప్'తో బ్యాంక్ అకౌంట్లలోని నగదు స్వాహా
- సామాజిక మాధ్యమాలు, ఫేక్ కాల్స్ ద్వారా వ్యక్తిగత సమాచారం సేకరణ
- నకిలీ సిమ్‌లు తీసుకుని నిలువు దోపిడీ

సాక్షి, అమరావతి: సైబర్ నేరగాళ్ల దోపిడీకి అడ్డులేకుండా పోతోంది. కొత్త దారుల్లో బ్యాంక్ అకౌంట్లలోని నగదును కొల్లగొడుతున్నారు. బడా కంపెనీల ఈ–మెయిళ్ల, వెబ్‌సైట్లను సైతం హ్యాక్ చేసి సమాచారాన్ని కొట్టేస్తున్నారు. మరోవైపు ఫేక్ కాల్స్, ఫిషింగ్ మెసేజీల ద్వారా కస్టమర్ వ్యక్తిగత విషయాల కూపీ లాగుతున్నారు. ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగామ్ వంటి సామాజిక మాధ్యమాల్లోని ఫోన్ నంబర్ల సేకరించి టార్గెట్ చేస్తున్నారు. ముఖ్యంగా బయోమెట్రిక్, అడ్రస్ డేటా చౌరంతో స్విమ్ స్వాప్ చేసి హైటెక్ దోపిడీకి పాల్పడుతున్నారు.

ఇలా కొట్టేస్తున్నారు

- సిమ్ స్వాప్ నేరాలకు పాల్పడే సైబర్ నేరగాళ్లు ఒక వ్యక్తి ఫోన్ నంబర్‌తో అతనికి తెలియకుండానే మరో సిమ్‌కార్డు తీసుకుంటున్నారు.
- నేరగాళ్లు ముందుగానే బాధిత వ్యక్తి అడ్రస్, పుట్టిన తేదీ, ఈమెయిల్ వంటి వివరాలను సంపాదిస్తున్నారు.
- వాటి ఆధారంగా సిమ్‌కార్డు పోయిందంటూ టెలికాం సర్వీస్ ప్రొవైడర్ నుంచి డూప్లికేట్ సిమ్ కార్డు తీసుకుంటారు.
- ఆ విషయం అసలు వ్యక్తికి తెలిసేలోపే ఆ ఫోన్ నంబర్‌కు లింక్ అయిన బ్యాంక్ ఖాతాల్లోని సొమ్మును అదే ఫోన్ నంబర్‌కు వచ్చే ఓటీపీ ద్వారా తమ ఖాతాలకు మళ్లించుకుంటున్నారు.
- ఇందుకోసం ఫేక్ కాల్స్, ఫిషింగ్ మెసేజీల ద్వారా కస్టమర్ వ్యక్తిగత వివరాలను కూపీ లాగుతున్నారు.
- ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగామ్ వంటి సామాజిక మాధ్యమాల నుంచి ఫోన్ నంబర్లు సేకరించి హైటెక్ దోపిడీకి పాల్పడుతున్నారు.

- విశాఖకు చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి సిమ్ పని చేయకపోవడంతో వేరే నంబర్ నుంచి కస్టమర్ కేర్‌కు ఫోన్ చేశాడు. అప్పటికే అతడి పేరిట అదే నంబర్‌తో వేరే వ్యక్తులు కొత్త సిమ్ తీసుకున్నట్టు తేలడంతో షాకయ్యాడు. అదే సమయంలో అతని అకౌంట్ నుంచి రూ.2 లక్షలు మాయమయ్యాయి. బ్యాంకు అకౌంట్ చూసుకుంటేగానీ అతనికి అసలు విషయం తెలియలేదు. సిమ్ పనిచేయకపోవడంతో ఎస్ఎంఎస్ కూడా రాలేదు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు.
- రాజమండ్రికి చెందిన ఓ ఆటో డ్రైవర్ ఫోన్‌లో సిగ్నల్స్ ఒక్కసారిగా ఆగిపోయాయి. ఫోన్ ఎన్నిసార్లు స్విచ్ ఆఫ్ చేసి.. ఆన్ చేసినా సిగ్నల్స్ రాలేదు. సమీపంలోని కస్టమర్ సెంటర్‌కు వెళ్లి విషయం చెప్పాడు. సిమ్‌కార్డు పాడైందని.. కొత్తది తీసుకోవాలన్నారు. అడ్రస్ ప్రూఫ్ తీసుకుని ఆన్‌లైన్‌లో చెక్ చేసిన సిబ్బంది అంతకు ముందే అదే నంబర్‌తో కొత్త సిమ్ యాక్టివేట్ అయినట్టు గుర్తించారు. ఈ ఘటనలో ఆటోడ్రైవర్ అకౌంట్‌లో రూ.20 వేలు డ్రా అయ్యాయి. ఈ రెండు ఘటనల్లో జరిగింది సిమ్ స్వాప్. సైబర్ నేరగాళ్లు నకిలీ సిమ్ తీసుకుని.. బ్యాంకు అకౌంట్లను గుల్ల చేసే కొత్త ఎత్తుగడ ఇది. ఇటీవల కాలంలో పల్లెలు, పట్టణాల్లోనూ సిమ్ స్వాప్ తరహా మోసాలు పెరిగిపోతున్నాయి.



వీటిని తరచూ గమనించాలి

- మీ సిమ్ కార్డ్ లేదా ఫోన్ నంబర్ వేరేచోట యాక్టివేట్ అయిందంటే అది సిమ్ స్వాప్‌గా గుర్తించాలి.
- ఏ కారణం లేకుండా ఫోన్‌కాల్స్, మెసేజీలు ఉన్నట్టుండి నిలిచిపోతే దోపిడీకి ఆస్కారం ఏర్పడినట్టు గ్రహించాలి.
- తరచూ భద్రతా నోటిఫికేషన్‌లు, పాస్‌వర్డ్‌లు, భద్రతా ప్రశ్నలు వంటివి, మీ ప్రొఫైల్ డేటా మార్పుల గురించి హెచ్చరికలు వస్తే.. సైబర్ నేరగాళ్లు మీ అకౌంట్‌లోకి లాగిన్ కావడానికి విఫలయత్నం చేశారని అర్థం.
- సైబర్ నేరస్తులు మీ సిమ్‌ను నకిలీ చేయడానికి అవసరమైన సమాచారాన్ని సేకరిస్తారు. అందుకే మీరు సందర్శించే వెబ్‌సైట్ల వినియోగంలో జాగ్రత్తగా వ్యవహరించాలి.
- భద్రత ప్రమాణాలు కలిగిన వెబ్‌సైట్ యూఆర్ఎల్‌లో https:// అని ఉంటుంది. యూఆర్ఎల్‌లో " s' లేకుంటే అది కచ్చితంగా నకిలీ వెబ్‌సైట్ అని భావించాలి.

వ్యక్తిగత డేటా విషయంలో జాగ్రత్త

సిమ్ స్వాపింగ్‌పై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. మన వ్యక్తిగత డేటా ఎప్పుడూ బహిరంగ పరచకూడదు. భద్రతా ప్రమాణాలు కలిగిన వెబ్‌సైట్‌లనే వినియోగించాలి. సామాజిక మాధ్యమాల అకౌంట్ల పాస్‌వర్డ్‌లను ఎప్పటికప్పుడు మారుస్తూ ఉండాలి. పుట్టిన తేదీ, ఫోన్ నంబర్లు, ఆధార్ నంబర్లు వంటి వాటిని పిన్‌లుగా పెట్టకపోవడం మంచిది. తరచూ మీ సిమ్ మీ పేరుపైనే ఉందో లేదో చెక్ చేసుకుంటూ ఉండాలి. ఒక్కసారిగా మెసేజ్‌లు ఆగిపోవడం, సిగ్నల్ నిలిచిపోవడం, మీ అకౌంట్‌కు అవాంఛనీయ మెయిల్స్ రావడం సిమ్ స్వాప్‌కు సూచనలు. రెండంచెల ధ్రువీకరణ కోరే యాప్స్‌ను మాత్రమే వాడటం మంచిది. సిమ్ స్వామ్ జరిగినట్టు తెలిసివెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్ లేదా సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నంబర్ 112, 181, సైబర్ మిత్ర వాట్సాప్ నంబర్ 11100, నేషనల్ సైబర్ క్రైం పోర్టల్ 1930 నంబర్‌కు ఫిర్యాదు చేస్తే సైబర్ నేరగాళ్లను పట్టుకునేందుకు వీలుంటుంది.

– అమిత్ బర్దర్, ఎస్పీ, సైబర్ క్రైమ్

Published and printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published from Vishnu Motor Plaza, 2nd Floor, 31-A, Jawaharlal Nehru Road, Ekkattuthangal, Chennai -600 032 and Printed Jagati Publications Limited, Survey No.172, Vegata Village, Jadigenalhalli, Hoskote Taluk,Bangaluru Rural Dist, MNS Printers Private Limited, Survey no. 76/1, Noombal Village, Velappanchavadi, Poonamallee High Road, Chennai - 600 077. Impression Printing & Packaging Limited, C-18-19-20, Sector -59, Noida, Uttar Pradesh-201 301, Dangat Media Pvt Ltd.,22 Dighe MIDC, Navi Mumbai, Maharashtra- 400708.
Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) RNI No:TNTEL/2008/25943